ఈనాడు

విజయవాడ 24-8-2025 ఆదివారం సిటీ సంపుటి 52 . సంచిక 15

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru


RAJENDRA NAGAR, HYDERABAD
RERA NO: P02400009910;
PERMIT NO. 0474/GHMC/SWBP/CHR1/2025
Live the indulgent life you were meant for
with a 6-level palace-themed clubhouse.
6967 Sq. Mt. (75,000 Sq. Ft.) Clubhouse
Royal Arrival Experience
Plentiful Podium Amenities
Regally Curated Landscapes
Artist's impression for representation purpose only.
PREMIUM 2, 3 & 4 BHK HOMES STARTING AT ₹1.09 CR*
SCAN TO KNOW MORE
9986791473 / 9513445164
Godrej | PROPERTIES
RERA Registered. RERA No: P02400009910; Project: Godrej Regal Pavilion, Permit no. 0474/GHMC/SWBP/CHR1/2025; Survey No: 253/P, 254, 255, 256/P, 259/P at Gagan Pahad, Rajendranagar, Ranga Reddy, 500052; Website: https://rera.telangana.gov.in/
The images contain artist's impressions. No warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. The furniture, accessories, paintings, plantations, landscaping, items, electronic goods, additional fittings/fixtures, decorative items, false ceiling including finishing materials, specifications, shades, sizes and colour of the tiles, etc. shown in the image are only indicative in nature and are only for the purpose of illustrating/indicating a conceived layout and do not form part of the standard specifications/amenities/services to be provided in the unit and/or the Project. The Sale is subject to terms of Application Form and Agreement for Sale. All specifications of the unit shall be as per the final agreement between the Parties. Recipients are advised to apprise themselves of the necessary and relevant information of the project prior to making any purchase decisions. The official website of Godrej Properties Ltd. is www.godrejproperties.com. Please do not rely on the information provided on any other website. T&C Apply.



ఈనాడు



విజయవాడ 24-8-2025 ఆదివారం సిటీ సంపుటి 52 . సంచిక 15

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

మీ ఇల్లే... పింఛను ఇస్తుంది!

రివర్స్ మార్ట్‌గేజ్‌తో భరోసా

“శ్రీనివాసరావు, సీత దంపతులు ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నారు. ఉద్యోగం చేసినన్నాళ్లు శ్రీనివాసరావుకు మంచి జీతం వచ్చింది. రిటైరయ్యాక ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. వచ్చే పింఛను ఏమాత్రం సరిపోవడం లేదు. మరి వారికేంటి మార్గం?



రిటైరయ్యాక ఆదాయమార్గం లేనివాళ్లెందరో ఎదుర్కొంటున్న సమస్య ఇది. ఉండేందుకు ఇల్లున్నా, ఆదాయం లేని పెద్ద వయసు వారికి నెలవారీ ఖర్చులు పెద్ద సమస్యగా మారుతున్నాయి. వయసు పైబడ్డాక ఆదాయ వనరులు తగ్గిపోతాయి. కొందరికి ఆదాయం అసలే ఉండదు. 'మందుల ఖర్చులు ఎక్కువయ్యాయి. అరకొర పింఛను చాలట్లేదు.. పిల్లలపై భారం వేయకూడదు...' అని ఆలోచించేవారికి సొంత ఇల్లు ఓ మార్గాన్ని చూపుతుంది. అదే రివర్స్ మార్ట్‌గేజ్ లోన్. జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ గృహరుణ సంస్థలు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఇల్లు, ఫ్లాట్ విలువను బట్టి నెలనెలా ఆదాయాన్ని అందిస్తున్నాయి.

ఇల్లు వదలక్కర్లేదు...

ఆర్థిక సమస్యలున్నప్పుడు కొందరు ఇంటిని అమ్మేస్తారు. భారీగానే డబ్బు వస్తుంది. బ్యాంకులో ఫిక్స్‌డ్ చేసుకుని వచ్చే మిగతా 3లో

ఆర్థిక భద్రత..

- రివర్స్ మార్ట్‌గేజ్ లోన్‌కు 60 ఏళ్లు పైబడిన వారు అర్హులు.
- ఈఎంఐలు కట్టాల్సిన ఇబ్బందుల్లేవు. ఇంటిని వదిలిపెట్టి వెళ్లాల్సిన అవసరం అంతకంటే లేదు.
- బ్యాంకు, ఆర్థిక సంస్థలే మీకు నెలనెలా లేదంటే మూడు నెలలకోసారి డబ్బును ఇస్తాయి.
- దరఖాస్తుదారు వయసునుబట్టి ఈ చెల్లింపులు గరిష్ఠంగా 10-15-20 ఏళ్లపాటు కొనసాగుతాయి..
- ప్రారంభంలో కొంతమొత్తం ఇచ్చి ఆ తర్వాత ఈఎంఐల రూపంలోనూ చెల్లిస్తాయి.



అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం

మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేద్దాం

అంతరిక్ష శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ పిలుపు

దిల్లీ: మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేసేందుకు అంతరిక్షంలో సుదూర తీరాలను శోధించేందుకు సిద్ధం కావాలని శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టనున్న అంతరిక్ష మిషన్ల కోసం పెద్ద ఎత్తున వ్యోమగాములను సిద్ధం చేస్తున్నామని, యువత ఇందులో భాగం కావాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా (మిగతా 3లో)

స్వచ్ఛ గ్రామాలు.. ఆలోచనలు

ఊరిని శుభ్రంగా ఉంచడమే కాదు.. మంచి దృక్పథమూ ఉండాలి

వాళ్లు చెత్తపై పన్ను వేశారు.. మేం దాంతో సంపద సృష్టిస్తున్నాం

పారిశుద్ధ్య కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

'స్త్రీశక్తి'తో ఇప్పటికే కోటి మంది ఉచిత ప్రయాణం

పెద్దాపురం 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' సభలో సీఎం చంద్రబాబు



పెద్దాపురం కుమ్మరవీధిలో విద్యార్థి దర్శిత్ చొక్కాపై ఆటోగ్రాఫ్ ఇస్తున్న సీఎం

ఈనాడు- కాకినాడ, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే- పెద్దాపురం: 'స్వచ్ఛ ఆంధ్ర అంటే ఊళ్లో చెత్తను తీయడమే కాదు మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండేలా చూసుకోవాలి. గత ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసి, ఎక్కడా చెత్త తీసింది లేదు. 85 లక్షల టన్నుల చెత్తను పట్టణాల్లో వదిలేశారు. మా ప్రభుత్వం పన్ను రద్దు చేయడంతో పాటు ఇళ్లలో వ్యర్థాలకు డబ్బులు ఇస్తున్నాం. ఇదీ నాటి పాలనకు, నేటి పాలనకు తేడా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి, ఆదాయం పెరగాలి, ఆనందంగా గడపాలని తమ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.

సర్క్యులర్ ఎకానమీతో సంపద సృష్టి

వ్యర్థాలతో సంపదను సృష్టించేలా సర్క్యులర్ ఎకానమీ పాలసీని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. 'వరి గడ్డి నుంచి అట్టపెట్టెల తయారీ, సముద్రపు నాచుతో బయోకెమికల్, ప్రొటీన్, (మిగతా 3లో)



పెద్దాపురం దొరయ్యపేటలో వ్యర్థాల రిక్షాను తోస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో కార్మికులు, సిబ్బంది

రెండుసార్లు హెచ్చరిస్తా... మూడోసారి చర్యలే

ఎమ్మెల్యేలు గాడితప్పితే కఠిన నిర్ణయాలు ఖాయమని సీఎం హెచ్చరిక 16లో

6న అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్‌హిట్ విజయోత్సవ సభ



రూ.20 వాటర్ బాటిల్‌కు.. రూ.80 సేవా రుసుమా?

హోటళ్లు, రెస్టారెంట్లపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం

దిల్లీ: హోటళ్లు, రెస్టారెంట్లు ఆహార బిల్లులలో సేవా రుసుము (సర్వీస్ ఛార్జీ)లను కలిపి తీసుకోవడంపై దిల్లీ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే ఎక్కువ ధర వసూలు చేస్తున్నప్పుడు వినియోగదారులపై సేవా రుసుముల మోత ఎందుకని ప్రశ్నించింది. హోటళ్లు, రెస్టారెంట్లలో సేవా రుసుములు తప్పనిసరి కాదంటూ ఈ ఏడాది మార్చిలో దిల్లీ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. దీన్ని హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్య సంఘాలు సవాల్ చేస్తూ పిటిషన్ వేశాయి. విచారణ జరిపిన హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం.. హోటళ్లు, రెస్టారెంట్ల తీరుపై (మిగతా 3లో)


కొత్త నైపుణ్యాలు.. నిలబెడతాయి

రేపటి కొలువులు దక్కాలంటే నేర్చుకోవాల్సిందే..

ఏఐతో కొత్త ఉద్యోగాలొస్తాయి

విద్యార్థులపై సమాజ ఒత్తిడే అధికం

'ఈనాడు'తో సీశాబ్ ఛైర్మన్ ఆచార్య కె.ఉమామహేశ్వర్‌రావు



ఈనాడు - హైదరాబాద్

టెక్నాలజీ వేగంగా మారుతోంది.. విద్యార్థులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాల్సిందే.. లేదంటే ఉద్యోగ మార్కెట్లో వెనకబడిపోతారు.. అంటున్నారు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) ఛైర్మన్ ఆచార్య కె.ఉమామహేశ్వర్‌రావు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఆచార్యుడైన ఆయన ప్రస్తుతం ఎన్ఐటీ రవుర్కెలా డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే విద్యాసంస్థల్లో మిగిలిపోయిన సీట్లకు సీశాబ్ పేరిట కౌన్సెలింగ్ నిర్వహిస్తుంటారు. ఈసారి ఆ బాధ్యత ఎన్ఐటీ రవుర్కెలాకు దక్కింది. హైదరాబాద్ వచ్చిన సందర్భంగా కె.ఉమామహేశ్వర్‌రావు 'ఈనాడు'తో ముఖాముఖి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

బ్రాంచీలవైపే మొగ్గు..

గత కొన్నేళ్లుగా బీటెక్‌లో విద్యాసంస్థల కంటే బ్రాంచీలకే విద్యార్థులు (మిగతా 3లో)

వాస్తవాన్ని గ్రహించాలి..

ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు ఇతర సంస్థల్లో సీట్లు 60 వేలు. పోటీపడేవారు 14 లక్షలు. అంటే 95% మందికి సీట్లు దక్కవు. ఈ వాస్తవాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి. తాము సాధించలేనిది తమ పిల్లలు సాధించాలన్న భావన అధిక శాతం తల్లిదండ్రుల్లో ఉంటోంది. దానివల్ల ఎనిమిదో తరగతి నుంచే పిల్లలపై ఒత్తిడి పెరుగుతోంది. ఒకటే గమ్యం అన్నట్లు.. ఐఐటీలో సీటు అంటూ పిల్లల్ని పరిగెత్తిస్తున్నారు. ర్యాంకు వస్తే ఫలానా ఐఐటీ, బ్రాంచీ.. సీటువచ్చిన తర్వాత కంపెనీ, వార్షిక ప్యాకేజీ ఎంతో లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నారు. చదువు కంటే పిల్లలపై సమాజ ఒత్తిడి అధికంగా ఉంటోంది.

దర్యాప్తు పూర్తయిందని.. బెయిలివ్వలేం



ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలకు స్పష్టం చేసిన ఏసీబీ కోర్టు

బెయిలిస్తే సాక్ష్యాలను ధ్వంసం చేస్తారనే విషయాన్ని విస్మరించకూడదు


తాజాగా అందుబాటులోకి వచ్చిన తీర్పు ప్రతులు

ఈనాడు, అమరావతి: మద్యం కుంభకోణంలో సిట్ తమపై దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రం దాఖలు చేసినందున బెయిలివ్వాలంటూ సీఎంఓ మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి(ఏ-31), ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి(ఏ-32), భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ(ఏ-33) చేసిన అభ్యర్థనలను విజయవాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. ఈ కారణంతో బెయిలివ్వలేమని తేల్చిచెప్పింది. ఆర్థిక నేరం కేసులో నిందితులకు ఈ దశలో బెయిలిస్తే దర్యాప్తునకు అవరోధం కలుగుతుందని స్పష్టంచేసింది. ఆర్థికనేరాల విషయంలో బెయిలు మంజూరు విషయంలో వ్యక్తిగత స్వేచ్ఛకు, సామాజిక ప్రయోజనాలకు మధ్య సమతౌల్యాన్ని చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. పిటిషనర్లు బెయిలుపై విడుదలైతే వాస్తవాలను దాచిపెట్టడం, సాక్ష్యాలను ధ్వంసం చేస్తారనే విషయాన్ని విస్మరించకూడదని తెలిపింది. భారీ స్థాయిలో సొమ్ము చేతులుమారిన ఇలాంటి కేసులో పిటిషనర్లకు బెయిలివ్వలేమని తేల్చిచెప్పింది. పిటిషన్లను కొట్టేసింది. ఏసీబీ కోర్టు న్యాయాధికారి పి.భాస్కరరావు ఇటీవల (మిగతా 3లో)

పంచాయతీలకు అధనపు భరోసా!

వ్యవసాయేతర భూములపై వసూలుచేసే ఫీజుల్లో దక్కనున్న వాటా

ఈనాడు, అమరావతి: నిధుల లేమితో ఇబ్బంది పడుతున్న గ్రామ పంచాయతీలకు శుభవార్త. వ్యవసాయేతర అవసరాలకు భూములు వినియోగించేందుకు ఇచ్చే అనుమతులపై పట్టణాభివృద్ధి సంస్థలు వసూలు చేసే ఫీజుల్లో 70% ఇకపై పంచాయతీలకు చెల్లించనున్నారు. దీనిపై ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేయనుంది. నాలా చట్టాన్ని రద్దు చేసిన ప్రభుత్వం వ్యవసాయేతర అవసరాలకు భూములు వినియోగించుకునేలా అనుమతుల కోసం దరఖాస్తుదారుల నుంచి ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ ఛార్జీల్లో అత్యధిక శాతం పంచాయతీలకు ఇవ్వాలని నిర్ణయించడం ఊరట కలిగించే అంశమని సర్పంచులు అభిప్రాయపడుతున్నారు.



పట్టణాభివృద్ధి సంస్థల ప్రయత్నాలకు గండి

పంచాయతీల పరిధిలో పెద్ద లేఅవుట్‌లు, భవన నిర్మాణాలకు సమీప పట్టణాభివృద్ధి సంస్థలు అనుమతులిస్తున్నాయి. ఇందుకోసం దరఖాస్తుదారుల నుంచి (మిగతా 3లో)

తపించారు.. 'మెగా' లక్ష్యాన్ని సాధించారు!

డీఎస్సీలో మూడు నుంచి ఐదేసి విభాగాల్లో ర్యాంకులు

రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన పలు జిల్లాల అభ్యర్థులు 15లో

అమెరికాకు పోస్టల్ సేవల తాత్కాలిక నిలిపివేత

కస్టమ్స్ కొత్త నిబంధనల్లో స్పష్టత లేకపోవడంతో తీసుకెళ్లేందుకు విమానయాన సంస్థల నిరాకరణ 13లో

100 డాలర్ల వరకూ విలువున్న వస్తువులు, లేఖలు, డాక్యుమెంట్ల సేవలు యథాతథం

బిర్సాముండా 150వ జయంత్యుత్సవాలు.. మోదీ నేతృత్వంలో కమిటీ

వెంకయ్యనాయుడు, జస్టిస్ ఎన్.వి.రమణలకు చోటు

చంద్రబాబు, రేవంత్, తెలుగు రాష్ట్రాల గవర్నర్లకు కూడా.. 13లో

ఏసీబీ సోదాల్లో బద్దలైన అవినీతి కోటలు

కార్మిక శాఖ అధికారి బాలునాయక్ అవినీతి రూ.40 కోట్లు! 15లో

ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ అరెస్టు

ఇదీ సంగతి!



ఈ రిపోర్ట్ భద్రపరచు.. అవసరం పడుతుంది!

అమిత్ షా ఆ తీర్పును చదివి ఉండాల్సింది


సల్వాజుడుంపై నిర్ణయం సుప్రీంకోర్టుది

ఉపరాష్ట్రపతి ఎన్నిక.. రెండు భావజాలాల మధ్య పోటీ

నా ప్రత్యర్థి ఆరెస్సెస్ మనిషి

నేను ప్రజాస్వామ్యవాదిని

పీటీఐ ఇంటర్వ్యూలో జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



దిల్లీ: దేశంలో ప్రజాస్వామ్య లోటు కనిపిస్తోందని, భారత రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోందని ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పీటీఐ వార్తా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో గతంలో తానిచ్చిన 'సల్వాజుడుం' తీర్పుపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ఆరోపణలపై స్పందించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో 'సల్వాజుడుం'ను రాజ్యాంగ విరుద్ధమైందిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రకటించకుండా ఉంటే దేశంలో నక్సలిజం 2020 నాటికే అంతమైపోయేదని అమిత్ షా ఆరోపించారు. మావోయిస్టులకు మద్దతుగా తీర్పులిచ్చారని విమర్శించారు. దీనిపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. అది సుప్రీంకోర్టు వెలువరించిన (మిగతా 3లో)

'ధర్మస్థల' కుట్రదారు.. చిన్నయ్య అరెస్ట్

పది రోజుల సిట్ కస్టడీకి న్యాయమూర్తి అనుమతి

కుట్రలో తాను పాత్రధారిని మాత్రమేనన్న పారిశుద్ధ్య కార్మికుడు!



చిన్నయ్య


మంగళూరు, న్యూస్‌టుడే: ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం కర్ణాటక రాష్ట్రం 'ధర్మస్థల'పై తప్పుడు ప్రచారానికి కారణమైన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు సీఎన్ చిన్నయ్య అలియాస్ చిన్నప్పను శనివారం ఉదయం ప్రత్యేక దర్యాప్తు దళం(సిట్) అధికారులు అరెస్టు చేశారు. అనంతరం దక్షిణకన్నడ జిల్లా బెళ్తంగడి అదనపు సివిల్, జేఎంఎఫ్‌సీ న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. నిందితుడిని విచారణ నిమిత్తం పది రోజుల సిట్ కస్టడీకి అప్పగించేందుకు (మిగతా 3లో)

కరివేపాకే కదా.. అని తీసిపారేయొద్దు!

రాష్ట్రంలో రూ.100 కోట్లపైనే వ్యాపారం

ఇతర రాష్ట్రాలతోపాటు దుబాయ్‌కు ఎగుమతి

ఈనాడు, అమరావతి: కరివేపాకు.. రూ.5 లేదా రూ.10 పెడితే ఓ చిన్న కట్ట లభిస్తుంది. అంతమాత్రాన దాన్ని తేలిగ్గా తీసిపారేయొద్దు. ఎందుకంటే.. కరివేపాకు ద్వారా రాష్ట్రంలో ఏటా రూ.100 కోట్ల వ్యాపారం జరుగుతోంది. గుంటూరు జిల్లా పెదవడ్లపూడి కరివేపాకు సాగుకు ఎంతో పేరుగాంచింది. అక్కడి రైతులు దీనిని వాణిజ్య పంటలా సాగు ఆరంభించారు. క్రమంగా ఇతర ప్రాంతాల్లోనూ భూములు లీజుకు తీసుకొని సాగుచేయడం మొదలుపెట్టారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, పెద్దపప్పూరుల్లో భారీ విస్తీర్ణంలో సాగవుతోంది. ప్రకాశం జిల్లా దర్శి, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు తదితర ప్రాంతాలతో పాటు, పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాల్లోనూ, తెలంగాణలోని హైదరాబాద్ శివార్లలో కొన్ని ప్రాంతాల్లోనూ సాగు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యానవనశాఖ లెక్కల ప్రకారం 3 వేల ఎకరాలకుపైగా పంట సాగులో ఉంది. రైతులు మాత్రం ఇంకా చాలా ఎక్కువ విస్తీర్ణంలో ఉందని చెబుతున్నారు. నవంబరు నుంచి (మిగతా 3లో)



పెదవడ్లపూడిలో సాగవుతున్న కరివేపాకు

ఐఐపీఎంకు భూముల కోసం అన్వేషణ

- విజయవాడ సమీపంలో 15 ఎకరాలు కోరిన సంస్థ ప్రతినిధులు

ఈనాడు, అమరావతి: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్(ఐఐపీఎం) ఏర్పాటుకు అవసరమైన భూముల కోసం అన్వేషణ సాగుతోంది. విజయవాడ సమీపంలో 15ఎకరాల భూమి కేటాయించాలని సంస్థ ప్రతినిధులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే కేంద్రం ప్రభుత్వం భవన నిర్మాణాలకు కొంత నిధులు ఇస్తుంది.

దేశంలోనే మూడోది..

ప్రస్తుతం దేశంలో అస్సాం, కర్ణాటకల్లో మాత్రమే ఐఐపీఎంలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోదవుతుంది. బెంగళూరులో ప్రస్తుతం పీజీ కోర్సులు మాత్రమే నిర్వహిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను సైతం నిర్వహించేందుకు వీలుంది. భూ కేటాయింపులు చేసి, నిర్మాణాలు పూర్తయ్యే వరకు శిక్షణ, పరిశోధన కార్యక్రమాలు నిర్వహించేందుకు విజయవాడలో చిన్న భవనంలో కార్యాలయం ఏర్పాటు చేస్తోంది. సహాయ ఆచార్యులు రసూల్ విజయవాడ కార్యాలయానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్సు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లాంటి కోర్సులను ప్రస్తుతం బెంగళూరు ఐఐపీఎంలో నిర్వహిస్తున్నారు. ఏపీలో ప్రాంగణం అందుబాటులోకి వస్తే యూజీలో 60, పీజీలో 30 సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

పంట మునిగిందన్న వ్యథతో..
కౌలు రైతు ఆత్మహత్య



మురళీకృష్ణ



ఇప్పటికీ వరద నీటిలో ఉండిపోయిన మురళీకృష్ణ అరటి, పసుపు తోటలు

కొల్లూరు, న్యూస్‌టుడే: వరదల కారణంగా పంట దెబ్బతినడంతో బాపట్ల జిల్లా కొల్లూరు మండలం పోతార్లంకకు చెందిన కౌలు రైతు ఈడ్పుగంటి మురళీకృష్ణ (37) ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఈ నెల 17న పురుగుల మందు తాగగా, స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. శనివారం గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయారు. అధికారులు, మృతుని కుటుంబసభ్యుల కథనం.. మురళీకృష్ణ ఆరు ఎకరాల భూమి కౌలుకు తీసుకుని అరటి, పసుపు, కంద పంటలు వేశారు. కృష్ణా నదికి ఇటీవల వచ్చిన వరదలతో వారం రోజులుగా పంట చేలు నీళ్లలోనే ఉన్నాయి. గత నాలుగేళ్లుగా కూడా సాగులో నష్టాలే వచ్చాయి. బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద తెచ్చిన అప్పులు, వడ్డీలు కలిపి సుమారు రూ.15 లక్షలకు మించిపోయాయి. ఈ రుణాలు తీర్చే దారి తెలియక మురళీకృష్ణ బలవన్మరణానికి పాల్పడ్డారు. మృతుడికి భార్య, 11, 7 ఏళ్ల వయసున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమర్‌వర్ధన్ తెలిపారు.

అడ్డగోలుగా రూ.18 కోట్ల అదనపు చెల్లింపులు

- జేజేఎంలో చేయని పనులకూ వైకాపా ప్రభుత్వంలో బిల్లులు
- అస్మదీయ గుత్తేదారు సంస్థలకు ఆయాచిత లబ్ధి
- రాష్ట్ర ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ ఆడిట్‌లో వెల్లడి

ఈనాడు, అమరావతి: గ్రామీణులకు కుళాయిల ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేసేందుకు ఉద్దేశించిన జలజీవన్ మిషన్ (జేజేఎం)లో గుత్తేదారులకు నిబంధనలకు విరుద్ధంగా రూ.18.11 కోట్ల అదనపు మొత్తాన్ని వైకాపా ప్రభుత్వంలో చెల్లించేశారు. గుత్తేదారు సంస్థలు కొన్న పైపులకు రూ.5.61 కోట్లకు బదులు రూ.23.72 కోట్లు జమచేశారు. దాదాపు పది పనుల్లో అదనపు చెల్లింపులు చేసినట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ ఆడిట్‌లో వెల్లడైంది.

ఖర్చు చేసిందే తక్కువ.. ఆపై పనుల్లో తీవ్ర జాప్యం

వైకాపా ప్రభుత్వం జలజీవన్ మిషన్‌ను నిర్లక్ష్యం చేసింది. కేంద్రం 27వేల కోట్లకు ప్రాజెక్టు మంజూరుచేస్తే... ఐదేళ్లలో రూ.4వేల కోట్లే ఖర్చుచేశారు. పథకానికి రాష్ట్ర వాటా నిధులివ్వలేదు. కేంద్రం ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు. 77,917 సింగిల్, మల్టీవిలేజ్ పనుల్లో ఐదేళ్లలో 23,227 పూర్తయ్యాయి. మిగిలిన పనులు గడువులోగా పూర్తిచేయడంలో తీవ్ర జాప్యమైనట్లు ఆడిట్ విభాగం గుర్తించింది.

అదనపు చెల్లింపులు ఇలా..

■ జీవోలు 8, 94 ప్రకారం గుత్తేదారు సంస్థలు కొన్న పైపులు, వాల్వులు, జాయింట్లకు నాణ్యత నియంత్రణ విభాగం పరిశీలించి ధ్రువీకరించాక మొత్తం ఖర్చుపై తొలిదశలో 60% చెల్లింపులు చేయాలి. కానీ గుత్తేదారు సంస్థలు దక్కించుకున్న పనుల మొత్తం ఒప్పంద విలువపై 60% మొత్తాన్ని గత ప్రభుత్వంలో చెల్లించేశారు. పది పనులకు పైపుల కొనుగోళ్లు, క్షేత్రస్థాయిలో చేయని పనులకూ కలిపి 60% చెల్లించారు. ఇలా రూ.5.61 కోట్లకు బదులు రూ.23.72 కోట్లు ఇచ్చేశారు. శ్రీకాకుళం జిల్లాలో కొన్ని పనులకు అదనపు చెల్లింపులు చేసినట్లు ఆడిట్ నివేదికలో అధికారులు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చాలా జిల్లాల్లో ఇలాగే అదనపు చెల్లింపులు చేసినట్లు తెలుస్తోంది. అస్మదీయ గుత్తేదారు సంస్థలకు అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో ఇంజినీర్లు అదనపు మేలు చేశారు.

■ ఉమ్మడి ఉభయగోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లో చేసిన జేజేఎం పనుల్లోనూ అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంజినీర్లు వీటిపై చూసీచూడనట్లు వ్యవహరించి గుత్తేదారులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూర్చారు. పలుచోట్ల యంత్రాలతో పనులు చేయించి మనుషులతో చేసినట్లుగా రికార్డుల్లో చూపారు. అభ్యంతరం చెప్పాల్సిన ఇంజినీర్లు బిల్లులు ప్రాసెస్ చేసేశారు. దీని వల్ల గుత్తేదారులకు కోట్ల రూపాయల అదనపు లబ్ధి చేకూరింది. అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎలా చెబితే ఇంజినీర్లు అలా తలూపారు.

కుమారుడిని ముందే అనుమానించిన తల్లి!

- ప్రవర్తన చూసి ప్రశ్నిస్తే.. దబాయించిన నిందితుడు
- క్రైమ్ వెబ్‌సిరీస్‌లు చూసి బాలుడి తప్పటడుగులు
- సహస్ర హత్య కేసులో సంచలన విషయాలు



హత్యకు ఉపయోగించిన కత్తి



నిందితుడు దొంగిలించిన క్రికెట్ బ్యాట్

ఈనాడు, హైదరాబాద్: ఎవరైనా తోటి పిల్లల వస్తువులపై మనసు పడితే తనకూ కొనివ్వాలని తల్లిదండ్రులను పోరుపెడతారు.. అతను మాత్రం ఇంట్లోకి చొరబడి ఎలా కొట్టేయాలో ప్లాన్ రాసుకున్నాడు. పిల్లలు తప్పు చేస్తూ దొరికిపోతే భయంతో పారిపోతారు.. అతను మాత్రం హత్య వరకూ వెళ్లాడు. పక్కింట్లో బాలికను చంపేసి కూడా బాధపడని అతడు.. అదేరోజు తన పెంపుడు కుందేలు చనిపోతే మాత్రం దిగాలు పడ్డాడు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడు పదో తరగతి విద్యార్థి ప్రవర్తన ఇది.

కళ్లు మూసుకొని కత్తితో పొడిచి..

కొన్ని రోజుల క్రితం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చిన నిందితుడు తానొకసారి ఆడి ఇస్తానని అడగ్గా.. అతడు అంగీకరించలేదు. దీంతో ఎలాగైనా దాన్ని కొట్టేయాలని నిర్ణయించుకున్నాడు. ఓటీటీలో క్రైమ్ వెబ్‌సిరీస్‌లు, యూట్యూబ్‌లో సీఐడీ సీరియల్స్ చూసిన అనుభవంతో దొంగతనానికి పథకం రాసుకున్నాడు. ఎవరైనా అడ్డొస్తే భయపెట్టాలని వంటగదిలోని కత్తి తీసుకొని బయలుదేరాడు. సహస్ర టీవీ చూస్తుండటంతో గుట్టుగా వెళ్లి బ్యాట్ తీసుకొని వెనుదిరిగాడు. ఈలోపు బాలిక గమనించి దొంగదొంగ అంటూ కేకలు వేస్తూ.. ఇంటి గుమ్మం వద్ద అతని చొక్కా పట్టుకొని వెనక్కి లాగింది. మీ డాడీకి చెబుతానంటూ బెదిరించింది. దీంతో భయపడిన బాలుడు కత్తితో విచక్షణరహితంగా పొడిచాడు. మెడపై తీవ్ర గాయం కావటంతో బాలిక నిర్జీవంగా పడిపోయింది. తరువాత బాలుడు కత్తిని అక్కడే నీళ్లతో కడుక్కొని, బ్యాట్ తీసుకొని తన ఇంటికి వచ్చాడు.

అమ్మ మీద ఒట్టు పెట్టి అబద్ధం..

ఇంట్లో తండ్రి, సోదరి ఉండటం చూసి.. రక్తపు మరకలు అంటిన చొక్కా కనబడకుండా అక్కడే ఆరేసిన మరో చొక్కాను అడ్డుపెట్టుకొని లోపలికి వెళ్లాడు. కత్తిని ఫ్రిజ్‌పై కవర్‌లో దాచాడు. దుస్తులు విప్పి వాషింగ్‌మెషిన్‌లో వేసి, స్నానం చేశాడు. తరువాత అతడు పెంచుకునే కుందేలు అపస్మారకస్థితికి చేరటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు అది చనిపోయినట్టు చెప్పడంతో దిగాలుగా ఇంటికి చేరాడు. అప్పటికే సహస్ర హత్య విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు అతన్ని విచారించగా.. తాను ఇంట్లోనే ఉన్నానని.. సహస్ర డాడీ..డాడీ అంటూ కేకలు వేయడం వినిపించిందని.. కరడుగట్టిన నేరస్థుడే ఇదంతా చేసి ఉంటాడని వారిని తప్పుదోవ పట్టించబోయాడు. కుమారుడి ప్రవర్తనలో మార్పును తల్లి పసిగట్టింది. ఎవరూ చెప్పకుండానే స్నానం చేయటం, దుస్తులు తానే ఉతుక్కోవడం చూసి.. 'సహస్ర హత్య విషయం నీకేమైనా తెలుసా' అని ప్రశ్నించింది. అయినా బాలుడు ఆమె మీద ఒట్టేసి తానేం చేయలేదంటూ అమాయకత్వం నటించాడు. నువ్వే నన్ను పోలీసులకు పట్టించేలా ఉన్నావంటూ తల్లిని దబాయించాడు.

క్రికెట్ బ్యాట్ కొనేందుకు డబ్బుల్లేవని..

బాలిక శరీరంపై కత్తిపోట్లు బలంగా లేవని, 14-15 ఏళ్ల వయసున్న వారు చేసి ఉంటారని పోస్టుమార్టం చేసిన వైద్యులు చెప్పారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు.. హత్య సమయంలో ఒక బాలుడు గోడ పక్కన అనుమానాస్పదంగా కనిపించాడని అపార్ట్‌మెంటులో ఉంటున్న ఒక విద్యార్థి చెప్పాడు. దాని ఆధారంగా బాలుడిని ఠాణాకు తీసుకెళ్లి ప్రశ్నించారు. 'క్రికెట్ బ్యాట్‌పై మోజు పడ్డాను. ఇప్పటికే మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. బ్యాట్ కొనివ్వమని అమ్మానాన్నలను ఇబ్బంది పెట్టకూడదని.. చోరీకి వెళ్లాను. దొంగతనం గురించి నా తల్లిదండ్రులకు చెబుతానని సహస్ర అనడంతో భయమేసి కత్తితో పొడిచాను' అని అంగీకరించాడు. అతన్ని సీసీఎల్ (చైల్డ్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్ విత్ లా) ప్రకారం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

తుదిశ్వాస వరకు పేదలపక్షానే పోరాటం

- సురవరంతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ప్రముఖులు
- ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శ



సురవరం పార్థివదేహానికి నివాళులర్పిస్తూ కంటతడి పెడుతున్న సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా.. చిత్రంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం, సీపీఐ నేతలు నారాయణ, కూనంనేని సాంబశివరావు, సురవరం సతీమణి విజయలక్ష్మి తదితరులు

హైదరాబాద్, న్యూస్‌టుడే: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని ఆయన నివాసంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు భాగం హేమంతరావు, కార్యవర్గ సభ్యులు సాబిర్ బాషా, శ్రీనివాసులునాయుడు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు సుధాకర్‌రెడ్డి సతీమణి డా.బీవీ విజయలక్ష్మి, కుమారులు నిఖిల్, కపిల్‌లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సురవరంతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పేదల కోసం తుదిశ్వాస వరకు పోరాడారని కొనియాడారు. భౌతికకాయం ఆసుపత్రి వద్దే ఉందన్న సమాచారంతో పార్టీ నేతలు అక్కడికి తరలివెళ్లారు. సురవరం మృతిపట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

మగ్దూం భవన్‌కు పార్థివదేహం..: సురవరం పార్థివదేహాన్ని గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. అమెరికాలో ఉండే పెద్దకుమారుడు నిఖిల్ శనివారం సాయంత్రం 4 గంటలకు ఇక్కడికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కేర్ ఆసుపత్రి నుంచి హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ వరకు సురవరం అంతిమయాత్ర చేపట్టనున్నారు. పార్థివదేహాన్ని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సందర్శనార్థం అక్కడే ఉంచుతారు. తరువాత గాంధీ ఆసుపత్రి వరకు అంతిమయాత్ర చేపట్టి, సాయంత్రం 5 గంటలకు పార్థివదేహాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా గాంధీ వైద్య కళాశాలకు అందజేస్తామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఇతర పార్టీల నాయకులు మగ్దూం భవన్‌లో నివాళులర్పిస్తారని చెప్పారు. కాగా శుక్రవారం రాత్రి సురవరం కళ్లను ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు అప్పగించారు.

ప్రజల కోసమే సురవరం తపించారు : సీఎం చంద్రబాబు

అనునిత్యం ప్రజల గురించి ఆలోచించిన వ్యక్తి సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన మరణవార్తపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా సానుభూతి తెలియజేశారు.

రైతులు, కార్మికుల పక్షపాతి: పవన్‌కల్యాణ్

'విద్యార్థి దశ నుంచి పోరాట పంథాలో నడిచిన సురవరం సుధాకర్‌రెడ్డి ఆ తర్వాత కాలంలో రైతులు, కార్మికుల పక్షాన బలంగా గళం వినిపించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు: జగన్

'సురవరం సుధాకర్‌రెడ్డి కమ్యూనిస్టు ఉద్యమంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకభూమిక పోషించారు. ఆయన మృతి తెలుగు రాష్ట్రాలకు తీరనిలోటు' అని వైకాపా అధ్యక్షుడు జగన్ సంతాపం వ్యక్తంచేశారు.

తాగునీటిలో పురుగుమందు కలిపిన ఉపాధ్యాయుడు

- దాన్ని తాగిన 11 మంది విద్యార్థులకు అస్వస్థత

భూపాలపల్లి, న్యూస్‌టుడే: తోటి ఉపాధ్యాయులతో నెలకొన్న విబేధాల నేపథ్యంలో ఓ ఉపాధ్యాయుడు తాగునీటిలో పురుగుమందు కలపగా.. ఆ నీరు తాగిన 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో ప్రభుత్వ పట్టణ గురుకుల విద్యాలయంలో చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ఉపాధ్యాయులతోపాటు మరో వ్యక్తిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులున్నారు. శుక్రవారం వంట గది పక్కన ఉన్న ఆర్వో ప్లాంటు సమీపంలోని స్టీల్ క్యాన్‌లోని నీటిని తాగిన విద్యార్థుల్లో కొందరు కడుపునొప్పితో బాధపడగా.. మరికొందరు వాంతులు చేసుకున్నారు. దీంతో 11 మందిని ఆసుపత్రికి తరలించారు. బాధిత విద్యార్థులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, పురపాలక కమిషనర్ శ్రీనివాస్ శనివారం పరామర్శించారు.

సుమోటో కులధ్రువీకరణ పత్రాలపై.. సమగ్ర పరిశీలన అవసరం

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విజ్ఞప్తి

ఈనాడు, అమరావతి: సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల వివరాల సేకరణకు సంబంధించి.. వీఆర్వోలపై ఒత్తిడి చేయడం సరికాదని ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు పేర్కొన్నారు. '2024 ఎన్నికలకు ముందు గత వైకాపా ప్రభుత్వ హయాంలో సరైన వివరాలు లేకుండా లక్షల ధ్రువీకరణ పత్రాలను వీఆర్వోల లాగిన్‌కు పంపారు. వాటిపై అభ్యర్థుల తండ్రి పేరు, డోర్ నంబర్లు కూడా లేవు. తప్పుడు సమాచారం ఉంది. అప్పుడే తీవ్రంగా వ్యతిరేకించాం. అదే విధానాన్ని ఇప్పుడూ కొనసాగిస్తున్నారు' అని శనివారం ఓ ప్రకటనలో వాపోయారు.

రేషన్ కార్డులే.. స్మార్ట్‌గా!

క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చేశాయి. తిరుపతికి సంబంధించిన కార్డులు స్థానిక పౌర సరఫరాల సహాయ అధికారి కార్యాలయానికి చేరాయి. తిరుపతి అర్బన్ పరిధిలో ఉన్న 102 రేషన్ దుకాణాల పరిధిలోని కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు అధికారి తెలిపారు. ఏటీఎం కార్డు తరహాలో ఉన్న వాటిపై రాజముద్రతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు, క్యూఆర్ కోడ్ ఉన్నాయి. ఏదైనా సమస్య వస్తే చెప్పుకొనేందుకు టోల్ ఫ్రీ నంబరు (1967)నూ ముద్రించారు. వీటిని 25 నుంచి రేషన్ దుకాణాల వద్దే ఉచితంగా అందించనున్నారు. – ఈనాడు, తిరుపతి



రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డు



మరో వైపు కుటుంబ సభ్యుల వివరాలు, టోల్‌ఫ్రీ నంబరు 1967తో..



పోటు కారణంగా గోదావరి నీరు సముద్రంలోకి నెమ్మదిగా ప్రవహిస్తుండటంతో అంతర్వేది సమీపంలోని పల్లిపాలెంలో నీట మునిగిన ఇళ్లు

గోదావరి వరద తగ్గుముఖం

లంక గ్రామాల్లో తొలగని ముంపు

పి.గన్నవరం, రాజోలు, సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గోదావరి వరద ప్రమాద హెచ్చరికలను అధికారులు ఉపసంహరించారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటకు సుమారు 13 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడిచిపెట్టారు. 2.23 గంటలకు 12,85,458 క్యూసెక్కులకు తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. శనివారం రాత్రి 7 గంటలకు 9.83 లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించారు. బ్యారేజీ వద్ద 11.70 అడుగుల నీటిమట్టం ఉంది. ఎగువన వరద తగ్గినప్పటికీ బ్యారేజీకి దిగువన వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి నదీపాయల్లో ఉద్ధృతి తగ్గలేదు. కోనసీమలోని లోతట్టు లంకభూములు, కాజ్‌వేలు, రహదారులపై వరద కొనసాగుతోంది. పుచ్చలంక గ్రామాన్ని వరద చుట్టుముట్టింది. రాజోలులోని నున్నవారిబాడవలో పలు ఇళ్లు జలదిగ్బంధంలో ఉన్నాయి.

వివేకా హత్య కేసు నిందితుడు గంగిరెడ్డి విడుదల

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు. మూడు రోజుల కిందట సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. బెయిల్ ఉత్తర్వులు అందడంతో చంచల్‌గూడ జైలు అధికారులు గంగిరెడ్డిని శనివారం విడుదల చేశారు. నాంపల్లి సీబీఐ న్యాయస్థానం ఆదేశాలతో 2023 మే 23 నుంచి ఆయన జైల్లో ఉన్నారు.



గంజాయి ఆకు పొడి

భువనేశ్వర్ విమానాశ్రయంలో రూ.4 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని బిజు విమానాశ్రయంలో శనివారం కస్టమ్స్ అధికారులు రూ.4 కోట్ల విలువ చేసే గంజాయి ఆకుపొడిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి విమానంలో గంజాయిని తీసుకొస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేసి, ప్యాక్ చేసిన పొడిని పట్టుకున్నారు. దీన్ని తెచ్చిన ఓ మహిళ, మరో పురుషుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎక్కువ మత్తునిచ్చే ఈ పొడిని విదేశాల నుంచి దిగుమతి చేసుకొని.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ప్రాథమికంగా తెలిసింది

గ్రహం అనుగ్రహం

24–8–2025 ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం; దక్షిణాయనం; వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్లపక్షం
పాడ్యమి: ఉ. 11-12 తదుపరి విదియ
పుబ్బ: రా. 2-34 తదుపరి ఉత్తర
వర్జ్యం: ఉ. 9-58 నుంచి 11-38 వరకు
అమృత ఘడియలు: రా. 7-56 నుంచి 9-35 వరకు
దుర్ముహూర్తం: సా. 4-35 నుంచి 5-27 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.5.47; సూర్యాస్తమయం: సా.6.18

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	37.0	26.0
ఒంగోలు	35.1	27.8
విజయవాడ	34.5	25.8
విశాఖపట్నం	34.4	27.8
నెల్లూరు	34.3	28.4
గుంటూరు	34.0	28.0
నరసాపురం	33.8	27.8
ఖమ్మం	33.4	24.0
తిరుపతి	33.2	23.6
శ్రీకాకుళం	33.0	27.0
విజయనగరం	33.0	26.0
కడప	33.0	25.0
కర్నూలు	32.6	24.1
అనంతపురం	32.3	23.7
హనుమకొండ	32.0	23.5
తాడేపల్లిగూడెం	31.7	27.4
నల్గొండ	31.5	23.4
రామగుండం	31.4	26.0
మహబూబ్‌నగర్	30.4	22.5
హైదరాబాద్	29.6	21.8

స్వచ్ఛ గ్రామాలు.. స్వచ్ఛ ఆలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

మెడిసిన్ తయారుచేసే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌ను నిషేధించి, ఈ-వ్యర్థాలను రీసైక్లింగ్ చేయిస్తాం. ఇళ్ల వద్దకే వాహనం పంపించి.. ప్లాస్టిక్, ఈ-వేస్ట్, ఇతర వ్యర్థాలను సేకరించి వాటికి డబ్బులిస్తున్నాం. మాకు సంపద సృష్టించడంతో పాటు ఆదాయాన్ని పంచడం తెలుసు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో 95, గ్రామీణ ప్రాంతాల్లో 48 శాతం చెత్త సేకరణ జరుగుతోంది. ఐదు లక్షల కుటుంబాలు కంపోస్ట్ తయారు చేసి, గార్డెనింగ్‌కు వినియోగిస్తున్నాయి. మరో 10.65 లక్షల మంది కిచెన్, టెర్రస్ గార్డెన్‌లతో ఆదర్శంగా నిలుస్తున్నారు. అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తాం. పురపాలక సంఘాలు మొదలుకొని అంగన్‌వాడీ కేంద్రాల వరకు స్వచ్ఛ పురస్కారాలు అందిస్తాం.

సూపర్‌హిట్ చేసి చూపించాం

నేను, పవన్ కల్యాణ్ ఆ రోజు సూపర్ సిక్స్ అని ముందుకొచ్చాం. చాలామంది సాధ్యం కాదన్నారు.. ఈరోజు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపించింది. ఒకటో తేదీన నూరు శాతం పింఛన్లు, 47 లక్షల మంది రైతులకు అన్నదాతా సుఖీభవ సాయం, మరమగ్గాలు, చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. త్వరలో నేతన్న భరోసా కింద రూ.25 వేలు ఇస్తాం. నాయీబ్రాహ్మణులు, సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు లబ్ధి చేకూర్చాం. ఉచిత బస్సు అంటే ఎగతాళి చేశారు. వారంలోనే కోటి మందికి పైగా మహిళలు ప్రయాణం చేశారు. డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి కార్యక్రమం చేపట్టాం. రూ.10 లక్షల కోట్ల విలువచేసే వివిధ ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నాం. ఇంతకన్నా సంక్షేమ పాలన ఉంటుందా?

భవిష్యత్తు మరింత ఆశాజనకం

ఒక్కో ఇటుక పేర్చుకుంటూ, ఒక్కో మెట్టు ఎక్కుతున్నాం. విదేశాల నుంచి పెట్టుబడులు, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నాం. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా రూ.12 వేల కోట్లు మంజూరు చేయించి, పనులు ప్రారంభించాం. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుంది. అక్టోబర్ నుంచి పేదలపై పన్నుల భారం తగ్గి, కొనుగోలు శక్తి పెరుగుతుంది. అభివృద్ధి, మెరుగైన జీవన ప్రమాణాలు సుస్థిర పాలనతో సాధ్యం. అందుకే వైకుంఠపాళిలా కాకుండా కొన్నాళ్లపాటు మాకే అవకాశమివ్వండి' అని సీఎం పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కొత్తగా బీమా

పారిశుద్ధ్య కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా వర్తించేలా యాక్సిస్ బ్యాంకు కొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చిందని చంద్రబాబు చెప్పారు. శాశ్వత ఉద్యోగి అయితే రూ.కోటి, తాత్కాలిక ఉద్యోగికి రూ.20 లక్షలు.. శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.కోటి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ.20 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురయితే 75 శాతం, కాంప్లిమెంటరీ ఎడ్యుకేషన్ గ్రాంట్ కింద రూ.8 లక్షల సాయం అందించనున్నారని వివరించారు. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో 55,686 మంది పారిశుద్ధ్య సిబ్బందికి ఈ బీమా భద్రత లభించనుందన్నారు. పురపాలకశాఖ ఉన్నతాధికారులు, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులతో పారిశుద్ధ్య కార్మికులకు బీమా పాలసీ పత్రాలను అందించారు. తొలుత పెద్దాపురం పట్టణంలోని కుమ్మరవీధి దొరయ్యపేటలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, చిన్నారులతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అందాయా లేదా అని ఆరా తీశారు. ఆటోగ్రాఫ్ అడిగిన ముగ్గురు విద్యార్థుల చొక్కాలపై సంతకాలు చేశారు. మహిళలతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం పట్టణంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పురపాలకశాఖ మంత్రి నారాయణ, ఎంపీలు ఉదయ శ్రీనివాస్, సానా సతీష్, ప్రభుత్వ విప్ యనమల దివ్య, పెద్దాపురం శాసనసభ్యుడు చినరాజప్ప, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

50 కుటుంబాల దత్తత

పెద్దాపురంలో లలితా రైస్ ఇండస్ట్రీస్‌కు చెందిన మట్టె శ్రీనివాస్, పట్టాభి ఆగ్రోఫుడ్స్ ఎండీ బీవీ కృష్ణారావు మార్గదర్శులుగా చెరో 25 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు వేదికపై ప్రకటించారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రం అందిస్తున్న సీఎం చంద్రబాబు. వేదికపై మంత్రి నారాయణ, ఎంపీలు సతీష్, ఉదయ్ శ్రీనివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యే దివ్య తదితరులు ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభకు హాజరైన జనం

అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం ఆయన దేశవ్యాప్తంగా ఉన్న అంతరిక్ష శాస్త్రవేత్తలు, విద్యార్థులు, విధానకర్తలనుద్దేశించి వీడియో మాధ్యమంద్వారా ప్రసంగించారు. 'మనం చంద్రుడు, అంగారకుడిని చేరుకున్నాం. ఇప్పుడు అనేక రహస్యాలు దాగున్న రోదసిలోని సుదూర తీరాలపై పరిశోధనలు చేయాల్సి ఉంది. దానివల్ల భవిష్యత్తు తరాలకు మరిన్ని వెలుగులు ప్రసాదించే అవకాశం దక్కుతుంది. అంతరిక్ష రంగంలో ఒకదాని తర్వాత మరో విజయం సాధించడం, మన శాస్త్రవేత్తలకు అనవాయితీగా మారిపోయింది. ఏ సరిహద్దు చివరిది కాదని మనకు విశ్వం చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు. 2040లో సొంతంగా అంతరిక్ష యాత్రలలో మన వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో ఏడాదికి 50 రాకెట్లను ప్రయోగించే స్థితికి మనం చేరుకోగలమా? అని శాస్త్రవేత్తలను ఆయన ప్రశ్నించారు. శాస్త్రవేత్తలు చేస్తున్న కృషితో త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించనున్నామని, మరి కొన్నేళ్లలో సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటామని ప్రధాని పేర్కొన్నారు. అంతరిక్ష విజన్‌లో భాగంగా తదుపరి తరం సంస్కరణలను తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ రంగం అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. అంతరిక్ష సాంకేతికతను శాస్త్రీయ ఆవిష్కరణలకే కాకుండా.. ప్రజల జీవనాన్ని మరింత సుఖమయం చేసే టూల్‌గా భారత్ చూస్తోందని వెల్లడించారు.

'ధర్మస్థల' కుట్రదారు.. చిన్నయ్య అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తి విజయేంద్ర అనుమతి మంజూరు చేశారు. పుణ్యక్షేత్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో తాను వందల మృతదేహాలను ఖననం చేశానని చిన్నయ్య ప్రకటించడంతో దేశవ్యాప్తంగా సంచలనమైన విషయం తెలిసిందే. రెండు నెలల కిందట చిన్నయ్య న్యాయస్థానం ముందు చెప్పిన మాటలను విశ్వసించి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు దళాన్ని ఏర్పాటు చేసింది. మృతదేహాలను ఖననం చేశామని చెప్పిన 17 చోట్ల తవ్వి చూసినా ఎలాంటి ఫలితం కనిపించలేదు. రెండు చోట్ల కొన్ని అస్థిపంజరాలు లభించినా అవి ఎప్పుడో పూడ్చి పెట్టిన స్థానికుల మృతదేహాలని భావిస్తున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు ప్రభుత్వం రూ.3 కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఇటీవల చిన్నయ్య యూటర్న్ తీసుకున్నాడు. 'నాకు ఒక పుర్రెను ఇచ్చి న్యాయస్థానంలో అప్పగించాలన్నారు. కొన్ని స్థలాలను చూపించి తవ్వించాలంటూ సూత్రధారి సూచించారు. నేను పాత్రధారిని మాత్రమే. సూత్రధారి వేరే ఉన్నాడు' అని ప్రాథమిక విచారణలో చిన్నయ్య వెల్లడించినట్లు సమాచారం. మండ్య జిల్లాకు చెందిన చిన్నయ్య ధర్మస్థల సమీప నేత్రావతి నదిలో మరణించిన వారి ఒంటిపై ఆభరణాలను దొంగిలించేవాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిట్ అధికారులు తమ నివేదికలో అన్ని అంశాలూ వెల్లడిస్తారని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ కొన్ని శక్తులు తెరవెనుక ఉండి ఆలయ ప్రతిష్ఠకు మసి పూసేందుకు ప్రయత్నించాయని ఇప్పటి అరెస్టుతో తేటతెల్లమైందన్నారు. ధర్మస్థల వ్యవహారంలో ప్రభుత్వ తీరు అనుమానాలకు తావిచ్చేలా ఉందని భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోవడంతోనే ఈ వ్యవహారం ఇంత తీవ్రస్థాయికి చేరిందని మండిపడ్డారు.

కరివేపాకే కదా.. అని తీసిపారేయొద్దు!

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి వరకు కరివేపాకు మెట్రిక్ టన్నుకు గరిష్ఠంగా రూ.30 వేల రూ.40 వేల వరకు ధర లభిస్తుంది. మిగిలిన సమయాల్లో రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. పంట సాగుకు ఎకరానికి ఏడాదికి రూ.లక్ష ఖర్చు అవుతుంది. దాదాపు 20 మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలతోపాటు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోయంబత్తూరు, ముంబయిలకు కలిపి నిత్యం 50-60 లారీల ఆకు తరలిస్తారు. ఒక్కో లారీలో సగటున నాలుగున్నర టన్నుల లోడు తీసుకెళతారు. ఇది రవాణా చేసే సమయంలోనూ ప్రతి 50-60 కి.మీ.లకు ఓసారి.. మొత్తం ఆకును నీటితో తడుపుతారు. లేకపోతే నల్లగా మారిపోయి, పనికిరాకుండా పోతుంది.

30 ఏళ్ల వరకు దిగుబడి..

రాష్ట్రంలో సాగుచేసిన కరివేపాకు.. గతంలో ముంబయి నుంచి ఫ్రాన్స్, జర్మనీ, దుబాయ్‌లకు ఎగుమతి అయ్యేది. ఇటీవల కాలంలో పురుగు మందుల వినియోగం పెరగడంతో.. ప్రస్తుతం దుబాయ్‌కు మాత్రమే ఎగుమతి అవుతోంది. ఈ పంట సాగు కోసం ఒకసారి విత్తనం వేస్తే.. 30 ఏళ్ల వరకు దిగుబడి చేతికి వస్తూనే ఉంటుందని రైతులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ కరివేపాకు సాగు ఆరంభించాలన్నా.. విత్తనాలను గుంటూరు జిల్లా పెదవడ్లపూడి నుంచే తీసుకెళతారు.

రూ.20 వాటర్ బాటిల్‌కు.. రూ.80 సేవా రుసుమా?

(మొదటి పేజీ తరువాయి)

అసహనం వ్యక్తం చేసింది. 'రెస్టారెంట్లు తమ వద్దకు వచ్చే కస్టమర్లపై మూడు విధాలుగా ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. ఆహార పదార్థాల విక్రయం, వాటిని వడ్డించడం, ఆహ్లాదకర వాతావరణం అందించడం...వీటన్నింటికీ ఛార్జీలు విధిస్తున్నాయి. ఆహ్లాదకర వాతావరణం కారణంతో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నాయి. రూ.20 వాటర్ బాటిల్‌కు రూ.100 వసూలు చేస్తున్నప్పుడు వినియోగదారుడు మళ్లీ ఎందుకు సేవా రుసుము చెల్లించాలి. వాటర్ బాటిల్‌కు రూ.80 ఎందుకు అదనంగా వసూలుచేస్తున్నారో చెబుతున్నారా?' అంటూ హైకోర్టు ధర్మాసనం మండిపడింది. కొన్నిరకాల హోటళ్లు, రెస్టారెంట్లలో వసూలు చేస్తున్న సేవా రుసుములు.. పన్నుల కిందికి రావని కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రకటించింది. వీటిని సేవా పన్నుగా పరిగణించడం పొరపాటేనని తెలిపింది. వాటి చెల్లింపులను వినియోగదారుడి అంగీకారానికే వదిలేస్తున్నట్లు అన్ని హోటళ్లలో బోర్డు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం బిల్లులో సేవా రుసుము గడిని ఖాళీగా వదిలేయాలి. అయినప్పటికీ హోటళ్లు ఇష్టారాజ్యంగా సర్వీస్ ఛార్జీలు విధిస్తున్నాయి.

కొత్త నైపుణ్యాలు.. నిలబెడతాయి!

(మొదటి పేజీ తరువాయి)


అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీనా అని చూడటం లేదు. తమకు నచ్చిన.. ఉద్యోగావకాశాలు, వార్షిక ప్యాకేజీ ఎక్కువ వచ్చే బ్రాంచి దొరికితే ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ చేరుతున్నారు. ముఖ్యంగా సీఎస్ఈ, అనుబంధ బ్రాంచీలపై ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల దాదాపు 13వేల వరకు సీట్లు మిగిలిపోగా.. అవి మూడు విడతల సీశాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ అవుతున్నాయి.

ఉద్యోగాలపై ఏఐ ప్రభావం..

కృత్రిమ మేధ(ఏఐ) ప్రభావం ఉద్యోగావకాశాలపై ఉన్నమాట వాస్తవం. దానివల్ల డేటాఎంట్రీ, బీపీఓ లాంటి పెద్దగా నైపుణ్యాలు అవసరంలేని ఉద్యోగాలు వచ్చే ఐదేళ్లలో కనుమరుగయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం అవసరం. నిన్నటి నైపుణ్యాలతో.. రేపటి మార్కెట్లో ఉద్యోగాలు సాధించడం కష్టమవుతుంది. అందువల్ల రేపటికి అవసరమయ్యే నైపుణ్యాలను ఈరోజు చదువులో నేర్చుకోవాలి. అయితే ఏఐతో కొత్త ఉద్యోగాలూ వస్తాయి. ఇంజినీరింగ్ పరిశ్రమ మారిపోతుంది. హ్యూమనాయిడ్లు(మానవ రోబోలు) వస్తాయి. వాటిని నియంత్రించాలన్నా.. సరిగా పనిచేయించాలన్నా మళ్లీ మానవ వనరులు అవసరం. అలా ఉద్యోగాల స్వరూపం నిరంతరం మారుతూనే ఉంటుంది.

ఏ బ్రాంచీలో చేరినా ఏఐ..

ఎన్ఐటీలు రెండేళ్లకోసారి సిలబస్‌లో మార్పులు, చేర్పులు చేస్తుంటాయి. ఒకప్పుడు బీటెక్ తొలి ఏడాదిలో కేవలం ప్రాథమికాంశాలైన గణితం, రసాయన, భౌతిక శాస్త్రాలు వంటివి బోధించేవాళ్లం. ఇటీవల కొత్త నైపుణ్యాలైన ఏఐ, డేటా స్ట్రక్చర్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ వంటివాటిని నేర్పుతున్నాం. జాతీయ నూతన విద్యావిధానం-2020 సిఫారసుల మేరకు మల్టీ డిసిప్లినరీ కోర్సులుగా మారుస్తున్నాం. దానివల్ల ఏ బ్రాంచీలో చేరినా ఏఐ, బిగ్‌డేటా, డేటాసైన్స్ లాంటివి కూడా నేర్చుకోవచ్చు. ఇక ఐఐటీల్లో ఆచార్యులే సిలబస్ నిర్ణయిస్తారు.



మిమ్మల్ని భయపెట్టేది మీ అసమర్థత కాదు

కొత్త పని చేపట్టడానికి భయపడుతున్నారంటే అది మీ అసమర్థత వల్ల కాదు, మీకు అందులో అనుభవం లేకపోవడం వల్ల మాత్రమే. ఓ పని మొదలుపెట్టిన తర్వాతే మీ సమర్థత మీకు తెలిసొస్తుంది, అనుభవమూ మీ సొంతమవుతుంది. అందుకే భయాలను అధిగమించి తొలి అడుగు వేయండి. ఆ తర్వాత మీరే ఆశ్చర్యపోయేలా మీ ప్రయాణం ఉంటుంది.

- నిక్కీ ఫ్లెమింగ్, బుక్ రివ్యూయర్

అమిత్ షా ఆ తీర్పును చదివి ఉండాల్సింది

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు అని పేర్కొన్నారు. "అమిత్ షాతో నేను ప్రత్యక్ష వివాదంలోకి దిగాలని కోరుకోవడం లేదు. ఆయన పేర్కొన్న 'సల్వా జుడుం' తీర్పునకు నేను రచయితను మాత్రమే. తీర్పు వెలువరించింది సుప్రీంకోర్టు. నాటి 40 పేజీల తీర్పును హోం మంత్రి చదివి ఉంటే అలా మాట్లాడేవారు కాదు. అంతకు మించి నేనేమీ మాట్లాడదలచుకోలేదు. మనం చేసే వాదనలో మర్యాద ఉండాలి" అని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..

- ఉపరాష్ట్రపతి ఎన్నికలో పోటీ జరుగుతున్నది నాకు, ఎన్డీఏ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్‌కూ మధ్య కాదు. ఇది రెండు భావజాలాల మధ్య జరుగుతున్న పోటీ. నా ప్రత్యర్థి అచ్చంగా ఆరెస్సెస్ మనిషి. నేను ఆ భావజాలానికి చాలా దూరం. నేనొక ఉదార రాజ్యాంగ ప్రజాస్వామ్య వాదిని. ప్రజాస్వామ్యమంటే వ్యక్తుల మధ్య స్పర్థ కాదు. ఆలోచనల సంఘర్షణ. ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య సత్సంబంధాలు ఉండాలని నేను కోరుకుంటాను.
- ఎన్డీయే, ఇండియా కూటములతో పాటు పలు ప్రాంతీయ శక్తులకు చెందిన ఎంపీలందరి మద్దతునూ నేను అభ్యర్థిస్తాను. ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేది రాజకీయ పార్టీలు కాదు. గౌరవ పార్లమెంటు సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజి ఎన్నుకుంటుంది. మీ విచక్షణ శక్తిని వినియోగించి ఓటేయండని ప్రతి ఒక్క ఎంపీకీ లిఖిత అభ్యర్థన పంపుతున్నాను.
- దేశంలో కుల గణన జరగాలి. ఎంత శాతం మందికి ప్రభుత్వ సాయం అవసరమన్నది తెలియాలంటే కులగణన తప్పనిసరి.
- 'సామ్యవాద', 'లౌకిక' అనే మాటలు 42వ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలోకి చేరాయి. ఆ సవరణ అనంతరం అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం మనం మరువకూడదు. ఇప్పటి భాజపాకు పూర్వ రూపమైన జనసంఘ్ కూడా భాగస్వామిగా ఉన్న నాటి ప్రభుత్వం ఆమోదించిన మాటలపై ఇప్పుడు వివాదం ఎందుకు లేవదీస్తున్నారో అర్థం కావడం లేదు. సామ్యవాదం, లౌకికవాదం అన్నవి మన రాజ్యాంగంలో అంతర్గతంగా ఉన్న భావనలు. 42వ రాజ్యాంగ సవరణ ఆ భావనల్ని రెండు మాటల రూపంలో అభివ్యక్తీకరించింది... అంతే.
- పార్లమెంటు సమావేశాల్లో తలెత్తే ప్రతిష్టంభనలూ ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియలో భాగమే. సభ్యునికి మాట్లాడే అవకాశం దక్కనప్పుడు ఇలాంటివి సహజం. ప్రతిష్టంభన సృష్టించడం ద్వారా సభ్యుడు తాను చెప్పదలచుకున్నది చెబుతున్నాడని అర్థం చేసుకోవాలి. అయితే ప్రతిష్టంభన అన్నది ఆవశ్యకమని నేను చెప్పడం లేదు.
- మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేడ్కర్‌లలో ఎవరు గొప్ప అన్న వాదన కృతకమైనది. ఈ ముగ్గురు మహానేతలూ పరిపూర్ణ ప్రజాస్వామ్య, గణతంత్ర వాదులు. వారిని విభజించి చూడటం దేశానికి మేలు చేయదు.
- విదేశాల్లో దాగిన నల్లధనం మనందరి సొత్తు. దాన్ని స్వదేశానికి రప్పించాలి. విదేశాల్లో దాగిన నల్లధనంపై నేను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న రోజుల్లో వెలువరించిన తీర్పును బాగా సమర్థించిన వారు ఎల్.కె. ఆడ్వాణీ. ఆయన ఆ తీర్పును చేతబూని దేశవ్యాప్తంగా ప్రచారం సాగించారు కూడా.
- రాజ్యాంగ పరిరక్షణలోనే ఇప్పటి వరకూ నా జీవితం గడిచింది. ప్రస్తుతం సవాళ్లు ఎదుర్కొంటున్న మనదేశ రాజ్యాంగాన్ని సమర్థించే, సంరక్షించే అవకాశం నాకివ్వాలని నేను కోరుతున్నాను.

మీ ఇల్లే... పింఛను ఇస్తుంది!

(మొదటి పేజీ తరువాయి)

వడ్డీతో కాలం గడిపేయవచ్చనుకుంటారు. కానీ ఇలాంటి సందర్భంలో సొంతింటిని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది. అద్దె ఇంట్లో ఉండాలి. లేదంటే పిల్లల దగ్గర ఉండాలి. అలా సర్దుకుని ఉండటానికి కొందరికి మనసొప్పదు. ఇల్లు అమ్మితే వచ్చిన డబ్బు కొంతకాలానికే ఖర్చయిపోవచ్చు. పిల్లలకు, వారి పిల్లలకు డబ్బు అవసరం వచ్చినప్పుడు మీ దగ్గర ఉన్నది ఇవ్వాల్సి రావచ్చు. అప్పుడు మీ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇల్లంటే ఇటుకల పేర్పు కాదు.. దాంతో భావోద్వేగాలు ముడిపడి ఉంటాయి. జీవితకాల కష్టం ఉంటుంది. పైసాపైసా చేసిన పొదుపు ఉంటుంది. 'ఇంటిని అమ్మేయాలి' అన్న ఆలోచనే చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. అలా కాకుండా ఇంటిని బ్యాంకుకు రివర్స్ మార్ట్‌గేజ్ చేస్తే.. మీరు బతికినంతకాలం అందులోనే ఉండొచ్చు. ఆ ఇంటికి మీరే యజమానిగానూ కొనసాగుతారు.

ఇక్కడ రివర్స్ ఈఎంఐలు

సాధారణంగా బ్యాంకు నుంచి రుణం తీసుకుంటే నెలవారీ వాయిదాల్లో బాకీ తీర్చాలి. ఇంటిని తాకట్టు (మార్ట్‌గేజ్)పెడితే రుణమిస్తాయి. కానీ ఈఎంఐలు ఎలా చెల్లిస్తారు.. మీ ఆదాయం ఆధారాలు చూపాలని బ్యాంకులు అడుగుతాయి. రివర్స్ మార్ట్‌గేజ్‌లో అలాంటి ఇబ్బందులు ఉండవు. మీకు ఈఎంఐల రూపంలో బ్యాంకులే డబ్బులు చెల్లిస్తాయి. ఇంటి విలువ ఆధారంగా ఈ మొత్తం ఎంతన్నదీ ఆధారపడి ఉంటుంది.

బాకీ తీర్చేది ఎలా?

- రివర్స్ మార్ట్‌గేజ్ తీసుకున్నవారి మరణం తర్వాత లేదంటే శాశ్వతంగా ఆ ఇంటిని వదిలిపెట్టి వెళ్లాక బ్యాంకులు ఆ ఇంటిని విక్రయిస్తాయి.
- ఈఎంఐల రూపంలో ఇచ్చిన మొత్తాన్ని, వడ్డీని మినహాయించుకుని మిగిలింది వారసులకు చెల్లిస్తాయి.
- తమ ఇల్లు తమకు కాకుండా పోతుందని వారసులు ఆందోళన చెందాల్సిన అవసరం కూడా అక్కరలేదు. వారసులే ఆ మొత్తాన్ని చెల్లించి ఇంటిని తీసుకోవచ్చు.
- అద్దెకు ఇచ్చిన ఇళ్లను, వారసత్వంగా వచ్చినవాటిని బ్యాంకులు పరిగణనలోకి తీసుకోవు.
- రివర్స్ మార్ట్‌గేజ్ కోసం దరఖాస్తుదారు గుర్తింపు కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, అడ్రస్‌ప్రూఫ్, ఇంటి పత్రాలు, ఇంటి ఫొటో, దరఖాస్తుదారు ఫొటోతో పాటు..విద్యుత్తు, ఆస్తిపన్ను చెల్లింపుల రసీదులు బ్యాంకులకు ఇవ్వాల్సి ఉంటుంది.
- భవనం కట్టి ఎన్నేళ్లయింది.. దాని మిగతా జీవితకాలం ఎంతన్నది పరిగణనలోకి తీసుకుంటారు.

- ఈనాడు, హైదరాబాద్

జగన్ నాకెప్పుడూ ఏ పనీ చేయాలని చెప్పలేదు

మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: జగన్ తనకెప్పుడూ ఏ పనీ చేయాలని చెప్పలేదని, సిట్ అధికారులు విచారణకు మళ్లీ పిలిస్తే వెళ్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో కొత్త కంపెనీలే రాలేదన్నారు. తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారని వాపోయారు. మద్యం కుంభకోణం ఆరోపణలపై సిట్ అధికారులు విచారిస్తున్న నేపథ్యంలో తిరుపతిలో శనివారం ఆయన తన కుమార్తె కృపాలక్ష్మితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఆరోపణలు నిజమైతే దేవుడే శిక్షిస్తాడన్నారు. ఓ విలేకరి ప్రశ్నలు అడుగుతుంటే తనను రెచ్చగొట్టొద్దని వేలు చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న నారాయణస్వామి, పక్కన కుమార్తె కృపాలక్ష్మి

ఆ అత్యున్నత స్థాయి వ్యక్తి ఎవరో?

కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ ప్రశ్నలు

ఈనాడు, అమరావతి: 'వైకాపా ప్రభుత్వంలో అప్పటి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కంటే అత్యున్నత స్థాయిలో ఉన్నదెవరు? మద్యం కుంభకోణంలో భాగంగా సిట్ తర్వాత ప్రశ్నించేది ఎవర్ని?' అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ శనివారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. నారాయణస్వామిని సిట్ శుక్రవారం విచారించినప్పుడు...'నాకేం తెలియదు...అన్నీ అత్యున్నత స్థాయి నిర్ణయాలు' అని సమాధానం చెప్పినట్లుగా వచ్చిన వార్తలపై మాణికం ఠాగూర్ స్పందించారు. 'ఏపీలో మద్యం కుంభకోణం అతిపెద్ద స్కాముల్లో ఒకటిగా మారింది. గత ప్రభుత్వంలో నగదు లావాదేవీలతో అవినీతికి పాల్పడ్డారు' అని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీలకు అధనపు భరోసా!

(మొదటి పేజీ తరువాయి)

వసూలు చేస్తున్న వివిధ ఫీజుల్లో కొంత మొత్తం నిబంధనల ప్రకారం పంచాయతీలకు కేటాయించాల్సి ఉన్నా చాలాచోట్ల అమలుకు నోచుకోవడం లేదు. ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీలను పూర్తిగా తమ ఖాతాల్లోనే వేసుకోవడానికి పట్టణాభివృద్ధి సంస్థలు ప్రయత్నించాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ గట్టిగా అడ్డుకోవడంతో ఆ ప్రయత్నాలు ఫలించలేదు. వ్యవసాయేతర అవసరాలకు భూముల వినియోగంపై విధించే ఫీజులు పంచాయతీలకు వచ్చేలా పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకెళ్లారు. ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీల కింద గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు అదే ప్రాంతంలో అభివృద్ధి పనులకు విధిగా ఖర్చు చేయనున్నారు.

దర్యాప్తు పూర్తయిందని.. బెయిలివ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ఆ ప్రతులు తాజాగా అందుబాటులోకి వచ్చాయి.

90 రోజులకుపైగా కస్టడీలో ఉన్నాం.. బెయిలివ్వండి

ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీలు బెయిలివ్వాలని వేర్వేరుగా పిటిషన్లు వేశారు. 90 రోజులకు పైగా కస్టడీలో ఉన్నామన్నారు. సిట్ అధికారులు అభియోగపత్రం దాఖలు చేసినందున బెయిలు పొందేందుకు తాము అర్హులమని చెప్పారు.

వ్యూహరచన సమావేశాల్లో ధనుంజయరెడ్డి

ధనుంజయరెడ్డి పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సిట్/సీఐడీ తరఫు ప్రత్యేక పీపీ వాదనలు వినిపిస్తూ.. 'మద్యం కుంభకోణంలో ఆయన కీలకపాత్ర పోషించారు. సిండికేట్ నిర్ణయాలు, వాటి అమలులోనూ ఆయనది చురుకైన పాత్ర. వ్యూహరచన చేసే ఉన్నతస్థాయి సమావేశాల్లో పాల్గొన్నారు. నేరఘటన నుంచి వచ్చిన సొమ్ముతో కుటుంబసభ్యుల పేరున ఆస్తులు కూడబెట్టారు. దర్యాప్తు పూర్తయిందన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదు. దర్యాప్తు కీలక దశలో ఉంది. తెలంగాణలో ఇటీవల రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ముడుపుల సొమ్ము ఎక్కడికి చేరిందో తేల్చేందుకు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపాం' అని వాదించారు.

విధాన రూపకర్తలకు.. అమలు ఏజెన్సీలకు మధ్య వారధి

కృష్ణమోహన్‌రెడ్డి పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ.. 'నేరపూరిత కుట్రలో ఓఎస్డీగా ఆయన కీలక భూమిక పోషించారు. మద్యం విధానం రూపకర్తలకు, అమలుచేసే ఏజెన్సీలకు మధ్య వారధిగా వ్యవహరించారు. ఆర్డర్ ఫర్ సప్లై(ఓఎఫ్ఎస్) విధానాన్ని మాన్యువల్‌లోకి తీసుకొచ్చేందుకు జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. మద్యం ముడుపుల వసూళ్లకు పాల్పడి, ఆ సొమ్ముతో ఆస్తులు కూడబెట్టారు' అని తెలిపారు.


ముడుపుల వసూలు వ్యవస్థను గోవిందప్ప తీసుకొచ్చారు

గోవిందప్ప బాలాజీ బెయిలు పిటిషన్‌కు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తూ 'నేరపూరిత కుట్ర అమలుకు ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి, ఇతర నిందితులతో గోవిందప్ప సమావేశాల్లో పాల్గొన్నారు. మద్యం డిస్టిలరీల నుంచి రూ.3,200 కోట్ల సొమ్ము ముడుపులు రూపేణా రాబట్టేందుకు భాగస్వామి అయ్యారు. సిండికేట్‌లో గోవిందప్ప బాలాజీ భాగస్వామి అని ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్ వాంగ్మూలాలిచ్చారు. ముడుపుల వసూలు వ్యవస్థను గోవిందప్ప తీసుకొచ్చారని పలు డిస్టిలరీ యజమానులు వాంగ్మూలం ఇచ్చారు. పోలీసు కస్టడీలో ఆయన సహకరించలేదు. గోవిందప్ప ఇల్లు, కార్యాలయంలో పోలీసులు.. 14 ఎలక్ట్రానిక్ పరికరాలు సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు. నివేదికలు రావాల్సి ఉంది' అని వాదించారు. ముగ్గురి బెయిలు పిటిషన్లను కొట్టేయాలని కోరారు.

ట్రాఫిక్ చలానా పేరుతో సైబర్ మోసం

బాధితుడి ఖాతా నుంచి రూ.1.36 లక్షలు మాయం

వీర్లపాలెం (దుగ్గిరాల), న్యూస్‌టుడే: మీ వాహనంపై ఉన్న ట్రాఫిక్ చలానా చెల్లించాలంటూ మొబైల్‌కు మెసేజ్ పంపిన సైబర్ మోసగాళ్లు.. ఏకంగా రూ.1.36 లక్షలు కాజేశారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం వీర్లపాలేనికి చెందిన ఆళ్ల నిరంజన్‌రెడ్డి హోటల్ నిర్వహిస్తున్నారు. ఆయన సెల్‌ఫోన్‌కు శుక్రవారం రాత్రి ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినందున మీ వాహనంపై చలానా ఉంది. వెంటనే దాన్ని చెల్లించాలంటూ రాష్ట్ర పోలీసులు పంపినట్లుగా ఏపీకే ఫైల్‌లో మెసేజ్ వచ్చింది. సమాచారం కోసం కింద ఇచ్చిన లింక్‌ను క్లిక్ చేయాల్సిందిగా అందులో ఉంది. దాన్ని క్లిక్ చేయడంతో ఓ యాప్ డౌన్లోడైంది. దాన్ని తెరిస్తే ఓటీపీ చెప్పాలని వచ్చింది. దీంతో అనుమానం వచ్చిన నిరంజన్‌రెడ్డి అక్కడితో ఆ ప్రక్రియను ఆపేశారు. కానీ, శనివారం ఉదయం ఆయన క్రెడిట్ కార్డు నుంచి రూ.61 వేలు ఒకసారి, రూ.32 వేలు మరోసారి డబ్బులు తీసుకున్నట్లు సందేశాలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయన.. కార్డును బ్లాక్ చేయించారు. ఈ ప్రక్రియ ముగిసే లోపే మరో రూ.20,999 తీసుకున్నట్లు సందేశం వచ్చింది. ఆ డబ్బుతో ఆన్‌లైన్‌లో ఫోన్లు కొనుగోలు చేసినట్లు సందేశాలు వచ్చాయి. ఇలా పలు దఫాలుగా మొత్తం రూ.1.36 లక్షలు కాజేశారు. ఈ ప్రక్రియ జరుగుతున్నంత సేపు నిరంజన్‌రెడ్డి ఫోన్‌కు సుమారు 2 వేల మెసేజ్‌లు వచ్చాయి. బ్యాంకులో డబ్బు తీసినట్లు వచ్చిన మెసేజ్‌లు కనిపించకుండా ఉండేందుకే సైబర్ నేరస్థుడు ఈ ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది. విచారణ చేపట్టిన సైబర్ క్రైం పోలీసులు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఈ నేరానికి పాల్పడినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.



ట్రాఫిక్ చలానా చెల్లించాలంటూ వచ్చిన సందేశం

ఈనాడు

ఏడిస్తేనే మంచిది

'ఏడకెంటి గుసగుసలు పాసుపులకు ఎరుక' అన్నారు కవి మల్లెమాల. 'వెక్కిళ్ల బుసబుసలు తలదిళ్లకు ఎరుక' అనేది కూడా జతపడే వాక్యం. మొదటిది ఒంటిగా కలిసే వేళ- రెండోది ఒంటిగా కుమిలే వేళ. ప్రవరుడిపై విసిరిన వలపు వలకు ఫలితం దక్కలేదు. దాంతో వరూధిని 'వేదన నెపంబిడి తీయని కంఠ ధ్వనితో ఏడ్చింది' అన్నాడు మనుచరిత్రలో పెద్దన. తనను కాదని సవతికి మొగుడు పట్టం కట్టాడు. పారిజాతాన్ని సొగసుగా ఆమె సిగలో చుట్టాడు. అంతే! తలదిండే ఖర్మ... మొత్తం పడకగదే దద్దరిల్లింది- సత్యభామ విసవిసలతో, రుసరుసలతో! నంది తిమ్మన మాటల్లో చెప్పాలంటే- 'కోప దవానలంబుచే ఆమె గాసిలి ఏడ్చింది'. ఎంతకూ తనపై మోజు చూపని వసురాజు తీరుతో క్షోభపడింది గిరిక. ఆమె రోదన కాంభోజి రాగంలో సుస్వరంగా సాగిందన్నాడు వసుచరిత్రలో భట్టుమూర్తి. ఏడుపొక సాధనం- పసివాళ్లకు. ఏడుపొక ఆయుధం- జవరాళ్లకు. దానాదీనా 'అల్లసాని పెద్దన అల్లిబిల్లిగా... ముక్కుతిమ్మన ముద్దుముద్దుగా.. భట్టుమూర్తి బావురుమంటూనూ ఏడ్చారు' అనే చలోక్తి లోకంలో ప్రాచుర్యంలోకి వచ్చింది.

ఫలానా బోట- అని తెలియదు కానీ, మనసనేది ఎక్కడో లోతట్టు ప్రాంతాల్లోనే ఉండి ఉంటుంది. అందుకే చిన్నపాటి విరహాల వరదకే నిండా మునిగిపోయి, కావ్య కన్యకలతో కన్నీరు పెట్టిస్తూ ఉంటుంది. అయినా కాకపోయినా, వారికి కష్టమొచ్చి ఏడిస్తే కవులు కామెడీ చేయడం ఏమిటయ్యా.. అంటే 'అవన్నీ తెచ్చిపెట్టుకొనే దుఃఖాలు..' అన్నారు తాపీ ధర్మారావు. అయినా సరే, తాపీగా చెప్పుకొనే విషయం కాదది- 'నిన్ను నిన్నుగా ప్రేమించుటకు, నీకోసమే కన్నీరు నించుటకు నేనున్నానని నిండుగ పలికే..' మగువ తోడుగా ఉండటం- మగవాడికి మహాభాగ్యం' అని తేల్చి చెప్పారు శ్రీశ్రీ. అది అక్షరసత్యం. కన్నీరు 'ఎవరికోసమో' అయితే- అది దివ్యం. ఎవరి 'వల్లనో' అయితే- అది దైన్యం. కాబట్టి ఏడిపిస్తే కాదు- తమకు ఏడుపొస్తేనే ఏడ్వాలంటారు. అప్పుడే అది దివ్యం, అమూల్యం అవుతుంది. స్త్రీలే కాదు లోకంలో పురుషులు విలవిల ఏడుస్తూనే ఉంటారు- కాకపోతే చాటుగా! 'గుండెమంటలారిపే చన్నీళ్లు కన్నీళ్లు' అని గుర్తిస్తే గుండె కుదుటపడుతుంది. రెప్పపాటున నిలిచి నిప్పులా కాలిన నీటిచుక్క చెంపలపై జారితే చల్లబడుతుంది.

భార్య ఒడిలో తలదూర్చి తనివితీరా ఏడిస్తే ఎంత సుఖంగా ఉంటుందో బాగా తెలిసినా- అలా వెక్కి వెక్కి ఏడవాలంటే పురుషపుంగవులకు మొహం చెల్లదు. 'మట్టమల్లె కష్టమొస్తె కళ్లనీళ్లు పెట్టుకుంటూ కాళ్లు కడిగి స్వాగతించకోయ్.. ఒక్క చిన్న నవ్వు నవ్వి సాగనంపకుండ- లేదంటే నేవ చేయకోయ్' అని సిరివెన్నెల చెప్పిన సూత్రాన్ని వారు బింకంగా అనుసరిస్తారు. అదీ అందరివల్లా కాదు. కాబట్టే దుఃఖం కమ్ముకున్నప్పుడు 'వెక్కి వెక్కి నవ్వుతూ' దాన్ని చులకన చేయమన్నారాయన. పుత్తడిబొమ్మ పూర్ణమ్మ 'బలబల కన్నుల కన్నీరొలికెను కన్నుల తుడుచుక కలకల నవ్వెను' అంటూ గురజాడ చెప్పింది- ఇంచుమించుగా అదే! అయినా ఇదంతా గజిబిజి వ్యవహారం అనుకునేవారంతా హాయిగా మా 'గైడెడ్ మెడిటేషన్'లో గుండెలు అవిసేలా భళ్లున ఏడుద్దురుగాని రండి- అని పిలుస్తున్నారు హైదరాబాద్‌లోని 'ది క్రై క్లబ్'వారు. జీవితంలో ఒత్తిళ్లు, ఉద్యోగాల్లో సవాళ్లతో సతమతమయ్యేవారు ఎందరో డబ్బు కట్టి మరీ చేరి, కడుపారా ఏడ్చి ఏడ్చి త్వరగానే తేరుకుంటున్నారట- భోరున వర్షించి తేలికపడిన కారుమబ్బుల్లా..! అంతే. తప్పదు మరి!




మానవ వివేకానికి ఏఐ పరీక్ష!

కృత్రిమ మేధ(ఏఐ) అన్ని రంగాలనూ ఉప్పెనలా తాకుతోంది. తక్కువ సమయంలో మెరుగైన ఉత్పత్తిని, సేవలను అది సాధించవచ్చనే దిశగా ప్రత్యేక అధ్యయనాలు జరుగుతున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు పోతాయేమోనని భయాందోళనలు నెలకొన్నాయి. ఏఐ ప్రభావం ఏయే రంగాలపై ఎంతమేర ఉంటుందనేది ఇప్పటికైతే నిర్దిష్టంగా తెలియదు. భావితరాన్ని తీర్చిదిద్దే విద్యారంగంలో సైతం కృత్రిమ మేధ ప్రవేశిస్తోంది. ఇదెంతవరకు అభిలషణీయం అనేది చర్చనీయాంశం.

భారతీయ సంస్కృతి గురుశిష్య పరంపరకు పుట్టినిల్లు. గురువు ద్వారా నేర్చుకొన్నదే విద్య అనేది నాటి భావన. వేదాలు మౌఖికంగానే ఒక తరం నుంచి మరొక తరానికి అందాయి. ఏ కాలంలోనైనా ఏ దేశంలోనైనా గురుశిష్య సంబంధాలు, సంవాదాల ద్వారానే విద్యాభివృద్ధి, విషయాభివృద్ధి జరిగాయి. మనం ఎంతో గొప్పగా చెప్పుకొనే గ్రీకు తత్వశాస్త్రం గురుశిష్యుల సంవాదం ద్వారానే స్థిరపడింది. దీనికి ఆద్యుడైన ప్లేటో కూడా తాను బోధించినంత మాత్రాన దేన్నీ ప్రమాణంగా స్వీకరించాల్సిన అవసరం లేదని, చర్చ ద్వారానే నిజాన్ని నిగ్గు తేల్చాలని స్పష్టంచేశారు. అందుకని, గురువు పాత్రను తగ్గించి, ఆ స్థానంలో యంత్రాన్ని ఉంచే ప్రయత్నం అవివేకమే అవుతుంది.

బోధనలో మార్పులు



నేటి విద్యాబోధన పద్ధతుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒక్కొక్క విద్యార్థిని ప్రత్యేకంగా గుర్తించే వ్యవస్థ కాస్తా, ఇప్పుడు గుంపు వ్యవస్థలా మారింది. గురుశిష్య నిష్పత్తి పెరిగిపోయింది. తరగతి గదిలో విద్యార్థులను గుర్తించడం సాహసమే అవుతోంది. అధ్యాపకుడు ఏం చెబుతున్నారో, విద్యార్థులు ఏం వింటున్నారో తెలియని దుస్థితి. ఈ సమస్యను అధిగమించేందుకు యంత్రాల సాయంతో పాఠ్యాంశాలు బోధించే పద్ధతి మొదలైంది. కరోనా ఉపద్రవంతో ఇది మరింతగా పాతుకుపోయింది. అధ్యాపకులు పవర్ పాయింట్లు, ఆడియోలు, వీడియోలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఆన్‌లైన్ బోధన సర్వసాధారణంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో గురుశిష్య సంబంధాలు బలపడే అవకాశం లేదు. అధ్యాపకులు అంతర్జాల సమాచారంపై ఆధారపడి బోధన సాగిస్తున్నారు. దీనిపై యువతకూ మోజు పెరిగిపోతోంది. అటు అధ్యాపకులుగాని, ఇటు విద్యార్థులుగాని జరుగుతున్న నష్టాన్ని గమనించే స్థితిలో లేరు. దీనికి కొనసాగింపుగానే కృత్రిమ మేధ తెరపైకి వచ్చింది. ఇందులో భాగమైన మెషిన్ లెర్నింగ్, కాగ్నిటివ్ కంప్యూటింగ్ తదితరాలు బోధన పద్ధతులను సమూలంగా మార్చేస్తున్నాయి. ఇప్పటిదాకా విషయ సేకరణ అధ్యాపకుడికి పెద్ద సవాలుగా ఉండేది. అంతర్జాలం కారణంగా ఇదిప్పుడు మరింత తేలికగా మారింది. ఏది నమ్మదగిన సమాచారం అనే విషయం మాత్రం అధ్యాపకుడు, విద్యార్థులు నిర్ణయించుకోవాల్సిందే.

అంతర్జాలం విద్యార్థులు, అధ్యాపకులను సోమరులుగా తయారు చేస్తోందనడంలో సందేహం లేదు. 'ఓపెన్‌ఏఐ' అనే కంపెనీ రూపొందించిన 'చాట్‌జీపీటీ' అనే కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికత అనేక ప్రశ్నలకు జవాబులు ఇస్తుంది. విద్యార్థులు అసైన్‌మెంట్ల తయారీకి, వ్యాసాలు రాయడానికి, నివేదికల సంకలనానికి దీన్ని విరివిగా ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో అధ్యాపకులు కూడా పోటీపడుతున్నారు. దీనికి పోటీగా గూగుల్ సంస్థ 'జెమిని' అనే ఉత్పత్తిని విడుదల చేసింది. ఇప్పుడు ఇవన్నీ బోధనలో అంతర్భాగంగా మారాయి. కృత్రిమ మేధను మరింతగా అభివృద్ధిపరిచే అంశంగా 'జనరేటివ్ ఏఐ' తెరపైకి వచ్చింది. ఇది మనిషి మాదిరిగానే సమాచారాన్ని గ్రహించి, క్రోడీకరించి, అభివృద్ధి పరచుకుంటుంది. సమాచారాన్ని వచనం, శ్రవణం, దృశ్యం, సంగీతం వంటి పలు మాధ్యమాల్లో అడిగిన రీతిలో అందజేస్తుంది.

మొత్తానికి విద్యావ్యవస్థ, బోధన ప్రక్రియలో యంత్రాల అవసరం ఎంతమేర ఉందనేది కీలక ప్రశ్న. ఇవి విద్యావ్యవస్థను మెరుగు దిద్దుతాయా, అధోగతిపాలు చేస్తాయా అనేదీ ఆలోచించాల్సిందే. బోధన, గురుశిష్య సంబంధాలు విద్యావ్యవస్థకు మూలస్తంభాల వంటివి. బోధన ప్రక్రియలో ముఖ్యమైనవి ఆలోచన, ఆచరణ. ఆలోచన అనే అంశాన్ని మనిషి నుంచి యంత్రానికి బదిలీ చేస్తే అధ్యాపకుడి ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది. మనిషికే సొంతమైన ఆలోచన ప్రక్రియను యంత్రానికి బదిలీ చేయడం దుష్ఫలితాలకే దారితీస్తుంది. భావి తరానికి హాని కలిగిస్తుంది. కృత్రిమ మేధను ఒక సాధనంగా వాడుకోవాలే తప్ప, దాన్నే సర్వస్వంగా భావించి, మనిషి తన విద్యుక్తధర్మాన్ని ఆచరించకపోవడం అభిలషణీయం కాదు. కాలక్రమంలో యంత్రానికి బానిసగా మారే ప్రమాదం పెరుగుతుంది. విద్యకు సంబంధించిన కీలక లక్ష్యాలైన సత్ప్రవర్తన, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం, దేశభక్తి వంటివి యంత్రాల ద్వారా సమకూరే అవకాశం లేదు.

విజ్ఞత ఉండాలి కదా!

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, గురువును మించిన శిష్యులుగా తీర్చిదిద్దడం విద్య లక్షణాలు. ఏ సంస్కృతిలోనైనా తల్లి, తండ్రి తరవాతి స్థానం గురువుదే. బాల్యం నుంచి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేసేది గురువే. ప్రతి విద్యార్థి, పాఠశాల స్థాయి నుంచే గురువును అనుసరిస్తూ పెరుగుతాడు. భావోద్వేగాలతో కూడిన మనసుకే ఇవన్నీ సాధ్యమవుతాయి. యంత్రం అనేది ఎప్పటికైనా మాటలు నేర్వగలిగే చిలుక వంటిదే. మనిషి ఏం నేర్పిస్తే, అదే పలుకుతుంది. యంత్రం మనిషి అందించే 'లాజిక్' ఆధారంగా పని చేస్తుంది. తర్కం తప్పితే దుష్ఫలితాలు ఏర్పడవచ్చు. అందుకని, వివేకంతో వ్యవహరిస్తూ, వేటిని ఎంతవరకు వాడుకోవాలనేది నిర్ణయించుకోవడం మనిషి విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది.

మానవ జీవితం నవరస కళాభరితం. సందర్భాన్ని బట్టి భావోద్వేగాలు వ్యక్తం అవుతుంటాయి. మనిషి సహజ లక్షణాలైన కోపతాపాలు, ఆశనిరాశలు, సుఖఃదుఖాలు, భయాందోళనలను యంత్రం ఏ విధంగా అర్థం చేసుకుంటుంది? ఇలాంటి వాటిని సైతం యంత్రానికి నేర్పించే ప్రయత్నాలు, పరిశోధనలు జరుగుతున్నాయి. కానీ, కృత్రిమంగా పునరుత్పత్తి చేసిన జంతువులు, వంగడాలు నిలకడగా నిలబడలేదు. కృత్రిమ మేధ వినియోగం విషయంలో కూడా ఇలాంటి విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాల్సిందే. అప్పుడే, మానవ జాతి అడ్డంకులన్నీ అధిగమిస్తూ పురోగమిస్తుంది.




ఆచార్య కోదాటి వియ్యన్నరావు
పూర్వ ఉపకులపతి,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

అడవుల్లో గొరిల్లాలు పెంచిన యువకుడు టార్జాన్ గురించీ, తోడేళ్లు పెంచిన పిల్లాడు మౌగ్లీ గురించి కథలు చదువుకున్నాం, సినిమాలూ చూశాం. అలాగే గ్రహాంతర జీవుల గురించీ బోలెడన్ని కథలూ సినిమాలూ వచ్చాయి. వాటన్నింటికీ భిన్నంగా ఉంటుంది 'స్ట్రేంజర్ ఇన్ ఎ స్ట్రేంజ్ లాండ్' నవల. 1961లో (అప్పటికింకా అంగారకుడి పైకి అంతరిక్ష యాత్రలు మొదలు కాలేదు) అమెరికన్ రచయిత రాబర్ట్ ఎ.హైన్‌లైన్ రాసిన ఈ నవలలో హీరో అంగారకుడిమీద పుట్టి పెరుగుతాడు. న్యూయార్క్‌టైమ్స్ బుక్ రివ్యూలో చోటు పొందిన తొలి సైన్స్ ఫిక్షన్ ఉత్తమ నవలగా హ్యూగో అవార్డు గెలుచుకుంది. అమెరికాను తీర్చిదిద్దిన 88 పుస్తకాల్లో ఇదీ ఒకటని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ పేర్కొంది.

మూడో ప్రపంచ యుద్ధానికి ముందు ఓ అంతరిక్షనౌక అంగారకుడి మీదికి వెళ్తుంది. అదక్కడ దిగే లోపలే భూమితో సంబంధాలు తెగిపోతాయి. పాతికేళ్ల తరవాత మరో నౌకలో వెళ్లినవారికి గతంలో వెళ్లినవాళ్లంతా చనిపోయారని, వాళ్లలో ఉన్న ఒక జంటకు పుట్టిన పిల్లాడు మాత్రం బతికాడని తెలుస్తుంది. పుట్టినప్పటినుంచి అంగారక గ్రహవాసుల చేతిలో పెరిగిన పాతికేళ్ల వాలెంటిన్ మైఖేల్ స్మిత్‌ని భూమి మీదికి తీసుకొస్తారు. ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటానికిగాను అతణ్ని ఆస్పత్రిలో ఉంచుతారు. మార్స్‌మీద

మార్స్ నుంచి ప్రేమతో



పురుషులే తప్ప స్త్రీలు లేరు కాబట్టి అతడికి స్త్రీలెవరూ కనపడకుండా చూస్తారు. దాన్నో సవాలుగా తీసుకున్న నర్స్ గిలియన్ గార్డుల కళ్లుగప్పి వెళ్లి స్మిత్‌ని కలుస్తుంది. అతడికో గ్లాసు మంచినీళ్లు ఇస్తుంది. మార్స్‌మీద నీళ్లు చాలా విలువైనవి, ఎవరైనా నీళ్లు పంచుకుంటే వాళ్లను జీవితకాల స్నేహితులుగా భావిస్తారు. అందుకని స్మిత్ ఆమెను 'వాటర్ బ్రదర్' అంటాడు. మెల్లగా స్మిత్ చుట్టూ రాజకీయాలు మొదలవుతాయి. అతణ్ని కిడ్నాప్ చేయాలనీ, చంపేయాలనీ రకరకాల కుట్రలు జరుగుతుంటాయి. వాటిని తప్పించుకుంటూ మనుషులూ వారి చిత్రవిచిత్ర ప్రవర్తనలూ, అర్థం పర్థంలేని నియమాలూ చూసి అడ్జస్ట్ అవడానికి నానా తిప్పలూ పడుతుంటాడు స్మిత్. మతాల గురించి అధ్యయనం చేసి వీటన్నిటికీ భిన్నంగా అంగారక గ్రహం తాలూకు ప్రభావంతో ఫ్రీ లవ్, కమ్యూన్ లివింగ్ సూత్రాలతో 'చర్చ్ ఆఫ్ ఆల్ వరల్డ్స్' ప్రారంభిస్తాడు. పలువురు అనుచరులు తయారవుతారు. మత రాజకీయాల ఫలితంగా దాడులు జరుగుతాయి. చివరికి మూకదాడిలో ప్రాణాలు కోల్పోతాడు స్మిత్.

జంగిల్ బుక్ తరహాలో గ్రహాంతర జీవి గురించి ఒక నవల రాయమని హైన్‌లైన్‌ని భార్య అడిగిందట. ఆ ఆలోచనని నేపథ్యంగా తీసుకుని స్మిత్ పాత్ర ద్వారా సామాజిక కట్టుబాట్లను ప్రశ్నిస్తూ, భిన్న సంస్కృతులను ప్రతిబింబిస్తూ పాఠకుల్లో ఆలోచన రేకెత్తించడానికి ఈ పుస్తకం రాసినట్లు చెప్పుకొన్నారు హైన్‌లైన్. మంచి చదువరి అయిన బిల్‌గేట్స్ తనకెంతో స్ఫూర్తినిచ్చిన సైన్స్ ఫిక్షన్ నవలగా దీని గురించి తన బ్లాగులో రాశారు. వ్యాపారంలోనైనా, జీవితంలోనైనా మార్పును స్వీకరించడం, పరిస్థితులకు తగినట్లుగా సర్దుకుపోవడం చాలా అవసరం. ఆ రెండు ముఖ్యాంశాలనూ అద్భుతంగా చర్చించే ఈ నవల సృజనాత్మకంగా, అవుట్‌సైడ్ ద బాక్స్ ఆలోచించడానికి ప్రేరణనిస్తుంది... అంటారాయన. దానికి తగ్గట్టే హైన్‌లైన్ రచనాశైలి కూడా ఆపకుండా చదివిస్తుంది.

– మిహిర




సంఘర్షణలకు కారణం ఎవరైనా కావచ్చు కానీ వాటి ప్రభావాన్ని అనుభవించేది మాత్రం సాధారణ ప్రజలు... ముఖ్యంగా మహిళలు, పిల్లలు. సమాజం వారిపట్ల సహానుభూతితో మెలగాలి. సంఘటనల మీద కన్నా తదనంతర పరిణామాల మీద ఎక్కువ శ్రద్ధ పెడితేనే వారి సంక్షేమం సాధ్యమవుతుంది.

– అధిక్ కదమ్, సంఘ సేవకుడు

స్త్రీ శక్తి

సృష్టికి మూలశక్తిగా అలరారే స్త్రీకి ఎక్కడ గౌరవనీయ స్థానముంటుందో అక్కడ శుభం, సౌభాగ్యం వర్ధిల్లుతాయి. అలాంటి స్త్రీ గొప్పతనం గురించి ఎంత చెప్పినా, ఎన్ని రకాలుగా చెప్పినా తక్కువే అవుతుంది. 'శక్తి రూపాలైన సీత గౌరీ వాగీశ్వరి వంటి వారి రూపంలో గాని ఉన్నావా రామా?' అని 'ఏతావునరా నిలకడ నీకు?' అనే కీర్తనలో అడిగాడు త్యాగయ్య. పౌరాణిక గ్రంథాలు, కావ్యాలు సైతం మానవజాతి భవిష్యత్ అంతా స్త్రీ శక్తి మీద ఆధారపడి ఉంటుందని ముక్త కంఠంతో చెబుతున్నాయి.

సీతాన్వేషణలో భాగంగా లంకను చేరే ప్రయత్నంలో రాక్షసి అని తెలిసినా సురసను ఉద్దేశించి హనుమంతుడు 'మాతా' అని సంబోధించాడు. 'రామకార్యం నెరవేర్చడానికి సహకరించమ'ని మర్యాదపూర్వకంగా ప్రార్థించాడు. సీత జారవిడిచిన ఆభరణాల ఉత్తరీయాన్ని పరిశీలించమంటే లక్ష్మణుడు... 'నేను ఆమె ముఖం వైపు ఎప్పుడూ చూడలేదు. నిత్యం పాదాభివందనం చేసేవాణ్ని కనుక ఆమె పాదాలకు ధరించిన నూపురాలను మాత్రం గుర్తించగలన'ని చెప్పాడట. అదీ మన సంస్కృతి స్త్రీకి ఇచ్చిన గౌరవం. స్త్రీ... పురుషుడి వెనుక ఉంటే బలం. ముందుంటే కవచం. పక్కనే ఉంటే జీవితాన్ని వసంతంగా మార్చేసే అద్భుతం. అందుకే మహాశివుడు సైతం అర్ధనారీశ్వరుడు అయ్యాడు. భగవంతుడు ప్రతి ఇంట తాను ఉండే అవకాశం లేక తల్లిరూపంలో ఓర్పుగా నిలబడతాడని పెద్దల మాట. అందుకే ఉపనిషత్తులు 'మాతృదేవోభవ' అని చెప్పింది. మేనమామ ఇంటినుంచి అయోధ్యకు చేరిన భరత శత్రుఘ్నులకు తండ్రి మరణించడానికి, రాముడు వనవాసానికి వెళ్లడానికి కారణం కైకేయి అని, దానికి ప్రేరకురాలు మంధర అని తెలుస్తుంది. శత్రుఘ్నుడు పట్టలేని కోపంతో మంధర శిగను పట్టుకుని రాజ ప్రాంగణానికి ఈడ్చుకు వచ్చాడు. అప్పుడు భరతుడు రాముడికి స్త్రీలపై ఉన్న గౌరవాన్ని వివరించి, ఆమెను క్షమించి వదిలిపెట్టమని కోరాడు. ఇదీ మన సంస్కృతి విశిష్టత.



అంతర్యామి

ఇంత గొప్పగా చెప్పుకొంటున్నా... నాణానికి రెండో వైపు అన్నట్టుగా స్త్రీలను హింసించి ఇబ్బందులకు గురి చేసేవారు, చెరబట్టి వినాశనాన్ని కొని తెచ్చుకునేవారూ కోకొల్లలు. ద్రౌపదిని తన అంకం మీద కూర్చోమని ఆజ్ఞాపించిన, ఆమెను నిండు సభకు తీసుకొచ్చిన దుర్యోధన దుశ్శాసనులు ఎటువంటి మరణాన్ని పొందారో, పరస్త్రీ వ్యామోహంతో రావణుడు ఏమయ్యాడో మనకు తెలుసు. మన చుట్టూ ఇటువంటి కీచకులూ ఉన్నారు. రామలక్ష్మణుల వంటి మర్యాదా పురుషోత్తములూ ఉన్నారు. సమాజానికి చీడవంటి నరకాసురులను దునుమాడటానికి సత్యభామ స్త్రీ శక్తిగా లోకానికి ప్రేరణ అయింది. మనుషుల్లోని ఇటువంటి రాక్షసులను వదిలించుకోవాలని, 'స్త్రీల ఉద్ధరణ జరగకుండా భారతదేశం పురోగమించద'ని వివేకానందుడు అన్నాడు. దాన్ని నేటితరం అర్థం చేసుకోవాలి. మహిళలను చిన్నచూపు చూడటమంటే 'అమ్మశక్తి'ని అవమానించడమేనని తెలుసుకోవాలి.

– గంటి ఉషాబాల



వేడెక్కుతోంది

పారిశ్రామికీకరణ ముందునాటితో పోలిస్తే ప్రపంచ సగటు ఉష్ణోగ్రతను 1.5 డిగ్రీలకు పరిమితం చేయాలని పారిస్ ఒప్పందం తీర్మానించింది. ఈ క్రమంలో ఉష్ణోగ్రత వ్యత్యాసాల గణనకు 1861-1890ని బేస్‌లైన్‌గా ఎంచుకున్నారు. గడిచిన 125 ఏళ్ల కాలంలో సగటు ఉష్ణోగ్రతలు తగ్గుతూ పెరుగుతూ వస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా మాత్రం భూతాపం మరీ కట్టుతప్పుతోంది. నిర్దేశిత కట్టడి లక్ష్యాన్ని అది మించిపోవడం ఆందోళన రేపుతోంది. ఆయా సంవత్సరాల్లో ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసాలు...

(డిగ్రీ సెల్సియస్‌లలో)

1900	0.13
1920	0.06
1940	0.44
1960	0.25
1980	0.56
2000	0.69
2010	1.04
2015	1.30
2025	1.55

(ఆధారం: యూకే వాతావరణ సేవల విభాగం గణాంకాలు-2025)

లేత మనసుల్లో విష బీజాలు

పిల్లలు సమాజానికి దర్పణాల వంటివారు అంటారు మానసిక నిపుణులు. అది వాస్తవం. ఎందుకంటే, మట్టి ముద్దల్లాంటి బాలబాలికలు కుటుంబ పరిస్థితులు, చుట్టూ ఉన్న మనుషులు, చూసే దృశ్యాలు, సంఘటనల నుంచి ప్రభావితం అవుతుంటారు. దానికి అనుగుణంగా వారి ఆలోచనా విధానంలో పలు మార్పులొస్తుంటాయి. ఈ దశలోనే మంచి చెడులు తెలియజెప్పి వారిని ఉన్నత వ్యక్తిత్వ సంపన్నులుగా తీర్చిదిద్దడంలో కుటుంబ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు పెద్దలు తమ అనుభవాలను రంగరించి చిన్నారులకు బోలెడన్ని నీతి కథలు చెబుతూ వారి బుర్రల్లో కళ్లు నిండకుండా జాగ్రత్తపడేవారు. కాలక్రమంలో చిన్న కుటుంబాలు పెరిగిపోయాక ఎంతోమంది పిల్లలు ఏకాకులు అవుతున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ పనిచేయనిదే ఇళ్లు గడవని పరిస్థితి చాలామందిది. ఈ హడావుడి బతుకుల్లో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక, ఓపిక తల్లిదండ్రులకు ఉండట్లేదు. ఇంకొందరు అమ్మానాన్నలేమో తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు మొదలు అడిగిందల్లా కొనిచ్చి అతి గారాబం చేస్తున్నారు. అలాంటి చిన్నారులు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ గేమ్‌లు, ఓటీటీల్లో హింసాత్మక చిత్రాలకు అలవాటుపడుతూ తీవ్ర మానసిక, శారీరక సమస్యలకు గురవుతున్నారు. కొందరు దారుణ నేరాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లో పదేళ్ల బాలిక హత్యోదంతం- గాడితప్పుతున్న భావితరం దైన్యాన్ని మరోసారి చర్చకు పెట్టింది.

కూకట్‌పల్లిలో ఓ పదో తరగతి విద్యార్థి ఒక ఇంట్లో క్రికెట్ బ్యాట్‌ను దొంగిలించడానికెళ్లి బాలికను దారుణంగా హత్య చేయడం- అది విన్నవారందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. తరచూ బడి ఎగ్గొట్టే ఆ పిల్లాడు ఓటీటీలో హారర్, క్రైమ్ సిరీస్‌లకు కళ్లప్పగించేవాడు. దొంగతనం ఎలా చేయాలన్న దానిపై నెట్‌లో వెతికిన ఆ కుర్రాడు- 'ఇంట్లోకి వెళ్లాలి, గ్యాస్ లీక్ చేయాలి...' అంటూ కాగితంపై రాసిపెట్టుకున్న పథకం ఒక క్రైమ్ సినిమాను తలపిస్తుంది. పట్టుమని పదహారేళ్లు లేని పిల్లాడు పరమ పైశాచికంగా ప్రవర్తించడమే కాదు, ఆ తరవాత ఏమీ ఎరగనట్లు ఉన్నాడు. పోలీసులను సైతం ఏమార్చే ప్రయత్నం చేశాడు. ఇదంతా చూస్తుంటే- లేత మనసులు ఇప్పుడెంతగా చెడిపోతున్నాయో తెలియట్లేదు! సామాజిక మాధ్యమాల్లో పేరుతెచ్చుకోవాలన్న ఆరాటంతో ఇటీవల ఉత్తర్ ప్రదేశ్‌లో ఇద్దరు బాలురు ఒక యువకుడి గొంతుకోసి, బండరాయితో మోది చంపారు. పాఠశాలకు పరిశుభ్రంగా రావాలని మందలించినందుకు హరియాణాలో కొద్దిరోజుల కిందట మరో ఇద్దరు మైనర్లు స్కూల్ డైరెక్టర్‌ను కడతేర్చారు. అయిదు రోజుల కిందట గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పదోతరగతి విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో ఒకరి ప్రాణం పోయింది. నిరుడు నంద్యాల జిల్లాలో తొమ్మిదేళ్ల చిన్నారిపై ముగ్గురు బాలురు అత్యాచారానికి పాల్పడి ఆపై ఆ పాప ప్రాణాలు తీశారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు చూసిన ఉద్రేకంలో ఆ ఘాతుకానికి ఒడిగట్టినట్లు వారు చెప్పారు. ఆటపాటలు, చదువులే ప్రపంచంగా మెలగాల్సిన పిల్లల్లో కిరాతక ప్రవృత్తి ప్రబలుతోందంటే ఆ పాపం పెద్దలది కాదా?



పుణ్యభూమి

ఇటీవలి కాలంలో గంజాయి, మాదక ద్రవ్యాలు పాఠశాలలకు పాకుతున్నాయి. వాటికి అలవాటుపడుతున్న పిల్లలు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. మరోవైపు బాధ్యతతో కూడిన ప్రేమకు అర్థం తెలియని కొందరు తల్లిదండ్రులు చిన్నవయసులోనే తమ బిడ్డలకు కార్లు, బైకులు అప్పగిస్తున్నారు. వాటిపై విచ్చలవిడిగా తిరుగుతూ వారు ఎదుటివారి ఉసురు తీస్తున్నారు. కొందరు బాలురు జులాయిగా తిరుగుతూ రోడ్డుపై వెళ్తున్న మహిళలను వేధిస్తున్నారు. హైదరాబాద్‌లో షీటీమ్స్‌కు చిక్కుతున్న వారిలో ఇలాంటి వారు పదిశాతం దాకా ఉంటున్నారు. నవతరం ఇలా దారితప్పి జీవితాన్ని చీకటిమయం చేసుకుంటుంటే దేశ భవిష్యత్తు ఏం కావాలి?

ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం 2016లో దేశవ్యాప్తంగా ఆయా నేరాల్లో పట్టుబడిన మైనర్లలో హేయ దారుణాలకు ఒడిగట్టినవారు 32.5శాతం మంది ఉన్నారు. 2022 నాటికి అలాంటి వారి సంఖ్య దాదాపు యాభై శాతానికి పెరిగింది. ఆయా కేసుల్లో ఏపీలో ప్రతినెలా 80 నుంచి 90 మంది దాకా మైనర్లు పట్టుబడుతున్నట్లు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క దిల్లీలోనే హత్యలతో ప్రమేయమున్న మైనర్ల సంఖ్య 2014-24 మధ్య 8.7శాతం నుంచి 26.78శాతానికి పెరిగింది. రాళ్లకు నీళ్లు పెట్టి పండ్లు ఇవ్వవేమని గుండెలు బాదుకోవడం అవివేకం అవుతుంది. అలాగే, పసి మనసుల్లో విషం నింపుతున్న అవ్యవస్థను సరిచేయకుండా సమాజం చెడిపోతోందని నెత్తీనోరు బాదుకోవడం మూర్ఖత్వం అనిపించుకుంటుంది.

ఏ దేశానికైనా పిల్లలే నిజమైన సంపద. చక్కగా చదువుకుని వారు ఉద్యోగ ఉపాధుల్లో కుదురుకుంటేనే కుటుంబాలు, ఆర్థిక వ్యవస్థ పచ్చగా ఉంటాయి. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తించాలి. సృజనాత్మకత పేరుతో ఓటీటీల్లో విచ్చలవిడిగా వెల్లువెత్తుతున్న అశ్లీల, హింసాత్మక వెబ్‌సిరీస్‌లకు తక్షణం కళ్లెం వేయాలి. అందుకుగానూ సుప్రీంకోర్టు సూచించినట్లు ప్రత్యేక వ్యవస్థను కొలువుతీర్చాలి. బిడ్డలు చెడుబాట పట్టినప్పుడు తల్లిదండ్రులు వారికోసం ఎంత కూడబెట్టినా నిష్ప్రయోజనమే! ఈ సత్యాన్ని గ్రహించి అమ్మానాన్నలు తమ పిల్లలు నెట్‌లో ఏం చూస్తున్నారో, ఎవరితో దోస్తీ చేస్తున్నారో గమనిస్తుండాలి. వారితో తగినంత సమయం గడుపుతూ జీవిత విలువల్ని తెలియజెప్పాలి. ముఖ్యంగా పాఠశాలల్లో నైతిక విద్యాబోధనకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే భావి పౌరుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని- తద్వారా జాతి భవిష్యత్తునూ పరిరక్షించుకోగలం.

– వేణుబాబు మన్నం

ఆ వస్తువేంటి?

ఒకసారి శ్రీకృష్ణదేవరాయల సభకు పక్క రాజ్యానికి చెందిన ఒక పండితుడు వచ్చాడు. రాయలవారికి నమస్కరించి.. 'దేవా! నేను చాలా తెలివైన వాణ్ని. ధార్మిక, సాహిత్య గ్రంథాలన్నీ కంఠస్థం చేశాను. మీ సభలో ఉన్న వారు ఒక్కరైనా నన్ను ఏ విషయంలోనైనా ఓడిస్తే.. నా జీవితకాలం మీకు బానిసగా ఉండిపోతాను. నేను గెలిస్తే నన్ను బంగారు హారంతో సత్కరించాలి' అన్నాడు. అతను అంత ధైర్యంగా చెప్పేసరికి, తెనాలి రామలింగడు తప్ప అందరూ 'ఇతనెవరో గట్టి పిండమే' అనుకున్నారు. అప్పుడు శ్రీకృష్ణ దేవరాయలు.. రామలింగడిని పిలిచి.. 'ఈ సమస్య నుంచి గట్టెక్కించే బాధ్యత నీదే' అన్నాడు. 'మీరేం కంగారు పడకండి దేవా.. నేనున్నాను కదా!' బదులిచ్చాడు రామలింగడు.



ఇక ఆ పండితుడి వైపు తిరిగి.. 'మీరన్నట్లే మీతో పోటీకి వస్తాం. అందులో మీరు గెలిస్తే అడిగిన దాని కంటే విలువైన వస్తువులు బహుమతిగా ఇస్తాం' అన్నాడు. 'సరే అయితే.. ముందు మీరొక ప్రశ్న అడగండి. సమాధానం చెబుతాను' అన్నాడు పండితుడు. 'అది భూమి లోపల నుంచి గానీ, పైన గానీ పుట్టింది కాదు. మానవ, జంతు గర్భం నుంచి వచ్చింది కాదు. అలాంటి వాటితో తయారైన దాన్ని మీకు బహుమతిగా అందజేస్తాం. అదేంటో చెప్పండి చాలు' అన్నాడు రామలింగడు. ఎంత ఆలోచించినా అసలు ఆ వస్తువేంటో పండితుడికి తెలియలేదు. ఆలోచించి.. ఆలోచించి.. ఓడిపోయానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆ తరవాత.. 'ఇంతకీ ఆ వస్తువేంటో చెప్పనేలేదు రామలింగా!' అని అడిగాడు దేవరాయలు. 'ఏమీ లేదు దేవా! ముత్యాల హారం' అన్నాడు రామలింగడు. సమయస్ఫూర్తితో ప్రవర్తించి.. గెలిపించిన రామలింగడిని మెచ్చుకుని మెడలో మంచి ముత్యాల హారం వేశాడు శ్రీకృష్ణ దేవరాయలు.

– కొమ్మల వెంకట సూర్యనారాయణ

హాయ్! బుజ్జీ!!

నేనెవర్ని?

1\. నాలుగు అక్షరాల పదాన్ని నేను. 'నాగలి'లో ఉంటాను కానీ 'పొంగలి'లో లేను. 'యమున'లో ఉంటాను కానీ 'జమున'లో లేను. 'కుడి'లో ఉంటాను కానీ 'బడి'లో లేను. 'చెడు'లో ఉంటాను కానీ 'చెల్లి'లో లేను. నేనెవర్ని?

2\. నేనో మూడు అక్షరాల పదాన్ని. 'బలం'లో ఉంటాను కానీ 'కలం'లో లేను. 'ఆరు'లో ఉంటాను కానీ 'ఆశ'లో లేను. 'ఆవు'లో ఉంటాను కానీ 'ఆత్మ'లో లేను. ఇంతకీ నేనెవరినో తెలిసిందా?

విజయ్ సేల్స్

నమ్మకం ముఖ్యం

www.vijaysales.com

ఈరోజు ప్రత్యేక ఆఫర్

SANSUI

ధర ₹1,69,900

నేటి ధర ₹69,990

డౌన్ పేమెంట్ ₹13,998 | ఇఎంఐ ₹6,999 X 8 నెలలు



SONY 50 (126 cm) 4K UHD Google TV

₹3,000 వరకు క్యాష్ బ్యాక్

ఈఎంఐ ₹5,000 నుండి ప్రారంభం

TCL 55 (139 cm) 4K Mini LED Google TV

ధర ₹1,19,990

ఆఫర్ ధర ₹51,990

₹6,000 వరకు క్యాష్ బ్యాక్

జీరో డౌన్ పేమెంట్

ఇఎంఐ ₹6,499 X 8 నెలలు

LG 65 (164 cm) 4K OLED webOS

₹10,000 వరకు క్యాష్ బ్యాక్

ఈఎంఐ ₹2,999 నుండి ప్రారంభం

REFRIGERATORS

RANGE AVAILABLE FROM 190 LTRS TO 800 LTRS

Latest Models - Convertible and Inverter Technology

ON SIDE BY SIDE	UPTO 15% CASHBACK*	UPTO ₹20,000
ON FROST FREE	UPTO 15% CASHBACK*	UPTO ₹8,000
ON DIRECT COOL	UPTO 5% CASHBACK*	UPTO ₹2,500

WASHING MACHINES

RANGE AVAILABLE FROM 6.5 KG TO 14 KG

Latest Models with AI & Turbo Wash, Hygiene Steam, Refresh and many more multi tasking features at your finger tips!!

ON FRONT LOAD	UPTO 20% CASHBACK*	UPTO ₹8,000
ON TOP LOAD	UPTO 10% CASHBACK*	UPTO ₹5,000
ON SEMI AUTOMATIC	UPTO 7.5% CASHBACK*	UPTO ₹1,500

iPhone 16 (128 GB)

DISCOUNT ₹8,710*

CASHBACK ₹3,000*

PRICE ₹79,900 | EMI Starting at ₹2,966

Brand	Model	Config	Effective Price
OPPO	A5 PRO 5G	8 GB | 128 GB	₹16,999*
OPPO	RENO14 5G	8 GB | 256 GB	₹34,999*
REDMI	NOTE 14 5G	6 GB | 128 GB	₹15,999*
REDMI	14C 5G	6 GB | 128 GB	₹11,499*
VIVO	V60 5G	8 GB | 256 GB	₹36,999*
VIVO	Y39 5G	8 GB | 128 GB	₹16,499*

ABOVE PRICES AFTER BRAND CASHBACK*

UPTO 60% OFF — UPGRADE YOUR KITCHEN

MacBook Air

Sky high performance with

M4 — Starting from ₹79,910* — On Finance ₹3,746

M2 — Starting from ₹69,310* — On Finance ₹3,221

STUDENTS GET UPTO 10% OFF*

Upto 24 months No Cost Emi on IDFC FIRST Bank | HDFC BANK | Bajaj Finserv

Upto ₹10,000* instant cashback & No Cost EMI on credit cards of SBI card | ICICI Bank + Exchange bonus Up to ₹10,000*

hp — PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
- Cashback upto ₹12000/-*
- 1st Year ADP @ ₹999/-*
- Skybag Trolley Bag worth ₹10000/-* @ ₹699/-*

DELL Technologies — INSPIRON, INSPIRON GAMING, XPS, ALIENWARE
- Cashback Upto ₹10,000/-*
- Dell Stereo Headset @ ₹999/-*
- Canon Printer @ ₹1,999/-*

ASUS — ROG, STRIX, ZENBOOK, TUF GAMING, ZEPHYRUS DUO
- Cashback Upto ₹3,000/-*
- Gaming Warranty Starting @ ₹699/-*
- Asus Wireless Mouse @ ₹99/-*

UPTO 60% OFF — IT & MOBILE ACCESSORIES

boAt, Marshall, JBL, noise, PORTRONICS, BOSE

For special discounts on corporate and builder enquiries, please email us at b2b@vijaysales.com

AMERICAN EXPRESS — INSTANT DISCOUNT UPTO ₹7,500* — ON AMERICAN EXPRESS EMI TRANSACTIONS

HDFC BANK — INSTANT DISCOUNT UPTO ₹7,500* — WITH EASYEMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS

UP TO ₹10,000/- INSTANT DISCOUNT & CASHBACK ON CREDIT CARD / DEBIT CARD & PAPER FINANCE

one | IDFC FIRST Bank | YES BANK | DBS | pnb | BOBCARD | kotak | AU

WE ACCEPT EMI CARDS

విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్

SCAN FOR STORES

విజయవాడ - ఎం జి రోడ్	రజనీ కుమార్ - 96665 03755	ప్రసన్న - 70362 15153
విజయవాడ - ఎన్‌టిఆర్ సర్కిల్	ఈశ్వర్ - 88866 53042	చక్రపాణి - 91333 16947
రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్	గౌతం - 91549 03693	కిరణ్ - 87120 32657
రాజమండ్రి - ఇన్నీస్‌పేట్	సతీష్ - 88866 74548	నారాయణ - 73373 76253
తిరుపతి - ఎం ఆర్ పల్లి	కిరణ్ - 99482 28111	విజయ్ కుమార్ - 87126 35822
తిరుపతి - లీలా మహల్	వేణు - 73373 76215	వెంకటేష్ - 91543 85029
కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన	శివ గంగాధర్ - 91543 16627	నాగశ్రీ - 73373 76220
వైజాగ్ - దొండపర్తి	రమేష్ - 99482 41112	కిరణ్ కుమార్ - 91549 03528

Scan to Shop Online www.vijaysales.com

*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier Bank. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. *Cashback Applicable Select Banks & Cards

5 దశాబ్దాలు.. 15 లక్షల పుస్తకాలు





కర్ణాటక రాష్ట్రం శ్రీరంగపట్టణం తాలూకా హరళహళ్లిలోని పుస్తకాల ఇల్లు అది. పరిశోధక విద్యార్థులు, రచయితలు, ఉపాధ్యాయులు, విమర్శకులు, పోటీ పరీక్షల ఆశావహులతో ఎప్పుడు కిటకిటలాడుతూ ఉంటుంది. ఎందుకంటే వారికి ఆ ఇల్లు జ్ఞాన భాండాగారం. నవలలు, సాహిత్యం, పురాణాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సినిమాలు, క్రీడలు.. రంగం ఏదైనా అక్కడ పుస్తకం దొరుకుతుంది. 8 విదేశీ భాషలు, 22 భారతీయ భాషలకు చెందిన 15 లక్షల పుస్తకాలు ఉన్నాయి. వీటన్నింటినీ సేకరించింది ఒకే ఒక్కరు. ఆయనే మండ్య సమీపంలోని కెన్నాళ్లు గ్రామానికి చెందిన అంకేగౌడ(76). తన కాలేజీ రోజుల్లో పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో.. సొంతంగా కొన్ని పుస్తకాలు కలిగి ఉండాలని వచ్చిన ఆలోచన, తర్వాత రోజుల్లో ఆయన జీవిత ఆశయమైంది. అలా 21 సంవత్సరాల వయసులో పుస్తకాల సేకరణ ప్రారంభించిన ఆయన ఐదు దశాబ్దాలుగా మహాయజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు. అంకేగౌడ మండ్య చక్కెర పరిశ్రమలో 30 ఏళ్లు కార్మికుడిగా పనిచేశారు. ఆ సమయంలో తన జీతంలోని 80 శాతాన్ని దీని కోసమే వెచ్చించారు. కొంతమేర దాతలు సహకారం అందిస్తున్నారు. పాఠకులు తమ ఇంట్లోని పుస్తకాలను తీసుకొచ్చి ఇస్తుంటారు. సహాయకులను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఈ ప్రైవేట్ గ్రంథాలయాన్ని కుటుంబ సభ్యులే నిర్వహిస్తున్నారు. రోజూ గ్రంథాలయాన్ని శుభ్రం చేసి, పుస్తకాలను క్రమపద్ధతిలో పేర్చడానికి అంకేగౌడ నిరంతరం శ్రమిస్తుంటారు.

– న్యూస్‌టుడే, మండ్య

111 ఏళ్ల నౌక హోటలైంది..



సముద్ర యానంలో అతి పెద్ద విషాదంగా నిలిచిన టైటానిక్ నౌకకు ప్రమాదం జరిగిన రెండేళ్లకు.. అంటే 1914లో ఆ నౌక ప్రాణం పోసుకుంది. ఎస్ఎస్ మెడీనా పేరుతో అమెరికా జలాల్లో అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఎన్నో రూపాలను మార్చుకుంటూ వచ్చి 111 ఏళ్ల తర్వాత తాజాగా హోటల్‌గా మారింది.

స్టీమ్ ఇంజిన్‌తో తయారైన మెడీనా నౌక ద్వారా తొలుత ఉల్లిపాయలు, ఇతర వస్తువులను సరఫరా చేసేవారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో దీనిని సైనిక అవసరాలను అనుగుణంగా అమెరికా మార్చుకుంది. ఆ తర్వాత అది ఎస్ఎస్ రోమాగా మారి ప్రయాణికులకు సేవలందించడం ప్రారంభించింది. అప్పుడు దానికి డీజిల్ ఇంజిన్‌ను అమర్చారు. అనంతరం ఓ క్రిస్టియన్ సంస్థ తీసుకుని.. ఎంవీ డౌలస్‌గా పేరు మార్చి మిషనరీ నౌకగా.. కదిలే లైబ్రరీగా ఉపయోగించుకుంది. 1977లో ఎంఎస్ ఫ్రాంకా సి పేరుతో క్రూజ్ లైనర్‌గా మారి 3 దశాబ్దాలపాటు సేవలందించింది. 3,60,000 నాటికల్ మైళ్లు ప్రయాణించిన ఈ నౌక 100 దేశాలను చుట్టింది. చివరకు 15 ఏళ్ల కిందట ఇండోనేసియాలోని పర్యాటక తీర ప్రాంతమైన బింటాన్‌లో భూభాగంపై లంగరేసింది. దానిని సింగపూర్‌కు చెందిన వ్యాపారవేత్త ఎరిక్ సా కొనుగోలు చేశారు. రూ.153 కోట్లు ఖర్చు చేసి విలాసవంతమైన హోటల్‌గా ఆయన దానిని మార్చారు. డౌలస్ ఫోస్‌గా పేరు పెట్టి హోటల్ నిర్వహిస్తున్నారు.

– ఈనాడు ప్రత్యేక విభాగం

ఫిషింగ్ క్యాట్!



పిల్లి చేపలు పడుతుందా? అదీ నీళ్లలో ఈదుతూ..! ఆలోచనలో పడ్డారా... అనుమానమే అక్కర్లేదు. కానీ అలాంటి పిల్లి జాతీ ఉంది. మడ అడవులు, గడ్డిభూముల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కోరింగ, కృష్ణ వన్యప్రాణుల అభయారణ్యాలు ఈ ఫిషింగ్ క్యాట్‌లకు ప్రసిద్ధి. మీడియం సైజులో బూడిద-గోధుమ రంగు మచ్చలతో కనిపించే ఈ పిల్లి, చిరుతకి దూరపు బంధువు. నీళ్లలోకి దూకి చేపని ఇట్టే పట్టేస్తుంది. నిశాచరి. కప్పలు, పాములు, చేపలు, పాముల్ని వేటాడి తింటుంది. మానవ చొరబాటుతో మడ, చిత్తడి నేలల విస్తీర్ణం తగ్గిపోవడం, చర్మంకోసం వేటాడటం... వంటివన్నీ వీటి ఉనికికి ప్రమాదకరంగా మారాయి. అందుకే తొలిసారిగా కోరింగ అభయారణ్యంలో ఫిషింగ్ క్యాట్ కాలరింగ్ ప్రాజెక్టు చేపట్టారు. అందులో భాగంగా ఈ మధ్యే మూడు పిల్లులకి రేడియో కాలర్లను ఏర్పాటుచేశారు. వీటిద్వారా ఈ పిల్లుల నివాసం, కదలిక, ఆహారపు అలవాట్లు.వంటివి అధ్యయనం చేయనున్నారట.

– వసుంధర డెస్క్

మీ పంటే.. మీ వంట!



మౌనంగా ఎదిగే మొక్క పందిరంతా అల్లుకుంటుంది.. వీరూ అంతే.. పది మంది వాట్సప్ గ్రూప్‌గా ఏర్పడ్డారు.. తర్వాత వేల మందిగా పెరిగారు.. మిద్దె తోటల పెంపకాన్ని విప్లవంగా మార్చారు.

ఇప్పుడు వారి నినాదమేంటో తెలుసా..?
"ఏం తింటున్నారో వాటినే పండించండి...
ఏం పండిస్తారో వాటినే తినండి"



హర్కార శ్రీనివాస్‌రావు

ఆరేళ్ల కిందట.. హైదరాబాద్‌కు చెందిన హర్కార శ్రీనివాస్ రావు స్ట్రాబెర్రీ మొక్కలు కొనేందుకు ప్రయత్నిస్తే ఒక్కో మొక్క ధర రూ.100 అని చెప్పారు. తమిళనాడులో అదే మొక్క ఒక్కొక్కటి రూ.10కే దొరుకుతుందని తెలిసింది. దీంతో ఆయన.. మిద్దెతోటలు సాగుచేసే పది మందితో కలిసి 'స్ట్రాబెర్రీ' పేరుతో వాట్సప్ గ్రూప్ ప్రారంభించారు. మూడు రోజుల్లోనే సభ్యుల సంఖ్య 100కు చేరింది. హార్టికల్చర్ నిపుణులను కూడా ఇందులో చేర్చుకున్నారు. హైదరాబాద్‌ను మిద్దెతోటల మహానగరంగా మార్చాలన్న సంకల్పంతో గ్రూప్ పేరును 'సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ (సీజీటీ)'గా మార్చారు. అది ఇంతింతై అన్నట్లు విస్తరించి.. వివిధ సోషల్ మీడియా వేదికల్లో సభ్యుల సంఖ్య 70 వేలు దాటింది. తెలంగాణ, ఏపీలతో పాటు.. బెంగళూరు, చెన్నై, దిల్లీ, అమెరికాలోనూ సీటీజీ గ్రూపులు ఏర్పడ్డాయి. వాట్సప్ గ్రూప్ కో ఫౌండర్ ఈదల సరోజ, సభ్యులు కలిసి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లోనూ సీజీటీ ఆశయాన్ని వ్యాప్తి చేస్తున్నారు.





ఆహారం.. ఆరోగ్యం

గ్రూపు అడ్మిన్ కొణిదెన శ్రీనివాస్‌కు ఖమ్మంలో ఉన్న మిద్దె తోట ఇది. సాఫ్ట్‌వేర్ ఇంజినీరైన ఈయన కొవిడ్ సమయంలో.. సీటీజీలో చేరి, మిద్దె సాగు ప్రారంభించారు. 'రోజూ తోటపనితో వ్యాయామం అవుతోంది. కావాల్సిన కూరగాయలను ఆరోగ్యకరంగా పండించుకుంటున్నాం' అని చెప్పారాయన.

ఏం చేస్తున్నారంటే..



సేంద్రియ పద్ధతిలో మిద్దె తోటల సాగుకు సంబంధించిన అన్ని విషయాలపై గ్రూప్‌లో చర్చలు జరుగుతుంటాయి. సమస్యలున్నవారికి నివారణ చర్యలు చెబుతారు. స్వదేశీ, విదేశీ మొక్కల సమాచారం అందిస్తారు. వీలైనప్పుడు సమావేశాలు పెట్టుకుని చర్చించుకుంటారు. హైదరాబాద్‌లో ఏటా నిర్వహిస్తున్న నర్సరీ మేళాలో 5 వేల మందికి ఉచిత ప్రవేశం కల్పించి రాయితీతో విత్తనాలు ఇస్తున్నారు.

ఏపీలో ముందడుగు

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ ఏడాది జనవరిలో కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సమావేశంలో అక్కడి సీటీజీ అడ్మిన్లతో భేటీ అయ్యారు. ఆయన సూచన మేరకు ఏపీలోని 130 పట్టణాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు, విద్యార్థులకు సీటీజీ సభ్యులు అవగాహన కల్పించారు.

ఏడు పదుల వయసులోనూ..



ఖమ్మం నగరానికి చెందిన వాసిరెడ్డి విజయ్ కుమార్ (79), నిర్మల (76) దంపతులు డాక్టర్లు. సీటీజీలో సభ్యులై మిద్దెతోటలు పెంచుతున్నారు. 'మూడేళ్లుగా కూరగాయలేవీ బయట కొనడంలేదు. మేమే పండించుకుంటున్నాం' అని వారు చెప్పారు.

'బంగారు తోట'మాలి..



హైదరాబాద్ కర్మన్‌ఘాట్‌లో నివసిస్తున్న దాసరి రమాదేవి తొమ్మిదేళ్లుగా మిద్దె పంటలు సాగుచేస్తున్నారు. సీటీజీలో చేరిన తరువాత వారిచ్చిన రెడ్, వైట్ తదితర అంటుకట్టిన కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. 'తెలంగాణ ఉద్యానశాఖ నుంచి రెండుసార్లు (2023, 2024) 'గోల్డెన్ గార్డెన్' అవార్డు అందుకున్నా. విదేశీ, స్వదేశీ జాతులకు చెందిన రకరకాల మొక్కలు సాగు చేస్తున్నా' అని చెప్పారు రమాదేవి.

– ఈనాడు, ఖమ్మం

ఛత్తీస్‌గఢ్ ట్రాఫిక్ మ్యాన్



పోలీసుశాఖలో నగర్ సైనిక్ (హోంగార్డు)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మహేశ్ మిశ్ర రోడ్డు ప్రమాదాల నివారణకు గత 20 ఏళ్లుగా ఉద్యమస్ఫూర్తితో కృషి చేస్తున్నారు. సొంత ఖర్చుతో ఇప్పటివరకు 500కు పైగా ట్రాఫిక్ అవగాహనా శిబిరాలను నిర్వహించి దాదాపు 4 లక్షల మంది ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారులపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారు. కొరియా జిల్లాలోని ఖైరీ అనే కుగ్రామానికి చెందిన మహేశ్ రాత్రివేళల్లో వీధికుక్కలు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతుండటం చూసి సొంత ఖర్చుతో వాటి మెడలో రేడియం బిళ్లలను కట్టించారు. ఛత్తీస్‌గఢ్ ట్రాఫిక్ మ్యాన్‌గా వచ్చిన గుర్తింపుతో పలుమార్లు ఉన్నతాధికారుల మెప్పు పొందారు. ఈ ఏడాది పంద్రాగస్టు వేడుకల్లో సీఎం విష్ణుదేవ్ సాయ్ చేతుల మీదుగా రాష్ట్రపతి పతకాన్ని సైతం మహేశ్ అందుకొన్నారు.

– ఈటీవీ భారత్

మొక్కజొన్న కండెతో సంచులు



సాధారణంగా మనం మొక్కజొన్న తిని మిగిలిన కండెను చెత్తబుట్టలో వేస్తాం. కానీ, తెలుగు రాష్ట్రాల్లోని కొందరు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వాటితో 'బయోడీగ్రేడబుల్ క్యారీబ్యాగ్స్' తయారు చేసి ఆదాయం పొందుతున్నారు. చైనా వంటి దేశాల్లో మొక్కజొన్న విత్తులు తీసిన తర్వాత మిగిలే కండెతో 'ఫిల్లర్' అనే ముడిపదార్థాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ఆ ఫిల్లర్‌ను దిగుమతి చేసుకుని సంచులను రూపొందిస్తున్నారు. ఇందుకోసం ఎక్స్‌ట్రూడర్ అనే యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. ముందుగా 70 శాతం ఫిల్లర్‌ను 30 శాతం పీబ్యాట్(బయోడీగ్రేడబుల్ థర్మో ప్లాస్టిక్ పాలిమర్)ను కలిపి యంత్రంలోని హోపర్‌లో వేస్తారు. అనంతరం నీటితో చల్లబరుస్తారు. అక్కడి నుంచి బ్యారల్ ద్వారా బ్లోయర్‌లోకి పంపి 180 నుంచి 200 డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడి చేస్తారు. దీంతో ఆ పదార్థం మెత్తబడుతుంది. తర్వాత గ్యాడ్జెట్‌లో సంచి సైజు, మైక్రాన్ల పరిమాణం సెట్ చేస్తారు. ఆ కొలతల ప్రకారం సంచులు వస్తాయి. పది కేజీల ముడి పదార్థం యంత్రంలో వేస్తే ఎనిమిది కేజీల సంచులు ఉత్పత్తి అవుతాయి. దీనికి ముడిపదార్థం, విద్యుత్తు బిల్లు, కూలీల ఖర్చు అన్నీ కలిపి రూ.900 వరకు అవుతుంది. కేజీకి 190 సంచులు వస్తాయి. కేజీ సంచులను మార్కెట్‌లో రూ.140కి విక్రయిస్తున్నారు. దీన్ని బట్టి ఎనిమిది కేజీలకు రూ.1,120 వరకు వస్తుంది. ఇందులో పెట్టుబడి పోగా రూ.220 మిగులుతుంది.

– ఈనాడు, అమరావతి

నలభైల్లో జాగ్రత్తపడితే అరవైల్లో భద్రం



రిటైర్మెంట్ తర్వాత కూడా ఆర్థిక భద్రతతో ఉండాలంటే ఇప్పటినుంచే పొదుపు, మదుపుపై దృష్టి పెట్టాలి. అదే విధంగా ఆరు పదుల వయసులోనూ శారీరకంగా చురుగ్గా ఉండాలంటే, నలభైల నుంచి శరీర సంరక్షణపై మరింత శ్రద్ధ పెట్టాలి. లేకపోతే జీవితం మొత్తం పొదుపు చేసుకున్న డబ్బంతా ఆసుపత్రి బిల్లులకు చెల్లించాల్సి రావొచ్చు.

– క్రిస్టీ, ఫార్మసిస్ట్

ఈ రైలెక్కిన విద్యార్థికి వసతి ఫ్రీ!



చిత్రం చూడగానే.. విద్యార్థులంతా రైలు ఇంజిన్ వద్ద ఫొటో దిగారు అనుకుంటున్నారా..! కాస్త పరిశీలించి చూడండి అక్కడ 'సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం' అనే బోర్డు కనిపిస్తుంది. ఈ హాస్టల్ భవనాన్నే రైలులా నిర్మించారు. వసతి గృహ కార్యాలయాన్ని రైలింజిన్‌లా, వెనుక గదులను బోగీల్లా కట్టారు. గదుల్లోకి వెళ్లేందుకు ప్లాట్‌ఫాం కూడా నిర్మించారు. గదుల లోపల బోగీల్లో ఉన్నట్లే నిర్మాణాలు చేశారు. దీన్ని 1999లో నిర్మించారు. వంద మంది విద్యార్థులున్న ఈ హాస్టల్ విశాఖలోని ఎంవీపీ కాలనీలో ఉంది.– ఈనాడు, విశాఖపట్నం



35 ఏళ్లుగా పిల్లలకు పాలు ఉచితం




సమాజసేవకు ధనవంతులే కానక్కర్లేదు. పెద్ద మనసుంటే చాలు. బిహార్‌లోని నలంద జిల్లా రాజ్‌గిర్‌కు చెందిన శ్రవణ్‌కుమార్ టీ స్టాల్‌లో 1990 నుంచి 18 నెలల్లోపు శిశువులకు పాలను ఉచితంగా ఇస్తున్నారు. ఓరోజు తన దుకాణానికి సమీపంలో బిడ్డకు పాలు ఇవ్వలేని తల్లి దురవస్థను, ఏడుస్తున్న శిశువును చూసిన శ్రవణ్‌కుమార్ చలించిపోయాడు. ఆ బిడ్డకు గ్లాసు పాలు ఇవ్వడంతో ఏడుపు ఆపాడు. అదేరోజు '18 నెలల్లోపు శిశువులకు ఇక్కడ పాలు ఉచితం' అనే బోర్డు పెట్టారు. రోజుకు అయిదారు లీటర్ల పాలు ఉచితంగా అందజేస్తున్నారు. శ్రవణ్‌కుమార్ చనిపోయినా ఆయన సోదరుడు రంజిత్‌కుమార్ దీన్ని కొనసాగిస్తుండటం విశేషం.

– ఈటీవీ భారత్

'బొగ్గుల పొయ్యి' పాఠమైంది!



ఎం.ప్రగతి, ప్రిన్సిపల్


బొగ్గుల పొయ్యి

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, రసాయనశాస్త్ర అధ్యాపకురాలు, డాక్టర్ ఎం. ప్రగతి రచించిన 'బొగ్గుల పొయ్యి' కవిత డిగ్రీలో పాఠ్యాంశంగా ఎంపికైంది. దీన్ని 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సెమిస్టర్ జనరల్ తెలుగు సిలబస్‌లో చేర్చి ప్రచురించారు. ఈ కవిత 'నీలకురంజి సముద్రం' సంపుటిలోనిది. అనంతపురం జిల్లా పులిప్రొద్దుటూరుకు చెందిన ప్రగతి.. కళాశాలలో విద్యనభ్యసించే నాటి నుంచి రచనలు సాగిస్తున్నారు. ఇప్పటివరకు ఈమె రచించిన 40 కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. కథావిజయం పేరుతో 'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో రెండు దఫాలు పురస్కారాలు అందుకున్నారు. 'కోయిలచెట్టు', 'కొన్ని చీకట్లు.. ఓ వెలుతురు', 'ప్రతి ఫెయిల్యూర్లో ఓ గెలిచే దారి' 'నీలకురంజి సముద్రం' పుస్తకాలు ప్రచురించారు.

– న్యూస్‌టుడే, హిందూపురం



దారంతా.. ఏకదంతా!

వినాయక చవితి సమీపిస్తుండటంతో గణనాథుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. హైదరాబాద్ ఎర్రగడ్డ రైతుబజార్ ముందు కాలిబాటపై అమ్మకానికి పెట్టిన గణపతి విగ్రహాల వరస ఆకట్టుకుంటోందిలా..

– ఈనాడు, హైదరాబాద్

కళ్లెం లేని ఖాతాలు... వేయండి తాళాలు!

ఇంటికి తాళం వేసుకుంటాం..!

పొలాన్ని కంచెతో కాపాడుకుంటాం..!

అదే సామాజిక మాధ్యమాల్లో మన ఆనవాళ్లు, అనుభవాలు తెరిచిన పుస్తకంలా కనబడితే..

మన గోప్యతకి రక్షణ ఎక్కడ?

అందుకే కావాలి ఖాతాలకు తాళాలు..



మెడిసిన్ చదువుతున్న విజయవాడ నగరానికి చెందిన విద్యార్థినికి ప్రేమిస్తున్నానంటూ ఒకరు రీల్స్ పోస్టు చేస్తూ వేధిస్తున్నాడు. ఆమెకు తెలిసిన వారికి కూడా పంపుతున్నాడు. సామాజిక మాధ్యమాల్లో ఆమె ఫొటోలను సేకరించి రీల్స్ రూపొందించేందుకు ఉపయోగించాడు. వేధింపులు తట్టుకోలేక చివరకు పోలీసుకు ఫిర్యాదు చేసింది.

మారిన జీవనశైలిలో సామాజిక మాధ్యమాలు మన జీవితంలో ప్రధాన భాగంగా మారిపోయాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్.. తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువతరం నిరంతరం వీటికి కనెక్ట్ అయి ఉంటోంది. కానీ ప్రైవసీ, భద్రత విషయాల్లో నిర్లక్ష్యం చేటు తెస్తోంది. వీటిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తలు తీసుకుంటే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండొచ్చు.

ఏమరుపాటుతో అనర్థాలే




సమాచారానికి రెక్కలు: సామాజిక మాధ్యమ వేదికల ద్వారా నేరగాళ్లు విస్తృతంగా సమాచారాన్ని సేకరించడం, దానిని షేర్ చేయడం వల్ల వ్యక్తిగత గోప్యతకు ముప్పు వాటిల్లుతోంది. ప్రొఫైల్స్, పోస్టులు, లైక్‌లు, షేర్లు, సంభాషణలు.. వంటి వ్యక్తిగత డేటా నేరస్థుల చేతుల్లోకి వెళ్లిపోతుంది.

ఫిషింగ్‌తో సేకరణ: సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరస్థులు కీలకమైన లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్, తదితర వివరాలను సేకరించేందుకు ఫిషింగ్ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అసలైన సంస్థలుగా భ్రమింపజేసేలా లింక్‌లను పంపడం, నకిలీ లాగిన్ పేజీల ద్వారా బురిడీ కొట్టించి సున్నితమైన వివరాలను రాబడుతున్నారు.

జియో ట్యాగింగ్, లొకేషన్ ట్రాకింగ్: చాలా సామాజిక నెట్‌వర్క్‌లు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మన లొకేషన్ వివరాలను సేకరిస్తాయి. ఫొటోలు, పోస్టులు జియోట్యాగింగ్ ద్వారా తెలుస్తున్నాయి. లొకేషన్ డేటాతో వ్యక్తిగత వివరాలు రాబడుతున్నారు.

వేధింపులు: నేరస్థులతో పాటు పరిచయస్థులు కూడా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసే ప్రైవేటు సమాచారాన్ని సేకరించి బెదిరింపులకు దిగుతున్నారు. స్నేహితులు, బంధువులకు ఆ వ్యక్తి పేరుతో నకిలీ ప్రొఫైళ్లు సృష్టించి సందేశాలు పంపుతూ తప్పుదారి పట్టిస్తున్నారు.

యాప్... జాగ్రత్త!



- **ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్:** సోషల్ మీడియాలోని ప్రొఫైల్స్‌ను ప్రైవేటుగా ఉంచుకోవాలి. మెసేజ్‌లు పంపడం, ట్యాగ్ చేసే అవకాశాన్ని పరిమితం చేసుకోవాలి.
- **వాట్సప్:** ప్రొఫైల్ ఫొటో కాంటాక్టులకు మాత్రమే కనిపించేలా సెట్టింగ్స్ మార్చాలి. రెండు దశల ధ్రువీకరణను ఎనేబుల్ చేసుకోవాలి.
- **టెలిగ్రామ్:** మన ఫోన్ నంబరును కనిపించకుండా చేయొచ్చు. తెలియని వ్యక్తులు మన నంబరును గ్రూపుల్లో కలిపేందుకు వీలు లేకుండా చూసుకోవాలి.
- **స్నాప్‌చాట్:** 'క్విక్ యాడ్' అన్న ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవాలి. స్నాప్ మ్యాప్ లొకేషన్‌ను ఆఫ్ చేసుకోవాలి.
- వ్యక్తిగత అంశాలు, ఫొటోలు, వీడియోలను ఆన్‌లైన్‌లో షేర్ చేయొద్దు. అవసరమైన మేరకే యాక్సెస్ ఇవ్వాలి.
- గుర్తు తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను ఆమోదించకూడదు.
- ఖాతాలకు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకుంటే.. దాన్నెవరూ షేర్ చేసుకోకుండా ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలి.

– ఈనాడు, అమరావతి

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
ఆదివారం ఆగస్టు 24, 2025

గణేశ మండపం.. అనుమతులు సులభం



విజయవాడ నేరవార్తలు, గంపలగూడెం, న్యూస్‌టుడే : వినాయక చవితి పండగకు సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు మంజూరు చేస్తున్నారు. https:///ganeshutsav.net అనే వెబ్‌సైట్లోకి వెళ్లి దరఖాస్తు పూరించాలి.

ఏవేం కావాలంటే.. ✪ దరఖాస్తుదారుని పేరు, చరవాణి నంబరు, ఈ-మెయిల్, చిరునామా, అసోసియేషన్ లేదా కమిటీ పేరు ✪ గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు ✪ ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్‌స్టేషన్ పరిధి లోకి వస్తుంది...✪ ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు ✪ గణేష్ నిమజ్జనం తేదీ, సమయం, వాహనం వివరాలు... పూర్తి చేసి దరఖాస్తును సమర్పించాలి. అనంతరం పోలీసులు వచ్చి ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

ఎన్‌ఓసీ డౌన్‌లోడ్ ఇలా... దరఖాస్తుదారులు https:///ganeshutsav.net/application Status లోకి వెళ్లి చరవాణి నంబరు నమోదు చేయాలి. వెంటనే ఎన్‌ఓసీ, పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్‌కోడ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రింట్ తీసి లామినేషన్ చేయించి మండపంలో ఉంచాలి. తనిఖీకి వచ్చే అధికారులు వీటిని పరిశీలిస్తారు.

నిబంధనలు: ✪ పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయకూడదు. ✪ అనుమతులకు ఎలాంటి చలానాలు చెల్లించాల్సిన అవసరం లేదు. ✪ విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ✪ డీజేలు, అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించకూడదు.

విజయవాడ కోర్టులో ఈ- ఫైలింగ్

కాగిత రహితంగా కేసుల ఈ- ఫైలింగ్ సౌలభ్యాన్ని విజయవాడ న్యాయస్థానాల సముదాయంలో ఈ నెల 14న లాంఛనంగా ఆరంభమైంది. దీని వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రస్తుతం హైకోర్టులో ఈ విధానం అమలులో ఉంది. దీనిని పైలెట్ ప్రాజెక్టు కింద విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోని కమర్షియల్ కోర్టుల్లో ప్రారంభించారు. దీని కోసం కోర్టు ప్రాంగణంలో మూడుచోట్ల క్యాబిన్లు ఏర్పాటయ్యాయి.

విజయవంతమైతే .. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కేసుల కోసం ఏర్పాటైన కమర్షియల్ కోర్టులో తొలుత ఈ-ఫైలింగ్ అమలు చేస్తున్నారు. సాంకేతిక సౌకర్యాలన్నీ సిద్ధమైన తర్వాత మొదలుకానుంది. ఒక్కో క్యాబిన్‌లో ఆరు చొప్పున కంప్యూటర్లు, స్కానర్లు ఏర్పాటు చేశారు. సమయం ఆదాతో పాటు ఖర్చులను తగ్గించేందుకు కోర్టుల్లో కాగితరహిత ఫైలింగ్‌ను ప్రోత్సహించడం దీని ఉద్దేశం. ఇక్కడ విజయవంతమైతే మిగిలిన న్యాయస్థానాలకూ విస్తరించనున్నారు.

★ న్యాయవాదులు సంబంధిత కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ కౌంటర్లలో పిటిషన్లను ఫైల్ చేయాల్సి ఉంది. దస్త్రాలను స్కాన్ చేసి ఎలక్ట్రానిక్ రూపంలోకి మార్చి నంబరు వేసి, కోర్టుకు పంపిస్తారు. అక్కడ న్యాయాధికారి పరిశీలించి డిజిటల్ సంతకం చేసి పిటిషన్‌ను అనుమతిస్తారు. ఇలా ఆ కోర్టులో అన్నీ డిజిటల్ రూపంలోనే ఫైల్ చేస్తారు. దీని వల్ల రికార్డు గదుల్లో స్థల సమస్యను అధిగమించవచ్చు. విచారణకు వచ్చినప్పుడు సంబంధిత కేసు దస్త్రాలు ఒక్క క్లిక్‌తో ప్రత్యక్షమవుతాయి.

– ఈనాడు, అమరావతి

చేతల్లోనూ కాలుష్య నియంత్రణ



వాతావరణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించాలంటే మొక్కలు బాగా పెంచాలి.. అంటూ కాలుష్య నియంత్రణ మండలి ప్రధానంగా చెప్పేమాట. దానిని చెప్పడమే కాదు కార్యాలయం ప్రవేశ ద్వారం మొదలు తన గది వరకు పూర్తిగా అమలు చేస్తున్నారు... ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి.ఆర్.కృష్ణయ్య. తన గది నిండా ఇలా ఆక్సిజన్ ఇచ్చే మొక్కలతో నింపేశారు. బోన్సాయ్, మనీ ప్లాంట్ మొదలు ఇండోర్, అవుట్ డోర్‌లో పెరిగే మొక్కలతో 5 అంతస్తుల భవనం అంతా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. విజయవాడ గురునానక్ కాలనీలో ఉన్న ఈ కార్యాలయానికి వచ్చే ఇతర అధికారులంతా ఇది చూసి మేము కూడా ఇలా మారుస్తామని స్ఫూర్తి పొందారు. –ఈనాడు, అమరావతి

పండగ చేస్కో.. గురు!

నిత్యకృషితో డీఎస్సీలో మెరుపులు

ఈనాడు, అమరావతి - విజయవాడ సిటీ, మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల మెరిట్ జాబితాను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. జిల్లాలో 1,208 ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా.. 67,470 మంది పరీక్ష రాశారు. వీరిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థులు కొలువులు సాధించబోతున్నారు. స్కూల్ అసిస్టెంట్ (ఎస్‌ఏ) ఖాళీలు 663, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) 545 ఖాళీలు ఉన్నాయి. పక్కా ప్రణాళిక.. సమర్థ కార్యాచరణ.. నిత్య కృషి, నిరంత శ్రమతో.. కొలువు బంగారు లోకంలో మెరిశారు. అయినవారి సహకారం.. గురువుల మార్గనిర్దేశంతో మేటిగా రాణించిన వీరంతా అక్షర వనంలో ఆత్మీయ గురువులై అడుగిడనున్నారు.

ధ్రువపత్రాల పరిశీలనకు ఏర్పాట్లు: తాజాగా మెరిట్ జాబితా విడుదలవగా.. సోమవారం నుంచి మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలనకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాల్గొనే ఉద్యోగులకు శిక్షణ కూడా అందించారు. 50 మంది అభ్యర్థులకు ఒక బృందం చొప్పున.. 24 బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ఒక ఎంఈవో, ఒక హెచ్‌ఎం, ఒక రెవెన్యూ అధికారి ఉంటారు. విద్యార్హత, కుల ధ్రువ పత్రం, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన మూడు సెట్ల వివిధ ధ్రువపత్రాల నకళ్లు, ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో అభ్యర్థులు పరిశీలనకు రావాలి.



ధ్రువపత్రాల పరిశీలన విధులకు ఉద్యోగులకు శిక్షణ

తొలి ప్రయత్నం.. మొదటి ర్యాంకు



ఉపాధ్యాయ ఉద్యోగం కోసం చేసిన తొలి ప్రయత్నంలోని ఎ.కొండూరు మండలం రేపూడి తండాకు చెందిన **భూక్యా జాన్సన్** విజయం సాధించి ఔరా అనిపించాడు. ఎస్జీటీ విభాగంలో 100/94.51 మార్కులు సాధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రథమ స్థానం సాధించి అభినందనలు అందుకుంటున్నాడు. పదో తరగతి నుంచి టీటీసీ వరకు ప్రభుత్వ సంస్థల్లోనే పూర్తి చేసి 2024లో టెట్‌కు అర్హత సాధించాడు. తల్లిదండ్రులు వెంకటేసు, మంగమ్మ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

అన్న సహకారంతో : షేక్ ఫయాజ్ ఉద్దీన్, షేర్‌మహమ్మద్‌పేట



ఎస్‌ఏ ఆంగ్లంలో జిల్లాలో 3వ ర్యాంకు సాధించా. నాన్న చనిపోవడంతో..అన్న జాన్‌బాషా లారీ డ్రైవింగ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించారు. అన్న సహకారంతోనే గత రెండేళ్లుగా నేను డీఎస్సీకి సిద్ధమై మంచి ర్యాంకు సాధించాను. నాకు సహకరించిన అన్నకు కృతజ్ఞతలు.

ఐదో ప్రయత్నంలో 17వ ర్యాంకు: కొల్లి సురేష్‌బాబు



ఎమ్మెస్సీ, బీఎడ్ పూర్తిచేశా. నాలుగు సార్లు డీఎస్సీ రాసినా కొలువు దక్కలేదు. అయిదోసారి తాజా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పోస్టుకు ఓపెన్‌లో 17వ ర్యాంక్, ఎస్సీ-బి కేటగిరీలో 4వ ర్యాంక్ సాధించా. అవనిగడ్డలోని ఓ సంస్థలో శిక్షణ పొందా. మాది పేద కుటుంబం. ఈ ర్యాంకు రావడం సంతోషంగా ఉంది.

– న్యూస్‌టుడే– ఎ.కొండూరు, జగ్గయ్యపేట గ్రామీణం, నందిగామ గ్రామీణం

★ కృష్ణా జిల్లా విద్యాధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సోమవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలనకు సిద్ధంగా ఉన్నాం. అభ్యర్థులు ఏ రోజు పరిశీలనకు రావాలో ముందే సమాచారం అందుతుంది. నిర్దేశిత ధ్రువపత్రాలతో హాజరు కావాలి.

ఫలితాల వెల్లడి

మచిలీపట్నం(కోనేరు సెంటరు): కృష్ణా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలకు సంబంధించిన యూజీ వన్‌టైం ఆపర్చునిటీ ఫలితాలు విడుదలయ్యాయి. శనివారం ఉపకులపతి ఆచార్య రాంజీ, రిజిస్ట్రార్ ఉష, పరీక్షల నియంత్రణాధికారి వీరబ్రహ్మాచారి విడుదల చేశారు. 1,658 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 55.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నవ తరం.. నవ్య పథం

✦ సమాజానికి ఉపయోగపడే యాప్‌ల రూపకల్పన
✦ ఆకట్టుకున్న కోడ్‌స్పార్క్- 2025 హ్యాకథాన్ ప్రాజెక్టులు

ఈనాడు, అమరావతి – చిట్టినగర్, న్యూస్‌టుడే

కృత్రిమ మేధ యుగంలో యువత రాణించాలంటే.. నూతన ఆలోచనలు.. ఆవిష్కరణలు అవసరం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం.. అంకుర సంస్థలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడానికి ఇదే కారణం. విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన.. కోడ్ స్పార్క్ -2025 హ్యాకథాన్‌లో.. యువతరం రూపొందించిన ఆధునిక ఆవిష్కరణలు అబ్బురపరిచాయి. సమాజ అవసరాలు తీర్చేలా వారి ఆవిష్కరణలున్నాయి.

ఆహారంలో విష రసాయనాలు కనిపెట్టేలా..

ఆకుకూరలు, కూరగాయలు సహా శాఖాహార పదార్థాలు.. మన ఆరోగ్యానికి ఎంతవరకు దోహదపడుతున్నాయి. వాటిలో అనారోగ్యం కలిగించే విష రసాయనాలు, పాడైపోయినవి ఉంటే గుర్తించడం కోసం.. కె.బి.ఎన్.కళాశాల బీసీఏ విద్యార్థులు **జి.శ్రీలాస్య, పూజాంబిక** కలిసి ఓ కంప్యూటర్ అప్లికేషన్ రూపొందించారు. దీనిని యాప్‌నకు త్వరలో అనుసంధానించి.. అందుబాటులోకి తెస్తామని తెలిపారు. వినియోగించే ఆహారాన్ని ఓ ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే.. దానిలో ఉండే పోషకాలతో పాటు అనారోగ్య కారకాలనూ కనిపెట్టేస్తుందని చెప్పారు.



ఏ సమాచారం అడిగినా ఇచ్చేలా..

అన్ని రకాల సేవలు ఒకేచోట దొరికేలా.. సమాచారం పంపేలా ఏఐతో పనిచేసే యాప్‌ను ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థులు **జి.విఘ్నేష్, హర్షవెంకట్, లక్ష్మణ్** రూపొందించారు. ఒక్క అప్లికేషన్‌తో.. ఫేస్‌బుక్, వాట్సాప్, ఈ-మెయిల్, నోషన్, వీడియో కాల్స్, ఇన్‌స్టా తదితర 300 యాప్‌లకు లింకు ఇస్తారు. ఏ సమాచారమైన, ఫొటోలైనా ఈ యాప్‌లో అడిగితే.. వెంటనే వంద శాతం స్పష్టతతో అందిస్తుంది. ఈ ప్రాజెక్టుకు బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు దక్కింది.



వయో పొరులకు వైద్య సేవలందేలా..



ప్రస్తుతం పిల్లలు విదేశాల్లో.. తల్లిదండ్రులు స్వదేశంలో ఉంటున్నారు. వృద్ధులైన తల్లిదండ్రులు అనారోగ్యం బారిన పడితే.. తమ సమస్య ఏమిటో చెబితే.. వెంటనే ఆసుపత్రులు, అంబులెన్స్, విదేశాల్లోని కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లేలా ఎన్నారై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన బీటెక్ విద్యార్థినులు.. **డి.దేవివర్షిత, కె.ఆశ్రిత, టి.యశస్విని** యాప్ రూపొందించారు. వాయిస్ రికగ్నిజేషన్ ద్వారా పని చేస్తుంది. బాధితుల ఇంటి రూట్ మ్యాప్‌ను కూడా వైద్య కేంద్రాలకు చేరుస్తుంది. దీనికి అవార్డు వచ్చింది.

మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

ఈనాడు - అమరావతి: ప్రకాశం బ్యారేజీ దగ్గర కృష్ణా నది వరద తగ్గుముఖం పట్టింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత కూడా వడిగా ప్రవహించింది. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు బ్యారేజీకి చేరే వరద 4,07,508 క్యూసెక్కులు ఉండగా 3,90,400 క్యూసెక్కులు కడలికి వదిలారు. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరించారు. రాత్రి 11 గంటలకు ఇన్‌ఫ్లో 3,93,025 క్యూసెక్కులు ఉంటే.. ఔట్‌ఫ్లో 3,75,125 కు తగ్గింది. పంట కాలువలకు 17,795, కృష్ణా తూర్పు కాలువకు 10,082, పశ్చిమ కాలువకు 7,713 క్యూసెక్కులిస్తున్నారు.

ఎంబీబీఎస్ యాజమాన్య సీట్లకు ఐచ్ఛికాలు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 6 సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రభుత్వ వైద్య కళాశాలలు, 18 ప్రైవేటు వైద్య కళాశాలల్లో అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్ల ప్రవేశానికి సంబంధించి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల్లోగా ఐచ్ఛికాలు పెట్టుకోవాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే సీట్‌మ్యాట్రిక్స్ 'డీఆర్ ఎన్‌టీఆర్. యూహెచ్‌ఎస్‌ఏపీ. ఇన్‌'లో పొందుపర్చారు. రాష్ట్రంలోని ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం, పాడేరు సెల్ఫ్ ఫైనాన్సింగ్ కళాశాలల్లో 35 శాతం సీట్లను రూ.12లక్షల చొప్పున, 15 శాతం ఎన్నారై కోటా సీట్లను రూ.20 లక్షల చొప్పున విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన ప్రైవేటు వైద్య కళాశాలల్లో 'బి' కేటగిరీలో రూ.13.20 లక్షలు, ఎన్నారై కోటాలో రూ.39.60 లక్షలుగా ఫీజులు నిర్ణయించారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎన్నారై కోటా సీటుకు రూ.25 లక్షలుగా చెల్లించాలని ఫీజు కమిటీ నిర్ణయం తీసుకుంది. మార్గనిర్దేశకాల సమస్యలుంటే 89787-80501, సాంకేతిక సమస్యలుంటే 90007-80707 ఫోన్ చేయవచ్చన్నారు.

సెప్టెంబరు 7న దుర్గగుడి మూసివేత

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబరు 7న దుర్గగుడి మధ్యాహ్నం 3.30 గంటలకు మూసి వేస్తారని ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణ స్పర్శ కాలం రాత్రి 9.50 గంటల గ్రహణ మోక్ష కాలం అర్ధరాత్రి 1.26 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. 8న ఉదయం 3.30 గంటలకు అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకరణ, హారతి ఇచ్చిన అనంతరం ఉదయం 8.30 గంటలకు భక్తులను సర్వ దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం నిర్వహించే ఆర్జిత సేవలు సుప్రభాతం, వస్త్రాలంకరణ సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 7.30 గంటల తర్వాత ప్రారంభించే ఆర్జిత సేవలను ఉదయం 8.30 గంటల నుంచి ప్రారంభం అవుతాయని భక్తులు గమనించాలని కోరారు.

తుప్పెక్కద.. తప్పెక్కడ?!

★ ప్రారంభించిన రెండు నెలలకే దెబ్బతిన్న మోనోపోల్స్
★ గుణదల-నున్న 220 కేవీ విద్యుత్తు లైన్ పనులిలా..



ఈనాడు, అమరావతి

పది కాలాలు మన్నికగా ఉండాల్సిన స్తంభాలు ప్రారంభించిన రెండు నెలలకే తుప్పు పడుతున్నాయి. అధికారుల అవినీతితో రూ.కోట్ల పనుల నాణ్యతను వెక్కిరిస్తున్నాయి. విజయవాడలో ఇటీవల ప్రారంభించిన గుణదల-నున్న 220 కేవీ విద్యుత్తు లైన్ పనుల తీరిది. వైకాపా జమానాలో నత్తనడకన సాగిన పనులు, వీటిపై ట్రాన్స్‌కో అధికారుల పర్యవేక్షణలేమితోనే ఈ దుస్థితి దాపురించింది.



తుప్పుబట్టిన స్తంభాలు

రూ.70 కోట్లతో విద్యుత్తు లైన్... గుణదల సబ్‌స్టేషన్ నుంచి నున్న ఉపకేంద్రం వరకు 220 కేవీ విద్యుత్తు లైన్ ఏర్పాటుకు 2019లో ట్రాన్స్‌కో టెండర్లు పిలిచింది. రూ.70 కోట్ల పనిని ట్రాన్స్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. 2019లో మొదలైన పనులు ఆరేళ్లు సాగాయి. ఆరు కిలోమీటర్ల దూరానికి ఇన్నాళ్లు పట్టింది. లైన్ వేసి రెండు ఉపకేంద్రాల్లో బే లతో అనుసంధానించారు. స్థల కొరత అధిగమించేలా సాధారణ టవర్లకు బదులు చాలాచోట్ల జీఐ (గాల్వనైజ్డ్ ఐరన్) మోనోపోల్స్‌ను వాడారు. వీటి వాడకంతో కింద ఎక్కువ నేల అవసరం ఉండదు.

60 ఏళ్లు రావాల్సినవి అప్పుడే... జీఐ మోనోపోల్స్ జీవిత కాలం.. 60 ఏళ్లు. సాధారణ టవర్లతో పోలిస్తే గాల్వనైజేషన్ ప్రక్రియతో చేసిన ఈ స్తంభాలపై ప్రత్యేక పొర వల్ల గట్టిగా ఉంటాయి. గాలుల తీవ్రతనూ తట్టుకుంటాయి. త్వరగా తుప్పు పట్టకుండా దీర్ఘకాలం మన్నుతాయి. సామగ్రి ఎంపిక, నాణ్యత పరిశీలన దశ నుంచే ట్రాన్స్‌కో అధికారులు పర్యవేక్షించలేదు. మోనోపోల్స్ నాణ్యతను కర్మాగారంలోనే అధికారులు పరిశీలించి ఆమోదించాకే.. గుత్తేదారు సామగ్రిని పని ప్రదేశానికి తేవాలి. ★ లైన్‌కు వాడిన మోనోపోల్స్ పలుచోట్ల తుప్పు పట్టాయి. అవి ఏర్పాటు చేసి ఎక్కువ సంవత్సరాలూ గడవలేదు. జూన్‌లో ఈ లైన్ ప్రారంభించారు. అప్పుడే తుప్పు పట్టడంతో నాణ్యతపై అనుమానాలు వస్తున్నాయి. సాధారణంగా ఇవి 30 ఏళ్లలోపు తుప్పుపట్టవు.

ఏర్పాటు వేళ దెబ్బతిని ఉండొచ్చు...

ట్రాన్స్‌కో ఎస్‌ఈ (ప్రాజెక్ట్స్ విభాగం) భాగ్యరాజును వివరణ కోరగా.. విద్యుత్తు లైన్ ఏర్పాటు వేళ స్తంభాలను క్రేన్లతో ఎత్తేటప్పుడు కొంత దెబ్బ తిని ఉండొచ్చన్నారు. తేమ, వర్షాలకు తుప్పు పట్టి ఉంటుందనీ.. పాడైనచోట జింక్ పెయింట్ వేయిస్తామన్నారు.





రాజధాని పనుల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ కేంద్రం

ఈనాడు, అమరావతి

అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన తర్వాత నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. దాదాపు రూ.50 వేల కోట్లకుపైగా పనులకు టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించడంతో ముమ్మరంగా సాగుతున్నాయి. పెద్దఎత్తున సాగుతున్న పనుల సక్రమ పర్యవేక్షణకు సీఆర్డీఏ ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతోంది. సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి సమీపంలో నిర్మిస్తున్న సీఆర్డీఏ నూతన కార్యాలయంలోని కింది అంతస్తులో ఇది రానుంది. ఇందుకు సీఆర్డీఏ ఆసక్తి గల సంస్థల నుంచి ఆర్‌ఎఫ్‌పీ పిలిచింది. ఎంపికైన సంస్థ కమాండ్ కంట్రోల్ కేంద్రం నిర్మాణంలో సాంకేతిక తోడ్పాటు, నిర్వహణను చూడాల్సి ఉంది.

డ్యాష్‌బోర్డుతో అనుసంధానం... సీఆర్డీఏ, ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) ఆధ్వర్యంలో రాజధానిలో రహదారులు, భవనాలు, వరద నీటి నిర్వహణ, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన, పచ్చదనం అభివృద్ధి, తదితర పనులు సాగుతున్నాయి. ఒకేసారి భారీ ఎత్తున జరుగుతున్న పనులు సరైన సమయంలో పూర్తయ్యేలా చూసేందుకు, వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ అంశాల వారీగా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించనున్నారు.



నిర్మాణంలో సీఆర్డీఏ కార్యాలయం

★ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో నాణ్యమైన చిత్రాలు అందించే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. వీటి నుంచి వచ్చే దృశ్యాలను సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలోని వ్యవస్థతో అనుసంధానం చేస్తారు. వీటితోపాటు ఎంచుకున్న పని ప్రాంతాన్ని 360 డిగ్రీల్లో పరిశీలించేందుకు డ్రోన్ల సాయం తీసుకోనున్నారు. ఇవి చిత్రీకరించే దృశ్యాలను రియల్ టైం మానిటరింగ్ ద్వారా పరిశీలించనున్నారు. ప్రత్యేక డ్యాష్ బోర్డును నిపుణులతో సీఆర్డీఏ అధికారులు రూపొందిస్తున్నారు. ★ పురపాలక మంత్రి, సీఆర్డీఏ కమిషనర్, ఏడీసీఎల్ సీఎండీ, ఆయా విభాగాధిపతులు, కింది స్థాయి అధికారులకు డ్యాష్‌బోర్డులో లాగిన్ అయ్యేలా ఐడీ ఇవ్వనున్నారు. ఈ కేంద్రంలో నిరంతరం పనుల తీరు సమీక్షిస్తారు. అధికారులు, గుత్తేదారులు, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల మధ్య సమన్వయంతో పనుల్లో వేగం, నాణ్యత పెరుగుతుందని భావిస్తున్నారు. నిరంతరం క్షేత్రం నుంచి వచ్చే ఇన్‌పుట్స్‌తో విశ్లేషణ చేసి పనుల భౌతిక పురోగతి, భద్రతాపరమైన చర్యలు, ఇబ్బందులు, తదితర అంశాలపై నిత్యం, వార, పక్ష, నెల వారీ నివేదికలను ఇక్కడి సిబ్బంది తయారు చేస్తారు.



'సుందరకాండ' చిత్ర యూనిట్ సందడి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: సితార సెంటరు లేబరు కాలనీ గ్రౌండ్‌లో దూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి వినాయకుని మట్టి విగ్రహం వద్ద



వీర్తి విఘాని, నారా రోహిత్

'సుందరకాండ' చిత్ర యూనిట్ శనివారం సందడి చేసింది. ఈ సందర్భంగా కథానాయకుడు నారా రోహిత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అతి పెద్ద గణపతి మట్టి విగ్రహాన్ని దూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విఘ్నాలు లేకుండా గణపతి ఆశీస్సులతో సుందరకాండ చిత్రం ప్రేక్షకాదరణ పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కథానాయిక వీర్తి విఘాని, చిత్ర దర్శకుడు నిమ్మలపూడి వెంకటేష్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కలలు కన్నారు.. ర్యాంకులు కొట్టారు..!

మెగా డీఎస్సీలో ప్రతిభ

డీఎస్సీలో విజయం సాధించాలని ఎన్నాళ్లుగానో కలలు కన్నారు. కఠోర శ్రమ.. పట్టు సడలని దీక్ష.. దక్షతతో కష్టపడ్డారు. కల నెరవేర్చుకునేందుకు అహర్నిశలు కృషి చేశారు. చివరికి అనుకున్నది సాధించారు. మెగా డీఎస్సీ-2025 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన అభ్యర్థులు. ప్రభుత్వం విడుదల చేసిన మెరిట్ జాబితాలో మెరుగైన ర్యాంకులు సాధించారు.



2 — **16 గంటలు శ్రమించా: కోడూరి దుర్గాభవాని**

మాది కృష్ణలంక. తండ్రి దుర్గారావు తాపీమేస్త్రీ, తల్లి రాజకుమారి గృహిణి. బీటెక్ అవ్వాలనే ఆసక్తితో చదివా. టెట్ పేపర్-1లో 148.36 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచా. డీఎస్సీలో 94.39 మార్కులు సాధించి ఎస్జీటీలో జిల్లాలో రెండో ర్యాంక్ సాధించా. రోజూ 16 గంటల పాటు శ్రమించా. - న్యూస్‌టుడే, కృష్ణలంక



3 — **15 ఏళ్ల నిరీక్షణకు తెర**

గంపలగూడెం తూర్పు ఎస్సీవాడకు చెందిన కోట నాగరాజు 15 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. మెగా డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో ఎస్ఏ గణితం విభాగంలో 100/82.56 మార్కులతో మూడో స్థానం సాధించారు. 2009లో ఎంఎస్సీ తరువాత బీఈడీ పూర్తి చేసిన నాగరాజు పదేళ్ల కిందట టెట్‌కు అర్హత సాధించారు. అప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీపడుతూనే ఉన్నారు. మూడో ప్రయత్నంలో లక్ష్యాన్ని సాధించడంతో కుటుంబసభ్యులు ఆనందంలో ఉన్నారు. ఆయన భార్య మర్లరాణి మండలంలోని ఆర్లపాడులో మహిళా సంఘాల కార్యదర్శిగా, సోదరి శిరీష మేడూరు బడిలో ఎస్జీటీగా పనిచేస్తున్నారు. - న్యూస్‌టుడే, గంపలగూడెం



12 — **విధి నిర్వహణ.. చక్కటి ప్రేరణ**

ఎస్ఏ గణితంలో 79.826 మార్కులతో ఓపెన్‌లో జిల్లాలో 12వ ర్యాంకు, మహిళా కేటగిరీలో 5వ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉంది. 2018 డీఎస్సీలో కూడా మంచి ర్యాంకు వచ్చింది కానీ అప్పుడు పోస్టులు లేవు. ఆ తర్వాత సచివాలయ ఉద్యోగ పోటీ పరీక్షల్లో నెగ్గి మహిళా పోలీసుగా విధులు నిర్వర్తిస్తున్నా. ప్రతిరోజూ విధులు ముగించుకుని సాయంత్రం పూట చదువుకునేదాన్ని. నోటిఫికేషన్ ముందే సిలబస్ విడుదల చేయడంతో పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి అవకాశం కలిగింది. - నుంకర సునీత, మచిలీపట్నం - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్



6 — **అయిదేళ్ల శ్రమకు ఫలితం..**

ఎమ్మెస్సీ బీఈడీ పూర్తిచేశా. గతంలో రెండుసార్లు డీఎస్సీ రాసినా ఉద్యోగం రాలేదు. మూడోసారి డీఎస్సీలో ర్యాంకులు సాధించా. స్కూల్ అసిస్టెంట్ గణితంలో ఓసీ కేటగిరీలో ఆరు, బీసీ-బి కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించా. 2014 డీఎస్సీలో ఓపెన్‌లో 13, 2018 డీఎస్సీలో ఓపెన్‌లో 16వ ర్యాంక్ వచ్చినా పోస్టులు తక్కువగా ఉండటంతో ఉద్యోగం రాలేదు. అయిదేళ్లుగా కష్టపడి చదివి ఈ డీఎస్సీలో మంచి ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉంది. - చిరువేరు శేషగిరి, కొణిజర్ల, గంపలగూడెం - న్యూస్‌టుడే, సందిగామ గ్రామీణం



28 — **తొలి ప్రయత్నంలోనే సఫలం**

ఎమ్మెస్సీ బీఈడీ పూర్తిచేశా. మొదటిసారి డీఎస్సీ రాసి ఉద్యోగానికి ఎంపికయ్యా. స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్స్) సబ్జెక్ట్‌లో ఓపెన్‌లో 28వ ర్యాంక్, బీసీ-బీ కేటగిరీలో మూడో ర్యాంక్ వచ్చింది. ప్రైవేట్ పాఠశాలలో టీచరుగా పనిచేస్తూనే డీఎస్సీకి సన్నద్ధం అయ్యా. ఇందుకోసం సెలవులు తీసుకుని సొంతంగా సాధన చేశా. ఈ ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. తండ్రి వెంకట్రావు వ్యవసాయం చేస్తున్నారు. - సిరివేరు సైదులు, తోటరావులపాడు (చందర్లపాడు)

ఉమ్మడి కృష్ణా జిల్లాలో సబ్జెక్టుల వారీగా తొలి మూడు ర్యాంకులు వీరే..

సబ్జెక్టు / పేరు	స్కోరు	సబ్జెక్టు / పేరు	స్కోరు
ఎస్ఏ (ఆంగ్లం)		**ఫిజికల్ ఎడ్యుకేషన్**	
అనగాని శ్రీరామ్	88.80	అలపర్తి నరేంద్ర	88
పోలుకొండ గోపాల్ సాయి	84.33	పల్లెర్ల కృష్ణ ప్రసాద్	88
షేక్ మహమ్మద్ దిన్	84.10	చిలకలపూడి దుర్గాప్రసాద్	86
ఎస్ఏ (హిందీ)		**భౌతికశాస్త్రం**	
సయ్యద్ ఖాసిమ్ సైదా	86.02	ఆరగిల నాగమణి	81.85
దొడ్డి భార్గవకుమార్	84.90	అన్నారావు పెద్ది	81.62
రమేష్ రామసుబ్బులు	84.87	స్వాతి జనాపాటి	81.13
సంస్కృతం		**సాంఘిక శాస్త్రం**	
గంధి ఉమామహేశ్వర కుమార్	89.73	నవీన్ పురమ	89.74
సాహిత్య జిల్లారాజు	57.27	కోలా రామాంజనేయులు	87.04
గుంటూరు శ్రీనివాస్	54.67	గొళ్ల హేమ కుమార్	86.71
తెలుగు		**సాంఘిక శాస్త్రం (ఉర్దూ)**	
ఆదిలక్ష్మి గుడివాడ	87.53	పర్వీన్ సుల్తానా	57.53
సత్యనారాయణ తాళ్లూరి	84.55	పర్హానా రహమత్	52.83
దేవి బడే	83.81	అబ్దుల్ లతీఫ్	48.10
ఉర్దూ		**ఎస్జీటీ**	
సబీనా తస్నీమ్	73.90	భూక్యా జాన్సన్	94.51
అలీ అజ్మాన్	69.07	కోడూరి వెంకట దుర్గభవాని	94.39
జహీద్ అలీ మీర్జా	66.87	వసుధ వీరమ్మ	93.48
జీవశాస్త్రం		**ఎస్జీటీ (ఉర్దూ)**	
ఒట్టి దివ్య లావణ్య	85.10	మహ్మద్ ఫర్హత్ అహ్మద్	81.20
ఆమిలేశ్వరి సుంద్రు	83.05	అబ్దుల్ దావూద్	74.37
శీలం పావని	80.70	ఎండీ సమీర్	71.53
గణితం			
బొద్దు వెంకటేశ్వరరావు	87.72		
ఉద్దండి	83.17		
కోట నాగరాజు	82.56		



జస్టిస్ గోపాలకృష్ణారావు, జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ సురేష్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో శీనానాయక్

జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ సురేష్‌రెడ్డి, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సభ్యులు వేర్వేరుగా శనివారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల ఆవరణలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, కేకే నేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు చక్కని స్పందన లభించింది. ఉద్యోగ మేళాను ప్రారంభించిన సౌమ్య మాట్లాడుతూ.. వీటిలో చిన్న ఉద్యోగం వచ్చినా వదులుకోకుండా పనిచేస్తే తర్వాత భవిష్యత్తు బాగుంటుందన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల జాబ్ మేళాలు అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని, నందిగామ మేళా ద్వారా 1200 ఉద్యోగాలు కల్పించేందుకు 18 కంపెనీలు వచ్చాయన్నారు. నిరుద్యోగులకు ఉన్న అర్హతలను బట్టి ఉద్యోగాలు ఇచ్చి జీతాలు నిర్ణయిస్తారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ మండవ కృష్ణకుమారి, ఉద్యాన ఛైర్మన్ కోగంటి బాబు, వైస్ ఛైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, తెదేపా నాయకులు యేచూరి రామకృష్ణ, వీరంకి వీరాస్వామి, కసర్ల లక్ష్మీనారాయణ, నెలకుదిటి నాగేశ్వరరావు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ పణీశ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

సంకల్పించండి.. చెత్త వేయకుండా చూడండి



మాట్లాడుతున్న జయలక్ష్మి, వేదికపై వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, మేయర్ భాగ్యలక్ష్మి, తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చెత్త బయట ప్రదేశాల్లో వేయకుండా ఉండాలని సంకల్పం చేస్తే చెత్త రహిత రాష్ట్రంగా మారుతుందని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి జి.జయలక్ష్మి పేర్కొన్నారు. చిట్టినగర్ పరిధి కలరా ఆసుపత్రి సెంటర్‌లోని సర్కిల్-1 కార్యాలయ ప్రాంగణంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని.. చెత్త కుండీలో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ బదులుగా జ్యూట్, వస్త్ర సంచులు వాడాలని సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రతి నెల ఒక అంశాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం నిర్వహణలో కార్మికుల నిరంతర శ్రమ వల్ల దేశంలోనే ఉత్తమమైన పలు పురస్కారాలు, అవార్డులు అందుకున్నామని చెప్పారు. అనంతరం మట్టి వినాయకుడు వాడాలనే ప్రచార పత్రాలను జయలక్ష్మితో పాటు ధ్యానచంద్ర, భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్(ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌ఛార్జ్ జోనల్ కమిషనర్, సర్కిల్-1 ఈఈ శ్రీనివాసరావు, ఏఎంహెచ్‌ఓ అన్నపూర్ణ, ప్రాజెక్టు అధికారి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెఫెంటర్మిన్ సల్ఫేట్ ఇంజిక్షన్ల విక్రేతల అరెస్ట్

పటమట, న్యూస్‌టుడే: విజయవాడలో అనధికారికంగా మెఫెంటర్మిన్ సల్ఫేట్ ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 20 ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాయామశాలకు వెళ్తున్న యువత తక్కువ సమయంలో కండలు పెంచడానికి ఈ ఇంజక్షన్లను స్టెరాయిడ్‌గా వాడుతున్నారు. వైద్య రంగంలో అత్యవసర సమయాల్లో వైద్యుల పర్యవేక్షణలో వాటిని వినియోగిస్తారు. మందుల దుకాణంలో పని చేసే నగరానికి చెందిన జి.వెంకు గోపాల్, కె.ఎపండిత వ్యాయామశాలకు వెళ్లే యువతను లక్ష్యంగా చేసుకుని అనధికారికంగా రెట్టింపు ధరకు వాటిని విక్రయిస్తున్నారు. వారిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి 11 గంటల సమయంలో మొగల్రాజపురంలోని మెట్రో వద్ద నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.25 వేల విలువ చేసే 20 ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని మాచవరం పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

భార్యతో గొడవపడి..

పసికందుని బుడమేరులో విసిరేశాడు

కర్కశ తండ్రిపై కేసు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ.. ఆ పసికందుకు శాపమైంది. అమ్మ ఒడిలో సేదతీరాల్సిన చిట్టితల్లి ముళ్ల పొదలపాలైంది. భార్యపై కోపంతో ఆగ్రహించిన భర్త.. కన్న కూతురును బుడమేరులోకి విసిరేసి పారిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చిట్టినగర్‌కు చెందిన కానూరు వెంకటస్వామి, పోలమ్మలు భార్యాభర్తలు. వీరిద్దరూ చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు సేకరించి అమ్ముకుంటూ ఉంటారు. వీరికి ఆరుగురు పిల్లలు. చివరి పాప అంజమ్మకు మూడు నెలలు. పోలమ్మ న్యూరాజరాజేశ్వరీపేటలోని పుట్టింటికి కాన్పు నిమిత్తం వచ్చి ఇక్కడే ఉంటోంది. శుక్రవారం రాత్రి అక్కడికి భర్త వచ్చాడు. భార్యతో చిన్న విషయమై గొడవపడ్డాడు. అది కాస్త పెద్దదిగా మారింది. రాత్రి 8 గంటల సమయంలో చివరి కుమార్తె అయిన అంజమ్మను తీసుకుని కోపంతో వెళ్లిపోయాడు. న్యూరాజరాజేశ్వరీపేట బుడమేరు వంతెన పైనుంచి శిశువును బుడమేరులోకి విసిరేసి, పారిపోయాడు. 9.30 గంటల సమయంలో స్థానికుడు బేతాళం నాగరాజు చిన్నారి ఏడుపులు విని చేరదీశారు. స్థానికుల సాయంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అప్పగించగా.. ఆసుపత్రికి తరలించారు.

రాత్రంతా విచారణ.. ఈ ఘటనపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆధారాల కోసం సీసీ కెమెరాలను పరిశీలించడం ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారిని విచారించారు. శనివారం ఉదయం చిన్నారి తల్లి పోలమ్మ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. భర్త తనతో గొడవ పడి పాపను తీసుకుపోయాడని కన్నీటిపర్యంతమయ్యారు. చిట్టినగర్ కొండపై ఉన్న తన ఇంటికి వెళ్లి భర్త, బిడ్డ కోసం వెతికానని, ఎక్కడా కనిపించకపోవడంతో రాత్రంతా వెతుకుతూనే ఉన్నానని పోలీసులకు తెలిపారు. బుడమేరులో ఓ పాపను పడేశారని తెలిసి వచ్చానని వివరించారు. శిశువు తల్లితండ్రుల వివరాలు తెలియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కర్కశ తండ్రి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.

చెప్పేది హరితం.. చేసేది హననం



మున్సిపల్ కార్పొరేషన్ భవనం కనిపించడం లేదని పెరిగిన చెట్లను మళ్లీ నరికేశారిలా..

2021లో అనాటి పాలకులు తూర్పు కెనాల్ గట్టు అభివృద్ధి పేరుతో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న సుమారు పది భారీ చెట్లను నరికివేశారు. నాలుగేళ్లు గడిచినా అభివృద్ధి చేయలేదు. కొట్టేసిన చెట్లు మాత్రం మళ్లీ చిగురించాయి. నీడనిచ్చాయి. ఇప్పుడు మళ్లీ ఆ చెట్లను నరికేశారు. కార్పొరేషన్ కార్యాలయంలోని చెట్లను కూడా మోడు చేశారు. ఎందుకు వృక్షాలు నరికేస్తున్నారని అధికారులను అడిగితే.. కార్పొరేషన్ భవనం కనిపించడం లేదని సమాధానం చెబుతున్నారు. మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు చెబుతుంటే, అధికారులు మాత్రం నరికి వేయడం గమనార్హం. - ఈనాడు, అమరావతి



కార్పొరేషన్ భవనం ఆవరణలోని చెట్టునీ వదల్లేదు

పార్కింగ్ స్థలానికి.. బాహాబాహీ

రోడ్డెక్కిన తెదేపా, భాజపా నేతలు | **ఇంద్రకీలాద్రి సమీపంలో వివాదం**

ఈనాడు, అమరావతి - విద్యాధరపురం, న్యూస్‌టుడే : 'విజయవాడ ఇంద్రకీలాద్రికి సమీపంలో కనకదుర్గ పైవంతెన కింద బొడ్డు బొమ్మ వద్ద పార్కింగ్ స్థలం కోసం భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ నియోజకవర్గ తెదేపా నాయకుడు వీరబాబు.. బాహాబాహీకి దిగారు. ఈ ప్రాంతంలో ఆటోస్టాండ్‌ను ఏర్పాటు చేస్తామని అడ్డూరి శ్రీరామ్, అతని వర్గం నేతలు శనివారం వచ్చారు.



గొడవ పడుతున్న తెదేపా నాయకుడు వీరబాబు, భాజపా నాయకుడు అడ్డూరి శ్రీరామ్

ఈ స్థలాన్ని తాను విజయవాడ నగరపాలక సంస్థ నుంచి పేయిడ్ పార్కింగ్ కోసం లీజుకు తీసుకున్నానంటూ వీరబాబు వచ్చి అడ్డుకున్నారు. దీంతో మాటామాటా పెరిగి.. వివాదం చెలరేగింది. వీరబాబు, అడ్డూరి శ్రీరాం ఒకరినొకరు నెట్టుకున్నారు. ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శ్రీరాం వర్గం నేతలంతా.. వీరబాబును చుట్టుముట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నెట్టేశారు. అనంతరం ఒకరినొకరు తీవ్ర పదజాలంతో దూషించుకున్నారు.'

దుర్గగుడికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలోని పెయిడ్ పార్కింగ్‌కు భారీ డిమాండ్ ఉంటోంది. అందుకే.. ఆధిపత్య పోరులో భాగంగానే తాజాగా ఈ వివాదం చెలరేగింది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఆలయానికి వస్తుంటాయి. వాటిని పార్కింగ్ చేసేందుకు దుర్గగుడిలో సరిపోయేంత స్థలం లేదు. దీంతో కెనాల్ రోడ్డు నుంచి బొడ్డుబొమ్మ సెంటర్ వరకూ రహదారి పక్కనున్న స్థలానికి భారీ డిమాండ్ పెరిగింది. దీనిని నగరపాలక సంస్థ నుంచి వేలంలో దక్కించుకునేందుకు నేతలు పోటీపడుతుంటారు. ఈ నేపథ్యంలోనే.. ఈ కాంట్రాక్టును 09-09-24 నుంచి 08-09-25 వరకు ఏడాది కాలానికి రూ.32 లక్షలకు వీరబాబు తన కుమారుడు మైలవరపు వినయ్ దీపక్ కుమార్ పేరుతో దక్కించుకున్నాడు. ఈ పార్కింగ్ లీజులో వాటాలకు సంబంధించి తెరవెనుక నేతల మధ్య వివాదం చెలరేగడం వల్లే.. తాజా వివాదం జరిగినట్టు తెలుస్తోంది. నేతలు నెట్టుకుంటూ.. బూతులు తిట్టుకుంటున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

మహిళా హక్కుల రక్షణకు ఉద్యమిద్దాం



మాట్లాడుతున్న సత్యవతి. వేదికపై లక్ష్మి, గంగాభవానీ, భారతి తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : మహిళలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కుల రక్షణకు ఉద్యమించాలని ప్రముఖ స్త్రీవాద రచయిత్రి పి.సత్యవతి పిలుపునిచ్చారు. 'స్త్రీ సాధికారత' అనే అంశంపై శనివారం ప్రెస్ క్లబ్‌లో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. రాజ్యాధికారం, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు, స్త్రీ, పురుష సమానత్వంపై పీవోడబ్ల్యూ పోరాడుతుందని చెప్పారు. పాలకులు సమానత్వం గురించి కాకుండా.. స్త్రీల అందచందాల గురించి, సామ్రాజ్యవాద విష సంస్కృతి.. మహిళను ఇంటికే పరిమితం చేసేలా ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మి మాట్లాడుతూ.. మహిళా సాధికారత అనేది దేవత వస్త్రాల్లా పాలకులు మార్చివేశారని విమర్శించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు వచ్చినా అత్యాచారాలు, దాడులు ఆగడం లేదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగాభవానీ మాట్లాడుతూ.. భాజపా పాలకులు వ్యవస్థల్ని తమ గుప్పెట్లో పెట్టుకొని భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు ఎన్.విష్ణు, వి.భారతి, రమ, దుర్గా, కుసుమ, ఈశ్వరి, మంజుల, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతి.. ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

కొండపల్లి, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బంధువు చనిపోయాడని స్థానికులు ఆందోళన చేసిన సంఘటన కొండపల్లిలో శనివారం చోటుచేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. కొండపల్లి నాలుగు వంతెనల కూడలిలో ఉండే షేక్ దావూద్ ఇబ్రహీం(34) ఛాతీలో మంటగా ఉందని శుక్రవారం తెల్లవారు జామున సమీపంలోని ఓ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడి వైద్యులు పరీక్షించి..గుండె నొప్పి కాదని, గ్యాస్ వల్ల వచ్చిన ఇబ్బంది అని ప్రాథమిక చికిత్స చేసి పంపారు. అనంతరం ఆ యువకుడు విజయవాడ ఆసుపత్రిలో చేరగా అక్కడ అతడికి ఇంజక్షన్ ఇచ్చి కొంత సమయం గడిచిన తర్వాత పరిస్థితిని చెబుతామని అక్కడి వైద్యులు వివరించారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రికి సదరు యువకుడు మరణించడంతో. .దీనికి స్థానిక వైద్యులే కారణమని బంధువులు ఆసుపత్రి వద్ద శనివారం ఆందోళన చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను ఓదార్చి అక్కడి నుంచి పంపారు.

చెవిరెడ్డి వర్చువల్ హాజరుకు అనుమతివ్వండి

ఏసీబీ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు

ఈనాడు - అమరావతి: రిమాండ్ పొడిగింపు విషయమై మద్యం కుంభకోణం కేసులో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని న్యాయాధికారి ఎదుట వర్చువల్‌గా ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వాలని సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేశారు. ఈ నెల 26వ తేదీతో ఏసీబీ కోర్టు విధించిన రిమాండ్ గడువు ముగియనుంది. నిందితులను ఆ రోజు విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు కారాగారాల నుంచి బందోబస్తు మధ్య తీసుకొచ్చి కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. విజయవాడలోని జిల్లా కారాగారంలో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని ఈ సారి వర్చువల్ విధానంలో జైలు నుంచే న్యాయాధికారి ఎదుట హాజరుపర్చేందుకు అనుమతి కోరారు.

పురుగుమందు తాగిన మహిళా వీఆర్వో

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట మండలం అన్నవరం వీఆర్వో ఎన్.వరలక్ష్మి శనివారం గ్రామ శివార్లలోని పొలంలో పురుగుమందు తాగి పడిపోయి ఉండడాన్ని గ్రామస్థులు గుర్తించారు. వెంటనే ఆమెను జగ్గయ్యపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న వీఆర్వోల సంఘం నాయకులు, ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడంతోపాటు మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆంధ్రా ఆసుపత్రికి తరలించారు. అధికారుల నుంచి వృత్తిపరమైన ఒత్తిడి, దూషణలతో మానసిక వేదనకు గురికావడమే ఇందుకు కారణమని ఆమె కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో ఒకటి బయటకు వచ్చింది. ఆమె అక్క కుమారుడు శ్రీకాంత్, కొందరు కుటుంబ సభ్యులు కూడా ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వీఆర్వో సంఘ నాయకులు కూడా తమకు ఇంకా ఎటువంటి కారణాలు తెలియలేదని, వైద్యులు ఆమెకు ప్రాణాపాయం లేదని చెప్పినట్లు తెలిపారు. చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్‌ను సంఘటనపై వివరాలు కోరగా తమకు విషయం తెలిసిందని, ఇంకా ఎటువంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదని, సంఘటనకు కారణాలను విచారిస్తున్నామని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

నెస్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -109 రిటైల్ ధర 131 చికెన్ విత్ స్కిన్ - 190, చికెన్ స్కిన్‌లెస్ - 216. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 110, 118, 129 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.99/-.

మనస్తాపంతో డ్రైవర్ ఆత్మహత్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట తొర్రగుంటపాలెం 13వ వీధికి చెందిన పుట్ట రామకృష్ణ(36) బలవన్మరణానికి పాల్పడ్డాడు. జగ్గయ్యపేట ఎస్సై రాజు కథనం ప్రకారం రామకృష్ణ ప్రయివేటు బస్సు డ్రైవర్. 2021 సంవత్సరంలో అతనికి పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన జ్యోతితో వివాహమైంది. వారు నెలరోజులు బాగానే ఉన్నారు. అనంతరం వారి మధ్య మనస్పర్థలు ఏర్పడి జ్యోతి సత్తెనపల్లిలోని పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆమె ఈనెల 21న సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు సత్తెనపల్లి పోలీసులు శనివారం విచారణకు వస్తామని చెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన రామకృష్ణ భయపడి ఇంటిలో చీరతో ఉరివేసుకుని శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై రామకృష్ణ తండ్రి రత్తయ్య పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రాజు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మారణాయుధాలతో బెదిరించి చోరీలకు పాల్పడుతున్న కేసుల్లో నిందితుడిని ఉంగుటూరు పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఆ వివరాలను ఎస్సై గోవింద్, సీఐ శివప్రసాద్‌లతో కలిసి డీఎస్పీ శ్రీనివాసరావు మీడియా వెల్లడించారు. ఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి వెన్నుతలలో బొమ్మి సింహాచలం అనే వృద్ధురాలిని దుండగుడు కత్తితో బెదిరించి ఆమె మెడలోని మూడు కాసుల బంగారు గొలుసు అపహరించి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు. . సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడు విజయవాడకు చెందిన బుగత శివగా గుర్తించారు. ఈ నెల 22న గారపాడు వద్ద అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడు. అతనిపై గతంలో చేబ్రోలు, తాడేపల్లిగూడెం, గండేపల్లి, ఏలూరు రూరల్, విజయవాడ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్లలో 20కు పైగా చోరీ కేసులు నమోదైనట్లు గుర్తించారు. తాడేపల్లిగూడెం స్టేషన్లో హత్యాయత్నం కేసు కూడా ఉన్నాడు. జూన్ 6న ఏలూరు జిల్లా జైలు నుంచి విడుదలైన శివ తిరిగి చోరీలకు పాల్పడుతున్నాడు. నిందితుడి నుంచి మూడు కాసుల బంగారు గొలుసుతో పాటు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు

బాదంపూడి పీఎస్ పరిధిలో చోరీ చేసిన బంగారు ఆభరణాలు, ఏలూరు 3 టౌన్, వీరవల్లి పీఎస్ పరిధిలో అపహరించిన మూడు ద్విచక్రవాహనాలు కలిపి మొత్తం రూ.7 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

పోటీలతోనే ప్రతిభకు పదును


బహుమతులు సాధించిన విద్యార్థులతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారావు, ఉపాధ్యాయులు


విస్సన్నపేట: విజేతలతో పాఠశాల ప్రతినిధులు

మైలవరం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే పోటీల్లో రాణించడం ద్వారా ప్రతిభకు పదును పెట్టుకోవచ్చని ఎస్వీఆర్‌జీఎన్నార్ హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఆర్వీఎస్ రామకృష్ణారావు పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం ఆ పాఠశాలలో 'చంద్రయాన్ నుంచి ఏఐ వరకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ప్రయాణం' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో 9వ తరగతి విద్యార్థులు ఎస్కే నాగూర్ షరీఫ్, టి.చరణ్, ఎం.లక్ష్మీనారాయణలు వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎం.రత్తయ్య తదితరులు బహుమతులు అందజేసి, అభినందించారు.

ఉత్సాహంగా పాల్గొన్నారు..

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం స్థానిక శ్రీ శ్రీనివాస హైస్కూల్లో 'చంద్రయాన్ నుంచి ఏఐ వరకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశ ప్రయాణం' అంశంపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్.రితిక, బి.మిధున, వి.అవినాష్ ప్రతిభ చూపి విజేతలుగా నిలవగా వారికి కరస్పాండెంట్ నెక్కలపు వెంకట్, ప్రిన్సిపల్ ఎం.రఘునాథ్, ఉపాధ్యాయుడు ఎస్.కె నాగుల్‌మీరా బహుమతులు అందజేసి, అభినందించారు.

శిరస్త్రాణమే ప్రాణాలకు రక్ష


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సత్యనారాయణ, ట్రైనీ ఎస్సైలు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : శిరస్త్రాణమే ప్రాణాలకు రక్ష అని ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక బోసు బొమ్మ సెంటర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. మీ ప్రాణాలను రక్షించుకునే బాధ్యత మీ చేతుల్లోనే ఉందని, మీపై ఆధారపడిన కుటుంబాలకు రోడ్డున పడేయొద్దని సూచించారు.

వివరం చెప్పొద్దు.. వలలో చిక్కొద్దు

ఈనాడు..ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు


మాట్లాడుతున్న సీఐ గిరిబాబు, వేదికపై ఎస్సై రామకృష్ణ, వికాస్ విద్యా సంస్థల ఛైర్మన్ నర్రెడ్ల నర్సిరెడ్డి తదితరులు


హాజరైన విద్యార్థులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై యువత అవగాహన పెంచుకుని జాగ్రత్తగా మెలగాలని, మీ వ్యక్తిగత వివరాలు అపరిచితులకు చెప్పొద్దని సీఐ గిరిబాబు విద్యార్థులకు సూచించారు. శనివారం విస్సన్నపేటలోని వికాస్ డిగ్రీ కళాశాలలో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ. . సైబర్ నేరగాళ్లు హనీట్రాప్, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు తెరలేపారన్నారు. వారి బారిన పడిన బాధితులు 48 గంటల లోపు 1930కి కాల్ చేసి వివరాలు చెబితే కేసు రిజిస్టర్ చేసి వారి ఆట కట్టించవచ్చన్నారు. విద్యార్థులు మద్యం, గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఎస్సై గరికపాటి రామకృష్ణ మాట్లాడుతూ.. అపరిచితులకు ఓటీపీలు చెప్పి సైబర్ వలలో చిక్కవద్దన్నారు. వికాస్ విద్యా సంస్థల ఛైర్మన్ నర్రెడ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన సదస్సులు సమాజానికి మంచి చేస్తాయన్నారు. సైబర్ నేరాలపై పరిశోధనలు చేసి గోల్డ్‌మెడల్ సాధించిన కళాశాల పూర్వ విద్యార్థిని చందన మాట్లాడుతూ.. ఏటీఎం కార్డుల పిన్ నంబర్లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కొండల రావు, వికాస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ వి.కృష్ణమాచారి, మాజీ ప్రిన్సిపల్ దొడ్డా వీరారెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బాగా వివరించారు: సదస్సులో సైబర్ నేరాల గురించి తెలుసుకున్నాం. అపరిచిత వ్యక్తులతో చాటింగులకు స్వస్తి చెప్పాలని, ఓటీపీలు చెప్పవద్దని అవగాహన వచ్చింది. లైంగిక వేధింపులు, దాడులు నుంచి మహిళలు రక్షణ ఎలా పొందవచ్చో పోక్సో చట్టం ద్వారా బాగా వివరించారు.
- శ్రీలత, ద్వితీయ బీఎస్సీ కంప్యూటర్స్


మంచి పౌరులుగా ఎదగాలని అనుకున్నాం: సదస్సు ద్వారా చెడు వ్యసనాల జోలికి వెళ్లవద్దని, చదువుల్లో రాణిస్తూ ఉత్తమ పౌరులుగా తయారుకావాలనే చైతన్యాన్ని పొందాం. సైబర్ నేరాల నుంచి ఎలా తప్పించుకోవాలో కుటుంబసభ్యులకు, బంధువులకు అవగాహన కల్పిస్తా.
- ప్రొద్దుటూరు అఖిలేష్, బీఎస్సీ ద్వితీయ

వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ పరిశీలన

జి.కొండూరు, న్యూస్‌టుడే: వెలగలేరు వద్ద బుడమేరు హెడ్ రెగ్యులేటర్ గేట్ల మరమ్మతులను సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, కాశీనాథ్, పగడాల వీరాంజనేయులు శనివారం పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే బుడమేరు అభివృద్ధి పనులు చేపట్టి రాబోయే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆలయాభివృద్ధికి విరాళం

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మెట్టగుట్ట శ్రీనివాస ఆలయానికి విస్సన్నపేటకు చెందిన రెడ్డి గోపీచంద్, మోహిత దంపతులు శనివారం రూ.10వేల విరాళం అందజేశారని గుడి కమిటీ ఛైర్మన్ పి.వెంకట్రావు తెలిపారు. దాతను అర్చకులు శ్యామ్‌సుందరాచార్యులు ఆశీర్వదించారు.

పేదలకు అన్నదానం

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గ్రామ దేవత ముత్యాలమ్మ గుడిలో శనివారం కె.వంశీ, లావణ్య దంపతుల సాయంతో పేదలు, వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం చేసినట్లు నిర్వాహకులు కె.కృష్ణకుమారి, దీప్తి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? స్థానిక వీరభద్రస్వామి ఆలయం ఎదురు సందులోని స్థానికులు కుండీల్లో కాకుండా చెత్తను విడిగా కింద పడేస్తున్నారు. దీని వల్ల ఆవులు, కుక్కలు, కోతులు అక్కడే ఉంటున్నాయి. వాటిని దాటుకుని వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. **- శంకరరావు, స్థానికుడు** ✓ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్తను తొలగించేస్తాం. దీంతో పాటు చెత్త కింద పడేయకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీను, పారిశుద్ధ్య మేస్త్రీ - న్యూస్‌టుడే, కొండపల్లి** ? ఇబ్రహీంపట్నం రింగ్ సెంటరు నుంచి కొండపల్లి ఎర్రకట్ట వరకు ఫెర్రీగూడెం జాతీయ రహదారి మధ్యలో డివైడర్ పక్కన ఇసుక మట్టి మేటలు వేయడంతో ద్విచక్రవాహనాలు జారిపడుతున్నారు. **- వెంకట సుబ్బారావు, కొండపల్లి** ✓ గత మూడు రోజులు నుంచి వర్షాల కారణంగా మేటలు తొలగించలేదు. ఆదివారం సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. **- శ్రీనివాసరావు, టోల్‌ప్లేట్ పర్యవేక్షకులు - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం** ? తిరువూరు బైపాస్ రోడ్డు నుంచి ఎన్ఎస్పీ కాల్వ పక్కన, సుందరయ్య కాలనీలో వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతున్నాం. **- కోనేరు వెంకటేశ్వరరావు, తిరువూరు** ✓ నిధుల లేమితో సమస్య కొనసాగుతోంది. సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటాం. **- దిస్సం డీఈ పి.రామకృష్ణ, తిరువూరు - న్యూస్‌టుడే, తిరువూరు**

స్పందన సంతోషం

• పట్టణంలోని 1వ వార్డు పరిధిలోని డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన, దోమలు పెరిగిపోయాయని స్థానికులు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. డ్రైనేజీల్లో కె.నిర్మల పనులు పర్యవేక్షించారు. • పట్టణంలోని 13వ వార్డు భగత్ సింగ్ నగర్ కాలనీలో కాలువల్లో మురుగు నిల్వ ఉండి ఇబ్బందిగా ఉందని స్థానికుడైన కె.సుధాకర్ చేసిన ఫిర్యాదును శానిటరీ అధికారి దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

విద్యార్థులకు అవగాహన సదస్సు

మైలవరం, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్‌కే హైస్కూల్లో శనివారం కెరీర్ గైడెన్స్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు నాగభూషణం, రామిరెడ్డి, జాస్తి వెంకటేశ్వరరావు, హరీష్ కుమార్, గొల్లపూడి వెంకటేశ్వరరావు, రాజారెడ్డి, పాఠశాల డైరెక్టర్ జి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతరిక్ష దినోత్సవం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఇల్లా రవి, అధ్యాపకులు

మైలవరం, న్యూస్‌టుడే: జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకుని శనివారం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహించారు. ఆర్యభట్ట ఉపగ్రహం నుంచి గగన్‌యాన్ మిషన్ వరకు భారత అంతరిక్ష ప్రయాణాన్ని ప్రిన్సిపల్ ఇల్లా రవి, ఉప ప్రిన్సిపల్ పి.రంగారావు వివరించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనతో ప్రయోజనాలు

మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు క్షేత్ర స్థాయి సందర్శన ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి జె.రాముడు పేర్కొన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా శనివారం కళాశాల వృక్షశాస్త్ర విద్యార్థులను విజయవాడలోని ఆర్గానిక్ నర్సరీకి తీసుకెళ్లారు. ఆర్గానిక్ కంపోస్టు, వర్మికంపోస్టు ఉపయోగించి వివిధ రకాల పూల, పండ్ల మొక్కల పెంపకంపై వివరాలు తెలుసుకున్నారు. స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ విగ్రహం వద్దకు వెళ్లి, ఆయన జీవిత విశేషాలను తెలుసుకున్నారు. అధ్యాపకులు శిరీష, కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: దాములూరు గ్రామంలో తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీ అధికారులు చొరవ చూపారు. కృష్ణానది వరదల కారణంగా గ్రామ పంచాయతీ రక్షిత నీటి పథకం నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో మూడు రోజుల నుంచి గ్రామస్థులు తాగు నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచి మధుసూదనరావు, కార్యదర్శి గణేష్‌ల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శనివారం ట్యాంకర్లతో ప్రధాన గ్రామంతో పాటు ఇందిరమ్మ కాలనీ, హరిజనవాడ ప్రాంతాలకు నీటిని సరఫరా చేయించారు.


నీళ్లు పట్టుకుంటున్న గ్రామస్థులు

పారిశుద్ధ్య సమస్యలు రానివ్వకండి


పనులు పర్యవేక్షిస్తున్న ఛైర్మన్ చిట్టిబాబు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు సూచించారు. కృష్ణానదికి కొన్ని రోజుల నుంచి వస్తున్న వరద నీటికి సంగమం, ఫెర్రీ ఘాట్ల వద్ద చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోయింది. పరిస్థితిని సమీక్షించిన ఆయన పారిశుద్ధ్య సిబ్బందితో ఆ ప్రాంతంలో ప్రత్యేక పనులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సమస్య ఎక్కడ తలెత్తినా క్షణాల్లో సరిచేయాలన్నారు. కౌన్సిలర్లు, పురపాలిక అధికారులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ విజయోత్సవ ప్రదర్శన నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ప్రదర్శన ఆదివారం సాయంత్రం 4 గంటలకు బైపాస్ రోడ్డులో అయ్యప్పస్వామి గుడి నుంచి రాజుపేట అష్టలక్ష్మి ఆలయం వరకు నిర్వహిస్తామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ట్రాక్టర్లతో రైతులు ప్రదర్శనలో పాల్గొంటారని చెప్పారు. విజయోత్సవ ప్రదర్శనలో ఎన్డీయే కూటమి నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

కదలని వర్షం నీరు



గొల్లపూడి వస్త్రలత కాలనీలోని శాంతినగర్‌లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడం కారణంగా వర్షపు నీరు ఎటూ వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. దీనికి తోడు రహదారులు అధ్వానంగా మారాయి. గతుకుల రోడ్లపై వెళ్లాలంటే అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి నిలిచిన వర్షపు నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

లోపలకు వెళ్లేదెలా.. కూరగాయలు కొనేదెలా?



తిరువూరు పట్టణ పరిధిలోని రైతు బజారు రోడ్డు పూర్తిగా ఆక్రమణలకు గురైందని దీంతో రైతు బజారు లోపలికి వెళ్లి..కూరగాయలు కొని వెనక్కి తిరిగిరావాలంటే ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఆటోలు, తోపుడుబండ్లతో రహదారి పూర్తిగా మూసుకుపోయిందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో అయితే ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్ర అవస్థలకు గురిచేస్తున్నాయని ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఆ ప్రాంతంలో సమస్య తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

రాకపోకలు ప్రారంభం



మండలంలోని వినగడప సమీప కట్లేరు వంతెన వద్ద మళ్లింపు రహదారికి పడిన గండ్లను శనివారం పూడ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కట్లేరుకు వరద నీరు పోటెత్తడంతో మళ్లింపు రోడ్డుకు గండ్లుపడి 9 రోజులపాటు ప్రయాణాలు ఆగిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చొరవ చూపి మళ్లింపు రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశంతో తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణ పర్యవేక్షణలో శుక్ర, శనివారం రెండు జేసీబీలు ఏర్పాటు చేసి మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, గంపలగూడెం**

పేదింట మెరిసిన ప్రతిభ


కె.శశాంక

గ్రామీణ ప్రాంతం నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి నిరంతర సాధన, బోధనపై మక్కువతో ఉపాధ్యాయ వృత్తికి అర్హత సాధించింది ఎన్టీఆర్‌జిల్లా రెడ్డిగూడెం మండలం పాతనాగులూరు గ్రామానికి చెందిన కె.శశాంక. ఇటీవల విడుదలైన డీఎస్సీ 2025 ఎస్జీటీ ఫలితాల్లో 100 మార్కులకు 88.177 లు మార్కులు తెచ్చుకొని ఉమ్మడి కృష్ణా జిల్లాలో 29వ ర్యాంకు సొంతం చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ఆమె భర్త అనిల్ కుమార్ కొత్తనాగులూరు గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

గొల్లపూడి: గొల్లపూడిలోని శ్రీ వెంకయ్య స్వామి మందిరంలో 11వ ఆరాధనోత్సవాలు శనివారం జరిపించారు. స్వామికి అభిషేకం, సామూహిక వ్రతం, మహానివేదన, దశహారతులు నిర్వహించారు. సాయంత్రం పల్లకీ సేవ, హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేశారు.


గొల్లపూడి: ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దేవినేని, నాయకులు

టంగుటూరి కృషి ఎనలేనిది

గొల్లపూడి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి ఎదురు నిలిచి పోరాడిన ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులు అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ప్రకాశం పంతులు జయంతిని గొల్లపూడిలోని కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావానికి టంగుటూరి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయనలోని నిజాయతీ, దేశభక్తిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం టంగుటూరి చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డిప్యూటీ ఎంపీడీవో కే శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో ఈశ్వరీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్ భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నిర్వహించారు. పి.శ్రీనివాసరావు, బి.ప్రకాశరావు, జీవన్‌బాబు, కె.గోపాలకృష్ణ పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

విపత్తుల పట్ల జాగ్రత్తలు పాటించండి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు, పక్కన అరుణ తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: వరదలు, విపత్తుల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే నష్ట నివారణ తగ్గించుకోవచ్చని డిప్యూటీ ఎంపీడీవో కే శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక సామాజిక భవనంలో జాతీయ విపత్తు నివారణ సంస్థ బృంద సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గతేడాది బుడమేరు విపత్తు సంభవించినందుకు గల కారణాలు, మళ్లీ విపత్తు వస్తే నివారించటానికి ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు తదితర విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి బసవలింగేశ్వరరావు, సర్పంచి మండల అరుణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు వక్తలు సూచించారు. రంగాపురం గ్రామంలోని కేజీబీవీలో స్వాగత వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డీనేటర్ జి.మహేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా జీసీడీవో బి.విశ్వభారతి, తెదేపా నాయకులు ఎం.నాగేశ్వరరెడ్డి, కె.అశోకరెడ్డి, ప్రిన్సిపల్ ఎం.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత



విస్సన్నపేట: ప్రదర్శనలో ఆర్డీవో కె మాధురి, తహసీల్దార్ లక్ష్మీ కల్యాణి తదితరులు

గుంటుపల్లి, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటుపల్లిలో విజయవాడ సబ్ కలెక్టరు చైతన్య అధికారులతో కలిసి ఇంటింటికీ తిరిగి స్వచ్ఛత, తడి పొడి చెత్తను వేరుచేసే అందించే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రదర్శన చేసి ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచి కవిత, తహసీల్దారు వైంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్ పాల్గొన్నారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల శుభ్రత పాటించాలని ఆర్డీవో మాధురి సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. తొలుత హైస్కూల్‌లో అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు, పాఠశాల కుటుంబంతో కలిసి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీ కల్యాణి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే బృందం: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను తిరువూరు మైలవరం నియోజకవర్గాల్లో నిర్వహించారు. పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించారు. • తిరువూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ డా. నిక్సన్ పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.



గుంటుపల్లి: సబ్‌కలెక్టర్ చైతన్య ఆధ్వర్యంలో ర్యాలీ


కాచవరం గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఒక్కటి కూడా అందలేదు..!

రైతులను వెంటాడుతున్న యూరియా కొరత


ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు సహకార సంఘం వద్ద రైతుల ఎదురుచూపులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్నదాతలను గత ఇరవై రోజులుగా యూరియా కొరత వెంటాడుతోంది. ఒక బస్తా యూరియా కూడా లభించగా పంటలు సాగు చేసిన రైతుల అల్లాడిపోతున్నారు. శుక్రవారం ఎ.కొండూరు సహకార సంఘంలో యూరియా కోసం రైతులు బారులుదీరి నిరీక్షించారు. శనివారం పోలిశెట్టిపాడు సహకార సంఘం వద్దకు యూరియా కోసం వచ్చిన రైతులతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. గంటల తరబడి ఎండలో నిలబడి ఎదురు చూసినా ఒక్క బస్తా కూడా అందక తీవ్ర ఆవేదనతో పలువురు రైతులు వెనుతిరిగారు.

సుమారు 14 వేల ఎకరాల్లో

మండలంలోని ఈ ఏడాది కూడా పత్తి, వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు 14వేల ఎకరాల్లో సాగు చేశారు. ప్రతి పంటకు యూరియా వేయాల్సిన తరుణమిదే. పంటలకు ఇప్పుడు వేయకపోతే ఎదుగుదల సమస్య ఉత్పన్నమై దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. అన్నదాతలు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలో 7 సహకార సంఘాలు ఉన్నాయి. పంటలు సాగు చేసిన రైతులు వేలల్లో ఉంటే యూరియా బస్తాలు వందల్లో దిగుమతి చేసుకుని వారి సహనాన్ని పరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ సంఘంలో ఎప్పుడు యూరియా లభిస్తుందో, ఎంత దిగుమతి అయిందో, ధర ఎంతో రైతులకు తెలియకుండా గోప్యత పాటించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పోలిశెట్టిపాడు పీఏసీఎస్‌లో ఓ రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వడం గగనమైంది.

ఉద్యోగుల తీరుపై రైతుల ఆగ్రహం

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రగూడెం సహకార సంఘంలో ఉద్యోగుల తీరుపై ఆ గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీసుకున్న రుణాలను సకాలంలో తాము చెల్లించినా, అప్పునకు జమగాక పోవడంతో అధిక వడ్డీలు కడుతున్నామంటూ శనివారం పలువురు రైతులు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ మోర్ల రోశాలు దృష్టికి తీసుకువచ్చారు. తాను జూన్ 15నే రుణానికి సంబంధించిన వడ్డీ చెల్లించినా జమ చేయలేదని, దాంతో 7 శాతానికి బదులు అదనంగా చెల్లించాల్సి వస్తోందని, ఈ భారం ఎవరు భరించాలని రైతు శీలం వెంకటరెడ్డి ప్రశ్నించారు. బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలను పూర్తిగా పరిశీలిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ రోశాలు వివరించారు.

అధికారులకు సత్కారం


సన్మానం అందుకున్న గోపాలకృష్ణతో ఎన్జీవోల సంఘం నాయకులు

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న పలువురు అధికారులను శనివారం సత్కరించారు. ఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మిరియాల గోపాలకృష్ణను తిరువూరులో తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎం.ప్రకాశ్‌బాబు, నాయకులు దద్దనాల రాంబాబు, అబ్రహాంలింకన్, వాసుదేవరావు, జి.శ్రీనివాసరావు, పణిగోపాల్ సత్కరించారు. గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్ఎన్ ఎం.పార్వతిని వైద్యాధికారులు వి.శృతి, భార్గవి, ఆరోగ్యశాఖ ఉద్యోగులు సన్మానించారు.

Eenadu Classifieds

AUTO

VEHICLES FOR SALE

Creta-S 10-2021 Model సింగిల్‌హ్యాండ్ 37,000 K.M. తిరిగిన 9 Total వైట్ కలర్ కారు అమ్మబడును. ✆ 63004 56429.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Good Running Car Wash & Detailing Studio for Sale in Vijayawada. Contact ✆ 92679 23927.

ప్రపంచ వ్యాప్తముగా ఉన్న లగ్జరీ ట్రావెల్స్ కంపెనీకి నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్స్ & పెట్టుబడిదారులు, ఫ్రాంఛైజ్‌లు ప్రతి జిల్లాకు కావలెను. Cell: 94941 30570.

FOR SALE

Restaurant Sale (Non-Veg. Tiffins) Vizag NAD Jn. Fully equipped A.C. Reasonable Price. NRI Owner. ✆ +447949642923/ 9440424420.

For Sale Running Briquette Plant Nr. Jangareddygudem Eluru A.P with DCM, Tractor Dryer Available: 9769071081.

NH65 ఆనుకొని నందిగామ హైవే రోడ్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న ఫ్యామిలీ రెస్టారెంట్ అమ్మకానికి కలదు. జనరేటర్ సౌకర్యం కలదు. కొనేవారు మాత్రమే సంప్రదించగలరు. (అర్జెంట్) ✆ 90007 80380.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where. ✆ 97043 64389, 92900 87673.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ ద్వారా 2.2 Kwకి సోలార్ సిస్టం రూ.1,50,000/-కి 63,000/- రూ. సబ్సిడీతో, ఉచిత రిజిస్ట్రేషన్లు & 90% బ్యాంక్ లోన్‌తో, మంచి కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు కావలెను. ✆ 98667 28063.

22000/-తో సోలార్ విద్యుత్ 30 సం॥లు ఫ్రీగా కరెంటు. సోలార్ విద్యుత్‌లో 12 సం.ల అనుభవం. APలో నెం.1 సోలార్ కంపెనీ ★ సదరన్ గ్లోబల్ ఎనర్జీ అనుబంధ సంస్థ ★ Radiant Solar, VJA. ✆ 81431 25777.

BUILDING CONSTRUCTION

Raghava Associates. We do Building Contracts turn key basis for VMC/ APCRDA/ LRS /BPS Approvals, Vaasthu Plans, Elevations & Structural Designs. ✆ 98851 12999.

AP LRS-2025 ద్వారా నాన్ లేఅవుట్ స్థలాలు ఓపెన్ స్పేస్‌పై 50%, పీనలైజేషన్‌పై అదనంగా 10% తగ్గింపుతో క్రమబద్ధీకరించుకునేందుకు ఇదే సువర్ణావకాశం. ANCISCON ఇన్‌ఫ్రాటెక్, ఆర్కిటెక్ట్స్ & ఇంజనీర్స్ AP. Ph: 94917 55456

PRG కన్‌స్ట్రక్షన్స్ గత 10సం॥ల అనుభవముతో 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో రెసిడెన్షియల్/ కమర్షియల్ బిల్డింగ్స్ మీ ఆలోచనకు తగ్గట్టుగా కాంట్రాక్ట్ పద్ధతిలో రీజనబుల్ S.Ft రేటుకు కట్టించి ఇవ్వబడును. విజయవాడ. Cont: ✆ 94944 76303.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

పారా మెడికల్ Diploma in Medical Laboratory Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT, Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. డా॥ టి.రామకృష్ణ. ✆ 98482 42880.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TUITIONS

IIT Foundation and Maths tuition for 8th, 9th, 10th, (STATE& CBSE), Inter (+1,+2), EAPCET, B.Tech. and B.Sc. at Machavaram Down- ✆ 98858 83128.

SPOKEN HINDI

Learn Online/Offline Spoken Hindi/English, French & German within 30 days. 100% guarantee for all ages. Free demo. Cont ✆ 98495 42456.

HOME TUITIONS

PRIYA HOME TUTIONS: 6th to 10th (State & Central) and Inter Maths. Specialization in Maths 100% Result. ✆ 93479 28272

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

బ్యాంకులో వున్న గోల్డ్‌లోను రెన్యువల్ AMOUNT కట్టి రీలోన్ చేయిస్తాం. గోల్డ్ లోను టేకోవర్ చేసి గ్రాముకు 7,000/- వరకు లోన్ ఇప్పిస్తాం. సిబిల్ ప్రాబ్లమ్ వున్నా మార్టిగేజ్ లోన్ ఇప్పిస్తాం. ✆ 94414 10304.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్., Invisible Grills. Durga Prasad. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25 Yrs. Exp., 5 Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

MACHINERY & TIPPERS FOR SALE
Good Running Condition & Fully Forced Record
Zaxis 370 - 2021 Model - 1 No
Zaxis 220 - 2021 Model - 4 Nos
L&T Pc -130 - 2021 Model -1No
Bharath Benz Tippers - 2021 Model - 6 Nos.
TATA HYVA - 2021 Model - 3 Nos.
For Sale
Ph: 96529 66244

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు



A.S.R.K ప్రసాద్ గారు
వయస్సు : 78 సం॥
ఎత్తు : 5'8"
రంగు : ఛామనఛాయ
దుస్తులు : లైట్ బ్లూ కలర్ టీషర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్
విజయవాడ, పటమట, న్యూ పోస్టల్ కాలనీకి చెందిన ఈ వ్యక్తి ది. 20-07-2025వ తేదీ నుండి కనిపించడం లేదు. ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషికం.
గుర్తు: ఛాతి ఎడమ ప్రక్కన పేస్‌మేకర్ పెట్టి ఉన్నది.
✆ 63012 92735, 77992 21110

PEOPLE CARE

OLD AGE HOME

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమం, కానూరు: వృద్ధులకు, బెడ్ పేషెంట్‌లకు ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణంతో, మంచి ఆహారంతో & అన్ని సౌకర్యములతో సేవలు కలవు. ✆ 98483 40496 / 73866 20496.

రామకృష్ణ గ్రూప్ (AP No: 1) VJA వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95423 05588, 95421 36677.

స్వామి వివేకానంద గ్రూప్. (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు ఇంటి / వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96767 01122, 97047 21122.

శ్రీనివాస గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96401 76677, 95539 09955.

రామకృష్ణ గ్రూప్ (AP No: 1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి / వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మన భారతదేశం మొత్తం అంతటా పంపగలము. ✆ 99590 31122, 99490 21122.

REAL ESTATE

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల, విజయవాడ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు, పొలాలు, స్థలాలు అమ్మదలచినవారు, కొనదలచినవారు సంప్రదించండి. ✆ 83096 51864.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జననైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ ఎస్టేట్, 73823 96677.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు, జననైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ✆ 93999 55545.

బందరు రోడ్ కంకిపాడు 27 ఎకరాలు గేటెడ్ కమ్యూనిటీ గజం 13,500/- ★ ఇల్లు 150 గజాలు 45 లక్షలు ★ పామర్రు బందరు రోడ్ హైవే ఖాళీ స్థలము గజం 9,999/- ★ ఇల్లు 43 లక్షలు ✆ 92460 30956, 92906 68557.

న్యూ 2BHK సత్యనారాయణపురం 68లక్షలు (Fully Furnished) ★ విజయవాడ చిట్టినగర్ 92గజాల 3ఫ్లోర్ డాబా (west) 90లక్షలు 35వేలు అద్దె వస్తుంది. ✆ 92906 68557, 85228 68684.

గుంటుపల్లి హైవే రోడ్డులో 2366 S.Ft., ఈస్ట్ ఫేసింగ్ Flat అమ్మకమునకు కలదు. ★ ఊరి లోపల 420 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98489 92239.

FLAT FOR SALE

KANURU

కానూరు బందరు రోడ్‌కి దగ్గర్లో రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400 S.Ft. గల న్యూ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ✆ 89196 79256, 99898 55219.

2 BHK & 3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 S.Ft. నుండి 2114 S.Ft. వరకు అన్ని సౌకర్యాలతో కలవు. ★ గౌరిశంకర్ నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

కానూరు, మురళీనగర్, బల్లెం వారి వీధిలో, అక్షయ మెడోస్‌లో. తూర్పు & పడమర ఫేసింగ్ New 3BHK (1400 S.Ft.) ఫ్లాట్స్ కబోర్డ్స్, Car పార్కింగ్ Rs. 56 లక్షలు. ✆ 89195 70872, 96428 47736.

కానూరు కెనడీ స్కూల్‌కి సమీపంలో 3 BHK & 4 BHK ఫ్లోర్ వైజ్ డీలక్స్ ఫ్లాట్స్ మరియు తాడిగడపలో గృహ ప్రవేశానికి రెడీగా ఉన్న G+2 ఇండిపెండెంట్ హౌస్‌లు కలవు. ✆ 70750 17255.

2 BHK & 3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft. నుండి 2114 Sft. వరకు అన్ని సౌకర్యాలతో కలవు. గౌరిశంకర్ నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256.

TADIGADAPA

150 చ॥గ॥ల్లో G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప, మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు. ★ కబోర్డ్స్ & కార్‌పార్కింగ్ సౌకర్యం. సంప్రదించండి. ✆ 98851 22909

VJA తాడిగడప మునిసిపాలిటి కానూరు నందు 2BHK, 1150 Sft కార్ పార్కింగ్‌తో రెడీ టు ఆక్యుపై బ్యాంక్ లోను సౌకర్యం కలదు. ✆ 81435 55360, 98808 56995.

తాడిగడప, మనోజ్ నగర్, సాయిబాబా గుడికి ఎదురుగా గల రాధాకృష్ణ రెసిడెన్సీ నందు ఫ్లోర్‌కి ఒక్కటి చొప్పున New 3 BHK (2150 S.Ft.) ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 98483 31213.

CURRENCY NAGAR

విజయవాడలోని కరెన్సీనగర్ 2వ రోడ్డులో 790 S.FT., గల 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (కారు పార్కింగ్‌తో) అమ్మబడును. సంప్ర: ✆ 83190 28169.

RAMAVARAPPADU

2 BHK flat for sale at Ramavarapadu, near SBI. 810 Sft. North facing, 4th floor out of 5. Price Rs. 38 Lakhs (Negotiable). Ph: 8106912626.

GANNAVARAM

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, NHకి దగ్గర్లో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్‌మార్కెట్, జిమ్, బేబి డేకేర్, RO వాటర్ మొ॥గు సౌకర్యాలతో 2&3 BHK లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి రెడీగా కలవు. బ్యాంక్‌లోన్ Upto 90%. No GST. ✆ 91000 83333.

41 లక్షలకే.. HCL, IT పార్క్‌కి అతి దగ్గరలో ఆహ్లాదకరమైన వాతావరణంలో 2 BHK ఫ్లాట్స్, RO వాటర్‌తో మరియు అన్ని సౌకర్యాలతో & బ్యాంక్ లోన్ Upto 90% తో కలవు. No GST. ✆ 88856 81199.

TADEPALLI

న్యూ 3BHK ప్రీమియం ఫ్లాట్స్ 2450 S.ft, రెడీ టూ ఆక్యు పై NH-5 కి అతి దగ్గరగా తాడేపల్లి, గుంటూరు. 2 Nos. కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ బ్యాకప్‌తో అమ్మకం. ✆ 98494 78711 , 99490 95608.

గృహప్రవేశమునకు సిద్ధంగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయ కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511.

S.Ft. @ 3100/- Only. ★ తాడేపల్లి/ AIIMSకు దగ్గరలో APCRDA అప్రూవ్డ్, గృహ ప్రవేశమునకు సిద్ధముగా, తూర్పుఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3 BHK ఫ్లాట్ (1615 S.Ft.) సీలింగ్, కబోర్డ్స్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆ 87901 84566.

GOLLAPUDI

3 BHK flat for sale at Gollapudi, 1774 Sft, west facing, 4th floor out of 5. Price 42 Lakhs (negotiable). ✆ 9849606431.

NUNNA ROAD

2BHK, 1400Sft, parking, lift, 40 sq.yrds UDS, floor wise for sale @ teachers colony, nunna, vikas clg road. ✆ 8297788111

SATYANARAYANAPURAM

2BHK Flat in SN Puram, VJA for sale, 24 Years Old, Around 1350 sq. feet * including free space. No Car Parking ✆ 8179800259.

GENERAL

పటమట RR గార్డెన్స్ వివేకానంద కాలనీలో బాలాజీ టవర్స్ నందు నార్త్‌ఈస్ట్ కార్నర్ 3BHK Flat 52 లక్షలకే అమ్మబడును. ✆ 9246786559, 9848258776.

గన్నవరం: 3rd ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ ఫర్ సేల్. 2 BHK ఫ్లాట్స్ ఫర్ సేల్. ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ మాత్రమే (ప్రీమియం ఫ్లాట్స్) సంప్ర: ✆ 98666 69123, 76748 19123.

VJA ఆయుష్ హాస్పిటల్ దగ్గర నాగార్జుననగర్ 5వ లైనులో నిర్మాణంలో ఉన్న E/F 3 BHK ఫ్లాట్ ఫుల్లీఫర్నిష్డ్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకానికి కలదు. ✆ 90005 02222.

విజయవాడ కరెన్సీనగర్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2&3&4 BHK ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 86884 66789.

విజయవాడ, బృందావనం కాలనీ, లబ్బీపేట, సాయి కృష్ణ రెసిడెన్సీ 3BHK, 1620 Sft, వెస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్రదించగలరు. 79812 78904.

విజయవాడ కుమ్మరిపాలెం సెంటర్‌లో గల లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్‌లో తూర్పు ఫేస్ 2BHK Flat కబోర్డ్స్, ఫర్నిచర్, అన్ని సౌకర్యాలతో అమ్మకంనకు కలదు. ✆ 94401 75561.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్న ఈస్ట్ ఫేసింగ్ 3BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 93946 26067/ 94903 53541.

4BHK Luxury, East Face (North East Site), Floor wise Individual 2700 S.Ft., Poranki, near Krishnaveni School, Class Location, High Quality, Top Brands. Double Car Parking. CRDA Approved Cont: ✆ 63059 78567, 76740 82458.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor),
Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital, VJA.
PH.9848120049

New 3BHK, 1800 S.Ft., East Face in Marvel Heights, 3rd Floor with Full Wood Work, Ready to Occupy, Mahanadu Road. ✆ 94405 28023.

గృహప్రవేశమునకు సిద్ధంగా 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్‌లో నేషనల్ హైవేకి 100 మీ॥ దూరంలో ఎకరం స్థలం 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్ నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45111.

3 BHK FOR SALE
విజయవాడ, మహానాడు రోడ్డు రామచంద్ర నగర్‌లో 1830 S.Ft. గల 3 BHK ఫ్లాట్ కబోర్డ్స్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు.
99497 88497

మొఘల్‌రాజపురం, మధు గార్డెన్స్ వెనుక రోడ్‌లో విజయ శ్రద్ధ టవర్స్, 3rd ఫ్లోర్‌లో 1186 S.Ft. గల 3 B/R Flat (Attached), ఫుల్ ఫర్నిష్డ్, కారు పార్కింగ్ వసతితో అమ్మకం. UDS 56.9 చ॥గ॥. ✆ 94941 41919.

పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురురోడ్ శ్రీనివాస రెసిడెన్సీ, 3BHK, Premium 5th Floor Flat with Cupboards, High Quality, Class Location. Ready. ✆ 76740 82458.

విజయవాడ అరండల్‌పేట పాత వినోదా టాకీస్ దగ్గర వరుణ్ టవర్స్ అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్‌లో 2 BHK ఫ్లాట్ నెం: SF-C అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98480 84598

మొగల్రాజపురం, జమ్మిచెట్టు, శ్రీరామప్రియా రెసిడెన్సీ 3BHK 1410 Sft ఈస్ట్ ఫేసింగ్ : 9491040015

FLATS for SALE
(2 Car Parking)
4BHK 3150 Sft, floor wise 5 Flats in Bharathi Nagar
4BHK 2850 Sft, 10 Flats in Kanuru
✆ 9989855219

VJA అశోక్‌నగర్, టైం హాస్పిటల్ ఎదురుగా బందరు రోడ్డుకి అతి సమీపమున నిర్మించిన 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 93939 59907.

2 BHK - 40 Lakhs, 3 BHK - 60 Lakhs ఫ్లాట్స్ AT - సెమీ గేటెడ్ కమ్యూనిటీ నందు 1170 S.Ft., & 1560 S.Ft., ఈడుపుగల్లు, విజయవాడ To మచిలీపట్నం హైవేకు అతి సమీపముగా కలవు. ✆ 94944 76303, 98480 55344.

3 BHK FLATS FOR SALE
విజయవాడ, సత్యనారాయణపురం, శ్రీనగర్ 2nd లైన్‌లో త్రినేత్ర Elite నందు 3 BHK ఫ్లాట్స్ ఈస్ట్ ఫేస్, వెస్ట్ ఫేస్ గృహప్రవేశంనకు సిద్ధంగా అమ్మకమునకు కలవు.
✆ 98483 94953, 73966 67756

విజయవాడ, లబ్బీపేట, భవాని గార్డెన్స్, వైష్ణవి రెసిడెన్సీ, 2nd ఫ్లోర్, ఫ్లాట్ నెం : 201, 3B/R, 1384 Sft, ఈస్ట్ ఫేస్, కార్ పార్కింగ్, 42 చ॥గ॥, ఫ్లాట్ అమ్మకం. 91600 02359, 99481 48299.

1BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. మంటాడ విలేజ్, ఉయ్యూరు దగ్గరలో. రేటు 24 లక్షలు మాత్రమే. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Contact: ✆ 95531 31548.

CRDA SEMI Gated Community
2 BHK & 3 BHK ఫ్లాట్స్
(UDS 50 గ॥) (UDS 70 గ॥)
నిడమానూరు సెంటర్‌లో, ప్రైమ్ లొకేషన్‌లో గృహప్రవేశమునకు సిద్ధముగా అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు.
FREE CUB BOARDS | Bank Loan Available
✆ 91414 14915, 63053 94419

VJA తాడిగడపలో E/F 1150 S.Ft. G/F (గ్రూప్ హౌస్) 2 BHK కార్ పార్కింగ్‌తో ఫుల్లీఫర్నిష్డ్ రీసేల్ ఫ్లాట్ (UDS 42 గ.) స్పాట్ రి. పై 40 LKSకే. సెల్: 95427 56666.

పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో అన్ని సౌకర్యములతో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 92464 75466.

FLAT FOR SALE
NSM స్కూల్‌కి అతి సమీపంలో గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్న సెమీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు.
Contact: 73370 50321
లొకేషన్ కొరకు క్రింద QR కోడ్‌ని స్కాన్ చేయగలరు.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ మారుతీ కార్ల షోరూం వెనుక షిర్డీసాయి హైట్స్ నందు 4th ఫ్లోర్ టాప్‌ఫ్లోర్ W/F ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్ టోటల్ ప్లింత్ 1431 S.Ft గృహప్రవేశానికి సిద్ధంగా కలదు. ✆ 98492 42413.

బందరురోడ్డు, సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు, తాడిగడప పద్మజా నగర్ కాలనీలో న్యూ 3BHK ఫ్లాట్ (1800 S.Ft) గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలదు. (ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్) ✆ 94400 31268.

మొగల్‌రాజ్‌పురం వద్ద 2 BH 1300 S.Ft, 3 BH - 2100 S.Ft, లలితా జ్యూవెలరీ 2700 S.Ft, పటమట వద్ద 1900 S.Ft, 2400 S.Ft, గురునానక్ కాలనీలో 4 BH 3300 S.Ft. నో బ్రోకర్స్. Cell: 92999 99714.

VJA, దేవినగర్, గద్దె వారి పొలాలు. ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1750 S.Ft.) (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) లిఫ్ట్, కార్, 2 వీలర్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలవు. ✆ 98481 14523, 98499 53143.

విజయవాడ మొగల్‌రాజ్‌పురం రఘురామస్ట్రీట్ శ్రీ సాయి అపార్ట్‌మెంట్ 2nd Floor పడమర ఫేస్ ఫ్లాట్ నెం.F7 అమ్మబడును. No Brokers. Con: 70131 99856, 98666 82037.

VJA, ఆటోనగర్ బస్టాండ్ ఎదురు రోడ్డు అయ్యప్పనగర్‌లో, గృహ ప్రవేశానికి సిద్ధంగా ఈస్ట్/ వెస్ట్‌ఫేస్ 3 BHK ఫ్లాట్స్ (1521 S.Ft) 80 Lakhs అమ్మకం. ✆ 91771 26999, 79956 44494.

విజయవాడ, శ్యామ్‌నగర్, టిక్కిల్ రోడ్‌లో మనోర్ ఫుడ్ ప్లాజా దగ్గర స్మిత్ టవర్స్ నందు 2BHK, ఫ్లాట్ నెంబర్ 324 (3 బ్లాక్) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 94914 72189.

మధురానగర్, సత్యనారాయణపురం రాగం మస్తాన్‌రావువీధి SSS టవర్స్‌నందు 2 BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 83284 06756, 99855 71416.

VJA సత్యనారాయణపురం బ్రహ్మయ్య పంతులు వీధిలో శ్రీసాయి టవర్స్ #23-24-9/1 (GF-2) అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. ✆ 98854 74671.

3 BHK Premium FLATS FOR SALE
Floor wise 5 Flats
Ready to Move
Fully Furnished
Ultimate Interiors
Ultimate Pooja Mandir
East Entrance
60 feet West Road,
Only 3 Flats Available
CURRENCY NAGAR
KANAKADURGA NAGAR COLONY
Main Road, VJA
✆ 83418 87324

సత్యనారాయణపురంలో 4BHK ఫ్లాట్ ★ ★ ★ ★ ★ ★ సత్యనారాయణపురం, రామలింగేశ్వరపేట, మధురానగర్, మొఘల్రాజపురంలో 3BHK ఫ్లాట్స్ ★ ★ ★ సత్యనారాయణపురం, రామలింగేశ్వరపేట, ముత్యాలంపాడు, మధురానగర్‌లో 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94949 54857.

విజయవాడ పడమట D-మార్ట్ దగ్గర పుట్ట రోడ్డులో శ్రీనివాస ఎవెన్యూ అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో W/F 2BHK ఫ్లాట్ అమ్మకం Ph: 6302942347

HOUSE FOR SALE

KANURU

బందరురోడ్డు, కానూరు, తాడిగడపలలో 150గజాల్లో G+1 బిల్డింగ్, పోరంకి 171 చ॥గ॥ల్లో G+2 బిల్డింగ్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 82472 68384.

GANNAVARAM

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ & హాస్పిటల్‌కి అతి దగ్గరలో Elite బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165 చ॥గ॥ల్లో 2BHK ఇండిపెండెంట్ హౌసెస్ పూర్తి డెవలప్‌మెంట్స్‌తో, బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥ల్లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 85599

GENERAL

పటమట బందరు రోడ్డుకి దగ్గరగా తూర్పు - ఉత్తరం కార్నర్ 400 చ॥గ॥ల్లో G+2 బిల్డింగ్ & పెనమలూరు మెయిన్‌రోడ్డు ఫేస్ 647 చ॥గ॥ల్లో బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 98862 47199.

విజయవాడ గురునానక్ కాలనీ RR గార్డెన్స్‌లో 312 చ॥గ॥లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 90327 93366.

కృష్ణలంక, బాలాజీనగర్, పాత ఆంజనేయస్వామి గుడి రోడ్, హైవేకి ప్రక్కన షాప్ కమ్ హౌస్ (G+1), 48 గ॥లో ఈస్ట్ ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94415 45769.

నూజివీడు- మెయిన్ రోడ్ హోటల్ మాటూరి వెనుక 360 గజాలలో ఇల్లు అమ్మకానికి కలదు. గజం: 50,000/- (ధర చర్చించుకునే అవకాశం కలదు) ✆ 73375 52275, 81069 69000.

వించిపేట, గాంధీబొమ్మ సెంటర్ దగ్గర నెలకు 40,000/- అద్దెవచ్చు 72 గజాలలో ఈస్ట్‌ఫేసింగ్ G+3 బిల్డింగ్+ పెంట్‌హౌస్‌తో అమ్మకంనకు కలదు. ✆ 93473 22225

బ్రాడీపేట్ గుంటూరు 3rd లైను మాస్టర్ మైండ్స్ ఎదురుగా అర్బన్ బ్యాంక్ దగ్గర, G+1, 2 పోర్షన్స్, 217 చ॥గ॥లు గల ఇల్లు అమ్మకము. 9948566389, 9909052299.

గవర్నర్‌పేట (VJA) Opp. గీతాకృష్ణ రెస్టారెంట్ D.No. 27-18-25లో గల బిల్డింగ్ మరియు దావులూరు మరియు మచిలీపట్నంలో ఉన్న ఖాళీ స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 94402 18158.

విజయవాడ, నందమూరినగర్ (ఆంధ్రప్రభ కాలనీ, తోటవారి వీధి)లో 207 గజాల స్థలంలో G+3+ పెంట్ హౌస్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. అత్యాధునిక నిర్మాణం. ✆ 79890 87663, 98662 91914.

విజయవాడ గులాబితోట రోశిరెడ్డిపాలెం BRTS రోడ్డు ప్రక్కన 100 చ॥గ॥లలో గల రెండంతస్తుల డాబా నందు గ్రౌండ్ ఫ్లోరు (50 చ॥గ॥ హక్కుతో) అమ్మకం. ✆ 95150 31331.

విజయవాడ, పటమట స్వీట్ మ్యాజిక్ దగ్గరలో 250 గజాల రెసిడెన్షియల్/ కమర్షియల్‌గా ఉపయోగపడే G+1 ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 98484 16864.

VJA రమేష్ హాస్పిటల్ దగ్గర, LIC కాలనీ, గ్రూప్‌హౌస్‌లో అందమైన 1100 S.Ft. East Facing, 45 గజాలు అమ్మకం. లోను సదుపాయం. 62 లక్షలు. ✆ 78423 88856.

బందరురోడ్డులో తుర్లపాటి కుటుంబరావు వీధి సెమీ కమర్షియల్ 209 గ॥ స్థలంలో 3 ఫ్లోర్ల బిల్డింగ్ E/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 98481 93191.

LAND FOR SALE

RAMAVARAPPADU

విజయవాడ, రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం భూమి అమ్మకానికి కలదు. కాల్ చేయండి : 9849002224.

GENERAL

తోట్లవల్లూరు (మం.) రొయ్యూరు గ్రామములో 75 సెంట్లు మరియు 35సెంట్లు నీటి సదుపాయముతో వ్యవసాయభూమి అమ్మమునకు కలదు. విజయవాడకు దగ్గరలో ✆ 94943 27397.

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ 6 లేన్ల NH- 16 ఆనుకొని, 2 ఎకరాలు, తిరుమల డెయిరీ ఎదురుగా, గుండుగొలను, భీమడోలు, పశ్చిమగోదావరి. పెట్రోల్ బంక్/ రెస్టారెంట్/ ఫ్యాక్టరీకి అనువైనది. సంప్రదించండి: చిన్న 9704322999

ఏలూరుకి దగ్గరలో (20 కి॥మీ॥లో) 20 ఎకరములు కోకో, కొబ్బరితోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98667 36189.

Land Sale @ Enikepadu 19 Cents Near Railwaygate 80 Ft Road facing 7 Lac Each Cent Nala Paid. Ph: 9246553522.

మెగా అవకాడో పామ్‌ల్యాండ్ ★ 11 సెంట్లు 6 లక్షలు మాత్రమే. 5 నుండి 60 సంవత్సరాల వరకు ఏటా 2 నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం, కాసారం గ్రామంలో, శివాలయం పక్కన, 10 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. Ph: 9494399449

PLOT FOR SALE

KANURU

విజయవాడ నుండి ఖమ్మం వెళ్లడానికి విజయవాడ నుండి కొత్తగా వేసుకుంటూ వస్తున్న 6 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే రాయనపాడు, కవులూరు దాటి G-కొండూరు వద్ద ఎక్స్‌ప్రెస్ హైవే ఎగ్జిట్ ఇంటర్ చేంజ్ టోల్ పక్కనే గల గణేష్ లేఔట్ వెంచర్‌లో 150, 250, 500 గజాల లేఔట్ ప్లాట్లు అమ్మకం. చ.గ. 10,000/- Cell: 92907 63488.

విజయవాడ సిటీ, కానూరు, పోరంకి, పెనమలూరు, ఈడుపుగల్లు, గోసాల, కంకిపాడు, గన్నవరం సరౌండింగ్స్‌లో ఏ వెంచర్లలోనైనా ప్లాట్లు అమ్మదల్చినవారు ఖచ్చితమైన రేటుకై సం: ✆ 94949 48678.

హరివిల్లువారి గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లో పెనమలూరు, కంకిపాడు, గండిగుంట, పరిటాల, ఆగిరిపల్లి, MTMలో 40 అ. రోడ్లతో CRDA ప్లాట్లు కంపెని డైరెక్ట్ బుకింగ్‌కై సం: ✆ 92464 73929.

GANNAVARAM

కేసరపల్లి గ్రామం HCL - Tech, Medha Towers, Airportకి 1KM - 1.5KM దగ్గరలో 8 సెంట్ల ఇంటి స్థలం అమ్మబడును. ✆ 77992 24539, 98494 27667.

TADEPALLI

500 / 850 sqds commercial plot, approved layout, next to NH service road, 4 sides road plot, near mayuri tech park, mangalagiri. Contact: 9014458976.

GOLLAPUDI

200 Sqyds, VUDA Approved Plot in Gollapudi VJA, Backside : Brahmana Parishad & Narayana Resi. Jr.College South Face. ✆ 8179800259.

GENERAL

తాడిగడప మెయిన్ రోడ్డు క్వాలిటీ ఐస్ క్రీమ్ గోడను ఆనుకొని LP నంబర్ గల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు 728 చదరపు గజాల స్థలం అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ +91 94415 59474.

కొనబడును: హైదరాబాద్ - పట్టి నాగులపల్లి, శంకర హిల్స్ కాలనీ, ఈదులనాగులపల్లి, గౌతమీనగర్, మహారాజ్‌పేట్ గౌతమీనగర్ (ఫేస్ 2), అమీన్‌పూర్‌లో ప్లాట్స్ కావలెను. ✆ 70321 16353/ 98859 49834.

బెంజిసర్కిల్‌కు 1 KM, రామలింగేశ్వరనగర్, శివగంగా భవానీరోడ్డులో పడమర ఫేస్, 33 అ. రోడ్డుతో, 171 చ॥గ॥ స్థలం అమ్మబడును. మార్కెట్ వాల్యూకి కంటే తక్కువ ధరకే కలదు. ✆ 91778 57001.

పాతపాడు గ్రామము నందు పోలవరం కాలువ సమీపంలోని బైపాస్ రోడ్డు ప్రక్కన గణేష్ రియల్ ఎస్టేట్ వెంచర్ నందు డైరీ ఫార్మ్ ఎదురుగా 145 చ.గ. ప్లాటు అమ్మకమునకు కలదు. ✆ 93986 18191.

విజయవాడ, సింగ్‌నగర్, పైపులరోడ్‌కు దగ్గరలో వెస్ట్ బైపాస్‌కు దగ్గరలో అంబాపురం పంచాయతీలో తక్షణ గృహ నిర్మాణానికి అనువుగా ఓపెన్ ప్లాట్స్. గ: 24,000/- (Neg). ✆ 96182 82731.

యనమలకుదురు లాకుల సెంటర్‌కి దగ్గరగా బస్ రూట్‌కి అతి సమీపంలో ఇళ్ల మధ్యన 6 సెంట్ల స్థలము గ్రూప్ హౌస్‌లకు అనువైనది 30అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్‌తో అమ్మకం. ✆ 99853 04967.

11 Cents Residential Plot for Sale near St. Jhons Schools, Bantumilli, Krishna Dist. Contact: 9030878887.

స్థలము అమ్మకం
పామర్రు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర, అనిత గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఎ.1.37 సెంట్లు విస్తీర్ణం గల నివాస స్థలము యొక్క కనీసపు ధర రూ.1,31,00,000/-గా నిర్ణయించి బ్యాంకు వేలము నందు అమ్మబడును.
98496 36969, 83309 52080

VJA, బందరు రోడ్డు తాడిగడప, పెనమలూరు CRDA గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు ★ హౌసెస్ ★ విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

బందరు నేషనల్ హైవే ఫేసింగ్ కంకిపాడు దగ్గరలో 450 చ॥గ॥ నార్త్ ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 98483 43355.

6 లాకే 100 గజాలు, G.కొండూరు సెంటర్‌కి 200 మీ॥ బస్సు స్టాప్ దగ్గర, ఇళ్ల మధ్యలో ఓపెన్ ప్లాట్లు, తక్షణ ఇంటి నిర్మాణం. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9502230091.

మొగల్‌రాజ్‌పురంలో 350 గ॥, లబ్బీపేటలో 400 గ॥, అయోలా గార్డెన్‌లో, గురునానక్ కాలనీలో 480 గ॥, సింగ్‌నగర్‌లో 900 గ॥, ఫన్‌టైమ్ రోడ్‌లో 310 గ॥ స్థలాలు అమ్మకం. సొంతఇల్లు.com ✆ 92464 12213.

విజయవాడ, గూడవల్లిలో, Jasper టాటా మోటార్స్ ఎదురుగా, చైతన్య కాలేజీ వెనుక, నేషనల్ హైవే నుండి 200 మీటర్ల దూరంలో 202 గ॥ల తూర్పు ఫేసింగ్ లేఅవుట్ స్థలం అమ్మకం. ✆ 82475 88099.

మచిలీపట్నం: హౌసింగ్ బోర్డు కాలనీ ఆనుకొని ఉన్న గణేష్ టౌన్‌షిప్ లేఔట్ అప్రూవ్డ్ తూర్పు రోడ్ ఉన్న చ.గ. 176ల నివాస స్థలం అమ్మబడును. ✆ 94408 72164, 99418 40999.

విజయవాడ, మధురానగర్, లెక్చరర్స్ కాలనీ, 2వ రోడ్డు, 2 రోడ్ల కార్నర్, Plot No. 27, తూర్పుఫేస్ 315 చ.గ. స్థలం అమ్మబడును. ✆ 97045 55444, 98481 21658.

AP రాజధాని అమరావతికి సమీపాన తాడేపల్లి గ్రామంలో ఇళ్ళ మధ్యలో (82x53) కొలతలతో 10 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. ✆ 90140 39981.

పోరంకి సీతాపురం కాలనీ తూర్పు ప్రక్కన ఉన్న సాయిసూర్యలో తూర్పు ఫేస్ ప్లాట్ నెం. 7, 250 చ॥గ॥ స్థలము అమ్మబడును. సంప్ర ✆ 94404 44464.

ఇబ్రహీంపట్నంలో 250 గజాలు, గంగూరులో 150గ॥లు, పోరంకిలో 209గ॥ స్థలములు అమ్మబడును / కొనబడును. కంకిపాడులో 210 గ॥లు అమ్మబడును ✆ 88851 29569

విజయవాడ, కొండపల్లి మున్సిపాలిటీ ఖిల్లా రోడ్ ప్రముఖ పర్యాటక కేంద్రం రాజధానికి 6 KM దూరం, వివిధ చెట్లు, ఇల్లు ఉన్న 410 చ॥గ॥ ప్లాటు, 33 అ॥ రోడ్ అమ్మకం. ✆ 98491 52902.

కేవలం 9 లక్షలకే 4 సెంట్ల భూమి: మల్లవల్లికి ఆనుకుని ప్రపోజ్డ్ ORRకి అతి దగ్గరగా మామిడి తోటలో అందమైన స్థలం అమ్మకానికి కలదు. ✆ 88971 23879.

తాడిగడప, కామినేని రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ LRS paid 311 గ॥ పడమర స్థలం/ మహానాడు రోడ్డు ఫేసింగ్ 850 గ॥ స్టెల్లా కాలేజ్ వద్ద 300 & 450గ॥ స్థలములు అమ్మకం. ✆ 93921 01599.

COMMERCIAL SPACE FOR SALE

Vijayawada near Vijaya Talkies: Commercial C+G+2 Building Sale. In 300 Sq.Yds, Monthly Rental Income 2.50 Laks. Ph: 9494959855/ 9491756458.

LEASE/ RENT

భవానిపురం భవానీ హాస్పిటల్ ఎదురు సందు Sri nilayam apartment 1st floor లో 1600 SFT 3BHK ఫ్లాట్ నెంబర్ 102 అద్దెకి కలదు. సంప్రదించగల no: 9866071732

9,000 S.Ft. Building for Sale / Lease. Opp. Priya Pickles Road, Poranki & 750 S.Ft. Office Space Fully Furnished in Karvy (Aadhar) Building, For Lease, Labbipeta ✆ 91606 55596, 98499 64666.

SHOP FOR SALE

విజయవాడ- గవర్నర్‌పేట పరిధిలో అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా GNR కాంప్లెక్స్ 2వ ఫ్లోర్‌లో 200 Sft. కమర్షియల్ షాప్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ సెల్: 95022 15248, 94907 45056.

PROPERTY FOR SALE

జగ్గయ్యపేట, పుట్టబజార్, శాంతినగర్‌లో 133 గజాల 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి ఉంది. Ph: 9030217342

కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం
విజయవాడ, భవానీపురంలో HYD-VJA బైపాస్ రోడ్డుకి దగ్గరలో 600 చ॥గ॥లో G+1 కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును.
✆ 92913 23563

TO LET

VJA సత్యనారాయణపురం, శివరావు వీధి D.No: 23-23-48A నందు 1st ఫ్లోరు, 2BHK & 2nd ఫ్లోర్ పెంట్‌హౌస్ (సింగిల్ బెడ్) కలిపి అద్దెకు కలవు. (కార్ పార్కింగ్ కలదు.) ✆ 98493 41054.

VJA, NTR హెల్త్ యూనివర్సిటీ దగ్గర, హోటల్ నాగమణి ప్రక్క రోడ్డులో సూర్య టవర్స్‌లో 5th ఫ్లోర్, E/F, 3 BHK ఫ్లాట్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 81254 56456.

అద్దెకు కలదు. డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ విత్ కార్ పార్కింగ్, సంగం అపార్ట్మెంట్, ఆదర్శ్ రోడ్డు, పీవీపీ గేట్ ఎదురు సందు, ఫస్ట్ లెఫ్ట్ అద్దెకు కలదు. ✆ 78937 38999, 89789 45999.

3BHK, 1378 sft, east facing, 2nd floor, lift, parking. Wishper Meadows Apartment, Poranki. ✆ 9052227333, 9490747458.

3 BHK Gr Floor Ind House near Mandela Park, LIC Colony Vijayawada Ph: 9440772381, 9440656508.

TO-LET. Flat No: 101, 2 BHK, HDFC Building, Nandamuri Nagar, Ajithsingh Nagar, Vijayawada-15. Contact: 8247777257, 9410426876.

2 BHK Independent House, 2nd Floor for Rent. Near Nalanda School, Beside Trendset Mall, Benz Circle, VJA. Ph: 99497 76210.

గన్నవరం- 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (4 A.C లు, ఫ్రిజ్, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, గ్యాస్ స్టౌ & గ్యాస్ పైప్స్ కనెక్షన్, ఫుల్లీ ఫర్నిష్డ్) అద్దెకు, అమ్మకమునకు కలదు. సెల్: 93921 90501.

బందరు రోడ్డు, అశోక్‌నగర్, చౌదరిపేట బస్టాప్ ఎదురుగా, A1 గ్యారేజ్ వీధిలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 BHK అద్దెకు కలదు. ✆ 83328 37499, 94903 57499.

VJA, బందరురోడ్డు లబ్బీపేట, కళానికేతన్ ప్రక్కన 2nd ఫ్లోర్‌లో, 3 బాల్కనీలు, విశాలవంతమైన 1 BHK (800 S.Ft) ఫ్యామిలీస్‌కి అద్దెకు కలదు. అద్దె: 10,500/-. ✆ 94404 79984.

COMMERCIAL

VJA Patamata Old PNT Colony, Beside Nirmala Convent, Plot No.1 Ground Floor 600 Sq.Ft, Semi Furnished Commercial Space for Rent. ✆ 70368 82222.

విజయవాడ, ఏలూరు రోడ్డు, రామవరప్పాడు రింగు, కె.హోటల్ ప్రక్కన యూనియన్ బ్యాంక్ ఆనుకొని 980 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగు, ఆఫీసులకు, షోరూమ్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 95154 61626.

గుడివాడ - బైపాస్ రోడ్డులో అద్దెకు. నారాయణ కళాశాల & KKR గౌతమ్ స్కూల్ మధ్య 3 పడకలు 1275 చ.అ.లు 5వ అంతస్తు + 4వ అంతస్తు 2 పడకలు 1050 చ.అ.లు కార్యాలయాలు, పాఠశాల తల్లిదండ్రులకు ప్రాధాన్యత. ✆ 93486 97888.

విజయవాడ లబ్బీపేట MG రోడ్ కళానికేతన్ ప్రక్కన 3600 & 1600 S.Ft., గల 5th ఫ్లోర్ Plug & Play ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98663 69444.

పేరయ్య మెన్ బిల్డింగ్ అద్దెకు. గవర్నర్‌పేట ఆంధ్రా హాస్పిటల్ ఎదురు పేరయ్య మెన్ బిల్డింగ్ 3000చ॥అ॥ హాస్పిటల్‌కు, బట్టల షోరూం, కోచింగ్ సెంటర్‌కు, ఆఫీస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 91607 02065.

Moghalrajapuram Metro Back Side 5 Rooms Rs.30,000 for Offices, Banks, Godowns, Coachings, Hospitals, Shops Autonagar 3BHK Posh Apt. For 20,000 Ph: 94403 25151.

Commercial Space LEASE/RENT
4800 S.Ft. Stilt Parking+3 Floors
Office/Banks/Hospitals
Suryaraopeta, VJA
✆ 94416 11420, 94414 20420

కానూరు నవత దగ్గర మెయిన్ రోడ్డుకి 5వ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ 1500 S.Ft., గోడౌన్స్‌కి 2100 S.Ft., 1st ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 93934 57868.

VJA గవర్నరుపేట బకింగ్‌హామ్ పోస్టాఫీస్ ఎదురు కార్నర్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ ఉత్తరం ఫేస్ గోల్డ్ & సిల్వర్‌కు అనువైన 4 షాపులు అద్దెకు ✆ 94403 68181, 82682 56789.

3 ఫ్లోర్స్ కమర్షియల్ స్పేస్ న్యూ బిల్డింగ్ నందు ఒక్కొక్క ఫ్లోర్‌కి 4400 S.Ft. బ్యాంకులకు, ఆఫీసులకు, 100 అ॥ల రోడ్డు, కామినేని హాస్పిటల్ దగ్గరలో కానూరు విజయవాడ నందు అద్దెకు కలదు. ✆ 63018 05709.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్ సర్కిల్ వద్ద, అమరావతి రోడ్, మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్
94927 68117, 93999 24929

అంబాపురం హెచ్.పి. గ్యాస్ గోడౌన్ ఎదురుగా ఆఫీసులకు, గోడౌన్‌లకు అనువుగా ఉన్న కమర్షియల్ స్థలం అద్దెకు కలదు. ✆ 81860 02222, 92463 57438.

ఎనికేపాడు to తాడిగడప 100 అ॥ రోడ్డు తూర్పు ఫేసింగ్‌తో KMV నివాస్ దగ్గర 59x103 కొ॥ గల కమర్షియల్ స్థలము 52 HP కరెంటు + బోరుతో అద్దెకు ఇవ్వబడును. ✆ 77805 58909.

తాడేపల్లి, ఉండవల్లి సెంటర్‌కు దగ్గరగా, సాయిబాబా గుడి ప్రక్కన, మంగళగిరి రోడ్డుని ఆనుకొని 10,000 S.Ft., కమర్షియల్ స్పేస్ గోడౌన్లకు అనువైనది అద్దెకు కలదు. ✆ 98496 99419.

JOBS

Wanted Staff For a Steel Casting Manufacturing Industry in Vijayawada. 1.Electrician, 2.Maintainance, 3.Helpers, 4. HR, 5.Marketing Executives. Contact: 91820 96809.

Wanted Good Looking female Branch Manager. Qul: Inter/ Degree. Cont: The Jawed Habib, Gurunanak Colony, VJA. ✆ 77919 99599.

REQUIRED
B.Tech / Diploma (Civil)
10 + years, Experience in Railway Projects (EPC).
Quantity Surveyor : Experience in Auto Cad & E-Survey Software.
Sr. Engineer: Exp. in all type works of Railway Projects with computer software knowledge.
Mail: epcrailwayprojects@gmail.com
Contact: 96529 66244
Nagari, Chittoor Dist.

Wanted Male/Female Part/Full Time For Office Assistant, Digital Marketing & Field Executives on Salary Basis. min Qlf: 10th or Graduates, Students & Freshers Apply. Cont: 77807 78991.

Walk - In - Interview for CSE (C, DS, Java, Python, R, AI & ML), ECE (IOT, VLSI, Semi Conductors, Simulation, Raspberry pi, Arduino), EEE (Green Energy or Renewable Energy), Maths, Stat, ENG, PHY, CHE Depts. (M.Sc/ M.Phil/ Ph.D). Graphic Designer, Lab Technicians for CSE, ECE. Contact: Amrita Sai, Autonomous, Paritala. Send Biodata to info@amritasai.org.in, 99482 30222. Interview Date: 01-09-25. Venue: College Premises from 9.00 AM.

ప్రముఖ LED, షోలైట్స్ విజయవాడ 1 టౌన్ షోరూం గోడౌన్లలో పనిచేయుటకు సేల్స్, హెల్పర్స్, యువతీయువకులు విద్యార్హత 10th పైన కావలెను. ✆ 98898 89508.

చిరంజీవ చిట్ ఫండ్స్ ప్రై లి॥ బ్రాంచెస్‌లో పనిచేయుటకు 3 సం॥లు అనుభవం కల్గిన జనరల్ మేనేజర్, బ్రాంచి మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, అకౌంట్స్ స్టాఫ్, కలెక్షన్ స్టాఫ్, లీగల్ ఆఫీసర్స్ కావలెను. Ph: 72868 74417 & 72888 70101.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టెక్నికల్ మేనేజర్స్, సేల్స్ మేనేజర్స్, టీమ్ లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. ✆ 9392173603.

వ్యవసాయ సూపర్‌వైజర్స్, విశాఖపట్నంకి దగ్గర ఉన్న గోశాల దానికి అనుసంధానంగా ఉన్న వ్యవసాయ క్షేత్రంలో అన్ని రకాల పంటలు వేయుటకు మరియు నిర్వహణ చూసుకొనుటకు వ్యవసాయంలో ఏదైనా డిగ్రీ ఉండి ప్రాక్టికల్‌గా అనుభవం ఉన్న వ్యవసాయ సూపర్‌వైజర్స్ కావలెను. ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేయగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలవారికి మంచి జీతం, నివాసం, భోజనం ఏర్పాటు చేయబడును. ఆసక్తికలవారు సంప్రదించగలరు. 8374977799.

ప్రముఖ పౌల్ట్రీ సంస్థకు సంబంధించిన చికెన్ షాప్స్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. విద్యార్హతలు: 10th ఆపైన. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. Cont: 99485 16222.


ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ కమీషన్ పద్ధతిపై అనుభవం ఉన్న, లేకపోయినా వర్క్ చేయుటకు కావలెను. ✆ 98667 28063.

USA లో ఉన్న 74 ఏళ్ల తుంటి సమస్య కలిగి ఉన్న మహిళను చూసుకొనుటకు మహిళ సంరక్షకురాలు కావలెను. వీసా కలిగి ఉన్న, తెలుగు మాట్లాడగలిగిన వారికి అకామిడేషన్ విత్ కిచెన్ ఇవ్వబడును. స్నానం, బాత్ రూమ్, ఆహారంలో సహాయం చేయవలెను. అభ్యర్థి నెలవారీ జీతం, ప్రయాణ ఖర్చులు & ఉచిత వసతి ఇవ్వబడును. Ph: 9618135477.

MORE CLASSIFIEDS ON PAGES 11

అనంత సహజశక్తి సాగరాలు!

దేశానికి ఉన్న భౌగోళిక సహజ అనుకూలతల్లో సుదీర్ఘ సముద్రతీరం కీలకమైంది. అనంత శక్తిని దాచుకున్న ఈ సముద్రం నుంచే కావాల్సినంత విద్యుత్తును పుట్టించే వీలుంది. అలలు, ఆటుపోట్లు, సముద్ర ప్రవాహాల సహజ కదలికలతోపాటు సముద్ర నీటి ఉష్ణోగ్రతల్లో ఉండే వ్యత్యాసాన్ని విద్యుత్తుగా మార్చే సాంకేతికతలు నేడు అందుబాటులోకి వస్తున్నాయి. భవిష్యత్తులో ముఖ్యమైన సంప్రదాయేతర ఇంధనంగా, తీరప్రాంతాల విద్యుత్తు అవసరాలు తీర్చే శక్తివనరుగా భావిస్తున్న ఈ అంశంపై పోటీ పరీక్షార్థులకు పరిజ్ఞానం ఉండాలి. సముద్రం నుంచి విద్యుదుత్పత్తి జరుగుతున్న విధానాలు, ప్రయోజనాలు, పరిమితులతోపాటు భారత్‌లో సాధ్యాసాధ్యాలు, అనుకూల ప్రాంతాలు, ఇప్పటివరకు జరిగిన ప్రయత్నాలు, భవిష్యత్తు ప్రణాళికలను తెలుసుకోవాలి.



ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

భారత్‌లో 9,000 మెగావాట్ల టైడల్ శక్తి సామర్థ్యం ఉందని అంచనా. సూర్యచంద్రుల గురుత్వాకర్షణ ప్రభావంతో అలలు ఏర్పడతాయి. సూర్యచంద్రులు ఉదయించే, అస్తమించే రోజువారీ లయతో సముద్ర నీటి మట్టం ఆవర్తన పెరుగుతూ, తగ్గుతూ ఉంటుంది. 'టైడ్' అని పిలిచే ఈ ఆటుపోట్ల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. గుజరాత్‌లోని గల్ఫ్ ఆఫ్ కచ్, గల్ఫ్ ఆఫ్ కాంబే, పశ్చిమబెంగాల్‌లోని సుందర్‌బన్స్ ప్రాంతాల్లో టైడల్‌పవర్‌కు అనుకూలత ఉంది. గుజరాత్‌లోని గల్ఫ్ ఆఫ్ కచ్‌లో రూ.5000 కోట్ల వ్యయంతో భారీ టైడల్ వేవ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

సముద్ర వనరుల శక్తి

భూమి ఉపరితలంలో 70 శాతానికి పైగా మహాసముద్రాలే ఆక్రమించాయి. వాటిని ఉపయోగించి వివిధ పద్ధతుల్లో విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చు. అందులో ముఖ్యమైనవి సముద్ర అలల శక్తి, తరంగ శక్తి, సముద్ర ఉష్ణశక్తి పరివర్తనం.

భారత్‌కి సుదీర్ఘ తీరం ఉండటంతో సముద్ర శక్తిని అధికంగా ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం దేశంలోని కాంబే తీరం వద్ద 7000 మెగావాట్లు, కచ్ వద్ద 1200 మెగావాట్లు, తూర్పుతీరం వద్ద 100 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చు. గల్ఫ్ ఆఫ్ కాంబట్, గల్ఫ్ ఆఫ్ కచ్ (గుజరాత్), సుందర్‌బన్స్ (పశ్చిమ బెంగాల్), మహారాష్ట్ర పశ్చిమ తీరం, గోవా, కర్ణాటక, కేరళ, కన్యాకుమారి లాంటి దక్షిణాది తీరాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయి. ఓషన్ ఎనర్జీ సాంకేతికతలో ముందున్న దేశాలు అమెరికా, యూకే, స్వీడన్, కెనడా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా.


సముద్ర వనరుల శక్తి అంటే..?

సముద్ర లవణీయత, ఉష్ణ ప్రవణతలు, అలల ప్రవాహాలు లేదా సముద్ర తరంగాల్లో మార్పులను విద్యుత్తు ఉత్పత్తికి ఉపయోగిస్తారు. ఇవి విశ్వసనీయమైన, స్థిరమైన, ఖర్చుతో కూడిన శక్తిని అందిస్తాయి. మహాసముద్రాల్లో పెద్ద మొత్తంలో ఉన్న శక్తిని సంగ్రహించడం వల్ల గణనీయమైన ప్రయోజనాలను పొందవచ్చు. సముద్ర అలల్లోని శక్తి అనేది సంక్లిష్టమైన గాలి - తరంగ పరస్పర చర్యల ద్వారా బదిలీ అయిన సాంద్రీకృత సౌరశక్తి రూపం. సౌర వేడి కారణంగా భూమి ఉష్ణోగ్రత వైవిధ్యం ప్రభావాలు, అనేక వాతావరణ దృగ్విషయాలతో కలిపి, ప్రపంచ స్థాయిలో గాలి ప్రవాహాలను ఉత్పత్తి చేస్తాయి. సముద్ర అలల ఉత్పత్తి, ప్రసారం, దిశ నేరుగా ఈ గాలి ప్రవాహాలకు సంబంధించినవి. మరోవైపు సముద్ర అలలు..సూర్యుడు, చంద్రుడు, భూమి చలనం, వాటి గురుత్వాకర్షణ శక్తుల పరస్పర చర్యలతో ముడిపడినవి. తీర ప్రాంతాల్లో ఆటుపోటు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తాయి. సముద్రనీటి నుంచి శక్తిని మూడువిధాలుగా ఉత్పత్తి చేస్తున్నారు.

సముద్ర ఉష్ణశక్తి పరివర్తనం (ఓషన్ థర్మల్ ఎనర్జీ కన్వర్షన్)

సముద్ర జలం ఉపరితలంపై వెచ్చగా, లోపలివైపు చల్లగా ఉంటుంది. ఈ ఉష్ణోగ్రతా వ్యత్యాసాన్ని ఇంధన ఉత్పత్తికి వినియోగించుకోవచ్చు.

విద్యుత్తు ఉత్పత్తి పద్ధతి: సముద్ర ఉపరితలంపై 24 °C - 30 °C వేడి జలాలను ముందుగా పైపులోకి తీసుకోవాలి. సముద్రంలో దాదాపు 1000 మీటర్ల లోతున 4 °C - 8°C మేర చల్లగా ఉండే జలాలను మరో పైపులోకి తీసుకోవాలి. ముందు వేడిగా ఉన్న సముద్ర జలాల్లోకి అమ్మోనియా లేదా ఫ్రియాన్ లాంటి ద్రవాలను పంపించాలి. వేడి నీరు అమ్మోనియా ద్రవాన్ని ఆవిరిగా మారుస్తుంది. ఎక్కువ వేడి వద్ద ఇది బాష్పీభవనం చెందుతుంది. ఈ ఆవిరిరూప జలాలను తిరుగుతున్న టర్బైన్‌లోకి పంపితే విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అమ్మోనియా ద్రవాన్ని మళ్లీ చల్లబరచి చల్లటి జలాల్లోకి పంపించాలి. అమ్మోనియా ద్రవంతో కలిసిన శీతల జలాలను మళ్లీ బాష్పీభవనం చెందించే గొట్టంలోకి పంపించాలి. ఈ విధంగా చేస్తే ఒక భ్రమణం పూర్తవుతుంది. ఈ ప్రక్రియలో సముద్ర జలాలను విద్యుత్తుగా మార్చవచ్చు.




అయితే ఈ విద్యుత్తు ప్లాంట్లకు అనుబంధంగా అమ్మోనియా/ప్రొపేన్/ఫ్రియాన్ ఉత్పత్తి ప్లాంటు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. * ఉష్ణమండలంలో ఉన్న భారతదేశంలో సముద్ర ఉష్ణశక్తి పరివర్తనం ద్వారా 1,80,000 మెగావాట్ల ఉత్పత్తికి అవకాశం ఉంది. ఇందుకు లక్షద్వీపాలు అత్యంత అనువైన ప్రాంతం.


ప్రయోజనాలు: * ఈ విధానంలో శక్తి ఉత్పత్తి నిరంతరాయంగా జరుగుతుంది. * ఇది పునరుత్పాదక శక్తివనరు, కాలుష్య రహితమైంది. * ఉత్పత్తి సామర్థ్యంలో రోజువారీ లేదా కాలానుగుణ వైవిధ్యం తక్కువగా ఉంటుంది.

ప్రతికూలతలు: * మూలధన పెట్టుబడి, నిర్వహణ వ్యయం ఎక్కువ. * ఉపరితల నీరు, లోతైన నీటి మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం తక్కువ కావడంతో మార్పిడి సామర్థ్యం చాలా తక్కువ (3%-4%)గా ఉంటుంది. * గుజరాత్‌లోని కచ్ తీరం, పశ్చిమ బెంగాల్‌లోని సుందర్‌బన్స్ క్రీక్‌లో ఇలాంటి ప్లాంట్లను ఉపసంహరించారు.

సముద్ర తరంగ శక్తి (వేవ్ ఎనర్జీ)

సముద్ర ఉపరితలంపై తేలియాడే పరికరం కదలికతో లేదా సముద్రపు అలల వల్ల ఉత్పన్నమయ్యే శక్తితో సముద్రపు అడుగు భాగానికి చేరుకోవడం ద్వారా తరంగ శక్తి ఉత్పత్తి అవుతుంది. చలన శక్తి టర్బైన్ల ద్వారా ద్రవాన్ని పంపుతూ విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. సముద్రపు ప్రవాహాలు, ఇతర అలల ప్రవాహాల నుంచి గతి శక్తిని సంగ్రహించవచ్చు. ఇవి సూక్ష్మ విండ్ టర్బైన్‌ల రూపాన్ని పోలి ఉంటాయి. గాలి టర్బైన్‌ల మాదిరిగానే, సముద్ర ప్రవాహాల కదలిక విద్యుత్తు శక్తిని ఉత్పత్తి చేయడానికి రోటర్ బ్లేడ్‌లను తిప్పుతుంది. దేశంలో తరంగ శక్తి పరిశోధన 1983లో ప్రారంభమైంది. దీనిపై పరిశోధనకు మద్రాసు ఐఐటీకి కేంద్రం నిధులు ఇవ్వడంతో 1991లో కేరళలోని విజింజంలో 150 కిలోవాట్స్ తరంగశక్తి ప్లాంటు స్థాపించారు. అయితే ఈ ప్రాజెక్ట్ విజయవంతం కాలేదు. 2011లో నిలిపివేశారు.





ప్రయోజనాలు: * తరంగ శక్తి పునరుత్పాదకమైంది. ఎప్పటికీ తరిగిపోదు. * పర్యావరణ అనుకూలం. కాలుష్యం ఉండదు. * తరంగాల నుంచి వచ్చే శక్తిని నేరుగా విద్యుత్తు ఉత్పత్తి చేసే యంత్రాల్లోకి తీసుకోవచ్చు. తీరం సమీపంలోని జనరేటర్లు, పవర్ ప్లాంట్లకు శక్తినివ్వడానికి ఉపయోగించవచ్చు. * సముద్రాల చెంతనే ఉండే పెద్ద నగరాలు, నౌకాశ్రయాలు అలల శక్తిని సమర్థంగా వినియోగించుకోవచ్చు. * భిన్నమైన పద్ధతుల్లో ఉత్పత్తి చేయవచ్చు. హైడ్రోటర్బైన్‌లతో అనుసంధానించిన పవర్ ప్లాంట్లు, తరంగ శక్తిని సేకరించేందుకు సముద్రంలో భారీ నిర్మాణాలతో కూడిన నౌకలు లాంటివి ఉన్నాయి. * తరంగ శక్తి స్థిరంగా ఉంటుంది. గాలి లేదా సూర్యరశ్మిపై ఆధారపడిన ఇతర వనరుల కంటే మెరుగ్గా ఉంటుంది. * తరంగ శక్తిని గరిష్ఠంగా సంగ్రహించగలిగితే శిలాజ ఇంధనాల వినియోగాన్ని, వాటి దిగుమతులను తగ్గించవచ్చు. * తరంగ శక్తి వినియోగం భూమికి ఎలాంటి హాని కలిగించదు. ఇది సురక్షితమైంది, శుభ్రమైంది. సముద్రం నుంచి శక్తిని సేకరించేందుకు అత్యంత అనువైన పద్ధతి. * వేవ్ ఎనర్జీ నమ్మదగిన శక్తి వనరు. ఎల్లప్పుడూ తరంగాల నుంచి శక్తిని వినియోగించుకోవచ్చు. * తరంగాల నుంచి ఉత్పత్తి చేయగల శక్తి అపారం. తీరం వెంబడి శక్తి సాంద్రత ఒక తరంగం మీటరుకు దాదాపు 30 కిలోవాట్స్ నుంచి 40 కిలోవాట్స్ వరకు ఉంటుంది. సముద్రంలోకి మరింత లోతుగా వెళుతున్నప్పుడు శక్తి సాంద్రత సుమారు 100 కిలోవాట్స్ వరకు పెరుగుతుంది. * తరంగ శక్తిని సముద్రతలంలో (ఆఫ్ షోర్) కూడా ఉపయోగించుకోవచ్చు. ఆఫ్ షోర్‌లో అలల శక్తి సామర్థ్యం కూడా పెరుగుతుంది.

ప్రతికూలతలు: * సముద్ర అలల శక్తి కొన్ని ప్రాంతాలకే అనుకూలం. సముద్రం సమీపంలోని పవర్ ప్లాంట్లు, పట్టణాలు మాత్రమే దీని నుంచి నేరుగా ప్రయోజనాన్ని పొందుతాయి. * అలల నుంచి శక్తిని సేకరించడానికి పెద్ద యంత్రాలను నీటికి దగ్గరగా ఉంచాలి. ఇవి తీరానికి సమీపంలో ఉన్న జీవుల నివాసాలను ప్రభావితం చేస్తాయి. సముద్ర జీవులకు భంగం కలిగించే శబ్దాలు సృష్టిస్తాయి. యంత్రాల్లో ఉపయోగించే రసాయనాలు నీటిని కలుషితం చేస్తాయి. * ఈ ప్లాంట్లు ప్రైవేటు, వాణిజ్య నౌకలకు అంతరాయం కలిగిస్తాయి. * పెద్దమొత్తంలో తరంగ శక్తిని ఉత్పత్తి చేయడానికి శక్తిమంతమైన తరంగాలు, స్థిరమైన ప్రవాహం ఉండాలి. సముద్ర అలల తరంగదైర్ఘ్యంలో మార్పు ఇందుకు అవాంతరం సృష్టిస్తుంది. * కడలి మధ్యలో పనిచేసే పెద్ద యంత్రాలు సముద్ర సౌందర్యాన్ని నాశనం చేస్తాయి. తీర ప్రాంతాల దగ్గర్లో నివసించేవారికి శబ్ద కాలుష్యం వస్తుంది. * ఇందులో ఉత్పత్తి వ్యయం అధికం. వినియోగించే సాంకేతికత జీవితకాలం కూడా అనిశ్చితంగా ఉంటుంది. ఒక్కోసారి బలమైన అలలతో పరికరాలు ధ్వంసమవుతాయి.



రచయిత: ఈదుబిల్లి వేణుగోపాల్

ప్రాక్టీస్ బిట్స్ — భౌతిక శాస్త్రం

1. స్థిరతరంగం ఉచ్చులో కణాల దశ/ప్రావస్థలో కోణం?
   1) 60° 2) 90° 3) 30° 4) 180°
2. ధ్వని తరంగంలోని ఒక సంపీడనం, దాని తర్వాత వచ్చే విరళీకరణం మధ్య దూరం ఎంత?
   1) తరంగదైర్ఘ్యం
   2) తరంగదైర్ఘ్యంలో సగం
   3) తరంగదైర్ఘ్యంలో 3వ వంతు
   4) తరంగదైర్ఘ్యంలో 4వ వంతు
3. ఒక కాంతి తరంగం ప్రయాణించినప్పుడు దాని ఒక శృంగం, ద్రోణి మధ్య దూరం 40 సెం.మీ. అయితే దాని తరంగదైర్ఘ్యం?
   1) 40 సెం.మీ. 2) 80 సెం.మీ.
   3) 20 సెం.మీ. 4) 10 సెం.మీ.
4. 200 హెర్ట్జ్‌ల పౌనఃపున్యం ఉన్న తరంగం డోలనా వర్తన కాలం?
   1) 0.5 సె. 2) 0.05 సె.
   3) 0.005 సె. 4) 0.007 సె.
5. పౌనఃపున్యం (n), తరంగదైర్ఘ్యం (λ), తరంగ వేగం (v) మధ్య సంబంధం.
   1) $\lambda = \frac{n}{v}$ 2) $v = \frac{n}{\lambda}$
   3) $v = n\lambda$ 4) $n = \frac{\lambda}{v}$

సమాధానాలు
1-4; 2-2; 3-2; 4-3; 5-3.

దరఖాస్తు చేశారా?

☛ ఎస్‌సీసీఎల్‌లో మెడికల్ కన్సల్టెంట్ ఉద్యోగాలు (33)
చివరి తేదీ: 25-08-2025

☛ యూనియన్ బ్యాంక్‌లో వెల్త్ మేనేజర్ పోస్టులు (250)
చివరి తేదీ: 2025 ఆగస్టు 25

చూడగానే ఆకట్టుకోవాలంటే..! — లైఫ్ స్కిల్స్



'ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ద బెస్ట్ ఇంప్రెషన్' అంటారు. కొత్త వ్యక్తులను చూసిన తొలి నాలుగు నిమిషాల్లోనే వారిపై సానుకూలంగానో, ప్రతికూలంగానో ముద్ర పడిపోతుందట. ముఖ్యంగా జాబ్ ఇంటర్వ్యూల్లో అభ్యర్థుల వేషధారణ, బాడీ లాంగ్వేజ్ ఎంతో ముఖ్యం. అంటే ఖరీదైన దుస్తులు, పాదరక్షలు ధరించాలని కాదు. ఉన్నవాటిలో మంచివి, శుభ్రమైనవి వేసుకోవాలి. ముఖంలో నిరుత్సాహం, ఆందోళన ఉండకూడదు. చూడగానే మాట్లాడాలనే ఉత్సాహం కలిగే విధంగా ఉండాలి. మొదటి ముద్రను ప్రభావితం చేసే అంశాలు, కిటుకులపై ఉద్యోగార్థులకు అవగాహన ఉండాలి. మరిన్ని వివరాల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఉద్యోగులు.. పింఛనర్ల సమస్యలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి



మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు. వేదికపై సంగీతరావు, ఫణి పేర్రాజు, దామోదరరావు, లక్ష్మి, విజయలక్ష్మి

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : ఉద్యోగులు, పింఛనర్ల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తి చేసింది. శనివారం విజయవాడలోని రెవెన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మహిళా విభాగ రాష్ట్ర కార్యవర్గం, జేఏసీ అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులతో ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల తర్వాత సీఎస్ ఆధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగిందని తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ కృషి వల్లే ఈ సమావేశం ఏర్పాటు చేశారని, సీఎస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 21న నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన అంశాలు కనీసం చర్చకు రాకపోవడం.. ఉద్యోగులు, పింఛనర్లను నిరాశకు గురిచేసిందన్నారు. 11 పీఆర్సీ, డీఏ బకాయిలు, పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకపోవడం వల్ల ప్రతి ఉద్యోగి రూ.లక్షలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పింఛనర్‌కు ప్రభుత్వం నుంచి రూ.15 లక్షల నుంచి రూ.20లక్షల వరకు రావాల్సి ఉందన్నారు. ఉద్యోగికి, పెన్షనర్‌కు ఎంతెంత బాకీ ఉందో తెలిపి, ట్రెజరీ ఆమోదం పొందగానే సదరు మొత్తం సీఎఫ్‌ఎంసీ, పే స్లిప్పుల్లో విధిగా వచ్చేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రిటైరైన ఉద్యోగులు బకాయిలు అందుకోకుండానే కొంత మంది మరణించారని, ఇది చాలా బాధకరమన్నారు. ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించేందుకు మంత్రివర్గ ఉప సంఘంతో వెంటనే చర్చించి త్వరగా పరిష్కరించాలని బొప్పరాజు విజ్ఞప్తి చేశారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 7వేల మంది ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు పొరుగు సేవల సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. రూ.10వేల లోపు పింఛను పొందుతున్న విశ్రాంత ఉద్యోగులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తరహాలో రెండు ఏళ్ల ఛైల్డ్ కేర్ లీవ్ వసతి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ ఛైర్మన్ ఫణి పేర్రాజు, వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు సంసాని శ్రీనివాసరావు, జనకుల శ్రీనివాసరావు, ఎస్.మల్లేశ్వరరావు, బి.కిషోర్‌కుమార్, పి.వి.రమణ, కె.సంగీతరావు, పారే లక్ష్మి, పొన్నూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బయటపడుతున్న వ్యూహం నిర్మాత అరాచకాలు

దాసరి కిరణ్‌కుమార్‌పై ఫిర్యాదుల పరంపర ★ తాజాగా విజయవాడలో మరో రెండు కేసులు

పటమట, న్యూస్‌టుడే

వివాదాస్పద చిత్రం 'వ్యూహం' నిర్మాత దాసరి కిరణ్ కుమార్‌పై ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. రియల్ ఎస్టేట్ ముసుగులో పలువురి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసిన ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే అతడిపై మూడు కేసులు నమోదు కాగా. శనివారం మరో రెండు ఫిర్యాదులు రావడంతో పటమట పోలీసులు వీటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో కిరణ్‌పై నమోదైన కేసుల సంఖ్య ఐదుకు చేరింది.

నాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు తెలుసు.. హైదరాబాద్ ప్రగతి నగర్‌కు చెందిన పోల శివకుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. 2021లో రియల్ ఎస్టేట్ ఏజెంట్ సందీప్ ద్వారా దాసరి కిరణ్‌కుమార్ పరిచయమై.. హైదరాబాద్ పటాన్ చెరువులో ఆనంద నిలయం డెవలపర్స్ కంపెనీ తరఫున మాగ్నస్ ఎలైట్ హోమ్స్ పేరుతో వెంచర్ వేసినట్లు కిరణ్ తెలిపాడు. దీంతో ఆ వెంచర్‌లో శివకుమార్ 200 గజాల స్థలం కొనుగోలు చేసి పలు దఫాలుగా కిరణ్ బ్యాంకు ఖాతాలకు రూ.53.8 లక్షలకు బదిలీ చేసి 2024 ఫిబ్రవరి 21న అగ్రిమెంట్ చేసుకున్నారు. అప్పటి నుంచి రిజిస్ట్రేషన్ చేయకుండా కాలం గడపడంతో శివకుమార్ గట్టిగా అడగడంతో విజయవాడకు రమ్మని కిరణ్ తెలిపాడు. దీంతో ఈ నెల 15న శివకుమార్ తన స్నేహితుడు కిషోర్‌ను తీసుకుని విజయవాడ గురునానక్ కాలనీలోని ఇడ్లీస్ హోటల్ వద్ద కిరణ్‌ను కలిశారు. శివకుమార్ రిజిస్ట్రేషన్ గురించి ప్రశ్నించగా కిరణ్ గొడవ పడ్డాడు. 'నాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు తెలుసు.. హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చి నన్ను ఏం చేస్తావు?' అని దుర్భాషలాడాడు. పద్ధతిగా మాట్లాడాలని శివకుమార్ అనగా అతనిపై కిరణ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేశారు. రిజిస్ట్రేషన్ గురించి మళ్లీ అడిగితే చంపేస్తానంటూ బెదిరించాడు. బెదిరిపోయిన శివకుమార్, అతని స్నేహితుడు కిషోర్ అక్కడ నుంచి హైదరాబాద్ వెళ్లిపోయారు. ఈ విషయంపై బాధితుడు శనివారం పటమట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

అప్పు తీసుకుని ఆపై దాడి.. హైదరాబాద్ రాజేంద్రనగర్‌కు చెందిన కోట శశికాంత్ ప్రైవేట్ ఉద్యోగి. 2019లో తనకు పరిచయస్థుడైన ధర్మారావు ద్వారా దాసరి కిరణ్‌కుమార్.. శశికాంత్‌ను కలిసి వ్యాపారం నిమిత్తం రూ.50 లక్షలు అప్పు కావాలని అడిగాడు. తన వద్ద అంత డబ్బు లేదని శశికాంత్ తెలిపారు. దీంతో 2020 జులై 1న ధర్మారావు ఫోన్ చేసి జూబ్లీ హిల్స్‌లో ఓ కార్యాలయానికి రప్పించి అక్కడ ఉన్న మేడిచర్ల విసన్న శాస్త్రిని పరిచయం చేశారు. కిరణ్‌కుమార్ కూడా అక్కడే ఉన్నాడు. ఇద్దరూ కలిసి నగదు కావాలని ప్రాధేయపడ్డారు. దానికి బదులుగా స్థలాన్ని ఎంవోయూ చేసి ఇస్తానని తెలపడంతో శశికాంత్ తన స్నేహితుడు శశాంక్‌ను ఒప్పించి రూ.53 లక్షలు ఇచ్చారు. దీనికి కొత్తవలసలో ఉన్న ఏమరాల్డ్ ఎవెన్యూలో ఉన్న 800 గజాల స్థలాన్ని అగ్రిమెంట్ చేశారు. తర్వాత వాటిని వేరొకరికి విక్రయించారు. దీంతో శశికాంత్.. కిరణ్‌ను ప్రశ్నించగా హైదరాబాద్‌లో మరో స్థలాన్ని అగ్రిమెంట్ చేసి దానిని కూడా విక్రయించాడు. దీంతో శశికాంత్ నెలల తరబడి హైదరాబాద్, విజయవాడలోని కిరణ్ కార్యాలయాలకు తిరిగి అడిగినా స్పందించలేదు. దీంతో 2022లో విజయవాడలోని కార్యాలయానికి శశికాంత్ దంపతులు వచ్చి గట్టిగా ప్రశ్నించడంతో శశికాంత్‌ను కిరణ్ తన అనుచరులతో గదిలో నిర్బంధించి తీవ్రంగా కొట్టాడు. అతని భార్యపై అసభ్యంగా ప్రవర్తించాడు. మళ్లీ కార్యాలయానికి వస్తే నీ అంతు చూస్తానంటూ బెదిరించాడు. ఇటీవల కిరణ్‌ను పటమట పోలీసులు అరెస్టు చేశారని తెలుసుకుని శనివారం పటమట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

ఛాంపియన్

రాత్రి 8.30 నుంచి



ట్రోఫీతో తుంగభద్ర వారియర్స్ జట్టు

విజేత తుంగభద్ర వారియర్స్

ఏపీఎల్-4 టైటిల్ సొంతం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) నాలుగో సీజన్లో తుంగభద్ర వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. శనివారం రాత్రి విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో ఆ జట్టు 5 వికెట్ల తేడాతో క్యాపిటల్ అమరావతి రాయల్స్‌పై గెలుపొందింది. మొదట అమరావతి జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. హనుమవిహారి 51 (4×4, 1×6), ఎం.ప్రణీత్ 47 (5×4, 3×6) రాణించారు. అనంతరం తుంగభద్ర 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సి.ఆర్.జ్ఞానేశ్వర్ 66 (2×6, 8×4), గుత్తా రోహిత్ 63 (7×6, 3×4) జట్టును గెలిపించారు. విజేతకు రూ.35 లక్షలు, రన్నరప్‌కు రూ.20 లక్షల నగదు బహుమతి దక్కింది. బహుమతి ప్రదానోత్సవంలో ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయకృష్ణ రంగారావు, బాజాపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు.

ఎవరి చేతికి యుఎస్

నేటి నుంచే ఆఖరి గ్రాండ్‌స్లామ్

న్యూయార్క్: ఏడాదిలో చిట్టచివరి గ్రాండ్‌స్లామ్‌కు రంగం సిద్ధమైంది. ఆదివారం నుంచే యుఎస్ ఓపెన్. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంక (బెలారస్) ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రెండో సీడ్ స్వైటెక్ (పోలెండ్) ఆమెకు గట్టిపోటీదారు. మనరోవా (స్లొవేకియా)తో పోరుతో సబలెంక టైటిల్ వేటను ఆరంభిస్తుంది. స్వైటెక్ తొలి రౌండ్లో ఆరాగొ (కొలంబియా)ను ఢీకొంటుంది. మూడో సీడ్ కోకో గాఫ్ (అమెరికా), నాలుగో సీడ్ పెగులా (అమెరికా), అయిదో సీడ్ ఆండ్రీవా (రష్యా) కూడా బలమైన ప్రత్యర్థులే. యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో గత నాలుగేళ్లలో నలుగురు కొత్త ఛాంపియన్లు అవతరించారు. 2021లో ఎమ్మా రదుకాను (బ్రిటన్), 2022లో స్వైటెక్, 2023లో కోకో గాఫ్, 2024లో సబలెంక విజేతలుగా నిలిచారు. మరి ఈసారి టైటిల్ ఎవరికి దక్కుతుందో చూడాలి. పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ యానిక్ సినర్ (ఇటలీ), అల్కరాస్ (స్పెయిన్) టైటిల్ ఫేవరెట్లు. సినర్ తొలి రౌండ్లో విట్ కొప్రివా (చెక్)ను ఢీకొంటాడు. ఒపెల్కా (అమెరికా)తో పోరుతో అల్కరాస్ పోరాటం మొదలవుతుంది. ఏడుసార్లు ఛాంపియన్ జకోవిచ్ (సెర్బియా) ఆరంభ రౌండ్లో లెర్నర్ టీన్ (అమెరికా)తో ఆడతాడు. అల్కరాస్, జకోవిచ్ సెమీస్‌లో తలపడే అవకాశముంది. ఓ అమెరికా ఆటగాడు యుఎస్ ఓపెన్ గెలిచి 22 ఏళ్లు అవుతోంది. మరి ఈసారైనా ఆ కల నెరవేరుతుందేమో చూడాలి. నిరుడు అమెరికా నుంచి ఫ్రిట్జ్ ఫైనల్ ఆడాడు. పదిహేనళ్ల తర్వాత ఫైనల్ చేరిన ఆటగాడిగా అప్పుడు అతడు ఘనత సాధించాడు. ఈసారి అతడు ఇంకో అడుగు ముందుకేయాలని అమెరికన్లు కోరుకుంటున్నారు. ఈ టోర్నీలో మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు ఇంతకుముందే ముగిశాయి. భారత్ నుంచి ఇద్దరు క్రీడాకారులు జూనియర్ సింగిల్స్‌లో పోటీపడనున్నారు. బాలికల సింగిల్స్‌లో మాయ రాజేశ్వరన్, బాలుర సింగిల్స్‌లో కృష్ త్యాగి ఆడతారు.



సబలెంక



స్వైటెక్



ఇలవేనిల్, అర్జున్

ఇలవేనిల్ పసిడి మెరుపుల్

మిక్స్‌డ్ ఈవెంట్‌లో అగ్రస్థానం

షెమ్‌కెంట్ (కజకిస్థాన్): ఇలవేనిల్ వలరివాన్ అదరగొట్టింది. ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో పసిడి గెలిచిన ఈ తమిళనాడు అమ్మాయి.. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్లోనూ స్వర్ణంతో మెరిసింది. శనివారం ఫైనల్లో ఇలవేనిల్-అర్జున్ బబుతా జంట 17-11తో డింగ్‌కె లూ-గ్జిన్‌లూ పెంగ్ (చైనా) ద్వయంపై విజయం సాధించింది. తుదిపోరులో చైనా జోడీ నుంచి భారత ద్వయానికి గట్టిపోటీ ఎదురైంది. తొలి రెండు షాట్లలో ఇలవేనిల్-అర్జున్ 9.5, 10.1 పాయింట్లే స్కోరు చేయడంతో వెనుకబడ్డారు. తర్వాత పుంజుకుని విజయాన్ని అందుకున్నారు. అర్జున్‌కు ఇది రెండో పసిడి. అర్జున్, రుద్రాంక్ష్ పటేల్, కిరణ్ జాదవ్‌లతో కూడిన భారత జట్టు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ జూనియర్ టీమ్ కేటగిరిలో శాంభవి-నరేన్ ప్రణవ్ జంట స్వర్ణం సాధించింది. తుదిపోరులో శాంభవి జంట 16-12తో తాంగ్ హుకి-హన్ యినాన్ (చైనా) జంటపై గెలిచింది. ఈ టోర్నీలో శాంభవికి ఇది రెండో స్వర్ణం. ఇంతకుముందు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో శాంభవి, హృద్యశ్రీ, ఇషాలతో కూడిన బృందం పసిడి నెగ్గింది.



అల్కరాస్

మళ్లీ ఆ ఇద్దరేనా..!

అయితే అతడు.. లేదా ఇతడు.. రెండేళ్లుగా ఇదే వరస! అది నీకు, ఇది నాకు అన్నట్లు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను పంచుకుంటున్నారు యానిక్ సినర్, కార్లోస్ అల్కరాస్. ఇతరులు ఎంత పోరాడినా.. ఏదో ఒక దశలో నిష్క్రమిస్తున్నారు తప్ప.. టైటిల్‌కు చేరువగా కూడా రావట్లేదు. వరుసగా ఎనిమిదో గ్రాండ్‌సామ్ వీళ్లిద్దరిలో ఒకరి ఖాతాలోనే చేరుతుందనే అంచనాతో ఉంది టెన్నిస్ ప్రపంచం. మరి వీరిని దాటి యుఎస్ ఓపెన్‌ను సొంతం చేసుకునే యోధుడు ఉన్నాడా?

ఈనాడు క్రీడావిభాగం

పురుషుల టెన్నిస్ సింగిల్స్‌లో కేవలం ఇద్దరు ఆటగాళ్లే ఎక్కువ కాలం ఆధిపత్యం చలాయించిన సందర్భాలు అరుదు. చివరగా 2006-07 మధ్య ఫెదరర్, నాదల్ ఇలా ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడ్డారు. ఆ రెండేళ్లు వారికి సాటి వచ్చే క్రీడాకారులు కనిపించలేదు. అయితే తర్వాత జకోవిచ్, ముర్రే దూసుకురావడంతో పురుషుల టెన్నిస్ చతుర్ముఖ పోరుగా మారింది. కొన్నేళ్ల తర్వాత ముర్రే జోరు తగ్గిపోయింది. ఫెదరర్, నాదల్, జకోవిచ్ త్రయం తిరుగులేని ఆధిపత్యం చలాయించింది. కొంత కాలానికి ఫెదరర్ ఫామ్ దెబ్బ తింది. నాదల్, జకోవిచ్ సై అంటే సై అన్నారు. కానీ క్రమంగా వీరి దూకుడూ తగ్గిపోయింది. నిరుడు నాదల్ రిటైరైపోయాడు. జకోవిచ్ ఇంకా ఆటలో కొనసాగుతున్నప్పటికీ వయసు ప్రభావం, ఫామ్ లేమితో అతను ఇబ్బంది పడుతున్నాడు. గత రెండేళ్లుగా పురుషుల టెన్నిస్‌లో జోరంతా సినర్, అల్కరాస్‌లదే. 2024 ఆరంభం నుంచి గ్రాండ్‌స్లామ్‌లతో కలిసి 16 మేజర్ టెన్నిస్ టోర్నీలు జరిగితే.. 15 టైటిళ్లను పంచుకున్నది వీళ్లిద్దరే. 2024 మాడ్రిడ్ ఓపెన్‌లో మాత్రమే ఈ ఇద్దరూ క్వార్టర్స్‌లో నిష్క్రమించారు. మిగతా 15 టోర్నీల్లో ఈ ఇద్దరిలో ఎవరో ఒకరు టైటిల్ సాధించారు. గ్రాండ్‌స్లామ్‌ల్లో అయితే వీరికి ఎదురే లేదు. 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్‌తో మొదలుపెడితే.. ఏ గ్రాండ్‌స్లామ్‌పైనా మరో ఆటగాడి చేయి పడనివ్వలేదు సినర్, అల్కరాస్. నిరుడు సినర్.. ఆస్ట్రేలియన్ ఓపెన్, యుఎస్ ఓపెన్‌లను సొంతం చేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లను అల్కరాస్ చేజిక్కించుకున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, వింబుల్డన్‌ల్లో సినర్ జయకేతనం ఎగురవేయగా.. ఫ్రెంచ్ ఓపెన్‌లో అల్కరాస్ తన ఆధిపత్యాన్ని కొనసాగించాడు. ఈ ఏడాది చివరి రెండు గ్రాండ్‌స్లామ్స్ ఫైనళ్లలోనూ వీళ్లిద్దరే ముఖాముఖి తలపడ్డారు. తలో టైటిల్ సాధించారు. ఈ ఊపు చూస్తుంటే.. వీరిని దాటి టైటిల్ గెలవడం మరొకరికి అసాధ్యంగానే కనిపిస్తోంది. అసలు వేరే ఆటగాడు ఫైనల్‌కు అయినా వస్తాడా అన్నది సందేహమే. ఇద్దరూ మంచి వయసులో ఉన్నారు. సినర్‌కు 24 ఏళ్లు కాగా.. అల్కరాస్ వయసు 22 మాత్రమే. ఇద్దరి ఫామ్ కూడా గొప్పగా ఉంది. వీరిలో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అంటే సమాధానం చెప్పలేం. ఈ ఇద్దరి ధాటికి మిగతా ఆటగాళ్లు నిలవలేకపోతున్నారు. ఏ గ్రాండ్‌స్లామ్‌లో వచ్చినా సెమీస్‌లోపే నిష్క్రమిస్తున్నారు. ఫైనల్లో హోరాహోరీగా తలపడుతున్న ఈ ఇద్దరు మేటి ఆటగాళ్లు స్వల్ప తేడాతో పైచేయి సాధించి టైటిళ్లు సొంతం చేసుకుంటున్నారు. యుఎస్ ఓపెన్ ముంగిట కూడా సినర్, అల్కరాస్‌ల ఫామ్‌కు తిరుగులేదు. ఈ నెలలో జరిగిన సిన్సినాటి ఓపెన్‌లో కూడా ఈ ఇద్దరే ఫైనల్ చేరారు. తొలి సెట్‌లో వెనుకబడిన దశలో సినర్ రిటైరవడంతో అల్కరాస్ టైటిల్ చేజిక్కించుకున్నాడు.

పోటీలో ఎవరున్నారు?

యుఎస్ ఓపెన్‌లో సినర్, అల్కరాస్‌లకు సవాలు విసిరే ఆటగాళ్లు పెద్దగా కనిపించడం లేదు. దిగ్గజ ఆటగాడు నొవాక్ జకోవిచ్.. తన గ్రాండ్‌స్లామ్‌ల ఖజానాకు ఇంకొక్కటి జమ చేయాలని 2023 నుంచి ప్రయత్నిస్తున్నాడు. అది సాధిస్తే మార్గరెట్ కోర్ట్‌ను దాటి 25 టైటిళ్లతో ఆల్‌టైం గ్రేట్‌గా ఆవిర్భవిస్తాడు. కానీ కోర్ట్ రికార్డును దాటాలని ప్రయత్నించి 24 వద్దే ఆగిపోయిన సెరెనా విలియమ్స్ తరహాలోనే జకోవిచ్ కూడా మిగిలిపోతాడా అన్న సందేహాలు కలుగుతున్నాయి. 2023 యుఎస్ ఓపెన్ తర్వాత అతను గ్రాండ్‌స్లామ్ గెలవలేదు. ప్రస్తుత ఫామ్‌తో అతను సినర్, అల్కరాస్‌లో ఎవరి సవాల్‌నూ కాచుకునే పరిస్థితి కనిపించడం లేదు. మరి రికార్డు టైటిల్ కోసం శక్తినంతా కూడదీసుకుని కష్టపడతాడేమో చూడాలి. అమెరికా స్టార్ టేలర్ ఫ్రిట్జ్, రష్యా ఆటగాడు మెద్వెదెవ్, జర్మనీ క్రీడాకారుడు జ్వెరెవ్ కూడా పోటీలో ఉన్నారు. గత రెండేళ్లలో ఈ ముగ్గురూ ఏదో ఒక గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో ఆడారు. మరి వీరిలో ఎవరైనా సినర్, అల్కరాస్‌లను దాటి యుఎస్ ఓపెన్ గెలుస్తారేమో చూడాలి.

విశాఖ స్టేడియంలో హర్మన్‌సేన

నేటి నుంచి వారం పాటు శిబిరం



హర్మన్‌ప్రీత్

విశాఖపట్నం: వచ్చే నెల 30న మొదలయ్యే మహిళల వన్డే ప్రపంచకప్‌నకు సన్నాహకంగా భారత జట్టు వారం రోజుల పాటు విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో కండిషనింగ్ క్యాంప్‌లో పాల్గొననుంది. సోమవారం ఈ శిబిరం మొదలవుతుంది. ప్రపంచకప్‌లో భాగంగా విశాఖ స్టేడియంలో అక్టోబరు 9న దక్షిణాఫ్రికాతో, 12న ఆస్ట్రేలియాతో హర్మన్‌ప్రీత్ సేన కీలక మ్యాచ్‌లు ఆడనుంది. హర్మన్, స్మృతి మంధాన, స్నేహ రాణాలకు మినహాయిస్తే భారత జట్టులో ఎవ్వరికీ విశాఖ స్టేడియంలో మ్యాచ్ ఆడిన అనుభవం లేదు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు శిబిరం నిర్వహిస్తున్నారు.

ఒక్క రోజులో మానేశాడు



బుమ్రా

ముంబయి: భారత స్టార్ బౌలర్‌గా ఎదిగే క్రమంలో జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాడని అప్పటి టీమ్ ఇండియా బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ చెప్పాడు. "2013లో అండర్-19 సెలక్షన్స్‌లో పాల్గొనడానికి బుమ్రా జాతీయ క్రికెట్ అకాడమీకి వచ్చాడు. జట్టుకు మాత్రం ఎంపిక కాలేకపోయాడు. 30 మంది సభ్యులు పాల్గొన్న శిబిరంలో మాత్రం ఉన్నాడు. ఆ సమయంలో అతడి బౌలింగ్ శైలిని మార్చేందుకు ప్రయత్నించాం. శైలి మారినా బంతుల్లో వేగం లేదు. బుమ్రా బౌలింగ్ యాక్షన్ భిన్నంగా ఉందని.. ఆ శైలితోనే వేగాన్ని సృష్టించగలుగుతున్నాడని గ్రహించాం. ఆ శైలే అతడిపై ఒత్తిడి పెంచుతుందని అనుకున్నాం. ఫాస్ట్ బౌలర్ కావాలంటే ఫిట్‌గా ఉండాలని బుమ్రాతో చెప్పా. దీంతో దానిపై దృష్టిపెట్టాడు. తనకెంతో ఇష్టమైన బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్‌లను ఒక్క రోజులో మానేశాడు. బౌలింగ్ అంటే అతడికి ఎంత ఇష్టమో అర్థమైంది" అని భరత్ చెప్పాడు.



విగ్రహం వద్ద గావస్కర్

మాటల్లేవు..

ఎంసీఏ మ్యూజియంలో తన విగ్రహావిష్కరణపై గావస్కర్

ముంబయి: ముంబయి క్రికెట్ సంఘం (ఎంసీఏ) శరద్ పవార్ క్రికెట్ మ్యూజియంలో తన విగ్రహాన్ని ఆవిష్కరించడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ఉద్వేగానికి గురయ్యాడు. ఈ సందర్భంగా తనకు మాటలు రావడం లేదని ఆయన అన్నాడు. "ఈ అరుదైన గౌరవాన్ని చూసి పరమానందభరితుడినయ్యాను. నిజానికి నాకు మాటలు రావడం లేదు. ఇది అందరికీ దక్కే గౌరవం కాదు. మ్యూజియం బయటే నా విగ్రహం ఉంది. ఇక్కడికి ఎంతోమంది వస్తుంటారు. ఇంతకుముందే చెప్పినట్లు ముంబయి క్రికెట్ సంఘం అంటే నా తల్లి. నన్ను పాఠశాల స్థాయి నుంచి చేయి పట్టుకుని నడిపించింది. ముంబయికి ఆడడం ఒక వరం. అక్కడి నుంచి ఈ స్థాయికి వస్తానని కలలోనూ అనుకోలేదు" అని సన్నీ చెప్పాడు.

వీడ్కోలు చెప్పమని వాళ్లను అడగం



రాజీవ్ శుక్లా

ముంబయి: స్టార్ క్రికెటర్లు కోహ్లి, రోహిత్ శర్మల వీడ్కోలు మ్యాచ్‌లపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ స్పందించింది. రిటైర్ కావాలని వాళ్లిద్దరికి చెప్పమని బోర్డు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టం చేశాడు. "వాళ్లింకా రిటైర్ కాలేదు కదా! రోహిత్, కోహ్లి వన్డేలు ఆడుతున్నారు. అలాంటప్పుడు వాళ్ల వీడ్కోలు మ్యాచ్‌ల గురించి ఆందోళన ఎందుకు? బీసీసీఐ విధానం స్పష్టం. రిటైర్ కావాలని ఏ ఆటగాడితోనూ మేం చెప్పం. వాళ్లే నిర్ణయం తీసుకోవాలి" అని అన్నాడు. ఆ ఇద్దరు ఆటగాళ్లకు వీడ్కోలు మ్యాచ్‌లను నిర్వహించాలన్న అభిమానుల విజ్ఞప్తి గురించి అడిగినప్పుడు శుక్లా స్పందిస్తూ.. "ఆ సమయం వచ్చినప్పుడు ఆలోచిస్తాం. రోహిత్, కోహ్లి ఫిట్‌గా ఉన్నారు. వారి వీడ్కోలు గురించి ఇప్పుడు బెంగ ఎందుకు" అని అన్నాడు.

వయసు 46.. గణాంకాలు 5/21

సీపీఎల్‌లో ఇమ్రాన్ తాహిర్ అదరహో



గయానా: 46 ఏళ్ల వయసులో క్రికెట్లో కొనసాగే ఆటగాళ్లు అరుదు. అందులోనూ ఎంతో పోటీ ఉండే టీ20 లీగ్‌ల్లో బరిలోకి దిగి ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టించడం అంటే చిన్న విషయం కాదు. దక్షిణాఫ్రికా మాజీ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ ఇదే చేస్తున్నాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమేజాన్ వారియర్స్ జట్టుకు సారథ్యం వహిస్తున్న ఈ లెగ్‌స్పిన్నర్.. అంటిగ్వా అండ్ బర్బుడా ఫాల్కన్స్ జట్టుపై అద్భుత ప్రదర్శన చేశాడు. తాహిర్ 21 పరుగులకే 5 వికెట్లు తీసి టీ20ల్లో తన ఉత్తమ గణాంకాలు నమోదు చేయడంతో అంటిగ్వా 128 పరుగులకే కుప్పకూలి, 83 పరుగుల తేడాతో ఓడింది. టీ20ల్లో 5 వికెట్ల ప్రదర్శన చేసిన అత్యంత పెద్ద వయస్కుడైన కెప్టెన్‌గా తాహిర్ రికార్డు నెలకొల్పాడు.

మెరిసిన రాఘవి, షెఫాలి

భారత్-ఎ 260/8

బ్రిస్బేన్: రాఘవి బిష్త్ (86; 119 బంతుల్లో 13×4) మళ్లీ మెరిసింది. తొలి ఇన్నింగ్స్‌లో రాణించిన ఈ మిడిలార్డర్ బ్యాటర్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ సత్తా చాటడంతో ఆస్ట్రేలియా-ఎతో ఏకైక అనధికార టెస్టులో భారత్-ఎ మెరుగైన స్థితిలో నిలిచింది. రాఘవితో పాటు ఓపెనర్ షెఫాలివర్మ (52) రాణించడంతో మూడో రోజు, శనివారం ఆట చివరికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 260 పరుగులు చేసింది. తేజల్ (39), తనుశ్రీ (25) కూడా కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. జోషిత (9), తితాస్ సాధు (2) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం భారత్ 254 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆసీస్ బౌలర్లలో అమీ ఎడ్గర్ (4/53) ఆకట్టుకుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 158/5తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్-ఎ 305 పరుగులకు ఆలౌటైంది. సియానా (103) సెంచరీ సాధించింది. ఆసీస్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 299 పరుగులకు ఆలౌటైంది.

టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో షరపోవా, బ్రయాన్ బ్రదర్స్

లండన్: మరియా షరపోవా, బ్రయాన్ బ్రదర్స్‌కు టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు లభించింది. రష్యాకు చెందిన షరపోవా 2004లో వింబుల్డన్ టైటిల్ గెలవడంతో ఒక్కసారిగా స్టార్ అయిపోయింది. అప్పుడు ఆమె రెండు సార్లు డిఫెండింగ్ ఛాంపియన్ సెరెనా విలియమ్స్‌ను ఓడించింది. తన ఆట, అందంతో అభిమానులను ఆకట్టుకున్న షరపోవా.. కెరీర్‌లో మొత్తం అయిదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుచుకుంది. వ్యక్తిగత కెరీర్ గ్రాండ్‌స్లామ్ సాధించిన పది మంది మహిళల్లో ఆమె ఉంది. షరపోవా 2012 ఒలింపిక్స్‌లో రజత పతకం కూడా గెలిచింది. ఆమె 2020లో తన 32వ ఏట టెన్నిస్ నుంచి రిటైరైంది. ఇక అమెరికాకు చెందిన బాబ్ బ్రయాన్, మైక్ బ్రయాన్ కలిసి రికార్డు స్థాయిలో 16 పురుషుల డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు చేజిక్కించుకున్నారు. బ్రయాన్ బ్రదర్స్‌గా పేరున్న ఈ సోదర ద్వయం 438 వారాల పాటు డబుల్స్‌లో నంబర్‌వన్‌గా ఉంది. మైక్ ఖాతాలో మరో రెండు మేజర్ డబుల్స్ ఎక్కువగా ఉన్నాయి. 2018లో బాబ్ గాయపడ్డప్పుడు అతడు జాక్ సాక్‌తో కలిసి ఆ రెండు టైటిళ్లు గెలిచాడు. 2007లో అమెరికా డేవిస్‌కప్ గెలవడంలో తమ వంతు పాత్ర పోషించిన మైక్, బాబ్ జోడీ.. 2012 ఒలింపిక్స్‌లో స్వర్ణం సొంతం చేసుకుంది.

టైటిల్ పోరుకు శ్రేయాంశి

ఈనాడు, హైదరాబాద్: అంతర్జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో శ్రేయాంశి వలిశెట్టి ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం అండర్-19 మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ఆమె 21-17, 21-13తో తన్వి పత్రిపై విజయం సాధించింది. మరో సెమీస్‌లో ఐక్య శెట్టి 21-19, 22-24, 22-11తో తన్విరెడ్డిపై గెలిచింది. అండర్-19 పురుషుల సింగిల్స్‌లో జ్ఞానదత్తు ఫైనల్లోకి ప్రవేశించాడు. సెమీస్‌లో అతడు 21-17, 21-11తో ధ్యాన్ సంతోష్‌ను ఓడించాడు. ఇంకో సెమీస్‌లో టాప్‌సీడ్ రౌనక్ చౌహాన్ 21-18, 17-21, 21-14తో అన్ష్ నేగిపై పైచేయి సాధించాడు. పురుషుల డబుల్స్‌లో నిరంజన్-యుధజిత్ రెడ్డి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. సెమీస్‌లో 14-21, 21-17, 21-17తో విష్ణు కేదార్-మిథిలేష్ జోడీపై నెగ్గింది. మహిళల డబుల్స్‌లో కీర్తి మంచాల-వర్ణ ప్రభ ద్వయం 21-15, 21-14తో లాల్‌రెమ్‌పుయ్-అబి గెయిల్ జంటపై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మిథిలేష్-వర్ణ ప్రభ జంట 21-15, 21-16తో కరామత్-దీపిక దేవబోయిన జోడీని ఓడించింది.

నవంబరులో కేరళకు మెస్సి



మెస్సి

తిరువనంతపురం: స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సి సహా అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు నవంబరులో కేరళకు వస్తుందని ఆ రాష్ట్ర క్రీడల మంత్రి అబ్దురహిమాన్ చెప్పారు. కేరళలో అర్జెంటీనా జట్టు ఓ స్నేహపూర్వక మ్యాచ్ ఆడుతుందని తెలిపారు. కేరళలో స్నేహపూర్వక మ్యాచ్ ఆడనున్నట్లు అర్జెంటీనా ఫుట్‌బాల్ సంఘం (ఏఎఫ్ఏ) ప్రకటించిన తర్వాత అబ్దురహిమాన్ స్పందించారు. "2026లో కేరళకు రావాలని అర్జెంటీనా మొదట భావించింది. కానీ మేం వాళ్లను సంప్రదించాం. ఈ ఏడాదే కేరళలో మ్యాచ్ ఆడాలని కోరాం" అని చెప్పారు.

రొనాల్డో రికార్డు గోల్



రొనాల్డో

హాంకాంగ్: కెరీర్‌లో ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్న పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఖాతాలో మరో ఘనత చేరింది. సౌదీ సూపర్ కప్ ఫైనల్లో అల్ అహిల్‌పై పెనాల్టీని గోల్‌గా మలిచిన రొనాల్డో అల్ నాసర్ క్లబ్ తరుపున వందో గోల్ నమోదు చేశాడు. నాలుగు భిన్నమైన క్లబ్‌ల తరుపున వందేసి గోల్స్ సాధించిన తొలి ప్లేయర్‌గా చరిత్రలో నిలిచాడు. రియల్ మాడ్రిడ్ తరుపున 450 గోల్స్ సాధించిన రొనాల్డో.. మాంచెస్టర్ యునైటెడ్‌కు 145.. జువెంటస్‌కు 101 గోల్స్ కొట్టాడు. ఇసిడ్రో (స్పెయిన్), రొమారియో, నెయ్‌మార్ (బ్రెజిల్) మూడు భిన్నమైన క్లబ్‌ల తరుపున వందేసి గోల్స్ చేశారు. సౌదీ సూపర్ కప్ ఫైనల్లో రొనాల్డో మెరిసినా ఆ జట్టు కప్ గెలవలేకపోయింది. నిర్ణీత సమయానికి అల్ నాసర్, అల్ అహిల్ 1-1తో నిలవడంతో మ్యాచ్ షూటౌట్‌కు మళ్లింది. షూటౌట్లో అల్ అహిల్ 5-3తో అల్ నాసర్‌ను ఓడించింది.

చంద్రుడి రసాయన మ్యాప్

రూపొందించిన బాంబే ఐఐటీ విద్యార్థులు

ముంబయి: చంద్రయాన్-2 వ్యోమనౌక అందించిన డేటా సాయంతో చందమామ ఉపరితల రసాయన లక్షణాల మ్యాప్‌ను బాంబే ఐఐటీ విద్యార్థులు తయారుచేశారు. ఇంటర్-బాంబే టెక్ మీట్‌లో ఇస్రో నిర్వహించిన పోటీలో భాగంగా దీన్ని రూపొందించారు. చంద్రుడికి వాతావరణం లేదు. అందువల్ల దాని ఉపరితలానికి రక్షణ ఉండదు. సూర్యుడి నుంచి నేరుగా ఎక్స్‌రేలు దీన్ని ముంచెత్తుతుంటాయి. ఈ కిరణాల తాకిడికి గురైనప్పుడు చందమామ ఉపరితలంలోని మూలకాలు వాటికే ప్రత్యేకమైన కాంతిని వెలువరిస్తుంటాయి. దాన్ని విశ్లేషించడం ద్వారా జాబిల్లిలోని పదార్థాలను గుర్తించడానికి వీలవుతుంది.



మా పెళ్లికి రండి.. కొత్త తరహా సైబర్ మోసం

ఇంటర్నెట్ డెస్క్: అమాయక ప్రజల ఖాతాల నుంచి డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త దారులు వెదుకుతుంటారు. మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఇలాగే మోసపోయారు. ఆగస్టు 30న వివాహం ఉందని వాట్సప్ ద్వారా ఆయనకు ఆహ్వానం అందింది. పెళ్లిపత్రికను ఒక ఫైల్ రూపంలో పంపారు. అదొక ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్ (ఏపీకే). ఆ ఫైలును క్లిక్ చేయగానే.. ఫోను హ్యాకింగ్‌కు గురై ఖాతాలో రూ.1,90,000 కాజేశారు. బాధితుడు హింగోలి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సైబర్ క్రైమ్ విభాగం కేసు దర్యాప్తు చేస్తోంది. దాదాపు ఏడాది కాలంగా ఈ వివాహ ఆహ్వాన కుంభకోణం కింద పలువురు డబ్బు పోగొట్టుకున్న ఘటనలు మరిన్ని వెలుగుచూస్తున్నాయి.



పార్లమెంటు భద్రతకు అడ్డుగా చెట్టు

త్వరలో మరోచోటుకు తరలింపు

దిల్లీ: పార్లమెంటు ప్రాంగణంలోని ఒకటో నంబరు గేటు వద్ద ఉన్న చెట్టు భద్రతకు అడ్డుగా మారింది. భవన గుమ్మటం వద్ద ఉన్న పసుపు పూల చెట్టు (శాస్త్రీయ నామం: టబెబుయా అర్జెంటియా)తో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ తరచూ ఈ మార్గంలో సభలోకి ప్రవేశిస్తుంటారు. 'నంబర్ 1' గా పిల్చే ఈ చెట్టు భారీగా పెరిగిపోతుండటంతో దీన్ని వచ్చేవారం పార్లమెంటు ప్రాంగణంలోనే వేరే స్థలం వద్దకు మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అటవీశాఖ అనుమతి తీసుకుని భద్రతా విభాగం రూ. 57,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించింది. పరిహారంగా కేంద్ర ప్రజాపనుల విభాగం (సీపీడబ్ల్యూడీ) పార్లమెంటు ప్రాంగణంలోనే మరో 10 మొక్కలు నాటాల్సి ఉంటుంది.



సంచిలో మృతపిండంతో..

లఖింపుర్ ఖీరీ: మృతపిండం ఉన్న సంచితో ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖింపుర్ ఖీరీ కలెక్టరేటుకు విపిన్ గుప్తా అనే వ్యక్తి రావడం శుక్రవారం కలకలం రేపింది. స్థానిక గోల్డర్ ప్రైవేటు ఆస్పత్రిలో తన భార్య రూబీని ప్రసవం కోసం చేర్పించారు. వైద్యం ఆలస్యం కావడంతో బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని జిల్లా కలెక్టరుకు ఆయన ఫిర్యాదు చేశారు. ఆడబిడ్డ పుట్టినప్పటికీ, మరి కొంత డబ్బు ఇవ్వాలని ఆసుపత్రి సిబ్బంది ఒత్తిడి చేశారని విపిన్ ఆరోపించారు. దీనిపై కలెక్టరు దుర్గాశక్తి నాగ్‌పాల్ ఆ ఆస్పత్రిని సీజ్ చేశారు. అక్కడున్న రోగులను ఇతర ఆస్పత్రులకు తరలించి.. మృతపిండాన్ని పోస్టుమార్టంకు పంపారు. రుబీని మరో ఆస్పత్రిలో చేర్పించిన కలెక్టరు ఆమె వైద్య ఖర్చులను తాను భరిస్తానని విపిన్‌కు చెప్పారు.



బిర్సాముండా 150వ జయంత్యుత్సవాలు..

మోదీ నేతృత్వంలో కమిటీ

- వెంకయ్యనాయుడు, జస్టిస్ ఎన్.వి.రమణలకు చోటు
- చంద్రబాబు, రేవంత్, తెలుగు రాష్ట్రాల గవర్నర్లకూ..



ఈనాడు, దిల్లీ: గిరిజనులకు ఆరాధ్యుడైన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ప్రధాని మోదీ నేతృత్వంలో 118 మందితో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటైంది. మాజీ రాష్ట్రపతులు ప్రతిభాపాటిల్, రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ ప్రధాని దేవెగౌడ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు 22 మంది కేంద్రమంత్రులు, 20 రాష్ట్రాల గవర్నర్లు, ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రంగాల ప్రముఖులకు ఇందులో చోటు లభించింది. తెలుగు రాష్ట్రాల నుంచి పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ గవర్నర్ అబ్దుల్‌నజీర్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ తదితరులు సభ్యులుగా ఉన్నారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్ సింగ్, మాజీ ఉపప్రధాని ఎల్.కె.అడ్వాణీ, యోగా గురు బాబారాందేవ్, ఆధ్యాత్మిక గురువు మాతా అమృతానందమయి, సిస్టర్ జయంతి, మహారాష్ట్ర గవర్నర్ హోదాలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌లకూ ఇందులో చోటు కల్పించారు. జయంతి ఉత్సవాల తేదీలు, కార్యక్రమాలను కమిటీ పర్యవేక్షిస్తుంది. నవంబరు 15న బిర్సాముండా 150వ జయంతి జరగనుంది.

పాక్‌కు గగనతలం మూసివేత మరో నెల పొడిగింపు

దిల్లీ: పాకిస్థాన్ విమానాలకు భారతదేశ గగనతలం మూసివేతను కేంద్రం మరో నెలరోజులు పొడిగించింది. దాయాది దేశం కూడా మన విమానాలకు తన గగనతలం ఆంక్షలను సెప్టెంబరు 24 వరకు పొడిగించింది. ఈ మేరకు రెండు దేశాలు తమ విమానయాన సంస్థలకు నోటీసులు జారీ చేశాయి. భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గగనతలం ఆంక్షల నిర్ణయం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇదివరకు విధించిన ఆంక్షలు ఆదివారంతో ముగుస్తుండటంతో దాని పొడిగింపుపై నిర్ణయం తీసుకున్నారు.



మీ సన్నద్ధత ఎలాంటి భవిష్యత్తు కోసం?

మీరు ఈరోజు సాకులు చెబుతున్నారంటే, త్వరలోనే లక్ష్యసాధన ప్రయత్నాలను విరమించుకొనేందుకు సన్నద్ధమవుతున్నారని అర్థం. మీరు స్థిరత్వంతో పనిచేస్తున్నారంటే, రేపటి విజయాన్ని అందుకోవడానికి సంసిద్ధమవుతున్నట్లు. మరి మీరు ఎలాంటి భవిష్యత్తు కోసం సన్నద్ధమవుతున్నారు?

– డేవిడ్ నికోలస్, కంటెంట్ స్ట్రాటజిస్ట్

అమెరికాకు పోస్టల్ సేవల తాత్కాలిక నిలుపుదల

- కొత్త నిబంధనల్లో స్పష్టత లేకపోవడంతో తీసుకెళ్లేందుకు విమానయాన సంస్థల నిరాకరణ



ఈనాడు, దిల్లీ: అమెరికా కస్టమ్స్ విభాగం జారీ చేసిన కొత్త నిబంధనల్లో స్పష్టత లేకపోవడంతో పార్శిళ్లను తీసుకెళ్లడానికి విమానయాన సంస్థలు నిరాకరిస్తున్న నేపథ్యంలో అమెరికాకు పోస్టల్ సేవలను కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. ఈ నిలిపివేత సోమవారం నుంచి అమల్లోకి రానుంది. అయితే 100 డాలర్ల వరకూ విలువున్న బహుమతులు, లేఖలు, డాక్యుమెంట్ల సేవలు యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం శనివారం వెల్లడించింది. జులై 30వ తేదీన జారీ అయిన కార్యనిర్వాహక ఉత్తర్వుల ప్రకారం.. ఈ నెల 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు వర్తించనున్నాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం అంతర్జాతీయ పోస్టల్ నెట్‌వర్క్, అమెరికా కస్టమ్స్, సరిహద్దు రక్షణ (సీబీపీ) విభాగం ఆమోదించిన 'క్వాలిఫైడ్ పార్టీ'ల ద్వారా వస్తువులను రవాణాచేసే సంస్థలే సుంకాలు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 15న జారీ చేసిన నిబంధనల ప్రకారం 'క్వాలిఫైడ్ పార్టీ'ల నిర్ధారణకు పలు సంక్లిష్టమైన ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే సుంకాలను వసూలు చేసి.. జమ చేయడానికి ఎలాంటి విధానాన్ని అనుసరించాలన్న దానిపై పూర్తి స్థాయి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో అమెరికాకు విమానాలను నడిపే సంస్థలు భారత్ నుంచి సోమవారం తర్వాత తపాలా పార్శిళ్లను స్వీకరించడానికి నిస్సహాయత వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో తపాలాశాఖ బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించింది.

పార్లమెంటు ప్రొరోగ్

దిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాలను ప్రొరోగ్ చేశారు. లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాల నుంచి వెలువడిన ప్రకటనల ప్రకారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ సమావేశాలను ముగించారు. జులై 21న ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు ఈ నెల 21న ముగిసిన విషయం తెలిసిందే.

■ పార్లమెంటు సముదాయం సమీపంలో అనుమానాస్పద వ్యక్తిని సీఐఎస్ఎఫ్ బలగాలు శనివారం అదుపులోకి తీసుకున్నాయి. పార్లమెంటు ప్రాంగణ గోడ ఎక్కేందుకు ప్రయత్నిస్తూ ఒక వ్యక్తి పట్టుబడిన 24 గంటల వ్యవధిలోనే ఇది చోటుచేసుకుంది.

అభివృద్ధి లక్ష్యంగా సంస్కరణలు కొనసాగిస్తాం

ప్రధాని మోదీ స్పష్టీకరణ

దిల్లీ: దేశంలో సంస్కరణలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న లక్ష్యంతో వీటిని మరింత ముందుకు తీసుకెళ్తామని శనివారం దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల ప్రక్రియను దీపావళి కన్నా ముందే పూర్తి చేస్తామన్నారు. జీఎస్టీ చట్టాన్ని సరళీకరించడంతో పాటు ధరలనూ తగ్గిస్తామని పేర్కొన్నారు. శుద్ధ ఇంధనం, క్వాంటమ్ టెక్నాలజీ, బ్యాటరీ స్టోరేజీ, బయోటెక్నాలజీ తదితర రంగాల్లో పరిశోధనలు, అభివృద్ధి కోసం పెట్టుబడులను పెంచాలని ప్రైవేటు సెక్టారుకు విజ్ఞప్తి చేశారు.

భారత్‌లో అమెరికా రాయబారిగా గోర్

వాషింగ్టన్: భారత్, అమెరికాల మధ్య సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్‌కు తదుపరి రాయబారిగా ప్రస్తుతం శ్వేతసౌధంలో వ్యక్తిగత కార్యదర్శి హోదాలో ఉన్న తన సన్నిహితుడు సెర్గియో గోర్‌ను నియమిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం వెల్లడించారు. ప్రత్యేక రాయబారి హోదాలో దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలనూ గోర్ పర్యవేక్షిస్తారని ట్రంప్ ప్రకటించారు.

దిల్లీలో నేటి నుంచి అఖిలభారత స్పీకర్ల సదస్సు

ఈనాడు, దిల్లీ: దేశరాజధాని దిల్లీలోని అసెంబ్లీ వేదికగా ఈ నెల 24, 25 తేదీల్లో అఖిలభారత స్పీకర్ల సదస్సు జరగనుంది. ఇందులో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, మాజీ స్పీకర్ మీరాకుమార్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌లు పాల్గొనున్నారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి భారతీయ స్పీకర్‌గా ఎన్నికైన విఠల్‌భాయ్‌పటేల్ గౌరవార్థం ఏర్పాటు చేసిన 'విఠల్‌భాయ్‌పటేల్ కి గౌరవ్ గాథ' ఎగ్జిబిషన్‌ను కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రారంభించడం ద్వారా ఈ సదస్సు మొదలవుతుంది. మొత్తం నాలుగు ఇతివృత్తాల ఆధారంగా ఈ సదస్సును నిర్వహించబోతున్నారు. ఈ సదస్సులో పాల్గొనడానికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్‌లు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు.

ఉత్తరాదిలో కుంభవృష్టి.. 11 మంది మృతి

దిల్లీ: ఉత్తరాదిలో భారీ వర్షాల కారణంగా వేర్వేరు ఘటనల్లో 24 గంటల వ్యవధిలోనే 11 మంది మృతిచెందారు. ఒక్క ఝార్ఖండ్‌లోనే ఐదుగురు మృతిచెందారు. ఉత్తరాఖండ్‌ను మరోసారి వరద నీరు చుట్టుముట్టింది. చమోలీ జిల్లాలో కుంభవృష్టి కురవడంతో ఇల్లుకూలి ఓ మహిళ మృతిచెందింది. భవననిర్మాణ వ్యర్థాలు ఉత్తరకాశీ జిల్లాలో యమునా నదికి అడ్డుపడటంతో ఏర్పడిన కృత్రిమ సరస్సులో నీటిమట్టం 12 అడుగులు తగ్గిందని అధికారులు తెలిపారు. దీంతో కొంతకాలంగా నీటి అడుగున ఉన్న స్యానాచట్టి వంతెన పైకి తేలిందని పేర్కొన్నారు.



ఉత్తరాఖండ్‌లోని ధరాలీలో భారీ వర్షాలకు ధ్వంసమైన భవనాలు

■ జమ్మూకశ్మీర్‌లోని రియాసీ, కథువా జిల్లాల్లో శనివారం తెల్లవారుజామున భారీ వర్షాల కారణంగా ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు.

■ హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా జాతీయ రహదారి-305 సహా అనేక రోడ్లను మూసివేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

■ రాజస్థాన్‌ను కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రోడ్లు, రైలు మార్గాల్లో తీవ్ర అంతరాయం కలుగుతోంది. పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. దిల్లీలోనూ పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి.



విజయ తీరాలకు చేర్చేది మార్కులు కాదు.. పట్టుదలే

సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వెల్లడి

పణజీ: పరీక్షల్లో వచ్చే ఫలితాలు వృత్తి జీవితంలో గెలుపు స్థాయిని నిర్ణయించవని.. పనిలో నిబద్ధత, కష్టపడేతత్వం, పట్టుదలే మనల్ని విజయ తీరాలకు చేరుస్తాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. శనివారం ఆయన పణజీ సమీపంలోని వీఎం సల్గావ్‌కర్ న్యాయ కళాశాల స్వర్ణోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులను ఉద్దేశించి సీజేఐ మాట్లాడారు. 'పరీక్షల్లో వచ్చే మార్కులను బట్టి వృత్తుల్లోకి వెళ్లకండి. అవి మీ గెలుపు స్థాయిని నిర్ణయించవు. కష్టపడేతత్వం, దృఢ సంకల్పం, పని పట్ల నిబద్ధతే మిమ్మల్ని విజయ తీరాలకు చేరుస్తాయి. నేను కళాశాలలో చదువుకునే రోజుల్లో తెలివైన విద్యార్థే అయినప్పటికీ తరగతులు ఎగ్గొట్టేవాడిని. కానీ, పుస్తకాలు చదవడం, ప్రశ్న పత్రాలను సాధన చేయడాన్ని మాత్రం మానలేదు. అయితే, మీరు మమ్మల్ని అనుకరించవద్దు. ప్రస్తుతం న్యాయ విద్య వ్యవస్థ ఆదర్శంగా మారింది. అయిదేళ్ల న్యాయ విద్య కోర్సు అందుబాటులోకి వచ్చింది' అని జస్టిస్ గవాయ్ చెప్పారు.

హైకోర్టు జడ్జీల తీర్పులను అర్థం చేసుకోవడం కష్టమవుతోంది..

దిల్లీ: హైకోర్టు జడ్జీలు వెలువరించే కొన్ని తీర్పులను అర్థం చేసుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. మే నెలలో పదవీ విరమణ చేసిన పంజాబ్, హరియాణా హైకోర్టు జడ్జిని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు. 'అదృష్టవశాత్తు ఆ జడ్జి ఇప్పుడు రిటైరై ఉన్నారు. ఓ హత్య కేసులో 2024 అక్టోబరు 1న ఆయన వెలువరించిన తీర్పును వెనక్కి పంపించాల్సి వచ్చింది. కింది కోర్టు నిర్దోషిగా ప్రకటించిన వ్యక్తిని హైకోర్టు జడ్జి దోషిగా నిర్ధారిస్తూ శిక్ష విధించారు. ఆ తీర్పును రద్దు చేసి అప్పీళ్ల పునఃపరిశీలనకు మళ్లీ హైకోర్టుకు పంపించామ'ని సీజేఐ తెలిపారు. సుప్రీంకోర్టు ధర్మాసనంలో సీజేఐ జస్టిస్ గవాయ్‌తో పాటు జస్టిస్ కె.వినోద్ చంద్రన్ కూడా ఉన్నారు.




దిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్

నిర్వహణ సరిగాలేకుంటే అణగారిన వర్గాలకు నష్టం

ఎస్ఐఆర్‌పై అమర్త్యసేన్ ఆందోళన

కోల్‌కతా: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత జాగరూకతతో నిర్వహించకపోతే పేదలు, అణగారిన వర్గాలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని నోబెల్ గ్రహీత, ఆర్థికవేత్త అమర్త్యసేన్ హెచ్చరించారు.



పాలనా ప్రక్రియలు, కాలానుగుణ సవరణలు అవసరమే కానీ, అవి ప్రాథమిక హక్కులను హరించేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. 'భారత దేశ యువత-వారికి ఉండాల్సిన సామాజిక అవకాశాలు' అనే అంశంపై బహిరంగ చర్చలో శనివారం పాల్గొన్న సేన్.. ఉన్నత పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. "చాలామందిని ఇప్పటికీ సరైన ధ్రువపత్రాలు లేవని ఎన్నికల నుంచి మినహాయిస్తున్నారు. పరిస్థితిని కాస్త మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నామన్న పేరుతో ఎక్కువ మందికి హాని కలిగిస్తే అది సమర్థించలేని తప్పు అవుతుంది. ఒక దాన్ని సరిదిద్దడానికి మీరు అలాంటివే మరో ఏడు తప్పులు చేస్తున్నారు" అని సేన్ వ్యాఖ్యానించారు.

నేతల 'ఉద్వాసన' బిల్లులపై జేపీసీకి టీఎంసీ, ఎస్పీ దూరం

దిల్లీ: పరిమితిని దాటి జైలుశిక్ష అనుభవిస్తున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర ప్రజాప్రతినిధులకు ఉద్వాసన పలికేందుకంటూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మూడు బిల్లుల పరిశీలనకు ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటు ప్రయత్నాలను టీఎంసీ ఒక ఫార్సుగా అభివర్ణించింది. ఈ జేపీసీకి తమ పార్టీ సభ్యులు దూరంగా ఉంటారని స్పష్టం చేసింది. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సైతం తాము జేపీసీలో భాగమయ్యే అవకాశం లేదని వెల్లడించింది.

భారత్ మిత్రదేశం.. దూరం చేసుకోకూడదు

- అమెరికా మాజీ విదేశాంగమంత్రి జాన్ కెర్రీ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్: భారత్ లాంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో నిజమైన దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి'' అని జాన్ కెర్రీ తెలిపారు. అమెరికాకు చెందిన మాజీ అధికారులు, నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్.. రష్యాను దెబ్బతీసే ఉద్దేశంతో భారత్‌పై సుంకాలను విధించడాన్ని తప్పుబట్టారు. అమెరికా విదేశాంగ విధాన నిపుణుడు, మాజీ యూఎస్ వాణిజ్య అధికారి క్రిస్టోఫర్ పాడిల్లా సైతం ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



వ్యవసాయ కార్యకలాపాల్లో ఎద్దుల ప్రాముఖ్యతను వివరిస్తూ మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో శనివారం నిర్వహించిన 'పోలా' పండుగ వేడుకల్లో కాళీ మాత విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న ప్రజలు

పుతిన్ చర్యలతో సంతోషంగా లేను

- శాంతి చర్చలు విఫలమైతే ఆంక్షలు విధిస్తా
- రష్యాకు ట్రంప్ హెచ్చరిక




వాషింగ్టన్: ఉక్రెయిన్ యుద్ధం ఆగే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయన్న సంకేతాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వెలువడుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్‌స్కీలతో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటుచేయడం.. నూనె, వెనిగర్‌లను కలపడం లాంటి కష్టమైన ప్రక్రియ అని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం ముగింపు విషయంలో వారు కలిసి పనిచేస్తారా లేదా అనే విషయంపైనా తనకు స్పష్టత లేదన్నారు. భవిష్యత్తులో వారిద్దరి మధ్య జరిగే సమావేశానికి తాను హాజరవుతానో, లేదో కూడా తెలియదన్నారు. ఉక్రెయిన్‌లోని అమెరికాకు చెందిన ఫ్యాక్టరీపై రష్యా దాడులు చేయడంపైనా ట్రంప్ మండిపడ్డారు. ఈ విధమైన రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాస్కో భారీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పుతిన్ తీసుకుంటున్న చర్యలతో తాను ఏమాత్రం సంతోషంగా లేనని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. యుద్ధం విషయంలో జెలెన్‌స్కీ, పుతిన్‌ల వైఖరి తెలుసుకోవడానికి తనకు రెండు వారాల సమయం పడుతుందని.. అప్పటిలోపు వారు ఓ ఒప్పందానికి రాకపోతే ఈ విషయంలో తానే నిర్ణయం తీసుకుంటానని.. అది భారీ ఆంక్షలా లేదా సుంకాలా లేకపోతే రెండూనా అనేది తెలియజేస్తానని పేర్కొన్నారు. మాస్కో-కీవ్ మధ్య శాంతిచర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసిన ట్రంప్.. ఇటీవల అలాస్కాలో పుతిన్‌తో వాషింగ్టన్‌లో జెలెన్‌స్కీ, ఐరోపా దేశాల నేతలతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే.

ఫర్నీచర్ దిగుమతులపై సుంకాలు

ట్రంప్ తాజా హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫర్నిచర్ దిగుమతులపై సుంకాలు విధిస్తామని తాజాగా హెచ్చరించారు. "అమెరికాలోకి వచ్చే ఫర్నీచర్‌పై మేం భారీస్థాయిలో సుంకాల విధించే అంశంపై దర్యాప్తు నిర్వహిస్తున్నాం. 50 రోజుల్లో విచారణ పూర్తవుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. అయితే ఎంతమేరకు సుంకం విధిస్తారనే దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిషిగన్‌లలో తిరిగి ఫర్నీచర్ పరిశ్రమను ప్రోత్సహించేందుకే ఈ చర్యలని పేర్కొన్నారు.



చైనాలో నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన కూలిపోయిన వైనం

చైనాలో రైల్వే వంతెన కూలి 12 మంది కార్మికుల మృతి

బీజింగ్: వాయువ్య చైనాలోని చిన్‌ఘై ప్రావిన్సులో ఓ ప్రధాన నదిపై నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన కూలి 12 మంది మృతి చెందారు. మరో నలుగురు గల్లంతయినట్లు అధికారిక వార్తాసంస్థ తెలిపింది. నదీ జలాలకు 55 మీటర్ల ఎత్తున 1.6 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ వంతెనపై 16 మంది కార్మికులు ఒకచోట పనిచేస్తుండగా.. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రమాదం సంభవించింది. ఉక్కు తీగ తెగిపోవడంతో వంతెన రెండు ముక్కలుగా వేలాడుతూ కనిపించింది. గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం పడవలు, హెలికాప్టర్లు, రోబోలను రంగంలో దించారు.

ట్రంప్ దెబ్బకు వలసలు కుదేలు

ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదికలో వెల్లడి

ఇంటర్నెట్‌డెస్క్: మూకుమ్మడిగా స్వదేశానికి తిప్పి పంపడం (మాస్ డిపోర్టేషన్), అరెస్టులు, చట్టబద్ధమైన ప్రవేశాలపై ఆంక్షలు... ఇలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో బంగారు భవిష్యత్తుకై కలలుగంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునేవారి సంఖ్య తగ్గిపోతోంది. ఇదే విషయాన్ని ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య వలసదారుల సంఖ్య 53.3 మిలియన్ల నుంచి 51.9 మిలియన్లకు పడిపోయింది. దాదాపు 1.4 మిలియన్ల మేర తరుగుదల నమోదైంది. 1960 తర్వాత ఇలా వలసదారుల సంఖ్య క్షీణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇది అనూహ్య పరిణామమని ప్యూ రీసెర్చ్ సెంటర్ జనాభా నిపుణుడు జెఫ్రె పస్సెల్ మీడియాకు వెల్లడించారు. ఈ క్షీణత కార్మిక మార్కెట్‌పై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. "శ్రమించ గలిగే వయసున్న వారి సంఖ్య అమెరికా జనాభాలో పెరగడం లేదు. అలాంటప్పుడు ఈ దేశానికి వలసల నుంచే శ్రామికశక్తి లభిస్తుంది. ఈ శ్రామికశక్తి పెరగకపోతే.. ఆర్థిక వ్యవస్థకు నష్టమే" అని జెఫ్రె అభిప్రాయపడ్డారు.

అమెరికాలో బస్సు బోల్తా పడిన ఘటనలో ఐదుగురి మృతి

క్షతగాత్రుల్లో పలువురు భారతీయులు

న్యూయార్క్: అమెరికా ప్రయాణికుల బస్సు బోల్తా పడిన ఘటనలో ఐదుగురు మృతి చెందారు. క్షతగాత్రులలో పలువురు భారతీయులున్నారు. బస్సులో 54 మంది పర్యాటకులు ఉన్నారని, వారిలో ఎక్కువగా భారత్, చైనా, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందిన వారు ఉన్నారని అధికారులు తెలిపారు. నయాగరా జలపాతం నుంచి న్యూయార్క్‌కు తిరిగొస్తుండగా శుక్రవారం ఈ ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మృతుల్లో బిహార్‌కు చెందిన శంకర్ కుమార్ ఝా ఉన్నారు.

నదిలో మునిగి ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి..

పూర్ణియా: పొరపాటున నదిలో మునిగి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. ఈ ఘటన బిహార్‌లోని పూర్ణియా జిల్లాలో చోటుచేసుకున్నట్లు పోలీసులు శనివారం తెలిపారు. శుక్రవారం తొమ్మిదేళ్ల బాలిక.. పొరపాటున కరీ కోసీ నదిలో జారి పడి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. కాపాడే ప్రయత్నంలో ఆమె అత్త నీటిలో దూకింది. వారిని రక్షించే క్రమంలో మరో ముగ్గురు కుటుంబసభ్యులు నీటిలో దూకి ప్రాణాలు కోల్పోయారు.

ఈనాడు బిజినెస్ వారాంతం

జీఎంఆర్ ఏరో అకాడమీలో సైబర్ సెక్యూరిటీ స్కాలర్ ప్రోగ్రాం

హైదరాబాద్: విమానయానం, భద్రత, సంబంధిత రంగాల కోసం జీఎంఆర్ ఏరో అకాడమీలో జాతీయ సైబర్ సెక్యూరిటీ స్కాలర్ ప్రోగ్రాం (ఎన్‌సీఎస్ఎస్‌పీ) ప్రారంభమైంది. దీన్ని నేషనల్ సెక్యూరిటీ డేటాబేస్ కింద ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఇన్ఫర్మేషన్ షేరింగ్ అండ్ అనాలిసిస్ సహకారంతో ప్రారంభించినట్లు జీఎంఆర్ ఏరో అకాడమీ తెలిపింది. సైబర్ సెక్యూరిటీ నిపుణులను తయారు చేయడం దీని లక్ష్యం. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వి.బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ.. స్కాలర్లు తమ నైపుణ్యాలను దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు. ఈ ప్రోగ్రాం 160 గంటల బోధనతో 18 వారాలు కొనసాగుతుంది.

బ్లాక్ డీల్‌లో కనీస ఆర్డరు విలువ రూ.25 కోట్లకు పెంపు!

దిల్లీ: బ్లాక్ డీల్ ట్రేడ్‌లకు సంబంధించి కనీస ఆర్డరు విలువను ప్రస్తుతమున్న రూ.10 కోట్ల నుంచి రూ.25 కోట్లకు పెంచేందుకు సెబీ ప్రతిపాదించింది. ఇప్పుడున్న కనీస ఆర్డరు పరిమితి 2017 నుంచి కొనసాగుతోంది. బ్లాక్ డీల్ అంటే స్టాక్ ఎక్స్ఛేంజీలో కొనుగోలుదారు, విక్రయదారు మధ్య భారీ మొత్తంలో జరిగే షేర్ల క్రయవిక్రయ లావాదేవీ. రెండు రోజుల కోసారి ప్రత్యేక 15 నిమిషాల విండో ద్వారా ఈ బ్లాక్ డీల్‌కు స్టాక్ ఎక్స్ఛేంజీలు వీలు కల్పిస్తుంటాయి. కనీస ఆర్డరు విలువను పెంచడంతో పాటు బ్లాక్ డీల్ ట్రేడ్‌ల ధరల శ్రేణి పరిమితులపైనా సమీక్ష జరపాలని ప్రతిపాదించింది. ప్రస్తుతం మునుపటి రోజు షేరు ముగింపు ధరకు అటుగానీ, ఇటుగానీ 1 శాతం శ్రేణిలోపు బ్లాక్ డీల్ ట్రేడ్‌ల నిర్వహణకు అనుమతి ఉంది. అయితే ఈ ధరల శ్రేణి పరిమితిని ఎఫ్అండ్ఓ విభాగంలో లేని షేర్లకు 3 శాతం వరకు పెంచాలని సెబీ భావిస్తోంది. అయితే ఎఫ్అండ్ఓ షేర్లకు మాత్రం 1 శాతం ధరల శ్రేణినే కొనసాగించనుంది. బ్లాక్ డీల్ విండోల సమయాలపైనా సెబీ తన చర్చాపత్రంలో కొన్ని ప్రతిపాదనలను చేసింది. ఉదయం సెషనులు 8.45 నుంచి 9 గంటల మధ్య మునుపటి రోజు షేరు ముగింపు ఆధారంగా ట్రేడ్‌లను నిర్వహిస్తారు. మధ్యాహ్నం సెషన్ 2.05 నుంచి 2.20 గంటల మధ్య జరుగుతుంది.

డీటీడీసీ ఎక్స్‌ప్రెస్ 'రాప్టార్' సేవలు

ముంబయి: లాజిస్టిక్స్ సంస్థ డీటీడీసీ ఎక్స్‌ప్రెస్.. ర్యాపిడ్ కామర్స్ వర్టికల్ 'రాప్టార్' సేవలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కేవలం 4-6 గంటల్లోనే వేగంగా హైపర్ లోకల్ డార్క్ స్టోర్ల నుంచి డెలివరీలు చేయనున్నట్లు తెలిపింది. కంపెనీ స్థాపించి 35 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఈ సేవల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది. దేశంలో లాజిస్టిక్స్, డెలివరీకి సంబంధించిన తదుపరి యుగాన్ని తీసుకురావాలనే దార్శనికతను ప్రతిబింబిస్తూ, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) సహకారంతో తయారు చేసిన ర్యాపిడ్ కామర్స్‌పై ఒక శ్వేత పత్రాన్ని కంపెనీ ఆవిష్కరించింది.

కోడి గుడ్డు

24న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)
(వంద గుడ్లు రూపాయలలో)

హైదరాబాద్	495
వరంగల్	497
విజయవాడ	535
గోదావరి	530
విశాఖపట్నం	530
చిత్తూరు	558

ఎగుమతులు పెంచుతాం

- అందుకు వ్యూహాత్మకంగా అడుగులు
- ఆపరేషన్ సింధూర్ తర్వాత క్షిపణులకు గిరాకీ
- చంద్రయాన్ 4, అంతరిక్ష కేంద్రం ఏర్పాటులో సహకరిస్తున్నాం

'ఈనాడు'తో మిధాని సీఎండీ డాక్టర్ ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి

ఈనాడు - హైదరాబాద్



'ఆపరేషన్ సింధూర్' విజయవంతంతో భారత్ ఉత్పత్తి చేస్తున్న క్షిపణులపై ఇతర దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. అందువల్ల మిధాని అధిక ఎగుమతులు సాధించగలుగుతుంది. భవిష్యత్తు అవకాశాలకు తగ్గట్టుగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాం. ఆటోమేషన్ కోసం ప్రణాళిక రూపొందించాం. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న మిశ్రమ లోహాలను సొంతంగా ఇక్కడే తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం' అని రక్షణ రంగ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) సీఎండీ ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి తెలిపారు. మిధాని భవిష్యత్తు వ్యూహాలు, విస్తరణ ప్రణాళికలపై ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు.

? ఇండో, పాక్ ఘర్షణల అనంతరం ఎగుమతుల అంచనాలు ఎలా మారాయి

ఆపరేషన్ సింధూర్‌లో ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించాయి. భారత్ సొంతంగా క్షిపణులను అభివృద్ధి చేయగలదనే విశ్వాసం ప్రపంచ దేశాల్లో వచ్చింది. చాలా దేశాలు మన క్షిపణులపై ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి తయారీలో ఉపయోగించింది మిధాని ఉత్పత్తులు కాబట్టి, క్షిపణులకు వచ్చిన ఆర్డర్లను బట్టి, మాకూ వృద్ధి ఉంటుంది.

? సొంతంగా కొత్త లోహాలు అభివృద్ధి చేస్తున్నారా?

మిధాని ఉత్పత్తుల్లో 500 రకాల మెటీరియల్స్ ఉన్నాయి. ఇందులో 100 ఏరోనాటికల్ రంగంలో వినియోగిస్తారు. ఇంత వైవిధ్యమైన ఉత్పత్తులున్న మరో కంపెనీ ప్రపంచంలోనే మీకు కన్పించదు. అంతరిక్ష ప్రయోగాలు, అణు ఇంధన రంగం, డీఆర్‌డీఓ వరకు ఏ మెటీరియల్ అడిగినా ఉత్పత్తి చేస్తాం. బలమైన ఆర్ అండ్ డీ మిధానికి ఉంది. ఎన్‌టీపీసీ, బీహెచ్ఈఎల్‌తో కలిసి కొత్తగా ఇండియన్ హై టెంపరేచర్ అలాయ్(ఐహెచ్‌టీఏ) వంటి కొత్త మెటీరియల్స్ తయారు చేశాం. 760 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనూ కొన్నేళ్లు అవి పనిచేస్తాయి.

? రెండు మూడేళ్లలో మిధాని పనితీరు ఎలా ఉండబోతోంది?

2024-25లో టర్నోవర్ రూ.1074 కోట్లు. పన్నుల అనంతరం లాభం రూ.110 కోట్లు. భవిష్యత్‌లో కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేలా ప్రణాళికలు వేసుకున్నాం. మనదేశం పలు ప్రతిష్ఠాత్మక, వ్యూహాత్మక కొత్త ప్రాజెక్టులు చేపడుతోంది. ఇస్రో నుంచి చంద్రయాన్ 4, అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, వీనస్ మిషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటికి కావాల్సిన లోహాలను ఉత్పత్తి చేస్తున్నాం. సరికొత్త లోహాలనూ దిగుమతి చేసుకునే అవసరం లేకుండా సొంతంగా తయారీ చేపట్టాం.

? మీ టర్నోవర్‌లో ఎగుమతుల వాటా ఎంత? భవిష్యత్తులో ఎలా ఉండొచ్చు

గత ఏడాది ఎగుమతుల విలువ రూ.94 కోట్లు. మొత్తం టర్నోవర్‌లో ఇది దాదాపు 10%. భవిష్యత్తులో ఇది మరింతగా పెరగనుంది. ఎన్నో దేశాల కంపెనీలు మిశ్రమ లోహాల కోసం మా దగ్గరకు వస్తున్నాయి. స్పెషల్ గ్రేడ్ స్టీల్, సూపర్ అల్లాయ్, టైటానియం అల్లాయ్స్‌ని ప్రపంచంలో కొన్ని కంపెనీలే తయారు చేయగలవు. క్లిష్టమైన సాంకేతికత దీనికి కావాలి. ఈ విషయంలో మిధానికి 52 ఏళ్ల అనుభవం ఉన్నందున, మంచి ఎగుమతి ఆర్డర్లు వస్తాయని అంచనా.

? మారుతున్న పరిస్థితులకు మిధాని ఎలా సన్నద్ధం కాబోతుంది?

భవిష్యత్తులో వచ్చే ఆర్డర్లకు తగ్గట్టుగా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయి. ఇప్పుడున్న యంత్రాల స్థానంలో కొత్తవి తీసుకురాబోతున్నాం. ఆటోమేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం.

? మిధాని ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిని అధిగమించే వ్యూహాలేంటి

పదేళ్ల క్రితం వరకు మాకు పోటీనే లేదు. ఇప్పుడు కొన్ని కంపెనీలు వచ్చాయి. మేం రీఫ్రాక్టరీ అల్లాయ్స్ తయారీ దృష్టి పెట్టాం. అధిక ఉష్ణోగ్రత నిరోధకత, రసాయన జడత్వం కలిగిన నియోబియం, మాలిబ్డినం, టంగ్‌స్టన్ ఆధారిత మిశ్రమ లోహాలను భారత్‌లో ఏ కంపెనీ తయారు చేయడం లేదు. వీటిని అంతరిక్ష, రక్షణ రంగ పరికరాలలో ఉపయోగిస్తారు. ప్రస్తుతి వరకు దిగుమతి చేసుకుంటున్న వీటిని ప్రయోగాత్మకంగా ఉత్పత్తి చేస్తున్నాం.

? తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల తయారీ ఏ దశలో ఉంది?

ఉత్తరాదిలో రోహతక్‌లో మిధానికి మరో కేంద్రం ఉంది. అక్కడ బుల్లెట్ ప్రూఫ్ పరికరాలు - వాహనాల తయారీ ఉంటుంది. పోలీసులు, సైన్యం అవసరాలపై దృష్టిపెట్టాం. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల బరువు తగ్గించేందుకు ఆధునిక లోహాలతో ప్రయోగాలు చేస్తున్నాం. సిరామిక్స్ వాడి, తక్కువ బరువు ఉండేలా జాకెట్లు తయారు చేస్తే మంచి మార్కెట్ ఉంది.

భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు రూ.62,408 కోట్లు

2024-25పై వాణిజ్య శాఖ వెల్లడి



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు రూ.62,408.45 కోట్లుగా (7.45 బిలియన్ డాలర్లు) నమోదయ్యాయి. 2023-24లోని రూ.60,523.89 కోట్ల (7.38 బిలియన్ డాలర్లు)తో పోలిస్తే స్వల్పంగా పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పరిమాణం పరంగా చూస్తే.. 2023-24లో భారత్ నుంచి 17,81,602 టన్నుల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024-25లో 16,98,170 టన్నులకు పరిమితమయ్యాయి. భారత సముద్ర ఉత్పత్తుల్లో అత్యధికంగా శీతలీకరించిన రొయ్యలు ఎగుమతి కాగా.. ఆ తర్వాతి స్థానంలో శీతలీకరించిన చేపల విభాగం నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో 5.17 బిలియన్ డాలర్ల విలువైన శీతలీకరించిన రొయ్యలు ఎగుమతి అయ్యాయి. మొత్తం సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో వీటి వాటా 43.67 శాతం కాగా.. మొత్తం డాలర్ల ఆదాయంలో 69.46 శాతం వీటి ఎగుమతుల నుంచే వచ్చింది. శీతలీకరించిన చేపల ఎగుమతులు 622.60 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. భారత సముద్ర ఉత్పత్తులు అత్యధికంగా అమెరికా, చైనాకు ఎగుమతి అయ్యాయి. భారత్‌లో అత్యధికంగా విశాఖపట్నం, ముంబయి (జేఎన్‌పీటీ)ల నుంచి సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి.

2024-25లో ఆయా దేశాలకు భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు

అమెరికా	2.71 బి.డాలర్లు
చైనా	1.27 బి.డాలర్లు
ఐరోపా కూటమి	1.12 బి.డాలర్లు
ఆగ్నేయాసియా	974.99 మి.డాలర్లు
జపాన్	411.55 మి.డాలర్లు
పశ్చిమాసియా	278.31 మి.డాలర్లు

అనిల్ అంబానీ ఇంట్లో సీబీఐ సోదాలు

రూ.2,929 కోట్ల 'బ్యాంక్ మోసం' కేసులో



దిల్లీ/ముంబయి: రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీకి మరో ఎదురుదెబ్బ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇచ్చిన రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) డైరెక్టర్‌గా ఉన్న అనిల్ అంబానీ ఇంట్లో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) శనివారం సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ముంబయిలోని ఆర్‌కామ్ కార్యాలయం, అనిల్ అంబానీ 'సీ విండ్' ఇంట్లో సీబీఐ బృందాలు సోదాలు నిర్వహించాయి. ఎస్‌బీఐ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆర్‌కామ్, అనిల్ అంబానీ, గుర్తుతెలియని ప్రభుత్వ అధికారులు, ఇతరులపై గురువారం సీబీఐ ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎస్‌బీఐ ఫిర్యాదు ప్రకారం.. పలు బ్యాంకులకు ఆర్‌కామ్ రూ.40,000 కోట్లకు పైగా బకాయిపడింది. 2018 గణాంకాలు ప్రకారం.. ఇందులో ఎస్‌బీఐ వాటా రూ.2,929 కోట్లు. నేరపూరిత కుట్ర, మోసం, నమ్మక ద్రోహం వంటి నేరాలకు పాల్పడినందుకు అంబానీ, ఆర్‌కామ్‌పై సీబీఐ కేసు నమోదుచేసింది.

ఎస్‌బీఐ ఫిర్యాదు ప్రకారం..

✦ రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), దాని అనుబంధ సంస్థ రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ (ఆర్ఐటీఎల్), రిలయన్స్ టెలికాం (ఆర్‌టీఎల్)లు బ్యాంకుల నుంచి మొత్తం రూ.31,580 కోట్ల రుణాలు తీసుకున్నాయి.

✦ 2020లో జరిగిన ఫోరెన్సిక్ ఆడిట్, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల వినియోగంలో అనేక అవకతవకలను గుర్తించింది. రుణాల మంజూరు నిబంధనల ప్రకారం వాటిని వినియోగించలేదని ఆరోపించింది. బ్యాంకులు, ఎఫ్ఐలకు రుణాల చెల్లింపులు, ఇతర అవసరాల కోసం రూ.13,667.73 కోట్లు (44%), కనెక్టెడ్ పార్టీలకు రూ.12,692.31 కోట్లు (41%) వినియోగించినట్లు పేర్కొంది.

యూఎస్ ప్రభుత్వం చేతికి ఇంటెల్‌లో 10 శాతం వాటా

వాషింగ్టన్: అమెరికాకు చెందిన సెమీకండక్టర్ల సంస్థ ఇంటెల్‌లో 10 శాతం వాటా అమెరికా చేతికి వెళ్లింది. అమెరికా కార్పొరేట్ రంగంపై తన నియంత్రణను పెంచుకునేందుకు ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే దీనిని చూడొచ్చు. 'అమెరికాకు చెందిన ఒక గొప్ప కంపెనీ, అసాధారణ భవిత ఉన్న ఇంటెల్‌లో 10 శాతం వాటా ఇప్పుడు అమెరికా సొంతమైంది'ని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. చిప్స్ యాక్ట్ కింద ఇప్పటికే ఇచ్చిన 5.7 బి.డాలర్ల గ్రాంట్లతో పాటు ప్రత్యేక ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా మరో 3.2 బిలియన్ డాలర్లను ఇవ్వనుండటం ద్వారా ఈ 10 శాతం వాటాను అమెరికా ప్రభుత్వం దక్కించుకుంది. ఈ లావాదేవీలో భాగంగా ఒక్కోటి 20.47 డాలర్ల ధర వద్ద 43.3 కోట్ల షేర్లు అమెరికా ప్రభుత్వానికి లభించాయి. శుక్రవారం నాటి షేరు ముగింపు ధర అయిన 24.80 డాలర్ల కంటే ఇది తక్కువే. అంటే ఇప్పటికే ఇంటెల్‌లో వాటా ద్వారా 1.9 బిలియన్ డాలర్ల లాభాన్ని అమెరికా ప్రభుత్వం పొందినట్లయ్యింది. కాగా.. ఇంటెల్ సీఈఓ లిప్ బు టాన్ ఆ పదవిలో ఉండటానికి అనర్హుడంటూ ట్రంప్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం.

ఈయూ, యూఎస్, చిలీ, పెరూతో ఎఫ్‌టీఏలపై భారత్ సంప్రదింపులు

కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్



దిల్లీ: ఐరోపా కూటమి (ఈయూ), అమెరికా, చిలీ, పెరూ సహా పలు దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య విధానం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునేందుకు భారత్ సంప్రదింపులు జరుపుతోందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని, పలు అభివృద్ధి చెందిన దేశాలు మనతో సంప్రదింపులు చేస్తున్నాయని తెలిపారు. ప్రతి రోజూ ఈ చర్చల్లోనే వాణిజ్య మంత్రిత్వ శాఖ నిమగ్నమై ఉందని ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన తెలిపారు. కాగా.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఈ ఏడాది మార్చి నుంచి అమెరికాతో భారత్ సంప్రదింపులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఐదు విడతల చర్చలు ముగియగా.. ఆరో విడత చర్చలు వాయిదాపడ్డాయి. అమెరికా అదనపు సుంకాల విధింపు నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

ఇంట్రాడేలో నికర పొజిషన్ల పరిమితి రూ.1,500 కోట్లు!



ఈక్విటీ సూచీల డెరివేటివ్స్‌పై సెబీ కమిటీ సిఫారసు

దిల్లీ: ఈక్విటీ సూచీల డెరివేటివ్స్‌కు సంబంధించి ఒక సంస్థకు ఒక రోజులో నికర పొజిషన్ల విలువ పరిమితిని రూ.1,500 కోట్లు (సుమారు 172 మిలియన్ డాలర్లు)గా నిర్ణయించాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. అమెరికాకు చెందిన హెడ్జ్ ఫండ్ సంస్థ జేన్ స్ట్రీట్ ఉదంతం నేపథ్యంలో, ఈక్విటీ డెరివేటివ్స్ నిబంధనల్లో మార్పులు చేసే అంశాన్ని సెబీ పరిశీలిస్తోంది. ఈ నేపథ్యంలో సెబీ ఏర్పాటు చేసిన ఆ కమిటీ ఈక్విటీ మార్కెట్‌కు సంబంధించిన సిఫారసులను రూపొందించి తుది ఆమోదం కోసం సెబీకి పంపినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. సూచీల డెరివేటివ్స్‌లో నికర పొజిషన్ల పరిమితిని రూ.1000 కోట్లుగా సెబీ గత ఫిబ్రవరిలో ప్రతిపాదించింది. అయితే మార్కెట్ వర్గాల్లో కొందరి నుంచి వ్యతిరేకత రావడంతో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. సంస్థల ఇంట్రాడే పొజిషన్లను గమనించాల్సిందిగా ఎక్స్ఛేంజీలకు సెబీ సూచించింది. కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ రోజున మాత్రమే.. ఇంట్రాడే పొజిషన్ల విలువ నిర్దిష్ట పరిమితిని మించుతున్నట్లు సెబీ అధ్యయనంలో వెల్లడైంది. దీంతో ఇంట్రాడే పరిమితిని మించకుండా చూడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అలాగైతేనే ఎక్స్ఛేంజీలకు కూడా ఎటువంటి సమయంలో జరిమానా చర్యలు చేపట్టాలనే దానిపై ఒక స్పష్టత వస్తుందని తెలిపాయి. ఎక్స్‌పైరీ రోజున పొజిషన్ల పరిమితి మించిన సంస్థలను గుర్తించి జరిమానాలు విధించి, సెబీకి ఎక్స్ఛేంజీలు నివేదించగల్గుతాయని వెల్లడించాయి.

వీఎల్‌సీసీపై రూ.3 లక్షల జరిమానా

దిల్లీ: బరువు తగ్గించే (స్లిమ్మింగ్) చికిత్సలకు సంబంధించి తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ప్రచురించినందుకు వీఎల్‌సీసీ లిమిటెడ్‌పై కేంద్ర వినియోగదార్ల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) రూ.3 లక్షల జరిమానా విధించింది. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) ఆమోదించిన కూల్‌స్కల్టింగ్ విధానం/యంత్రాన్ని ఉపయోగించడం ద్వారా కొవ్వును తగ్గించడంతో పాటు స్లిమ్మింగ్ చికిత్సలకు సంబంధించి తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ప్రచురించినందుకు వీఎల్‌సీసీపై జరిమానా విధించినట్లు వినియోగదార్ల వ్యవహారాల శాఖ తెలిపింది. సౌందర్య రంగంలోని ప్రకటనలపై ఫిర్యాదు, పర్యవేక్షణ విభాగం ద్వారా వీఎల్‌సీసీ విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది.

ఇ-కామర్స్, టెక్ అంకురాల్లో తాజా నియామకాలు

జులై-డిసెంబరుపై టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక



ముంబయి: మన దేశంలో ఇ-కామర్స్, టెక్నాలజీ అంకురాల్లో 2025 ద్వితీయార్ధంలో తాజా నియామకాలు ఎక్కువగా ఉంటాయని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ 'కెరీర్ అవుట్‌లుక్ రిపోర్ట్ (హెచ్‌వై2 2025)' నివేదిక వెల్లడించింది. ఈ రంగాల్లోని 88 శాతం సంస్థలు కొత్తగా ఉద్యోగులను నియమించుకునేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. కొత్తవారికి బలమైన ఉద్యోగ విపణి ఉందని తెలిపింది. ఇ-కామర్స్, టెక్ అంకురాల తర్వాత రిటైల్‌లో 87%, తయారీలో 82% గిరాకీ ఉందని వివరించింది. 'పరిశ్రమలు సాంకేతికతతో అభివృద్ధి చెందుతున్న కొద్దీ, సాంకేతిక నైపుణ్యాన్ని అనుకూలత, మానవ నైపుణ్యాలతో మిళితం చేసే ఫ్రెషర్లకు మంచి అవకాశాలు లభిస్తాయి. పెరుగుతున్న డిగ్రీ అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాలు కూడా ఆచరణాత్మక, నైపుణ్య ఆధారిత అభ్యాస మార్గాల గిరాకీని సూచిస్తున్నాయ'ని టీమ్‌లీజ్ వ్యవస్థాపకుడు, సీఈఓ శంతను రూజ్ వెల్లడించారు. మే, జూన్ నెలల్లో 1,065 సంస్థల నుంచి సేకరించిన సమాచారంతో టీమ్‌లీజ్ ఈ 'కెరీర్ అవుట్‌లుక్ నివేదికను రూపొందించింది.

డిగ్రీ అప్రెంటిస్‌షిప్‌లో గిరాకీ

రంగం	గిరాకీ (%)
తయారీ	37
ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్	29
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ	18

నగరాల వారీగా గిరాకీ..

నగరం	గిరాకీ (%)
బెంగళూరు	37
చెన్నై	30
పుణె	26


యెస్ బ్యాంక్‌లో జపాన్ కంపెనీకి 24.99% వాటా!



దిల్లీ: ప్రైవేటు రంగ యెస్ బ్యాంక్‌లో 24.99 శాతం వాటా కొనుగోలుకు జపాన్‌కు చెందిన సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్(ఎస్ఎంబీసీ)కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమతి ఇచ్చింది. 2025 మే 9న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) నుంచి 13.19 శాతం వాటా, ఏడుగురు వాటాదార్ల నుంచి 6.81 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను కొనుగోలు చేస్తామని ఎస్ఎంబీసీ ప్రతిపాదించిన తర్వాత ఈ పరిణామం జరిగింది. ఇతర వాటాదార్లలో యాక్సిస్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఉన్నాయి. బ్యాంక్ పెయిడప్ షేర్ క్యాపిటల్/ఓటింగ్ హక్కుల్లో 24.99 శాతం వరకు కొనుగోలు చేయడానికి ఎస్ఎంబీసీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆమోదం లభించిందని యెస్ బ్యాంక్ నియంత్రణ సంస్థలకు సమాచారమిచ్చింది. ఈ ఆమోదం లేఖ ఏడాది పాటు చెల్లుబాటులో ఉంటుందని తెలిపింది. అయితే ఈ కొనుగోలు ప్రకారం, ఎస్ఎంబీసీని బ్యాంక్ ప్రమోటరుగా పరిగణించబోమని ఆర్‌బీఐ స్పష్టం చేసిందని పేర్కొంది.

ఏఐలో నైపుణ్యం కోసం శిక్షణ కావాలి

యువత కంటే ముందున్న మధ్య స్థాయి ఉద్యోగులు



ముంబయి: కెరీర్ మధ్యలో ఉన్న వృత్తి నిపుణులు(మిడ్-కెరీర్ ప్రొఫెషనల్స్) డిజిటల్ పరివర్తనకు నాయకత్వం వహిస్తారని గ్లోబల్ జాబ్‌సైట్ ఇండీడ్ రూపొందించిన 'వర్క్ అహెడ్ రిపోర్ట్' వెల్లడించింది. వీరు తమ తమ రంగాల్లో అందరి కంటే ముందు ఉండేందుకు అదనపు శిక్షణ కోరుకుంటున్నారని తెలిపింది. తమకు పోటీగా ఉన్న యువత కంటే మధ్య శ్రేణి ఉద్యోగులు అదనపు శిక్షణను ఎక్కువగా కోరుకుంటున్నారని పేర్కొంది.

- మధ్య శ్రేణి ఉద్యోగ నిపుణుల్లో 56%, యువతలో 41% మంది అదనపు శిక్షణ కావాలని భావిస్తున్నారని నివేదిక వివరించింది.
- కెరీర్ మధ్యలో ఉన్న 35-54 ఏళ్ల వయసు కలిగిన వృత్తి నిపుణుల్లో అధిక విశ్వాసం ఉందని, వీరిలో దాదాపు సగం మంది (49 శాతం) ఏఐ ఇంటిగ్రేటెడ్ వర్క్‌ప్లేస్‌లలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని నివేదిక తెలిపింది. 18-24 ఏళ్ల వయసున్న వారిని ఈ విషయంలో వీరు అధిగమిస్తున్నారని పేర్కొంది.
- టెక్నాలజీ, రిటెయిల్, తయారీ, ప్రయాణ, న్యాయ, ఆరోగ్య సంరక్షణ, మానవ వనరులు వంటి 12 రంగాల్లోని 3,001 మందిని (బ్లూకాలర్, వైట్-కాలర్ ఉద్యోగులు) సర్వే చేసి ఈ నివేదికను ఇండీడ్ తయారు చేసింది.
- భవిష్యత్తులో ఏఐను వినియోగించాలనుకుంటున్నామని 34% మంది తెలిపారు.
- 70% మంది బ్లూ కాలర్ ఉద్యోగులు తమ పనుల కోసం సాంకేతికతను వినియోగిస్తున్నారు.
- ప్రతి పది మందిలో ఇద్దరు ఇప్పటికే జెనరేటివ్ ఏఐను వారి పనిలో వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.

త్వరలో మాల్‌బయో డయాగ్నోస్టిక్స్ ఐపీఓ

ముంబయి: టెమాసెక్, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు ఉన్న గోవాకు చెందిన మాల్‌బయో డయాగ్నోస్టిక్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చేందుకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. వీటి ప్రకారం, రూ.200 కోట్ల వరకు విలువైన తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ జారీ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో 1.25 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రస్తుత వాటాదార్లు విక్రయించనున్నారు. ఐపీఓ ద్వారా లభించే నిధుల్లో రూ.99.3 కోట్లను కొత్త పరిశోధన, అభివృద్ధి కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కనెక్టెడ్ ఆఫీసు కార్యాలయ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. మరో రూ.73.5 కోట్లతో ప్లాంట్, గోవా, విశాఖపట్నంలోని తయారీ యూనిట్ల కోసం యంత్రాలను కొనుగోలు చేస్తామని, మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

కంపెనీ ప్రస్థానమిదీ..

2000 సంవత్సరంలో స్థాపించిన మాల్‌బయో డయాగ్నోస్టిక్స్.. ట్యుబర్క్యులోసిస్, కొవిడ్-19, హెచ్ఐవీ, హెచ్‌పీవీ, హెపటైటిస్ బి, సి తదితర 30కి పైగా వ్యాధులకు పాయింట్-ఆఫ్-కేర్ మాలిక్యులార్ డయాగ్నోస్టిక్స్ సేవలను అందిస్తోంది. దీని 'ట్రూన్యాట్' ప్లాట్‌ఫామ్ 100కు పైగా దేశాల్లో పేటెంట్ హక్కులు కలిగి ఉంది. బ్యాటరీ సాయంతో నడిచే పోర్టబుల్ పీసీఆర్ ప్లాట్‌పామ్ ఇది. పరిమిత వనరులతో గంటలోపే పరీక్ష ఫలితాలు అందించేలా పీసీఆర్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించింది. గోవాలో 2, విశాఖపట్నంలో 1, బెంగళూరులో 2 తయారీ ప్లాంట్‌లు ఉన్నాయి. ఇక్కడ తన అనుబంధ సంస్థ ప్రోగ్నోసిస్ మెడికల్ సిస్టమ్స్ ద్వారా పరికరాలు, టెస్ట్ కిట్లు, రేడియాలజీ ఎక్విప్‌మెంట్ ఉత్పత్తి చేస్తోంది. 2025 మార్చి 31 నాటికి మాల్‌బయో వార్షికంగా 3,600 పరికరాలు, 3.9 కోట్ల ట్రూన్యాట్ టెస్ట్ కిట్ల ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం కలిగి ఉంది. కార్యకలాపాల ఆదాయం వార్షిక ప్రాతిపదికన 22 శాతం పెరిగి రూ.1,020 కోట్లుగా నమోదైంది. నికర లాభం రూ.138.5 కోట్లకు చేరింది.

✦ కోటక్ మహీంద్రా క్యాపిటల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన 25 నుంచి..

ఈనాడు, అమరావతి: మెగా డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ.. సోమవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనుంది. ఇందుకోసం 2-3 రోజులు సమయం ఇవ్వనుంది. రిజర్వేషన్ల ఆధారంగా అధికారులు కటాఫ్ మార్కులను నిర్ణయించారు. పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 1:1 విధానంలో కాల్‌లెటర్లు ఇవ్వనున్నారు. వెబ్‌సైట్‌లోని అభ్యర్థుల లాగిన్‌లో ఆదివారం కాల్ లెటర్లను అందుబాటులో ఉంచనున్నారు. ధ్రువపత్రాల పరిశీలన తర్వాత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు మొదటి వారంలోగా పూర్తి చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులు రెండో వారంలో పాఠశాలల్లో చేరేలా పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ రూపొందించింది. రిజర్వేషన్లు, ధ్రువపత్రాల పరిశీలనలో జిల్లాల్లో సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర స్థాయి నుంచే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేస్తారు.

టెట్ ఒకటి.. డీఎస్సీకి మరొటి

కొంతమంది అభ్యర్థులు టెట్ ఒక సబ్జెక్టులో రాసి, డీఎస్సీ మరో సబ్జెక్టు రాశారు. ఇలాంటి వారి ఫలితాలను నిలిపివేశారు. ఒక అభ్యర్థి తెలుగు భాష టెట్ రాసి, ఉర్దూ పరీక్ష రాసినట్లు అధికారుల తనిఖీలో తేలింది. కొంతమంది సాధారణ సబ్జెక్టులకు సంబంధించిన టెట్ రాసి, ప్రత్యేక విద్య పోస్టులకు డీఎస్సీ రాశారు. వాస్తవంగా వీరు టెట్ రెండో పేపర్ రాయాల్సి ఉంటుంది. మరికొందరు సాంఘికశాస్త్రానికి సంబంధించిన టెట్ రాసి, గణితం సబ్జెక్టుకు డీఎస్సీ రాశారు. కొందరు అభ్యర్థులు అర్హత పరీక్షలు ఉత్తీర్ణులు కాకుండానే డీఎస్సీకి హాజరయ్యారు. దరఖాస్తు సమయం నాటికే కోర్సులు పూర్తి చేయాలనే నిబంధన ఉన్నందున ఇలాంటి వారి ఫలితాలను నిలిపివేశారు.

ఎస్జీటీలో ఉత్తరాంధ్ర అభ్యర్థులే టాప్

ఎస్జీటీ జిల్లా స్థాయి పోస్టులకు నిర్వహించిన డీఎస్సీలో ఉత్తరాంధ్రకు చెందిన ఇద్దరు అభ్యర్థులు రాష్ట్ర టాపర్లుగా నిలిచారు. ఇవి జిల్లా స్థాయి పోస్టులు కావడంతో జిల్లాలోని పోస్టులు, రిజర్వేషన్ల ఆధారంగా భర్తీ ఉంటుంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన అన్నెపు శేషాద్రి నాయుడు 96.401 స్కోర్‌తో రాష్ట్రంలోనే టాపర్‌గా నిలిచారు. విజయనగరం జిల్లాకు చెందిన సుంకరి మోహన్‌రావు 94.649 స్కోర్‌తో రెండో స్థానంలో ఉన్నారు.

ముందు ఇచ్చిన ఐచ్ఛికాల ప్రకారమే

డీఎస్సీలో కొంతమంది అభ్యర్థులు ఒకటి, రెండు, మూడు పోస్టులకు సంబంధించి టాపర్లుగా నిలిచారు. వీరికి మూడు ఉద్యోగాలూ వస్తాయి. అయితే, దరఖాస్తు సమయంలో పోస్టులకు ఇచ్చిన ఐచ్ఛికాలప్రకారమే వారు పోస్టు పొందాల్సి ఉంటుంది. మూడు పోస్టులకు అర్హత సాధించినా, దరఖాస్తు సమయంలో మొదటి ప్రాధాన్యం ఇచ్చిన పోస్టుకు ప్రాధాన్యమిస్తారు. ఆ తర్వాత కింద ఉన్న అభ్యర్థిని ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తారు.

తపించారు.. మెగా లక్ష్యాన్ని సాధించారు!



తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, నాగార్జునశర్మతో విజయ్



బొల్లోజు హరీష్



బొమ్మిడి డిల్లేష్

ఎస్.రాయవరం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీలో పలు జిల్లాల అభ్యర్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. వేర్వేరు నేపథ్యాల నుంచి వచ్చిన వీరు ఒక్కొక్కరు మూడు నుంచి ఐదేసి విభాగాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం వమ్మవరం శివారు అగ్రహారానికి చెందిన సుంకరణం విజయ్ గణితంలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) విభాగంలో 94.67 మార్కులు, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ విభాగం(టీజీటీ)లో 87.33 మార్కులు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ విభాగం(పీజీటీ)లో 78.5 మార్కులు పొంది మూడు విభాగాల్లోనూ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. ఈయన తల్లిదండ్రులు సుంకరణం నాగార్జునశర్మ, వెంకటలక్ష్మి. డిగ్రీ వరకు తెలుగు మాధ్యమంలో విద్యనభ్యసించిన విజయ్.. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ఎమ్మెస్సీ గణితం చదివారు. 2017లో బీఈడీ పూర్తిచేశారు. వివిధ ప్రాంతాల్లో కొన్నాళ్లు ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పురపాలక సంఘం రత్తకన్న సమీప నాయీబ్రాహ్మణ కాలనీకి చెందిన బొల్లోజు హరీష్, ఒడిశాలోని జయంతిపురాని(ఇచ్ఛాపురానికి 8 కి.మీ దూరం)కి చెందిన బొమ్మిడి డిల్లేష్‌లు అయిదు విభాగాల్లో ప్రతిభ కనబర్చారు. హరీష్ పీజీటీ సివిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు, ఎస్ఏ సోషల్ విభాగంలో జిల్లాలో మూడో ర్యాంకు, టీజీటీ సోషల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు, టీజీటీ తెలుగు విభాగంలో రాష్ట్రస్థాయిలో 80వ ర్యాంకు, పీజీటీ సోషల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు సాధించారు. ఈయన తల్లిదండ్రులు ఏసుబాబు ఆచారి, సుజాత. తండ్రి స్వర్ణకారుడిగా పనిచేస్తున్నారు. డిల్లేష్ టీజీటీ సోషల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు, పీజీటీ సివిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు, పీజీటీ సోషల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు, ఎస్ఏ సోషల్ విభాగంలో శ్రీకాకుళం జిల్లాలో తొమ్మిదో ర్యాంకు, ఎస్ఏ తెలుగు విభాగంలో రాష్ట్రస్థాయిలో 56వ ర్యాంకు సాధించారు. డిల్లేష్ తొమ్మిది నెలల ప్రాయంలో ఉండగా.. అతని తండ్రి కురేష్ కన్నుమూశారు. తల్లి జ్యోతి కూలీగా పనిచేస్తూ కుటుంబ బారాన్ని మోశారు. ఈ నేపథ్యంలో డిల్లేష్ డీఎస్సీలో ప్రతిభ కనబర్చడంతో కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

★ తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కోగిలి గొల్లపాలెంకు చెందిన సాయికోటియాదవ్ పీడీ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు.

★ పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన రుసుందార్ షబనాజ్ ఎస్జీటీ ఉర్దూలో 82.73 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించారు. ఎస్జీటీ తెలుగులోనూ 91.13 మార్కులతో జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు.

★ పశ్చిమగోదావరి జిల్లా మార్టేరుకు చెందిన వెలగల రమ్యశ్రీ టీజీటీ (ఆంగ్లం) విభాగంలో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం)లో రాష్ట్రస్థాయిలో ఎనిమిదో ర్యాంకు, పీజీటీ (ఆంగ్లం)లో జోనల్-2 స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించారు.

లక్కవరం.. ఇది టీచర్ల ఊరు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: డీఎస్సీ ఫలితాల్లో ఏలూరు జిల్లా లక్కవరం గ్రామం ప్రత్యేకంగా నిలిచింది. సుమారు ఎనిమిది వేల మంది జనాభా ఉన్న ఈ గ్రామం నుంచి తాజా ఫలితాల్లో 9 మంది ర్యాంకులు సాధించారు. ఇందులో ఎస్ఏ తెలుగులో ఉమ్మడి జిల్లాలో ప్రథమ ర్యాంకు, 4వ ర్యాంకు, 7వ ర్యాంకు, 49వ ర్యాంకులతో పాటు ఎస్ఏ హిందీలో 17, ఎస్జీటీలో 23, ఎస్ఏ పీడీలో 27, 86, 105వ ర్యాంకులు వచ్చిన వారు ఉన్నారు. గతంలోనూ వివిధ డీఎస్సీల్లో ఇదే ఊరి నుంచి 20 మందికి పైగా ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

అన్నాచెల్లెళ్ల ప్రతిభ



నాగ సాయిలక్ష్మి



శబరినాథ్

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడ పట్టణానికి చెందిన అన్నాచెల్లెళ్లు లింగాల నాగసాయి శబరినాథ్, నాగ సాయిలక్ష్మిలు డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ చూపారు. ఎస్జీటీ విభాగంలో నాగసాయి శబరినాథ్ 89.008 మార్కులతో 18వ ర్యాంకు సాధించగా.. అతడి సోదరి నాగసాయి లక్ష్మి 92.95 మార్కులతో 4వ ర్యాంకు దక్కించుకుంది. వీరి తల్లిదండ్రులు లింగాల రాంబాబు, భవానీ. రాంబాబు గ్యాస్ స్టవ్ రిపేర్లు చేస్తుంటారు. ఇద్దరు పిల్లలు ఒకేసారి డీఎస్సీలో ర్యాంకులు సాధించడంతో ఆ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





వధువు కావలెను

Kapu Divorcee 44/6' Aus. Citizen. Business Hyd. Now Hyd. Seeks Bride CNB. Edu. Housewife. kirankirann335@gmail.com (A)

కాపు: 29/5'11"/ MBBS, MS జనరల్ సర్జన్, MCH న్యూరో సర్జన్ గల వరుడికి తగిన వధువు కావలెను. కులపట్టింపు లేదు. Only OC, BC వాళ్ల మాత్రమే. ✆ 9704490217 (A)

క్రిస్టియన్ మాల/ 28/5'8"/ B.Tech/ ఏరోనాటికల్ ఇంజనీర్/ వరుడికి తగిన డాక్టర్/ సాఫ్ట్‌వేర్/ Govt. ఎంప్లాయి వధువు కావలెను. ✆ 8919759359 (A)

SC మాల హిందూ/ M.Tech/ 29Y/ 5'10"/ DRDO సైంటిస్ట్/ 120K per Month/ చాలా అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9705960270 (A)

క్రిస్టియన్ మాల/ కట్నప్రసక్తి లేదు/ 28/6'/ B.Tech, IIT/ SWE/ 30 Lakhs PA/ అందమైన వరునికి తగిన వధువు కావలెను. ✆ 9963150162 (A)

Kamma Rich 29 5'9" MCH Neuro Surgeon 30 6'1" MCH Surgical Oncology 30 5'11" MCH Surgical Oncology. ✆ 99481 29111 Dhatri (B)

Kamma Bigsort 29 5'11" MD Dermatology 3 Own Hospitals Hyd 30 6' DM Cardiology 31 5'11" DM Neurology. ✆ 99481 29222. Dhatri (B)

Kamma 29 6' IIT Mumbai MBA IIM AHM 1 CR PA 29 5'11" IIT KGP MBA IIM Cal 1.5 CR PA 30 6' IIT Khanpur. MBA IIM Koz. ✆ 98488 97778 (B)

Kamma 28 5'11" MS Harvard 350 K$ 29 5'11" MS Stanford 270 K$ 29 6' MS MBA Harvard 300 K$ 29 5'10" MS Ph.D 250 K$. ✆ 99481 29111 (B)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.



వరుడు కావలెను

బ్రాహ్మణ, 25Y, 1st మ్యారేజ్, Q: ఇంటర్, సొంత Bangle Store Shop. పౌరోహిత్యం also OK. వరుడు కావలెను. ✆ 9550685714 (A)

బ్రాహ్మణ 33/5'5"/ 1st మ్యారేజ్, Q: డిగ్రీ, Pvt. స్కూల్ టీచర్, పౌరోహిత్యం also OK. 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ✆ 8978808244 (A)

బ్రాహ్మణ: ★ 33 Yrs/ 5'2"/ ఇంటర్ ★ 29 Yrs/ 5'4"/ డిగ్రీ ★ 25 Yrs/ 5'2"/ MBA వధువులకు వరులు కావలెను. రిక్వైర్‌మెంట్ Pvt/ Govt. జాబ్ & పురోహితం అయినా OK. ✆ 8639082965 (A)

కమ్మ/ 37 Yrs/ 5'4"/ ఫెయిర్/ MA B.Ed/ Govt. ఎంప్లాయి/ 70K (PM), 2nd మ్యారేజ్/ సొంత ఇల్లు కలిగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. (కుల పట్టింపు లేదు & ఇల్లరికం OK) ✆ 6309407091 (A)

రెడ్డి, విడో, 35Y, డిగ్రీ, 8 ఎ॥రాల పొలం, సొంత ఇల్లు గల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి, కుల పట్టింపులేదు). మీ ఫోటోలు వాట్సప్‌లో సెండ్ చెయ్యండి. ✆ 9885492498 (A)

పద్మశాలి/ కులపట్టింపులేదు/ 47/5'4"/ విడో ఫ్యామిలీ పెన్షనర్/ సొంత ఇల్లు/ 20 ఎకరాల పొలం విడో వధువుకు/ వరుడు కావలెను. Ph: 7386269380 (A)

మాల 26 సం॥ సెంట్రల్ Govt. GST Officer Hei 5'4", 10 Lacs P/A వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers ✆ 9493285326 (A)

గౌడ/ B.Tech/ Govt. బ్యాంక్ మేనేజర్/ SBI/ 70,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 7075953400, 8897457038 (A)

మహేంద్ర హిందూ 5'4", 28Y Fair MS సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (Canada, PR) వధువుకు తగిన వరుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (ఇండియా/ కెనడా) కావలెను. కుల ప్రసక్తి లేదు. ✆ 98482 42880 (B).

Kamma 27 5'4" MS 200 K$ 27 5'5" MS 175 K$ 27 5'6" MS 300 K$ 28 5'7" MS 250 K$ 28 5'4" MS MBA 300 K$ 28 5'6" MS 300 K$. ✆ 99481 29111 (B)


Kamma 28 5'5" MD Radiology 30L PA 28 5'6" MS OBG 36L PA 28 5'4" MD Dermatology 30L PA 28 5'8" DM Neurology. ✆ 99481 29222 Dhatri (B)

Kamma 27 5'4" IIT Chennai 70L PA 28 5'7" IIT KGP MBA IIM Cal 1CR PA 28 5'8" IIT Mumbai MBA IIM AHM 1.5 CR PA. ✆ 98488 97778 (B)

కమ్మ 46 సం॥ / కుల ప్రసక్తి లేదు/ District Educational Officer / DEO / Wedo / 37 ఎ॥ పొలము గల వధువుకి వరుడు కావలెను. ✆ 70935 98200 (B)

మున్నూరుకాపు/ B.Tech (సివిల్)/ M.Tech/ Govt. AEE/ SBI/ 14 Lakhs PA/ 5'5" ఎత్తు/ 28 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9912280929 (A)

Yadava/ 25/5'4"/ B.Tech, IIT/ MNC ★ 26/5'2"/ B.Tech/ Google ★ 27/5'3"/ BBA/ Deloitte/ Hyd ★ 26/5'6"/ B.Tech/ MNC ★ 23/5'3"/ MBA ★ 26/5'7"/ MBA/ IIM/ RS ✆ 9440831748 (A)



వివాహ వేదిక

ఓన్లీ కమ్మాస్ (15 వేల ప్రొఫైల్స్) డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్ & హైరిచెస్ 1వ, 2వ లేట్ దేశ/ విదేశీ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9866619191 (A)

కమ్మ, కాపు, రెడ్డి & ఇతర అన్ని కులాల దేశ, విదేశ, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ & హై రిచ్, 1వ, 2వ, లేటు వధువు, వరుల కొరకు సంప్ర: గడ్డిపాటి ప్రభాకరరావు, BE. హైదరాబాద్. ✆ 7893841849 (A)

పద్మశాలి పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified Profiles & నమ్మకమైన సంస్థ ★ Srinivas ✆ 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 (A)

మాదిగ– మాల పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Shyam ✆ 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

డైవోర్స్ & విడోస్ పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Lakshmi ✆ 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

డాక్టర్స్: All Caste MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్. ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. Rich Industries Family. సంప్ర॥ 9177950666 (A)

స్పెషల్ డాక్టర్స్ (15 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్స్‌కి మాత్రమే. 1వ, 2వ, లేటు, దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9866411588 (A)

డాక్టర్స్: డాక్టర్స్ All Caste MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్. ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. సంప్ర॥ 9966808059. (A)

కేవలం యాదవ/ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్, www.gokulmarriage.com Hyd: 9440831748, GNT/ VIZ: 9440759945, BGL: 8332926034. (A)

అదానీ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు 1,200 ఎకరాలు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ సంస్థకు వైఎస్సార్ కడప జిల్లా దోడియం, వడ్డిరాల గ్రామాల్లో 1,200.05 ఎకరాల భూమిని 33 ఏళ్లకు లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులిచ్చింది. అదానీ సోలార్ ఎనర్జీ ఏపీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఈ భూమి కేటాయించింది. ఎకరా భూమికి ఏడాదికి దోడియంలో రూ.3 లక్షలు, వడ్డిరాలలో రూ.6.25 లక్షల చొప్పున లీజు ధర నిర్ణయించింది. ఐదేళ్లకోసారి 10% లీజు ధర పెంచాలని నిర్దేశించింది. వడ్డిరాల గ్రామపంచాయతీ తీర్మానం, ఇతర నిబంధనలకు లోబడి కేటాయింపు ఉంటుందని పేర్కొంది.

మరిన్ని కేటాయింపులు


★ జాతీయ యోగా, నేచురోపతి పరిశోధనా సంస్థ ఏర్పాటుకు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో 12.96 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. రూ.5.18 కోట్ల విలువైన ఈ భూమిని ఉచితంగా ఇస్తూ, నిబంధనలు పాటించాలని పేర్కొంది.

★ చిత్తూరు జిల్లా కుప్పం మండలం బైరుగానిపల్లెలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి 7.74 ఎకరాలను ఉచితంగా కేటాయిస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వు ఇచ్చింది.

రజనీష్ మృతిపై అనుమానాలు

శ్రీకాంత్ ఒత్తిళ్లు తాళలేకే ఆత్మహత్య అంటూ పాత వీడియో వైరల్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పాలవల్లివారివీధిలో 2019లో మృతిచెందిన రజనీష్ కేసులో ప్రస్తుతం పోలీసులు పూర్వాపరాలు పరిశీలిస్తున్నారు. అప్పట్లో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. ఆధారాలు లభించకపోవడంతో 2021లో కేసు మూసేశారు. 2019లో రజనీష్ మాట్లాడిన వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాను రౌడీషీటర్ శ్రీకాంత్ ఒత్తిళ్లు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అందులో అతను పేర్కొన్నాడు. దాంతో ఈ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తున్నామని సీఐ మురళీకృష్ణ తెలిపారు.



నెట్‌వర్క్ ఎలా పెంచుకోవాలంటే..


ఉద్యోగ/వ్యాపార ప్రస్థానంలో ఇతరుల అనుభవాల నుంచి నేర్చుకోవడానికి, అవకాశాలను విస్తృతం చేసుకోవడానికి నెట్‌వర్కింగ్ దోహదం చేస్తుంది. నెట్‌వర్క్‌ను పెంచుకోవాలంటే కాన్ఫరెన్సులు, పార్టీలతో పని లేదు.

1. ఇతరులకు భిన్నంగా మీ పనిలో ప్రత్యేకత చూపడం.
2. దాని గురించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం. ఈ రెండూ చేస్తే చాలు.. భావసారూప్యత ఉన్నవారు మీ పరిచయం కోసం ఆసక్తి చూపుతారు.

– జేమ్స్ క్లియర్, రచయిత

ఏసీబీ సోదాల్లో బద్దలైన అవినీతి కోటలు

- ఇద్దరు ఉన్నతాధికారుల ఆస్తులపై కొనసాగిన దాడులు
- కార్మికశాఖ అధికారి బాలూనాయక్ అవినీతి రూ.40 కోట్లు!
- ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ అరెస్టు



బాలూనాయక్



శైలేంద్రకుమార్



శైలేంద్రకుమార్ ఇంట్లో పట్టుబడిన బంగారం, నగదు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) గత రెండు రోజులుగా చేపట్టిన దాడుల్లో ఇద్దరు అధికారుల అక్రమాలు భారీగా వెలుగుచూశాయి. రూ.కోట్ల విలువైన ఆస్తులు, కిలోల కొద్దీ బంగారం, వెండి నగలు, రూ.లక్షల్లో నగదు, వాహనాలు పట్టుబడ్డాయి. శుక్ర, శనివారాల్లో వేర్వేరు చోట్ల జరిగిన ఈ దాడుల్లో.. తిరుపతిలో కార్మిక సహాయ కమిషనర్ బాలూనాయక్ పట్టుబడగా, ఒంగోలులో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్ అరెస్టయ్యారు.

ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారనే ఫిర్యాదులతో ఏసీబీ తిరుపతి ప్రాంతీయ అధికారి విమలకుమారి ఆధ్వర్యంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ బాలూనాయక్ ఆస్తులపై శుక్రవారం సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. తిరుపతి రాఘవేంద్రనగర్‌లోని ఇల్లు, అదే ప్రాంతంలో ఆయన కుమారుడు నిర్వహించే ఆర్టీ సర్టికల్స్‌తో పాటు అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లోని 11 చోట్ల శనివారం తనిఖీలు కొనసాగించారు. పలు ఆస్తులకు సంబంధించిన దస్తావేజులు, రూ.25 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు, రూ.5.05 లక్షల నగదు, అర కిలో బంగారు, రెండు కిలోల వెండి నగలు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ అక్రమాస్తుల విలువ రూ.40 కోట్లు ఉండొచ్చని ఏసీబీ అంచనా. బాలూనాయక్ భార్య, ఇద్దరు కుమారులు, వారి సంబంధీకులకు చెందిన 18 బ్యాంకు ఖాతాలు గుర్తించారు. తిరుపతిలో బాలూనాయక్ నివసిస్తున్న ఇల్లు రూ.3 కోట్ల విలువ చేస్తుందని అంచనా. గాజులమండ్యంలో విలువైన ఇంటి స్థలానికి చెందిన పత్రాలు, కర్నూలులో అద్దె ఇల్లు, కార్యాలయంలో సోదాలు చేసి కీలక ఆధారాలు సేకరించారు. కర్నూలులో బాలూనాయక్ భార్య పేరిట రూ.కోట్ల విలువైన స్థలమున్నట్లు తేలింది. అన్నమయ్య జిల్లాలోని ఏడు చోట్ల సోదాలు చేపట్టి, అక్కడ కుటుంబ సభ్యుల పేరిట పది ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించారు. కుక్కరాజుపల్లి వద్ద కోళ్లఫారాలు, స్వగ్రామమైన బిడికితండాలో ఇళ్లు, ఆస్తులను గుర్తించారు. కుటుంబ సభ్యుల పేరిట 5 ద్విచక్ర వాహనాలు, 4 కార్లు ఉన్నాయి. బాలూనాయక్‌ను అరెస్టు చేసి, నెల్లూరు ఏసీబీ కోర్టుకు తరలించారు.

శైలేంద్రకుమార్ ఆస్తులు రూ.3 కోట్లపైనే

ఈనాడు, ఒంగోలు: విజయవాడలోని పరిశ్రమల శాఖ డైరెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా పని చేస్తున్న చెల్లరపు శైలేంద్రకుమార్‌ను ఏసీబీ శనివారం అరెస్టు చేసింది. పార్వతీపురానికి చెందిన శైలేంద్రకుమార్ ఇన్‌స్పెక్టరుగా కెరీర్ ప్రారంభించి విజయనగరం, ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లో పనిచేశారు. గతేడాది డిసెంబరు నుంచి ఈ సంవత్సరం మే నెల మధ్యలో నెల్లూరులో రెండు, తాడేపల్లిగూడెంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేయడంపై ఏసీబీకి ఫిర్యాదులు రావడంతో.. అతనిపై ఒంగోలు ఏసీబీ కార్యాలయంలో ఇటీవల కేసు నమోదైంది. శుక్ర, శనివారాల్లో ఏసీబీ అధికారులు విజయవాడ కార్యాలయంతో పాటు ఆరు చోట్ల తనిఖీలు చేపట్టారు. విశాఖ, విజయవాడ, తాడేపల్లిగూడెంలో శైలేంద్రకుమార్‌తో పాటు భార్య పేరిట ఇళ్లు ఉన్నట్లు గుర్తించారు. తాడేపల్లిగూడెం మండలంలో అత్తమామల ఇంట్లో, విశాఖలో సోదరుడి ఇంట్లోనూ సోదాలు చేసి, ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.3 కోట్ల విలువైన స్థిరాస్తులను గుర్తించారు. 700 గ్రాముల బంగారం బిస్కట్లు, 300 గ్రాముల ఆభరణాలు, వెండి, పలు వాహనాలు, భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. శైలేంద్రకుమార్‌ను అరెస్టు చేసినట్లు దర్యాప్తు అధికారి రమేశ్ తెలిపారు.

మిమ్మల్ని ఎందుకు తప్పనిసరి పదవీ విరమణ చేయించకూడదు?

దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శాంతికి తాఖీదు

ఈనాడు, అమరావతి: ఆమె తాడేపల్లిలో విలాసవంతమైన విల్లా కొనుగోలు చేశారు.. ప్రభుత్వ అధికారులు ఆస్తుల కొనుగోలుపై ఉన్నతాధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. కానీ, ఆమె అటువంటిదేమీ చేయలేదు.. ఎం.మదన్‌మోహన్‌తో మొదటి వివాహం జరగ్గా, ఆయనతో విడాకులు తీసుకోకుండానే పి.సుభాష్ అనే వ్యక్తిని రెండో పెళ్లి చేసుకున్నారు.. 'ఎప్పుడు ఎలా మాట్లాడాలో మీకు బాగా తెలుసు సర్. మీరు పార్టీకి స్పైనల్ కార్డ్' అంటూ నాటి వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేసిన ఓ ట్వీట్‌కు స్పందిస్తూ.. రీట్వీట్ చేశారు. ఇలా.. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతి ఎన్నో నిబంధనలు ఉల్లంఘించారు. దీంతో పాటు వివిధ ఆలయాలకు ఆర్థికంగా నష్టం కలిగించడంలోనూ ఈమెపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలింది. ఈ క్రమంలో తాజాగా ఏపీ సివిల్ సర్వీసెస్ రూల్స్-1991లోని 9(8) కింద శిక్షగా 'మిమ్మల్ని ఎందుకు తప్పనిసరి పదవీ విరమణ చేయించకూడదు' అనే దానికి వివరణ ఇవ్వాలంటూ దేవాదాయ శాఖ కమిషనర్ తాఖీదు జారీ చేశారు. ఈ నెల 16న తాఖీదు జారీ చేసి, 15 రోజుల్లో లిఖితపూర్వక వివరణ కోరారు.

బనకచర్ల అనుసంధానం దిశగా..

- జలవనరుల శాఖ ముమ్మర కసరత్తు
- కమిటీ ఏర్పాటుపై త్వరలో సీఎంతో భేటీ!

ఈనాడు, అమరావతి: పోలవరం-బనకచర్ల అనుసంధానం (పీబీ లింక్)తో 200 టీఎంసీల గోదావరి వరద జలాలను రాయలసీమతో పాటు కరవు ప్రాంతాలకు తరలించే లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి. అంతర్రాష్ట్ర నదీ వివాదాలు పరిష్కరించుకోవడం, ప్రాజెక్టులకు పాలనామోదం, ఆర్థిక నమూనాల రూపకల్పన, అనుమతుల సాధనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.

★ పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకానికి రూ.82 వేల కోట్ల అంచనాతో లైన్ ఎస్టిమేట్లు సిద్ధం చేశారు. మూడు భాగాలుగా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. రెండో భాగంగా ఉన్న ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లికి నీటిని తరలించే పని ఇప్పటికే చేపట్టారు. 2019కి ముందు తెదేపా ప్రభుత్వ హయాంలో గోదావరి-పెన్నా అనుసంధానం తొలిదశ పేరుతో రూ.6,050 కోట్లతో పాలనామోదం ఇచ్చారు. రెండు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. ఆ పని కోసం యంత్ర పరికరాల కొనుగోలుకు రూ.1,010 కోట్లు వెచ్చించగా, ప్రభుత్వం ఆ బిల్లులు కూడా చెల్లించింది. కొన్ని మార్పులతో పీబీ లింక్‌లోనూ ఇది మిళితమై ఉంది. 9.61 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తొలిదశ లక్ష్యం.

★ పీబీ లింక్ ప్రాజెక్టు అంచనాల్లో అధికారులు ఈ విషయాన్ని పేర్కొనలేదు. ఉన్నతస్థాయి పరిశీలనలో దీన్ని గుర్తించి, తదనుగుణంగా ప్రాజెక్టు అంచనాల్లో మార్పులు చేశారు. ఇప్పటికే ఖర్చుచేసిన రూ.1,010 కోట్లు మినహాయించి పాలనామోదానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇందుకు ఆర్థికశాఖ అభ్యంతరాలకు సమాధానాలు సిద్ధం చేస్తున్నారు.

★ ఏ ఆర్థిక నమూనాలో ఈప్రాజెక్టు చేపట్టాలో తేల్చాల్సింది ఆర్థికశాఖే. హైబ్రిడ్ యాన్యుటీ నమూనాతో పాటు నిధులసమీకరణ మార్గాలపై ఆర్థికశాఖ కసరత్తు చేస్తోంది.

కమిటీ ఏర్పాటు.. పర్యవసానాలపై చర్చ

★ జులై 16న దిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో వివాదాల పరిష్కారానికి కమిటీ ఏర్పాటుకు అంగీకరించారు. కమిటీ సభ్యుల పేర్లు పంపాలని కేంద్ర జల్‌శక్తి శాఖ రాష్ట్రానికి లేఖ రాసింది. కమిటీ ఎజెండా అంశాలేంటి? వేటిపై చర్చించాలి? పరిష్కరించాల్సిన వివాదాలేంటి? అన్నది జల్‌శక్తిశాఖ ఎక్కడా ప్రస్తావించలేదు. ఆసమావేశం మినిట్స్ కూడా నమోదు చేయలేదు. ఈ కమిటీలో ఎవరిని నియమించాలి? కమిటీ ఏర్పడితే పర్యవసానాలేంటన్నది త్వరలో సీఎంతో జరిగే సమావేశంలో జలవనరుల శాఖ అధికారులు చర్చించనున్నారు. 2, 3 రోజుల్లో ఈ భేటీ ఉండవచ్చని తెలుస్తోంది.

★ మరోవైపు పీబీలింక్ ప్రీ ఫీజిబిలిటీ నివేదికపై కేంద్ర జలసంఘం సందేహాలకు రాష్ట్ర అధికారులు సమాధానమిచ్చారు. ఇతరత్రా సందేహాల నివృత్తికి సిద్ధమయ్యారు.

వాట్సప్, ఈమెయిళ్లలో దూషించారన్న ఆరోపణలకు

ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు

- అవి బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావు
- తెలంగాణ హైకోర్టు స్పష్టీకరణ

ఈనాడు, హైదరాబాద్: నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనలు, వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్లు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావని... వాటిలో కులం పేరుతో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదని తెలంగాణ హైకోర్టు తేల్చిచెప్పింది. చట్టం నిబంధనలతోపాటు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బహిరంగ ప్రదేశంలో ఘటన జరిగినపుడే ఎస్సీ, ఎస్టీ కేసు వర్తిస్తుందని, భార్యాభర్తల మధ్య నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు కొనసాగించడం న్యాయప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంది. విడాకులు తీసుకున్న తరువాత తనపై మాజీ భర్త కె.క్రాంతి కిరణ్ పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేయాలని కోరుతూ సికింద్రాబాద్‌కు చెందిన డి.నిరుపమ, ఆమె తండ్రి అనుపమబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ ఇటీవల విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది విమల్ వర్మ వాసిరెడ్డి వాదనలు వినిపిస్తూ మొదటి భర్త నుంచి విడిపోయిన నిరుపమ... కె.క్రాంతికిరణ్‌ను రెండో పెళ్లి చేసుకున్నారని తెలిపారు. అనంతరం అభిప్రాయ భేదాలు రావడంతో పరస్పర అంగీకారంతో విడాకులు పొందారన్నారు. వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్ల ఆధారంగా 10 నెలల తరువాత కె.క్రాంతికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిటిషనర్లపై కేసు నమోదైందని పేర్కొన్నారు. దంపతుల మధ్య వివాదంలో జరిగిన ఘటన అని.. అంతేకాకుండా వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్లు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావంటూ హితేశ్ వర్మ వర్సెస్ ఉత్తరాఖండ్ స్టేట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి... బహిరంగ ప్రదేశంలో దూషించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని, ప్రత్యక్షంగా చూసినట్లు స్వతంత్ర సాక్షులు కూడా ఎవరూ చెప్పలేదన్నారు. దాంపత్య వివాదంతో పాటు ప్రైవేటుగా ఇంట్లో జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసును కొనసాగించలేమని పేర్కొన్నారు. పిటిషనర్లపై కింది కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.

శ్రీకాంత్‌కు గతంలో వైకాపా నేతల సిఫార్సు లేఖలు

- చెవిరెడ్డి, కిలివేటి అప్పుడెలా ఇచ్చారు?
- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ విషయంలో వైకాపా నాయకత్వం, ఆ పార్టీ సోషల్ మీడియా తనపై దుష్ప్రచారం చేస్తున్నాయని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'శ్రీకాంత్‌కి పెరోల్ ఇవ్వాలని అతడి తండ్రి నా దగ్గరికి వస్తే లేఖ ఇచ్చా. జులై 16న నాతోపాటు గూడూరు ఎమ్మెల్యే సునీల్ ఇచ్చిన సిఫార్సు లేఖలను తిరస్కరిస్తూ అధికారులు సమాధానం ఇచ్చారు. అదే నెల 30న, అంటే 14రోజుల తర్వాత పెరోల్ మంజూరు చేశారు. దీనిపై విచారిస్తున్నామని హోం మంత్రి అనిత చెప్పారు. లేఖలు ఇవ్వడం తప్పని వైకాపా నాయకులు అంటున్నారు. మరి ఆ పార్టీ అధికారంలో ఉండగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కిలివేటి సంజీవయ్య ఇదే శ్రీకాంత్‌కి లేఖలు ఎలా ఇచ్చారు? వాటి ఆధారంగా అతడికి పెరోల్ ఇచ్చారు' అని గుర్తుచేశారు.

ఆర్థికాభివృద్ధి బాగుంటే.. ఆ స్థాయిలో ఆదాయమేది?

మాజీ సీఎం జగన్

ఈనాడు, అమరావతి: 'కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తున్నట్లుగా రాష్ట్రం ఆర్థికంగా 12.02% అభివృద్ధి సాధిస్తుంటే, ప్రభుత్వ వార్షికాదాయంలో 3.08% పెరుగుదల మాత్రమే ఎందుకు నమోదైంది?' అని మాజీ ముఖ్యమంత్రి జగన్ శనివారం 'ఎక్స్'లో చేసిన పోస్టులో ప్రశ్నించారు. 'మేం అధికారంలోకొస్తే రాష్ట్ర ఆదాయాన్ని చాలా వేగంగా పెంచడంతో పాటు, రుణాలు పెరగకుండా చూస్తామని ఎన్నికలప్పుడు కూటమిలోని పార్టీలు హామీనిచ్చాయి. కానీ, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా అస్తవ్యస్తంగా మారిందని కాగ్ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. గతేడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం(2025-26)లో పరిస్థితి మారుతుందని అంతా భావించారు. కానీ, ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో.. గత ఏడాది ఇదే సమయంతో పోల్చిచూస్తే, వస్తుసేవల పన్ను(జీఎస్టీ), అమ్మకం పన్నుల ఆదాయంలో తగ్గుదల కనిపిస్తోంది. 2023-24లో తొలి నాలుగు నెలల్లో వచ్చిన ఆదాయం కంటే ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ప్రభుత్వానికి ఆదాయం 2.39% మాత్రమే పెరిగింది' అని పేర్కొన్నారు.

అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ తొలగించలేదు

- పింఛన్లు తీసేశారంటూ వైకాపా అసత్యప్రచారం
- అమరావతిపై విషం చిమ్ముతూ ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీస్తున్నారు
- వైకాపా భూతాన్ని భూస్థాపితం చేయాల్సిందే
- పెద్దాపురం సభలో సీఎం చంద్రబాబు ధ్వజం



పెద్దాపురంలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న సీఎం



స్వచ్ఛతా ర్యాలీలో సీఎం చంద్రబాబు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే చినరాజప్ప, వైద్యులు తదితరులు

ఈనాడు- కాకినాడ, అమరావతి: అర్హులైన ఏ ఒక్కరి పింఛనునూ కూటమి ప్రభుత్వం తొలగించలేదని. . తొలగించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వంలో అనర్హులు, ఆ పార్టీ కార్యకర్తలకు తప్పుడు ధ్రువపత్రాలతో ఇచ్చిన పింఛన్లను తనిఖీ చేస్తుంటే.. పింఛన్లు తీసేశారంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో వైకాపాను ప్రజలు పాతాళానికి తొక్కేసినా.. అరుంధతి సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ వదల' అంటూ మళ్లీ బయటకొస్తున్నారన్నారు. వైకాపాను పూర్తిగా భూస్థాపితం చేయాల్సిందేనని ప్రజలకు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడం.. దాన్ని సాక్షితో పాటు అనుకూల మీడియాలో ప్రచారం చేయడమే వైకాపా పని. వైకాపా వారిది అనర్థ రాజకీయమైతే.. మనది అభివృద్ధి రాజకీయం. మనది సంక్షేమమైతే.. వారిది సంక్షోభం. మనది విజన్ రాజకీయం అయితే.. వాళ్లది క్రిమినల్ రాజకీయం' అని దుయ్యబట్టారు. ఫేక్ ప్రచారాలు, రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైకాపా పనిచేస్తోందని.. వాటిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. 2014 నుంచి వైకాపా చేసిన 10 దుష్ప్రచారాలంటూ చంద్రబాబు వీటిని ప్రస్తావించారు.

పింఛన్లపై తప్పుడు ప్రచారాలు

వైకాపా ప్రభుత్వంలో లక్షల మంది అనర్హులు, వైకాపా కార్యకర్తలకు తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు ఇచ్చేశారు. వీటిపై తనిఖీ జరుగుతుంటే.. నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఒక్క పింఛను కూడా తీయలేదు. అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ తొలగించం. అనర్హులవే తొలగిస్తాం.

బాబాయ్ హత్యతో రాజకీయ లబ్ధి

వైకాపా అధినేత జగన్ బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసు దేశంలోనే నేర రాజకీయాలకు ఓ కేస్ స్టడీ. ఆయన హత్యపై తప్పుడు ప్రచారాలు చేసి, 2019 ఎన్నికల్లో లబ్ధి పొందారు.

కోడికత్తి డ్రామా ఓ మిస్టరీ

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోడికత్తి డ్రామా ఎలా ఆడారో.. అధికారంలోకి వచ్చాక ఆ కేసు ఎటుపోయిందో గుర్తుతెచ్చుకోండి. దీన్ని ఓ మిస్టరీగా మార్చారు.

గులకరాయి దాడి అంటూ కట్టుకథలు

సీఎంగా ఉండి 'గులకరాయితో హత్యాయత్నం' అంటూ కట్టుకట్టుకొని జగన్ ఎన్నికల డ్రామా ఆడారు.

డయాఫ్రం వాల్ ధ్వంసం వారివల్లే

అసమర్థత, నిర్లక్ష్యం, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై.. ఆ నెపాన్ని మాపైకి నెట్టారు.

వృద్ధుల మరణానికి కారణం

2024 ఎన్నికల్లో ఈసీ.. వాలంటీర్లతో పింఛన్ల పంపిణీ వద్దంటే ఏకంగా ఇంటికెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికీ చంద్రబాబే కారణమంటూ సొంత మీడియాలో ఊదరగొట్టారు.

మార్ఫింగ్ వీడియోలతో మోసం

జనం తనకోసం ఎగబడుతున్నట్లుగా బిల్డప్ ఇస్తూ ప్రజల్ని జగన్ మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని మిక్స్ చేసి చూపించారు.

మునిగింది రాజధాని కాదు.. వైకాపా

రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైకాపా.. అమరావతి మునిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఈ ప్రయత్నంలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బ తీస్తోంది. రాజధాని మునగలేదు.. విషప్రచారంలో వైకాపా మునిగిపోయింది. రాజకీయంగానూ పూర్తిగా మునిగిపోతుంది.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దంటూ లేఖలు

అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం నుంచి కంపెనీల్ని తరిమేసిన వైకాపా పాలకులు.. ప్రతిపక్షంలోనూ ఆ కుట్రల్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఆయా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.

సింగయ్య మృతికి కారకులు

పరామర్శల పేరుతో రాజకీయ ఉనికి కోసం జగన్ యాత్రలు చేస్తున్నారు. ఈ యాత్రలో అమానుషంగా తన వాహనంతో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటికొచ్చే వరకు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు.

రంగా విగ్రహం పట్ల దుశ్చర్యకు పాల్పడ్డవారిని కఠినంగా శిక్షిస్తాం: సీఎం చంద్రబాబు

ఈనాడు- అమరావతి, న్యూస్‌టుడే- కలిదిండి: ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లోని దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహాలపట్ల శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. నిందితుల్ని వెంటనే గుర్తించాలని, నేతల విగ్రహాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడేవారికి బుద్ధి చెప్పాలని పోలీసుల్ని ఆదేశించారు.

రంగా అందరివాడు: ఎమ్మెల్యే కామినేని



ఐజీతో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామినేని

ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శనివారం ఉదయం కలిదిండి ప్రధాన కూడలికి చేరుకుని మాట్లాడారు. ఇద్దరు వ్యక్తులు ముఖాలకు ముసుగు వేసుకుని ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో ఆధారాలు లభించాయన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టేందుకే ఎవరో ఉద్దేశపూర్వకంగా ఈ పని చేశారన్నారు. దోషుల్ని త్వరగా పట్టుకోవాలని ఐజీతో ఫోన్‌లో మాట్లాడారు. రంగాను ఒక సామాజికవర్గం వ్యక్తిగా పరిగణించకూడదని, ఆయన అందరివాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రంగా విగ్రహానికి పాలాభిషేకం చేయడానికి ఆయన వెళ్లబోగా.. దోషులను పట్టుకుని వారితోనే పాలాభిషేకం చేయించాలని కొందరు పట్టుబట్టారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. అలాంటి దుర్మార్గులు రంగా విగ్రహాన్ని తాకడం సరికాదంటూ తానే పాలాభిషేకం చేశారు.

రెండుసార్లు హెచ్చరిస్తా... మూడోసారి చర్యలే

- సీనియర్లు బాగానే ఉన్నారు.. కొత్తగా ఎన్నికైనవారే పద్ధతి తప్పుతున్నారు: సీఎం చంద్రబాబు

ఈనాడు, అమరావతి: తెదేపా ఎమ్మెల్యేలు కొందరు ఇటీవల వివాదాస్పద ప్రవర్తనతో వార్తల్లోకి ఎక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. సీనియర్ ఎమ్మెల్యేలకు పార్టీ విధానాలు, క్రమశిక్షణ గురించి తెలుసు కాబట్టి పద్ధతిగా నడుచుకుంటున్నారని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా ఉండాల్సింది పోయి అక్కడక్కడ గాడి తప్పుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 35 మంది ఎమ్మెల్యేలను పిలిచి ముఖాముఖి మాట్లాడానని తెలిపారు. "గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలకు ఒకసారి పిలిచి పద్ధతి మార్చుకోవాలని చెబుతాను. తీరు మారకపోతే రెండోసారీ పిలిచి చెబుతాను. అప్పటికీ మారకపోతే మూడోసారి చెప్పడం ఉండదు. కఠినంగా వ్యవహరిస్తాను. అసలు రెండోసారి పిలవాలా వద్దా అన్నది వారి ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది" అని ఘాటుగా హెచ్చరించారు. శనివారం రాత్రి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో... పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు, కమిటీల ఎంపికపై నియమించిన త్రిసభ్య కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయం చెప్పారు. "కూటమి బాగుంటేనే ప్రజలూ బాగుంటారు. ప్రజాప్రతినిధులే తప్పులు చేయడం సరికాదు. సమన్వయకర్తలు, ఇన్‌ఛార్జి మంత్రులు ఈ విషయాన్ని ఎమ్మెల్యేలకు అర్థమయ్యేలా చెప్పండి" అని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబరు 6న అనంతపురంలో సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. "గెలిచాం. . అధికారంలో ఉన్నామని ధీమా వద్దు. వైకాపా తప్పుడు ప్రచారాలపై మౌనంగా ఉండొద్దు. ప్రజలకు వాస్తవాలు చెబుతూనే ఉండాలి" అని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. "సంక్షేమ పథకాలపై చర్చ జరగకూడదనేది వైకాపా ప్రధాన లక్ష్యం. కానీ చేసిన మంచిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

బలహీనుల్ని ఎంపిక చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి నష్టం: "పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేకదృష్టి సారించాం. మొహమాటాలకు పోయి డమ్మీలు, బలహీనుల్ని ఎంపిక చేస్తే ప్రభుత్వం, పార్టీ నష్టపోతాయి. పార్లమెంటరీ కమిటీల నియామకం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా జరగాలి. కమిటీల నియామకంలో సోషల్ రీఇంజినీరింగ్ జరగాలి. అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం కల్పించాలి. బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలి. కమిటీలు బలంగా, చురుగ్గా" ఉండాలి అని చంద్రబాబు తెలిపారు.

యువతకు అవకాశాలిస్తున్నాం: "తెదేపా సిద్ధాంతం చాలా బలమైంది. పార్టీని రీ ఆర్గనైజ్, రీస్ట్రక్చర్ చేశాం. యువతకు అవకాశాలిస్తున్నాం. అందుకే ఇన్నేళ్లుగా పార్టీ ప్రజాదరణ పొందుతోంది. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడికొచ్చామని, సవాళ్లు ఎదుర్కొని నిలబడ్డామని మర్చిపోవద్దు. అధికారంలో ఉన్నాం కదా అని అలసత్వం వద్దు. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేలా నేతల పనితీరు ఉండాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి. ప్రజలతో మమేకం కావాలి" అని నిర్దేశించారు.

ఏడాదిలోనే ఇన్ని పనులు గొప్ప ముందడుగు: 'వైకాపా ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసింది. అయినా వాటన్నింటినీ ఎదుర్కొని సంక్షేమం అమలుచేస్తున్నాం. అభివృద్ధి ఆగకుండా చూస్తున్నాం. సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేశాం. పథకాలు సకాలంలో అమలు కావడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రతి వర్గానికీ ఏదో ఒక లబ్ధి చేకూర్చాం. ఏడాదిలోనే ఇన్ని పనులు చేయడం గొప్ప ముందడుగు" అని తెలిపారు.

29న సీఎం విశాఖ పర్యటన

విశాఖపట్నం (వన్‌టౌన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 29న విశాఖపట్నం రానున్నారు. 29న ఉదయం 11 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. వెంటనే నోవోటెల్ హోటల్‌కు వెళ్లి అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పర్యాటక శాఖ ఆధ్వర్యంలో డబుల్‌డెక్కర్ బస్సుల్ని, వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. శాప్ ఆధ్వర్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే జాతీయ క్రీడా దినోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారు. అనంతరం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర అధికార భాషా సంఘం' నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు రావాల్సి ఉందని కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు.

సముద్రపు నాచుతో జీవనోపాధి కల్పన

- రెండు సంస్థలతో సెర్ప్ ఒప్పందాలు
- శ్రీకాకుళం జిల్లా మత్స్యకార మహిళలతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం



ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సెర్ప్ సీఈవో కరుణతో ఎంవోయూ కుదుర్చుకుంటున్న యూసీ సంస్థ ప్రతినిధులు

ఈనాడు, కాకినాడ: సముద్రపు నాచు (సీవీడ్) పెంపకంలో సాంకేతిక పరిజ్ఞానం, జీవనోపాధి కల్పించేలా రెండు సంస్థలతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) శనివారం ఒప్పందాలు చేసుకుంది. కాకినాడ జిల్లా పెద్దాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ (యూసీ), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్ (సిబా)తో ఎంవోయూలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సముద్రపు నాచు పెంపకం, వాటి ఉత్పత్తులతో మార్కెటింగ్‌లో మెలకువలపై ఈ సంస్థలు అవగాహన కల్పించనున్నాయి. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా మూలపొలంలో మత్స్యకార మహిళలు దీని పెంపకంలో పట్టు సాధించారు. వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దాపురం నుంచి వర్చువల్‌గా మాట్లాడారు. మత్స్యకార మహిళ అనిత మాట్లాడుతూ తాను 25 సెంట్లలో సీవీడ్ పెంచుతున్నానని.. కేజీ రూ.40 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. రూ.25 వేల పెట్టుబడి పోగా రూ.లక్ష ఆదాయం మిగులుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే మార్గం చూపించారని కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ జిల్లాలో సీవీడ్ పెంపకం ఉపయోగాలను వివరించారు.

భాజపా వ్యతిరేకులను బెదిరించడానికే కొత్త చట్టం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ధ్వజం
- ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభం





చెప్పులపైనా పన్ను పెంచారంటూ చెప్పు చూపుతున్న నారాయణ ★ సభకు హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు

ఈనాడు, ఒంగోలు: భాజపాకు వ్యతిరేకంగా ఉన్న ముఖ్యమంత్రులను బెదిరించడానికే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ప్రజాప్రతినిధులు జైలుపాలైతే పదవీచ్యుతులను చేయడం దుర్మార్గమన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలులో శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఒంగోలు కలెక్టరేట్ నుంచి సభా ప్రాంగణం వరకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత పార్టీ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం సభలో నారాయణ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న ఉద్యోగులను తొలగిస్తోందని విమర్శించారు. రూ.లక్షల కోట్ల జీఎస్టీ వసూలు చేశామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి నుంచి డబ్బులు లాక్కుని కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తోందన్నారు. చెప్పులపై ఐదు శాతం ఉన్న పన్నును 12 నుంచి 18 శాతానికి పెంచి సామాన్య పేదలను దోచుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు, పవన్, జగన్ కేంద్రానికి సాగిలపడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికే పలాసలో పోర్టు నిర్మాణానికి 6 వేల ఎకరాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. అమరావతి నిర్మాణానికి మరో 45 వేల ఎకరాలు తీసుకుంటామని చెబుతున్నారని, లక్ష ఎకరాల్లో రాజధాని ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు విషయంలో సీఎం చంద్రబాబు తప్పు చేస్తున్నారని మండిపడ్డారు. అటవీశాఖాధికారులను కొట్టడం దారుణమని, దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని విమర్శించారు.

ఆతిథ్య రంగ సేవలపై జీఎస్టీ తగ్గించాలి

స్టార్ హోటళ్ల అసోసియేషన్

ఈనాడు, అమరావతి: ప్రస్తుతం ఆతిథ్య రంగంలోని సేవలపై విధిస్తున్న 12-18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించేలా చూడాలని సీఎం చంద్రబాబుకు రాష్ట్ర స్టార్ హోటళ్ల అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రం తరఫున ప్రతిపాదించి పన్ను తగ్గించేలా కేంద్రాన్ని ఒప్పించాలని కోరింది. శనివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును రాష్ట్ర స్టార్ హోటళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి కలిసి వినతిపత్రం సమర్పించారు. హోటళ్లు, వాటికి అనుబంధంగా ఉన్న వ్యాపార సంస్థల సేవలపై జీఎస్టీ తగ్గింపు ద్వారా పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.

పొత్తిళ్లలో శిశువును గొంతుకోసి చంపిన తల్లి

శివమొగ్గ, న్యూస్‌టుడే: కన్నతల్లే తన శిశువును కర్కశంగా చంపేసింది. వద్దనుకున్నా పుట్టడంతో తనకు తానే కాన్పు చేసుకుని, బిడ్డను బ్లేడుతో గొంతు కోసి హతమార్చి.. మరుగుదొడ్లో పడేసింది! ఈ ఘాతుకానికి పాల్పడిన శైలను కర్ణాటకలోని శివమొగ్గ నగరం దొడ్డపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దావణగెరె జిల్లా హొన్నాళి తాలూకా తిమ్లాపురకు చెందిన శైల.. ఆగస్టు 16న శివమొగ్గ జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రి మరుగుదొడ్డికి వెళ్లినప్పుడే ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అక్కడే గొంతు కోసి హత్య చేసింది. మరుగుదొడ్లో రక్తం, బిడ్డ శరీర భాగాలు, పేగు తాడు కనిపించడంతో సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు విచారణ చేపట్టి, శైలే ఈ పని చేసిందని శనివారం తేల్చారు. తనకు ఇప్పటికే ఇద్దరు బిడ్డలు ఉన్నారని, కు. ని. శస్త్రచికిత్స చేయించుకున్నా తాను గర్భవతిని అయ్యానని చెప్పింది. ఆ విషయాన్ని కుటుంబసభ్యుల వద్ద దాచిపెట్టానని తెలిపింది. ఆసుపత్రిలో తన మరదలు ప్రసవానికి చేరితే ఆమెను చూసేందుకు వచ్చినప్పుడు తనకు పురిటినొప్పులు వచ్చాయని.. ఆ సమయంలో కడుపునొప్పి అని చికిత్సకు చేరి బిడ్డకు జన్మనిచ్చానని తెలిపింది. బిడ్డ వద్దనుకుని హత్య చేశానని అంగీకరించింది. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు ఆమెను కేంద్ర కారాగారంలోని ఆసుపత్రిలో చేర్పించారు.

ఆలయ ప్రాంగణంలో అక్రమంగా కల్యాణ మండపం

- మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి నిర్వాకం
- స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖ అధికారులు



ప్రథమనంది ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి నిర్మించిన కల్యాణ మండపం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నవనందుల ఆలయాల్లో ఒకటైన నంద్యాలలోని ప్రథమనంది ఆలయ ప్రాంగణంలో వైకాపా నేత, మాజీమంత్రి శిల్పా మోహన్‌రెడ్డి.. అనుమతులు తీసుకోకుండా నిర్మించిన కల్యాణమండపాన్ని ఆలయ ఈఓ రామానుజం స్వాధీనం చేసుకున్నారు. 2008లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి దేవాదాయ శాఖ అనుమతులు లేకుండానే ప్రథమనంది ఆలయం వెనుక 60 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి కల్యాణమండపం పనులు ప్రారంభించారు. 2009లో గృహనిర్మాణ శాఖ మంత్రి అయ్యారు. 2010లో నిర్మాణపనులు పూర్తవగా.. మరో ఐదుగురు మంత్రులను నంద్యాలకు పిలిపించి ఆర్భాటంగా ప్రారంభించారు. దానికి వైఎస్సార్ కల్యాణమండపంగా పేరు పెట్టారు. నిర్మాణదాతగా తన పేరు వేయించుకున్నారు. కల్యాణ మండపాన్ని గత 15 ఏళ్లుగా వివాహాలు, వేడుకలు, సభలు, సమావేశాలకు అద్దెకు ఇస్తున్నారు. దేవాదాయ శాఖకు గానీ.. ప్రథమ నంది ఆలయానికి గానీ ఒక్క పైసా చెల్లించలేదు. దీనిపై 2019లో దేవాదాయ శాఖ నోటీసులిచ్చింది. దీంతో అప్పటి ప్రథమనంది దేవస్థానం ఛైర్మన్ అరవింద ప్రసాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అప్పటి నుంచి కోర్టులో కేసు నడుస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అరవింద ప్రసాద్ వైకాపా నుంచి తెదేపాలో చేరారు. అనంతరం కోర్టుకేసును విరమించుకున్నారు. మండపాన్ని తమకు స్వాధీనం చేయాలని దేవాదాయ శాఖ అధికారులు శిల్పా కుటుంబాన్ని కోరారు. కానీ వారు కోర్టును ఆశ్రయించారు. ముందుగా అద్దె చెల్లించాల్సిందేనని ఈ ఏడాది ఏప్రిల్‌లో న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. నెలకు రూ.25వేల అద్దె చెల్లించాలని, ఫ్లవర్ డెకరేషన్ తదితర సామగ్రికి వేలం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. దీనికి శిల్పా కుటుంబం అంగీకరించకపోగా రూ.10 వేల అద్దె చెల్లిస్తామని.. మిగతావన్నీ తమకే అప్పగించాలని పేర్కొంది. అప్పటినుంచి రెండుసార్లు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ఈవో రామానుజం తమ సిబ్బందితో శనివారం మండపాన్ని స్వాధీనం చేసుకున్నారు.

EENADU Vol: 52, Issue: 15 | Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao

వసుంధర

vasundhara@eenadu.in



ఒకప్పుడు అమ్మాయిలు సైకిల్ నేర్చుకుంటానంటేనే నీ వల్ల కాదనేవారు... తర్వాత బైక్ నడుపుతుంటే మగరాయుడంటూ హేళన చేసేవారు. అలాగని చాలామంది మహిళలు అక్కడితో ఆగిపోలేదు. కాలక్రమంలో కారు, ఆటో, బస్సు... వంటి వాటిమీదా దూసుకుపోతున్నారు. అలాంటివారిలో తాళ్లూరు మండలం తురకపాలెం మగువల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సుమారు 20 మంది మహిళలు జీవనోపాధికోసం ట్రాక్టర్లను అవలీలగా నడిపేస్తున్నారు.

ఆ ఊళ్లో... ట్రాక్టర్లూ నడిపేస్తున్నారు!

అది ప్రకాశం జిల్లాలోని తురకపాలెం. మహిళా సాధికారత అంటే వైట్ కాలర్ ఉద్యోగాల్లోనూ, బోర్డు స్థానాల్లో మాత్రమే కనిపించడం కాదనుకున్నారేమో! ఆ ఊళ్లోకి అడుగు పెట్టగానే ట్రాక్టర్లపై దూసుకెళ్లే మహిళలు చాలామందే కనిపిస్తారు. అలాగని ఒకరో ఇద్దరో అలా సరదాగా నేర్చుకుంటున్నారేమో అనుకునేరు. అక్కడ ఇరవైమంది మహిళలు ట్రాక్టర్లు నడపుతున్నారు. అది వారి దినచర్య. వాళ్లలో కొందరు వాటిపై వెళ్లి పశువులకు మేత కోసుకొస్తుంటే, ఇంకొందరు దుక్కి దున్నడానికీ, ఎరువులు తేవడానికీ... వెళ్తుంటారు. నిజానికి ఈ దృశ్యం మనకి కొత్తగా అనిపించినా... వాళ్లంతా దాన్ని చాలా సాధారణంగా తీసుకుంటారు. ఎందుకంటే ఈ గ్రామంలో ఎక్కువగా సన్న, చిన్నకారు కుటుంబాలే ఉన్నాయి. వీళ్లంతా వ్యవసాయం, అనుబంధంగా పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారే. భార్యాభర్తలు ఇద్దరూ కష్టపడితేనే కానీ, నిలదొక్కుకోలేం అన్న ఆలోచనతో ఒకరిని చూసి మరొకరు స్ఫూర్తిని పొంది ఈ పని చేస్తున్నారట.

పన్నెండేళ్ల క్రితం మొదలు...

ఆ గ్రామానికి చెందిన కుమ్మిత నాగమల్లీశ్వరి తొలిసారిగా ట్రాక్టరు నడిపి ఇతరులకు మార్గదర్శకం అయ్యారు. దాదాపు పన్నెండు సంవత్సరాలకు పైగా ఆమె కుటుంబ అవసరాల కోసం ట్రాక్టరు నడుపుతున్నారట. 'అవసరం ఏ పనైనా నేర్పిస్తుంది. చిన్నప్పటి నుంచీ నాకు బాగా చదువుకోవాలన్న కోరిక. అమ్మానాన్నలు సోము వెంకటరెడ్డి, సుబ్బాయమ్మలు వ్యవసాయం చేసేవారు. వారికి మేం నలుగురం సంతానం, అందులోనూ ముగ్గురం ఆడపిల్లలమే కావడంతో మమ్మల్ని చదివించడం నాన్న స్థోమతకు మించిన పనైంది. దాంతో అక్కను, తమ్ముడిని బడిలో చేర్చారు. చెల్లి చిన్నది కావడం, పనులకు సాయంగా ఉంటానని భావించి నన్ను చదివించడానికి ఇష్టపడలేదు. అయినా, నేను పట్టు వదలక ఐదువరకూ చదువుకున్నా. తర్వాత కొనసాగించలేకపోయా. పొలంలో నాన్నతోపాటు పనికి వెళ్లేదాన్ని. చేదోడు వాదోడుగా ఉంటున్నానని భావించి ట్రాక్టర్ నడపడం నేర్పించారు. దాంతో అప్పటి నుంచి దాన్ని కొనసాగిస్తున్నా. పెళ్లయ్యాక మావారు వెంకటరెడ్డి అభ్యంతర పెట్టలేదు. పైగా తను అందుబాటులో లేకపోయినా నేను పనులు చక్కబెట్టుకునేలా ప్రోత్సహించారు. సాగు లాభసాటి కాకపోవడంతో పాడిపైనే ఎక్కువగా ఆధారపడుతుంటాం. దాంతో రోజూ దానికి పచ్చగడ్డి కోసుకురావడం, వ్యవసాయపనులు మొదలయ్యాక దమ్ము చేయడం, దుక్కి దున్నడం వంటివన్నీ చేస్తుంటా. మొదట్లో కొందరు మగరాయుడిలా చేస్తోంది అంటూ వెనక గుసగుసలాడారు. తర్వాత్తర్వాత అవసరాన్ని గుర్తించి మరికొందరు ఆడవాళ్లు నన్ను స్ఫూర్తిగా తీసుకుని నేర్చుకోవడానికి ముందుకొచ్చారు' అంటారామె. అరుణ, కళావతి, అశ్విని, రమణమ్మ, రమాదేవి, పెదనాగమ్మ, మల్లీశ్వరి, రాజేశ్వరి, మనీషారెడ్డి, పూజిత, రమాదేవి... ఇలా సుమారు ఇరవైమందికి పైగా స్త్రీలు ట్రాక్టర్లు నడిపేస్తున్నారు. దీని వల్ల వ్యవసాయ పనుల సీజన్‌లో డ్రైవర్లు దొరక్కపోవడం, పశువులకు గడ్డి తీసుకురావాల్సిన సమయంలో ఇంటి యజమాని అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను చూసి తామంతా స్వయంగా ట్రాక్టర్లు నడపడం నేర్చుకున్నామంటారు వీరంతా. మంచి ఆలోచనే కదూ!

– సీహెచ్.రామాంజనేయులు, తాళ్లూరు





ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త మరొకర్ని ఇష్టపడుతున్నాడని తెలిసి తట్టుకోలేకపోయింది. అతనితో గొడవపడి కోపంగా బయల్దేరింది. ఆమె కారు వాళ్ల ఇంటికి సమీపంలోని చెరువు దగ్గరున్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఆ తరవాత ఆమె అదృశ్యమైంది...

ఆమె మాయమైంది!

నమ్మలేని నిజం!

ఆమె ఆకస్మిక అదృశ్యం దేశవ్యాప్త అన్వేషణకు దారితీసింది. పోలీసు అధికారులు, షెర్లాక్‌హోమ్స్ డిటెక్టివ్ రచయిత కోనన్‌డోయల్‌తో సహా వెయ్యికి పైగా స్వచ్ఛంద సేవకులు అంతటా వెతికారు. ఎన్నో రివార్డులు ప్రకటించారు. న్యూయార్క్ టైమ్స్ సహా ప్రముఖ వార్తాపత్రికలన్నీ మొదటి పేజీ కథనాలు రాశాయి. భర్త ఏదో చేసి ఉంటాడన్న అనుమానంతో చెరువుల్నీ అడవుల్నీ జల్లెడ పట్టారు. స్కాట్లాండ్ యార్డ్ నుంచి డిటెక్టివ్‌ల్ని పిలిపించారు. పదకొండు రోజుల తరవాత... హారోగేట్‌లోని ఓ హోటల్ గదిలో ఆమెని గుర్తించారు. ఎవరెంత ప్రశ్నించినా సమాధానం లేదు. ఎవరెంత అడిగినా తనకేం గుర్తులేదని చెప్పింది.

ఇంతకీ ఈ సంఘటన ఎవరి జీవితంలోనో తెలుసా... ఆగాథ మేరీ క్లారిస్సా క్రిస్టీ. ఇంగ్లండ్‌కి చెందిన ప్రముఖ డిటెక్టివ్ నవలా రచయిత్రి. అడుగడుగునా ఉత్కంఠ, ఒళ్లు గగుర్పొడిచే సస్పెన్స్‌తో కూడిన రచనా సామర్థ్యం ఆమె సొంతం. అందుకే క్రైమ్ ఆఫ్ క్రైమ్, మిస్టరీ క్వీన్ అని పిలిచేవారు. ఆమె రాసిన 'ది మౌస్ ట్రాప్' నాటకం 1952 నుంచి 2020 మార్చి వరకూ లండన్‌లో ప్రదర్శితమవుతూనే ఉంది. కోవిడ్ వల్ల మధ్యలో కొన్నాళ్లు ఆగినా 2021లో తిరిగి ప్రారంభమైందంటే ఆమె రచనలపట్ల ఉన్న క్రేజ్ తెలియడం లేదూ. అందుకే ఆమె అదృశ్యంపైనా నేటికీ ఎన్నో అనుమానాలు...

భర్తతో వచ్చిన మనస్పర్థలు, తల్లి మరణంతో డిప్రెషన్‌కి గురై కారుని ఢీకొట్టి ఆత్మహత్య చేసుకోవాలనుకుందని, ఎవరో అనుకున్న హోటల్‌లో చేరి ఉంటారని, కాదు, ఇదంతా పబ్లిసిటీ స్టంట్ అని, భర్తమీద ప్రతీకార చర్య అనీ నవలల్లోని పాత్రలకోసం కావాలనే ఇలా చేసిందనీ... ఇలా ఎన్నెన్నో ఊహాగానాలు...

కారణమేదైనా ఈ ఘటనతో ఆమె రచనలకి మరింత క్రేజ్ వచ్చింది. ఇది జరిగిన రెండేళ్లకి భర్త నుంచి విడాకులు తీసుకుంది. దానినుంచి కోలుకున్నాక తిరిగి రచనలు ప్రారంభించింది. కొన్నాళ్లకు ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త మాక్స్ మల్లోవాన్‌ను వివాహం చేసుకుంది, మరెన్నో రచనలు చేసింది.

అప్పుడు జరిగిందన్నది మాత్రం నేటికీ రహస్యమే. ఈ సంఘటన గురించి ఆటోబయోగ్రఫీలోనూ ప్రస్తావించలేదు.

అసలేం జరిగి ఉండొచ్చు?!

గొడవపడ్డ రోజు ఆమె కారును వదిలి, ఎలాగో స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. అక్కడి నుంచి రైల్లో హారోగేట్‌కు చేరుకుని, నీల్ (భర్త ప్రేమించిన ఆర్చీ నాన్సీ నీల్‌లోని చివరి పేరు)అనే పేరుతో ఓ హోటల్‌లో దిగింది. పదకొండు రోజులకి హోటల్ గదిలో ఉన్న ఆమెను ఓ ఇద్దరు వ్యక్తులు గుర్తించారు. అయితే ఆ సమయంలో ఎవరేం అడిగినా ఏమీ చెప్పలేకపోయింది, నాకేం గుర్తు లేదనే చెప్పింది క్రిస్టీ. తరవాత తన రొటీన్‌లో పడిపోయింది.

అయితే, కొన్నాళ్లకు ఒక పత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాత్రం 'అప్పుడు తీవ్ర ఆందోళనలో ఉన్నానని ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా'నని చెప్పిందట. 'బహుశా ప్రమాదం నుంచి బయటపడ్డాక 'ఫ్యూగ్' అనే అరుదైన మానసిక స్థితికి లోనై ఉండొచ్చు. తీవ్రమైన మానసిక క్షోభ, గందరగోళానికి గురయినవాళ్లు తమ ఉనికిని మర్చిపోతారు. సాధారణ పనులు చేస్తారు కానీ పేరేంటో కూడా చెప్పలేరు. అందుకే ఆ మారు పేరు. భరించలేని బాధతో మెదడు వాస్తవికత నుంచి మనల్ని మనం రక్షించుకునే మార్గమే ఈ స్థితి' అని కొందరు సైకాలజిస్టులు పేర్కొన్నారు.

మొత్తమ్మీద ఏం జరిగిందనే దానిమీద నేటికీ స్పష్టత లేకపోవడంతో ఆమె జీవితంలోని ఆ పదకొండు రోజులు ఓ మిస్టరీగానే మిగిలిపోయాయి. వింతేమిటంటే... దాదాపు వందేళ్ల క్రితం... 1926లో జరిగిన ఈ సంఘటన ఆధారంగా 70లోనే కాదు, గత ఆరేళ్లలో ఆగాథ అండ్ ది ట్రూత్ ఆఫ్ మర్డర్, కర్స్ ఆఫ్ ఇష్తార్, మిస్టరీ మర్డర్స్ పేర్లతో వచ్చిన సినిమాలు రావడం మాత్రం నమ్మదగ్గ నిజం!

అవాంఛిత రోమాలు తగ్గేదెలా?

? నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. నా ముఖం మీద అవాంఛిత రోమాలు వస్తున్నాయి. వాటిని త్రెడింగ్, వ్యాక్సింగ్ చేయించుకోవచ్చని నా స్నేహితులు చెబుతున్నారు. అమ్మేమో వాటిని ఒకసారి తీస్తే మళ్లీ మళ్లీ వస్తాయి. మరింత దట్టంగానూ మారతాయి వద్దు అంటోంది. ఇప్పుడు అవి తగ్గాలంటే నేనేం చేయాలి?

- నిషిత, విజయవాడ

● అవాంఛిత రోమాలు ఎందుకు వస్తాయన్న విషయం ముందు అర్థం చేసుకోవాలి. ఇవి కొందరిలో వంశపారంపర్యంగా వస్తే... మరికొందరిలో హార్మోన్ల అసమతౌల్యత, పీసీఓడీ/పీసీఓఎస్, అడ్రినల్ ట్యూమర్స్ వంటి కారణాల వల్ల రావొచ్చు. ఇవి సాధారణంగా పెదాలు, గడ్డం, చెంపల మీద ఎక్కువగా వస్తుంటాయి. మీరు వీటిని తొలగించుకోవడానికి బ్యూటీ పార్లర్లకు వెళ్లడం కంటే... గైనకాలజిస్టు, డెర్మటాలజిస్ట్ దగ్గరకి వెళ్లండి. వారు మీకు హార్మోన్ల అసమతౌల్యత ఉందేమో పరీక్ష చేసి నిర్ధరిస్తారు. తర్వాత దానికి తగిన చికిత్స సూచిస్తారు. అప్పుడు తాత్కాలికంగా చాలు అనుకుంటే త్రెడింగ్, వ్యాక్సింగ్, షేవింగ్ పద్ధతుల్లో తొలగించొచ్చు. అయితే, ఇవి కొందరిలో వైరల్ వార్ట్స్, బ్యాక్టీరియల్ ఫాలిక్యులైటిస్ వంటివాటికి కారణమవుతాయి. అదే శాశ్వతంగా చేయాలనుకుంటే మీ పరిస్థితిని బట్టి... పలు దశల్లో ఎలక్ట్రాలసిస్, లేజర్ పద్ధతుల్లో చేస్తారు. లేజర్‌లోనూ చాలా రకాలు ఉన్నాయి. వెంట్రుక మూలాల్ని తిరిగి మొలకెత్తకుండా చికిత్స చేస్తారు. సరైన నిర్ణయం తీసుకోండి.

డియర్ వసుంధర

డా. పి.ఎల్.చంద్రావతి
డెర్మటాలజిస్ట్



ప్రపంచాన్ని మార్చడానికి మహిళలకు ప్రత్యేకంగా మ్యాజిక్ నేర్చుకోవాల్సిన అవసరం లేదు. అందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలు మనలో సహజంగానే ఉన్నాయి. మనం అద్భుతంగా ఊహించగలం.

- జె.కె.రౌలింగ్, రచయిత

మైక్రోఫైబర్... జాగ్రత్తగా!



తడిని ఇట్టే పీల్చేసుకుంటుంది... జిడ్డుని వదలగొడుతుంది. సులువుగా శుభ్రం చేయొచ్చు... వంటి కారణాలతో వంటింట్లో మైక్రోఫైబర్ క్లాత్‌ల వినియోగం పెరిగింది. పైగా ఎక్కువ కాలం మన్నుతాయి. రీయూజ్ చేసుకోవచ్చు కూడా... అందుకే, మహిళలు వీటిని వాడటానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. చిన్న, సన్నటి ఫైబర్స్‌తో వీటిని తయారు చేస్తారు. కిటికీలు, అద్దాలు, గాజు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వంటగది, చెక్కఫర్నిచర్... వంటివాటికోసం ఈ మైక్రోఫైబర్ క్లీనింగ్ క్లాత్‌లను వినియోగించొచ్చు. ఇవి గీతలు పడకుండా చేయడమే కాదు, దుమ్ము, ధూళితో పాటు గ్రీజు మరకల్నీ త్వరగా వదిలిస్తాయి. తడి, పొడి... రకాలుగా దీన్ని ఉపయోగించొచ్చు. అయితే, ఆ తర్వాత వాటిని సరిగా ఉతక్కపోతే మాత్రం బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఉందట. అందుకే, పని అయ్యాక ప్రతిసారీ వేడి నీళ్లల్లో కాస్త వంటసోడా వేసి వాష్ చేయండి. అయితే, వేరే వస్త్రాలతో వీటిని కలపొద్దు. అలానే కఠిన రసాయనాలతో కాకుండా సహజ క్లీనర్లతో శుభ్రం చేయడం వల్ల మైక్రోప్లాస్టిక్‌ని విడుదల చేయకుండా అడ్డుకోవచ్చు.

తండ్రి రాజు. ఆయనకు వారసురాలిగా రాణి అయ్యిందామె. రోజూ ఉదయాన్నే తన సైన్యాన్ని వెంటబెట్టుకుని బయల్దేరుతుందామె. ఇంతకీ ఇది ఏ రాజ్యం సంగతో కాదు. అడవిని కాపాడుతున్న మున్‌మునీ పాయెంగ్ కథ!

మున్‌మునీ... అడవికి రాణి!



గడ్డిలో పరిగెడుతూ తూనీగలతో ఆడటం... వరదల దాటికి చెట్లన్నీ కొట్టుకుపోతే అడవి జంతువులొస్తాయని ప్రాణభయంతో బతకడం... రెండూ మున్‌మునీకి పరిచయమే. అప్పుడు నాన్న చెప్పిన 'ప్రతి చెట్టూ ఓ రక్షణ కవచమే, మనకు బంధువే' అన్నమాట ఆమె మనసులో నాటుకుపోయింది. అందుకే వాటిని బంధువుల్లా భావిస్తుంది. వాటిని రక్షించాలని కంకణం కట్టుకుంది మున్‌మునీ పాయెంగ్. ఈమెది అసోంలోని మజులీ. తండ్రి జాదవ్ పాయెంగ్‌కి 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పేరు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. 1300 ఎకరాల బీడుభూమిని అడవిగా మార్చిన ఘనత ఆయనది. ఆయన్ని చూస్తూ పెరిగిన మున్‌మునీ కూడా తండ్రి బాటలోనే నడుస్తోంది.

'సెయుజ్ డోరోనీ' (పచ్చని భూమి అనర్థం) పేరుతో ఓ సంస్థని స్థాపించి ఓ బృందాన్ని నడిపిస్తోంది. మహిళలు, పిల్లలు, యువత అందరూ దీనిలో భాగమే. రోజూ ఉదయాన్నే మొక్కలు, భోజనం సంచుల్లో సర్దుకుని ఓ చిన్ని పడవలో బయల్దేరుతుంది మున్‌మునీ. వరదల కారణంగా కొట్టుకుపోయిన మొక్కల స్థానంలో వాటిని నాటుతుంది, నాటిస్తోంది. ఆమె లక్ష్యం రోజుకు మూడు వేల మొక్కలు. 2022లో ప్రారంభమైన ఈ ప్రయాణం నిర్విఘ్నంగా కొనసాగిస్తోంది 25ఏళ్ల మున్‌మునీ. అలాగని ఏవి పడితే అవి నాటదు. స్థానిక రకాలనే ఎంచుకుంటుంది. నర్సరీల్లో వాటిని పెంచి, ఆపై నాటడానికి తీసుకెళ్తుంది. రెండేళ్లలోనే పది లక్షలకు పైగా మొక్కలు నాటించింది. స్థానికులు ఆమెను ప్రేమగా 'ఫారెస్ట్ క్వీన్' అని పిలుచుకుంటారు. 'ఈ భూమిని పచ్చదనంతో నింపాలి, అందరికీ ప్రాణవాయువు అందించాలన్నది నాన్న కోరిక. ఆయన వారసురాలిగా దాన్ని కొనసాగిస్తున్నా. వరదలొచ్చి భూమి కొట్టుకుపోవడం, దాంతో ఏనుగులు ఊళ్లల్లోకి రావడం, జనాలపై దాడి చేయడం వంటివి ఎన్నోసార్లు చూశా. ఎవరో వచ్చి పరిస్థితిని బాగుచేస్తారని కూర్చుంటే ఎలా? అందుకే మొక్కలు పెంచే బాధ్యత తీసుకున్నా. చిన్నపిల్లల్నీ భాగస్వాములను చేస్తున్నా. దీంతో తరవాతి తరాలకు విత్తనాలు సేకరించడం, మొక్కలు నాటడం వంటివి తెలుస్తాయి. వాళ్లూ అడవులను సృష్టించాలని కాదు, కనీసం చుట్టుపక్కల ప్రాంతాన్నైనా పచ్చదనంతో నింపుతారనే ఆశ' అంటోన్న మున్‌మునీ 'యంగ్ నేచురలిస్ట్' పురస్కారాన్నీ అందుకుంది.

వసుంధర పేజీపై మీ అభిప్రాయాలు, సలహాలు, నిపుణులకు ప్రశ్నలు... ఇలా మాతో ఏది పంచుకోవాలన్నా 9154091911కు వాట్సాప్, టెలిగ్రాంల ద్వారా పంపవచ్చు.

రైతు కూలీ ఇంట్లో... కొలువుల లక్ష్మి



మారుమూల గ్రామం.. సరైన రహదారీ లేని ప్రాంతం.. 20 ఏళ్లలో గ్రామంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగమూ రాలేదు. అలాంటిది ఏకంగా మూడు ఉపాధ్యాయ, ఒక సివిల్ పోలీసు ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు... రామలక్ష్మి.

విజయనగరం జిల్లా మెంటాడ మండలంలోని కుంటినవలస గ్రామం రామలక్ష్మిది. అమ్మానాన్నలు పెదిరెడ్ల అప్పారావు, బంగారమ్మలకు సెంటు భూమి కూడా లేదు. దీంతో వ్యవసాయ కూలీపనులు చేసేవారు. తాము చదువుకోకపోయినా పిల్లలు మాత్రం బాగా చదువుకోవాలని కోరుకున్నారు. వాళ్ల ఉన్నతంగా ఎదిగితే చూడాలని కష్టపడి రామలక్ష్మినీ ఆమె సోదరుడినీ చదివించారు. వాళ్ల ఆశయాలకు అనుగుణంగానే రామలక్ష్మి కష్టపడి చదివి, చిన్నతనం నుంచి అన్నితరగతుల్లో ప్రతిభ చూపారు. డిగ్రీ, ఆపై బీఈడీ పూర్తిచేసి... 2018లో ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కొలువు కోసం డీఎస్సీ పరీక్ష రాశారు. అప్పట్లో 61వ ర్యాంకు వచ్చింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్ అనంతరం ప్రభుత్వం జీవో 63 విడుదలతో ఉద్యోగం పొందలేకపోయారు. 2021లో మాదిరెడ్డి మోహన్‌తో వివాహం జరిగాకా తన ప్రయత్నం ఆపలేదు. 2021-23లో బీఈడీలో మేథ్స్, ఫిజిక్స్ పూర్తి చేశారు. 2024లో మెగాడీఎస్సీ రాశారు. ఈసారి మూడు విభాగాల్లో.. ఎస్‌జీటీ (జిల్లాలో 4వ ర్యాంకు), స్కూల్ అసిస్టెంట్ (మూడో ర్యాంకు), టీజీటీ (రెండో ర్యాంకు) కొలువులు సాధించారు. ఆమె ఏపీ కానిస్టేబుల్ కొలువునీ దక్కించుకున్నారు. 'ఇది నా కొన్నేళ్ల కల. మా నాన్న చదువుకోలేదు. మేమూ తనలా మిగిలిపోకూడదని బాగా చదివించారు. నన్ను ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా చూడాలన్నది ఆయన కోరిక. మా గ్రామంలో 20 ఏళ్లుగా ఎవరూ గవర్నమెంట్ టీచర్‌గా కొలువు సాధించలేదు. ఇప్పుడు నాకు ఒకేసారి ఇన్ని ఉద్యోగాలు రావడం ఆనందంగా ఉంది. నాన్న కోరిక నెరవేర్చా. వీటిల్లో స్కూల్ అసిస్టెంట్ కొలువును ఎంచుకోవాలి అనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు రామలక్ష్మి.

– వానపల్లి తవుడుబాబు, విజయనగరం

బంగారం - వెండి

23న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,03,430	92,550	1,19,834
విజయవాడ	1,00,330	93,150	1,19,900
ప్రొద్దుటూరు	1,01,750	93,610	1,18,500
రాజమహేంద్రవరం	1,01,620	93,150	1,30,000
విశాఖపట్నం	1,01,250	93,150	1,25,000
తమిళనాడు	-----	93,150	1,30,000

కిడ్స్ కార్నర్



సీలింగ్‌లో... విజ్ఞానం... వినోదం!

పిల్లల గదిలో ఉంచే వస్తువులేవైనా... విజ్ఞానంతోపాటు వినోదం కూడా పంచితే బాగుంటుందని ఆలోచించని అమ్మలు ఉండరేమో కదా..! అందుకే వాళ్ల గదిలోకి ఏది తేవాలన్నా... ఒకటికి రెండుసార్లు ఆలోచించి వాళ్లకి అన్ని విధాలా ఉపయోగం అనుకున్నప్పుడే ఆ వస్తువుల్ని ఇంటికి తీసుకువస్తారు. అలాంటి వాటిల్లో స్పేస్, రాకెట్ సైన్స్ థీమ్స్ కూడా ఒకటి. వీటితో గోడల నుంచీ మూలల వరకూ ప్రతిదీ ఈ థీమ్స్‌లోనే అలంకరించి... పిల్లల కలలకు రెక్కలు తొడుగుతుంటారు. ఇప్పుడొస్తున్న ఈ హెలికాప్టర్లు, విమానాల సీలింగ్ థీమ్స్ కూడా ఈ కోవకు చెందినవే. గగనతలంలో విహరించాలనే మీ చిన్నారి కోరికకు మరింత బలం చేకూరుస్తాయివి. పైగా వీటిలోనే లైట్లు, ఫ్యాన్లు ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అంటే అందానికి అందం, సౌలభ్యం కూడా. కొన్నింటిలో బ్లూటూత్ సౌకర్యమూ ఉంది. పైగా అవసరమైతే దీనిలో వివిధ రంగుల బల్బులను పెట్టి పిల్లల గదిని రంగుల మయంగానూ మార్చొచ్చు. పుట్టినరోజు ఫంక్షన్లు జరిగినప్పుడు పార్టీలుక్‌ను ఇస్తాయివి. వీటిని శుభ్రం చేసుకోవడమూ సులభమే. అవసరమైనప్పుడు పైనున్న కప్పులను తొలగించి తుడిచి మళ్లీ అతికించేయొచ్చు. మీకూ నచ్చాయా... ఆలస్యమెందుకు మీ బుజ్జాయికి బహుమతిగా ఇచ్చేయండి మరి!

ఈనాడు సినిమా


భారీ పోరాటంతో బరిలోకి


ఎన్టీఆర్

ఇటీవలే 'వార్ 2' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు మళ్లీ ప్రశాంత్ నీల్ సినిమా కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ బహుభాషా చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఇప్పటికే కొంత మేర చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా వచ్చే నెల తొలి వారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో నెలకు పైగా సాగనున్న ఈ సుదీర్ఘ షెడ్యూల్‌లో తారక్‌పై భారీ పోరాట ఘట్టాన్ని చిత్రీకరించనున్నట్లు సమాచారం. దీని కోసం చిత్ర బృందం ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ శక్తిమంతమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' పేరుతో వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇందులో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణి నటించనుంది.

"మూడు పదుల వయసొచ్చినా పెళ్లి కాలేదంటే ఇంట్లో అదొక పెద్ద సమస్య అయిపోతుంది. అప్పుడు కూడా ఓ యువకుడు తనకి కాబోయే అమ్మాయిలో ప్రత్యేకమైన లక్షణాలు ఉండాల్సిందే అని కోరుకుంటూ ఉంటే... స్నేహితుల్లోనూ, కుటుంబంలోనూ పరిస్థితులు ఎలా ఉంటాయనే ఆలోచన నుంచి పుట్టిందే మా 'సుందరకాండ' కథ" అన్నారు వెంకటేశ్ నిమ్మలపూడి. ఆయన దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సుందరకాండ'. నారా రోహిత్ కథానాయకుడిగా నటించారు. వృతి వాఘని, శ్రీదేవి విజయ్‌కుమార్ కథానాయికలు. సంతోశ్ చిన్నపొళ్ల, గౌతమ్‌రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా వెంకటేశ్ నిమ్మలపూడి శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

అందుకే విజయంపై అంత నమ్మకం


వెంకటేశ్

"నాకు కుటుంబ కథలంటే ఎంతో ఇష్టం. 'కలిసుందాం రా' నాకు ఇష్టమైన సినిమా. అలాంటి ఓ అందమైన కుటుంబ కథా చిత్రం చేయాలని ఉండేది. ఇంటిల్లిపాదీ కలిసి సినిమా చూస్తే ఆ ఆనందమే వేరు కదా. అందుకు తగ్గట్టే రెండు ప్రేమకథల్ని మేళవించిన ఓ కుటుంబ కథని సిద్ధం చేసి కథానాయకుడు నారా రోహిత్‌కి వినిపించా. ఆయనతో నేను ఎనిమిదేళ్లుగా ప్రయాణం చేస్తున్నా. ఈ కథని ఆరంభించిన రోజు నుంచి, చివరి రోజు వరకూ ఆయన సహకారం ఉంది. కథ చదవడం పూర్తయ్యాక ఈ సినిమా చేయడానికి అంగీకారం తెలిపారు. చిత్రీకరణ మొదలైన రోజు ఆయన ఒకటే మాట చెప్పారు. ఈ రోజు ఎంత ఆనందంగా ఉన్నామో, పూర్తయ్యాక కూడా ఇలాగే ఉన్నామంటే మనం విజయం సాధించినట్టే అన్నారు. సినిమా చూసుకున్నాక కూడా మేం అంతే సంతోషంగా ఉన్నాం. అందుకే విజయంపై నమ్మకంగా ఉన్నాం. ఈ సినిమా కుటుంబాన్ని నవ్విస్తుందని చెప్పను కానీ... సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకుడి మోముపై నవ్వు చెరగదు. అది మాత్రం గ్యారెంటీ".

● "రామాయణం అంటే నాకు చాలా ఇష్టం. అందులో సీతమ్మ దగ్గరకు హనుమంతుడు వెళ్లి ఉంగరాన్ని చూపించే ఘట్టం, ఆ తర్వాత జరిగే సంబరాల ఘట్టమే సుందరకాండ. అయితే ఆ సంబరాలకు ముందు హనుమంతుడు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాడు. అలా మా హీరో కూడా ఒక లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో ఉంటారు. ఆ క్రమంలో ఆయనకి ఎదురైన సవాళ్లు ఏమిటన్నది ఇందులో ఆసక్తికరం. అందుకే మా కథకి కూడా 'సుందరకాండ' అని పేరు పెట్టాం. తదుపరి నా సినిమా నారా రోహిత్ కథానాయకుడిగానే రూపొందుతుంది".

కొత్త కబురు వినిపించారు


తేజ సజ్జా

'హను-మాన్' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు తేజ సజ్జా. ఇప్పుడాయన 'మిరాయ్'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా వచ్చే నెలలో థియేటర్లలోకి రానుందగా.. ఆ వెంటనే అదే బ్యానర్‌లో మరో చిత్రం చేయనున్నారు తేజ. తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రీలుక్‌ను పంచుకున్నారు. ఆ పోస్టర్‌లో గేమ్ కంట్రోలర్‌ను పట్టుకున్న లోహ హస్తం.. "రాయలసీమ నుంచి ప్రపంచం చివరి వరకు" అంటూ దానిపై ఉన్న వ్యాఖ్య ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఈ చిత్రం 2027 సంక్రాంతికి విడుదల కానుంది. ఈ చిత్ర దర్శకుడితో పాటు ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

మరోసారి పోలీసు అవతారం


సూర్య

కథానాయకుడు సూర్యకు పోలీసు కథలు, పాత్రలు బాగా అచ్చొచ్చాయి. ఆయన నటించిన 'సింగం' సిరీస్ సినిమాలు అటు తమిళంలోనూ.. ఇటు తెలుగులోనూ భారీ విజయాల్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మరోసారి తనకి కలిసొచ్చిన ఖాకీ కథతో అలరించనున్నట్లు తెలిసింది. త్వరలో తను చేయనున్న 47వ సినిమా ఇదే నేపథ్యంలో సాగనుందని సమాచారం. దీన్ని మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించనుండటం దాదాపు ఖరారైంది. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. ఈ ఏడాది చివర్లో చిత్రీకరణ మొదలవుతుందని తెలుస్తోంది.

వారం ముందుగానే లిటిల్ హార్ట్స్ నవ్వులు


శివాని, మౌళి

ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న కొత్త చిత్రం 'లిటిల్ హార్ట్స్'. మౌళి తనూజ్, శివానీ నాగారం జంటగా నటించిన ఈ సినిమాని సాయి మార్తాండ్ తెరకెక్కించారు. దర్శకుడు ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల కీలక పాత్ర పోషించారు. సెప్టెంబరు 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం.. ఓ వారం ముందుగానే 5న థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం శనివారం ప్రకటించింది. "ప్రేక్షకుల్ని నవ్వించేందుకు ముందుగానే వస్తున్నాం. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్లకు మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్స్‌లో సినిమాకీ ఇదే ఆదరణ దక్కుతుందని నమ్ముతున్నాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

రూ.29కే 'ఈటీవీ విన్' వినోదాలు



'అనగనగా', 'ఏఐఆర్', 'కానిస్టేబుల్ కనకం' లాంటి మనసుకు హత్తుకునే కథలతో సినీప్రేమికులను అలరిస్తోంది ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్. తక్కువ ధరకే ఎన్నో వైవిధ్యమైన కథల్ని అందుబాటులోకి తీసుకొస్తున్న ఈ సంస్థ ఇప్పుడు నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ధరను తగ్గించినట్లు సినీప్రియులకు ఓ తీపి కబురు వినిపించింది. ఇప్పటి వరకూ రూ.99 ఉన్న సబ్‌స్క్రిప్షన్ ధరను రూ.29 చేసింది. ఈటీవీ 30 వసంతాల వేళ ఈ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి 29 వరకు మాత్రమే ఇది అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించింది. మరి ఇంకెందుకు ఆలస్యం తక్కువ ధరకే నాన్‌స్టాప్ వినోదాలు పంచడానికి సిద్ధమైన ఈటీవీ విన్‌పై మీరూ చూసేయ్యండి.

క్రైమ్ థ్రిల్లర్.. 1980ల నేపథ్యం


సమంత

సమంత తన కొత్త చిత్రం 'మా ఇంటి బంగారం'ను ప్రకటించి చాలా కాలమైంది. కానీ, చిత్రీకరణ విషయంలో ఇంత వరకు ఏ స్పష్టతా రాలేదు. అయితే ఇప్పుడీ సినిమా దర్శకత్వ బాధ్యతల్ని నందిని రెడ్డి అందుకున్నట్లు తెలిసింది. 'ఓ బేబీ' విజయం తర్వాత వీళ్లిద్దరి కాంబోలో వస్తున్న కొత్త చిత్రమిది. త్వరలోనే దీనికోసం ఈ ఇరువురూ సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఇది 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందనుందని సమాచారం. సామ్ ఇందులో మునుపెన్నడూ చూడని విభిన్నమైన పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె పాత్ర యాక్షన్ కోణంలో సాగనున్నట్లు గతంలో విడుదలైన టైటిల్ లుక్‌తోనే స్పష్టత వచ్చేసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

అలరించేలా.. ఆకట్టుకునేలా


కావ్య థాపర్

హవీశ్ కథానాయకుడిగా నక్కిన త్రినాథరావు తెరకెక్కిస్తున్న చిత్రం 'నేను రెడీ'. నిఖిల కోనేరు నిర్మాత. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరితేజ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కావ్య థాపర్ కథానాయిక. ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం ఇటీవల విడుదల చేసింది. "ఈ సినిమాలో కావ్య పాత్ర కొత్తగా.. ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. ఆమె కెరీర్‌లో అత్యుత్తమ పాత్రగా నిలుస్తుంది. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశలో ఉంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

'త్రిబాణధారి...' ప్రత్యేకత అదే!


మోహన్ శ్రీవత్స

వర్తమానంలో జరుగుతున్న సంఘటనలకి పౌరాణిక నేపథ్యాన్ని జోడించి రూపొందించిన చిత్రమే 'త్రిబాణధారి బార్బరిక్' అన్నారు మోహన్ శ్రీవత్స. ఆయన దర్శకత్వంలో సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహా ప్రధాన పాత్రధారులుగా రూపొందిన చిత్రమిది. విజయ్‌పాల్ రెడ్డి అడిదెల నిర్మాత. చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా దర్శకుడు మోహన్ శ్రీవత్స శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

"కంటెంట్ ప్రధానమైన సినిమా ఇది. హీరో, విలన్ అంటూ ఎవ్వరూ ఉండరు. ఈ కథలోని ప్రతి పాత్రకీ భిన్న పార్శ్వాలుంటాయి. అన్ని పాత్రలకీ అంతర్గతంగా ఓ యుద్ధం జరుగుతూ ఉంటుంది. అదే ఈ సినిమా ప్రత్యేకత. భావోద్వేగాల్ని నియంత్రణలో పెట్టుకునేవాడే గొప్ప మనిషి అనే సందేశం ఈ కథతో చెప్పిన తీరు ఆకట్టుకుంటుంది. ఉత్తరాదిలో బార్బరికుడిపై ప్రత్యేక అభిమానం కనిపిస్తూ ఉంటుంది. త్రిబాణంతో కురుక్షేత్రాన్ని ఆపగల సమర్థుడు ఆయన. ఆ పాత్రతో వర్తమాన సంఘటనల్ని ముడిపెట్టిన విధానం అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నా. దర్శకుడు మారుతి 'రాజా సాబ్' సినిమాతో బిజీగా ఉన్నా మా సినిమాకి ఎప్పుడు సాయం కావాలన్నా అందించారు. ఆయన ఇచ్చిన సలహాలు ఈ సినిమాకి ఎంతో మేలు చేశాయి".

❑ "బార్బరికుడిగా సత్యరాజ్ కొన్ని సన్నివేశాల్లో కనిపిస్తారు. ఆ పాత్ర మేకప్ కోసం ఆయన చాలా శ్రమించారు. ఈ సినిమా విషయంలో ఆయనతోపాటు, ఉదయభాను, సత్యంరాజేశ్, వశిష్ఠ ఎన్.సింహా, క్రాంతికిరణ్, సాంచీరాయ్ ప్రతి ఒక్కరూ అందించిన సహకారం మరిచిపోలేను. ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. కొత్తగా ఉండాలనే బ్యాండ్‌తో ఈ సినిమా ప్రయాణం చేశాం. నిర్మాత విజయ్‌పాల్ రెడ్డి అడిదెల ఏ విషయంలోనూ రాజీపడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు".

"ఇప్పటివరకూ నన్ను ఎంపిక చేసుకున్న పాత్రల్నే నేను చేస్తూ వచ్చా. ఇక నుంచి నేను ఎంపిక చేసుకుని నటించబోతున్నా. ఆ స్థాయికి నన్ను 'ఘాటి' తీసుకొస్తుందని నమ్ముతున్నా" అన్నారు చైతన్యరావు. పలు చిత్రాల్లోనూ.. వెబ్ సిరీస్‌ల్లోనూ కథానాయకుడిగానూ, కీలక పాత్రల్లోనూ నటించి పేరు తెచ్చుకున్నారు చైతన్య. తన నటనలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించే, వ్యతిరేక ఛాయలున్న పాత్రని 'ఘాటి' సినిమాలో చేశారు. అనుష్క ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రమిది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. యు.వి.క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం సెప్టెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నటుడు చైతన్యరావు శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

ఇప్పుడు ఆ రెండు పాత్రలూ సమానమే


చైతన్యరావు

"ఒక నటుడిగా నాకు అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది. ఈ రోజుల్లో హీరో, విలన్ అనే తేడా లేదు. నచ్చితే చాలు అన్ని పాత్రల్నీ సమానంగా ఆదరిస్తున్నారు ప్రేక్షకులు. 'కె.జి.ఎఫ్' సినిమాల్నే తీసుకోండి, అందులో అన్నీ వ్యతిరేక ఛాయలున్న పాత్రలే కదా. సత్యదేవ్, ఫహాద్ ఫాజిల్ అటు హీరోగా... ఇటు విలన్‌గా చేస్తూ మెప్పిస్తున్నారు కదా. అందుకే నేను కథ నచ్చిందంటే పాత్ర ఏమిటి? అది వెబ్ సిరీస్‌నా, లేదంటే సినిమానా అనేది చూడను. కథ నచ్చడంతో మొన్ననే ఓ లఘు చిత్రంలో కూడా నటించాను. అనుకోకుండా ఒక రోజు నిర్మాత రాజీవ్ కాల్ చేసి దర్శకుడు క్రిష్‌ని కలవమని చెప్పారు. ఆయన్ని కలిశాక నాకు కథ చెప్పారు. చాలా నచ్చింది. ఆ తర్వాత అందులో నేను చేయాల్సిన పాత్ర గురించి చెప్పారు. అసలు ఈ పాత్రలో నన్నెలా ఊహించుకున్నారో కాసేపు అర్థం కాలేదు. హింసాత్మకంగా సాగే ఓ సీరియస్ రోల్ అది. నేనైతే వెంటనే అంగీకారం తెలిపా. రెండు రోజులు రకరకాల లుక్స్ ప్రయత్నించి, చివరికి ఓ లుక్ అనుకుని రంగంలోకి దిగాం".

● "ఈ సినిమాలో అనుష్క ప్రధాన పాత్రధారి అని ముందు దర్శకుడు చెప్పలేదు. చెప్పాక ఇందులో నేను నటిస్తున్నాననే విషయం నాకే నమ్మశక్యంగా అనిపించలేదు. అనుష్కకి నేను పెద్ద అభిమానిని. ఆమె నటించిన 'చింతకాయల రవి' నాకు ఇష్టమైన చిత్రం. ఆమెని చూస్తే చాలనుకున్నవాణ్ని, ఏకంగా కలిసి నటించే అవకాశమే వస్తే అది ఎంత ప్రత్యేకం. ఆమెతో నటించడం గొప్ప అనుభవం. ఎప్పట్నుంచో పరిచయం ఉన్న వ్యక్తిలా సెట్‌లో తొలిరోజే కలిసిపోయారు. సాహసోపేతంగా సాగే చాలా సన్నివేశాల్లో రిస్క్ తీసుకుని నటించారు. ఆ సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతాయి. దర్శకుడు క్రిష్ నటులకి ఎంతో స్వేచ్ఛనిస్తారు. బృందంలో ప్రతి ఒక్కరి అభిప్రాయానికీ గౌరవం ఇచ్చి వింటారు. ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభవం. ప్రస్తుతం మూడు నాలుగు మంచి కథలు విన్నాను. 'ఘాటి' విడుదల తర్వాత వాటికి సంతకం చేయబోతున్నా. క్రాంతిమాధవ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా".

ఓ మధ్యతరగతి తండ్రి కథ


అంకిత్, నీలఖి

అంకిత్ కొయ్య, నీలఖి జంటగా జె.ఎస్.ఎస్.వర్ధన్ తెరకెక్కించిన చిత్రం 'బ్యూటీ'. మారుతీ టీమ్ ప్రొడక్ట్, వానరా సెల్యులాయిడ్, జీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. నరేశ్, వాసుకి, మురళీ గౌడ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. "కన్నా మన పేరెంట్స్‌కి మన మీద ప్రపంచాన్నే కొనిచ్చేయాలన్నంత ప్రేమ ఉంటుంది" అంటూ హీరో చెప్పే డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగింది. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి. ఇది ఓ మధ్యతరగతి తండ్రి కథగా సాగనున్నట్లు అర్థమవుతోంది. కూతురి ఇష్టాల్ని తీర్చేందుకు కన్నవాళ్లు పడే తపనని దానితో పాటు ఓ ప్రేమకథను, అందులోని అలజడుల్ని ఈ సినిమాలో ప్రధానంగా చూపించనున్నారు. "కూతురు అడిగింది కొనిచ్చేటప్పుడు వచ్చే కిక్కేంటో మధ్యతరగతి తండ్రికే తెలుస్తుంది. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను" అంటూ టీజర్ ఆఖర్లో నరేశ్ చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాకి సంగీతం: విజయ్ బుల్గానిన్, ఛాయాగ్రహణం: శ్రీ సాయి కుమార్ దారా.

మాటలు కాదు.. యాక్షన్‌తోనే సమాధానం


నోరా ఫతేహి

తనదైన నటనతో, స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగించే తార నోరా ఫతేహి. ఆమె, బాలీవుడ్ కథానాయిక నుస్రత్ భరుచా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఉఫ్ యే సియాపా'. జి.అశోక్ దర్శకత్వం వహిస్తున్నారు. సోహమ్ షా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఫస్ట్‌లుక్స్‌ను విడుదల చేసింది చిత్రబృందం. 'మాటలతో కాదు.. కేవలం యాక్షన్‌తోనే సమాధానం చెప్పే మన నిశ్శబ్ద హీరోలను కలవండి. సియాపా స్క్వాడ్ సెప్టెంబరు 5న రాబోతుంది. సిద్ధంగా ఉండండి" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సందర్భంగా నోరా మాట్లాడుతూ.. "ఇందులో ఎలాంటి సంభాషణలు ఉండవు. అందుకే ఈ సినిమా ఎలా ఉండబోతుందోనని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఏఆర్ రెహమాన్ అందించిన నేపథ్య సంగీతమే ఈ చిత్రాన్ని ముందుకు నడిపిస్తుంద"ని చెప్పింది. లవ్‌రంజన్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది.

నిజమైన డెవిల్ ఎవరు?


అక్షయ్ కుమార్

ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా వరుస సినిమాలతో తెరపై సందడి చేస్తుంటారు బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్. ప్రస్తుతం 'భూత్ బంగ్లా', 'జాలీ ఎల్ఎల్‌బీ 3' లాంటి చిత్రాలతో బిజీగా గడుపుతూనే.. మరోవైపు తన రాబోయే ప్రాజెక్టును పట్టాలెక్కించారు. ప్రియదర్శన్ దర్శకత్వంలో.. అక్షయ్, సైఫ్ అలీఖాన్ ప్రధాన పాత్రల్లో 'హైవాన్' సినిమాలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా నెట్టింట్లో వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. చిత్రీకరణ మొదలు పెట్టినట్లు ఇన్‌స్టా వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు అక్షయ్. "బయటికి కొందరు సాధువుల్లా కనిపిస్తారు. మరికొందరు దెయ్యంలా అనిపిస్తారు. మరి నిజమైన డెవిల్ ఎవరు? నాకు అత్యంత ఇష్టమైన కెప్టెన్ ప్రియదర్శన్‌తో నేడు 'హైవాన్' షూటింగ్‌ను ఆరంభించాం. దాదాపు 18 ఏళ్ల తర్వాత అద్భుతమైన నటుడు సైఫ్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఇక సినిమా మొదలు పెడదామా" అనే వ్యాఖ్యల్ని జోడించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

కొ కొ కోడి బాగుంది..



తంగ్డీ చికెన్ కబాబ్

క క కబాబ్ బాగుందీ... అని పాడుకోవాలి, ఇలా కానీ ట్రై చేశారంటే. సరిగ్గా వండాలే కానీ కబాబ్ టేస్ట్ ఎవరికి నచ్చదు చెప్పండి? అందుకే ఈ ఫ్లేవర్‌ఫుల్ కబాబ్స్‌ను మీరూ చేసి చూడండి.

కావాల్సినవి: చికెన్ లెగ్ పీసులు - 6, గరం మసాలా - చెంచా, మైదా పిండి - చెంచా, కార్న్ ఫ్లోర్- 2 చెంచాలు, కారం, ఉప్పు, నూనె-సరిపడా, నిమ్మరసం, మిరియాల పొడి - చెంచా, పచ్చిమిర్చి పేస్ట్ - 2 చెంచాలు, గుడ్లు - 2, పసుపు - పావు చెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద - 2 చెంచాలు.

తయారీ: చికెన్ లెగ్ పీసులని శుభ్రంగా కడిగి చిన్నగా గాట్లు పెట్టుకోవాలి. తర్వాత ఒక పాత్రలో గుడ్లను పగలకొట్టి కలిపి పక్కకు పెట్టాలి. మరో పాత్రలో నిమ్మరసం, ఉప్పు, మసాలా, కార్న్‌ఫ్లోర్, మైదా, పచ్చిమిర్చి ముద్ద, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, ఉప్పు, కారం, మిరియాల పొడి, పక్కకు పెట్టిన గుడ్ల మిశ్రమాన్ని వేసి బాగా కలిపి లెగ్ పీసులను కూడా వేసి మొత్తం కలిసేలా పట్టించి 10 నిమిషాలు పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక ఒక్కొక్కటిగా లెగ్ పీసులను వేసి రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి. అంతే తంగ్డీ చికెన్ కబాబ్ రెడీ.



వెజ్ షమీ కబాబ్

కావాల్సినవి: ఉల్లిపాయలు - 2 (చిన్నవి), శనగలు - కప్పు, పచ్చిమిర్చి - 3, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు- పావుకప్పు, ఉప్పు, కారం, నూనె - సరిపడా, ధనియాల పొడి - చెంచా, గరంమసాలా - చెంచా, పసుపు - చిటికెడు, శనగపిండి - 2 చెంచాలు, బియ్యం పిండి - చెంచా.

తయారీ: శనగలను ముందురోజు రాత్రి నానబెట్టాలి. నీళ్లు వడకట్టి కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చేవరకు ఉడకనిచ్చి తీశాక కచ్చాపచ్చాగా మిక్సీ పట్టాలి. ఒక పాత్రలో శనగల మిశ్రమం, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, శనగపిండి, బియ్యంపిండి, ఉప్పు, కారం, కొత్తిమీర, పుదీనా, మసాలా, ధనియాల పొడి... అన్నీ వేసి కొద్దిగా నీళ్లు పోసి కబాబ్స్ చేయడానికి వీలుగా కలపాలి. చిన్న చిన్న గారెలుగా రౌండ్‌గా చేసుకొని పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె వేసి కబాబ్స్‌ని రెండు వైపులా బంగారురంగు వచ్చేవరకు కాల్చుకోవాలి.

- నల్ల శనగలు అయితే ఇంకాస్త రుచిగా ఉంటుంది.
- ఈ కబాబ్స్‌ని టమాటా, పుదీనా చట్నీతో తింటే కాంబినేషన్ అదిరిపోతుంది.



తియ్యని తాటిబూరెలు

గోదారి జిల్లాల్లో ఎన్ని వెరైటీ వంటకాలున్నాయో! వాటిలో ఒకటే ఈ తాటి బూరెలు. తినడం మొదలుపెడితే అసలు ఆపలేం అనుకోండి. వీటిని ఎలా తయారు చేయాలో మనమూ తెలుసుకుందాం.

గోదావరి స్పెషల్

కావాల్సినవి: తాటిపండు గుజ్జు - కప్పు, బియ్యంపిండి - కప్పు, బెల్లం - పావుకప్పు, యాలకుల పొడి-చెంచా, కొబ్బరితురుము (ఎండు లేదా పచ్చికొబ్బరి) - పావుకప్పు, నూనె - తగినంత.

తయారీ: ఒక పాత్రలో తాటి పండు గుజ్జు, బియ్యం పిండి, బెల్లం, యాలకుల పొడి, కొబ్బరి తురుము, వేసి జారుగా కాకుండా మరీ గట్టిగా కాకుండా కలిపి పక్కకు పెట్టుకోవాలి. తర్వాత ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించుకుంటే సరి. ఇదే విధానంలో గారెలు మాదిరిగానూ చేయొచ్చు. ఆ మిశ్రమాన్ని చిన్న అరిటాకు మీద వేసి గారెల్లా వత్తుకుని నూనెలో వేయిస్తే తాటి గారెలు సిద్ధమవుతాయి. ఇవే కాదు, ఇలా తాటి గుజ్జుతో ఇడ్లీ, రొట్టెలు, కుడుములు కూడా చేసుకోవచ్చు.

ఒక్క గిన్నె కడిగితే చాలు

సింగిల్ పాట్ కుకింగ్



వంట చేయాలి..
అంత వరకూ బానే ఉంది.
వంటయ్యాక గిన్నెలు కూడా కడగాలే!
అది మాత్రం కొంచెం కష్టం.
అందుకే అప్పట్లో అక్షయపాత్రలా..
ఆధునిక కిచెన్‌లో సింగిల్‌పాట్ కుకింగ్ వచ్చింది!
ఆఫీసుకెళ్లే మహిళలైనా..
బ్యాచిలర్ రూమ్ కుర్రాళ్లయినా,
భార్య పుట్టింటికి వెళ్లిన భర్తలైనా..
సింపుల్‌గా చేసేసేదే ఈ సింగిల్‌పాట్.
మరి దీని సంగతులేంటో ఇంకొంచెం చూసేద్దామా..

అన్నం, కూర, చారు, వేపుడు, పెరుగు... భోజనంలో ఇవేవి లేకపోయినా ఏదో వెలితిగానే ఉంటుంది మనకి. అలా అని ఒక్కరే ఉన్నప్పుడు, వంట అంతగా రాదు అన్నప్పుడు, అన్నీ అమర్చుకోవడం కష్టంగా ఉంటుంది కదా! అలాంటి సమయాల్లోనే ఆదుకుంటుంది సింగిల్‌పాట్ కుకింగ్.


▲ ఉడకబెట్టడాలు, మరగబెట్టడాలు, వేయించడాలు, తాలింపులు... లాంటి తలనొప్పులు లేకుండా మొత్తం అంతా ఒకే పాత్రలో ఉండటం, వండటం ఈ పద్ధతి. ఇందులో విభిన్నమైన రైస్ వెరైటీలు చేయొచ్చు. వెజ్ పులావ్, నాన్‌వెజ్ పులావ్, పుదీనా రైస్, టమాటా రైస్, ఎగ్‌రైస్, సాంబార్‌రైస్, గార్లిక్ రైస్, పల్లీ రైస్.. ఇలా ఎన్నో ఉన్నాయి. విదేశీ స్టైల్‌లో సూప్స్, రోస్టెడ్ చికెన్, పాస్తా, నూడిల్స్.. ఒకరిద్దరికి సరిపోయేలా చాలా సింపుల్‌గా చేసేయొచ్చు. ఇంట్లో ఉన్న కాసిన్ని కూరగాయలనే అటుతిప్పి, ఇటుతిప్పి పోపు పెట్టేసుకోవచ్చు.

▲ కాస్త బిజీగా ఉన్నప్పుడో, నీరసంగా ఉన్నప్పుడో.. 'రైస్ పెట్టేసి కర్రీ తెచ్చేసుకుందాం' అనిపిస్తూ ఉంటుంది. అలాంటి సమయాల్లో ఇది బాగా పనికొస్తుంది. రాత్రుళ్లు చపాతీ చేసే ఓపిక లేనప్పుడు, పొద్దున్న లంచ్‌బాక్స్‌కి సమయం సరిపోదు అనుకున్నప్పుడు... ఇలా సింపుల్‌గా కానిచ్చేయొచ్చు. బయట తినాల్సిన అవసరం రాకుండా మేనేజ్ చేసేయొచ్చు. ఇంకా ఇందులో ఎలాంటి వెరైటీలు చేయొచ్చో మీరూ ఆలోచించండి మరి!



చిలగడదుంప పిజ్జా!

అస్తమానూ పిజ్జా, బర్గర్ అంటూ జంక్‌ఫుడ్ అడిగే అల్లరి పిడుగులకు ఇంట్లోనే ఈ హెల్దీ పిజ్జా చేసిపెట్టండి. ఎంచక్కా ఎంజాయ్ చేస్తారు, మళ్లీ మళ్లీ చేయమని అడుగుతారు!



కావాల్సినవి: చిలగడదుంపలు - 2, మొక్కజొన్న గింజలు - పావుకప్పు, జొన్నపిండి లేదా వేరే ఏదైనా పిండి - పావుకప్పు, మిరియాల పొడి - చెంచా, కొత్తిమీర - కొద్దిగా, చీజ్ - 4 చెంచాలు, నూనె - తగినంత, చిల్లి ఫ్లేక్స్ - కొద్దిగా.

తయారీ: చిలగడదుంపలను చెక్కు తీసి తురమాలి. అందులో జొన్నపిండి, మిరియాలపొడి, ఉప్పు వేసి కొద్దిగా నీళ్లు పోసుకుని కాస్త గట్టి మిశ్రమంలా కలపాలి. తరవాత ఒక పాన్ పెట్టి వేడయ్యాక నూనె రాసి కలిపి పెట్టిన మిశ్రమాన్ని పిజ్జా ఆకారంలో లేదా నచ్చిన ఆకారంలో వేసి రెండు నిమిషాలు ఉడకనివ్వాలి.

చిన్నారి పొట్టకోసం

ఇంకోవైపు తిప్పుకొని, పైన ఉడికించిన మొక్కజొన్న గింజలు, చీజ్, చిల్లి ఫ్లేక్స్, కొత్తిమీర వేసి మూత పెట్టి, చీజ్ కరిగే వరకు సన్నని సెగపై ఉడికించాలి. అంతే, శరీరానికి కావాల్సిన పోషకాలను అందించే ఆరోగ్యకరమైన పిజ్జా సిద్ధమైపోతుంది.

మీకు తెలుసా?

కుకింగ్‌లో చాలా పద్ధతులు ఉన్నాయి కదా.. అన్నింటికంటే మైక్రోవేవ్‌లో కూరగాయలను వండటం ద్వారా అత్యధిక స్థాయిలో పోషకాలు నిలిచి ఉంటాయని పరిశోధనల్లో తేలింది.


అన్నీ ఒకేచోట..



బండి టేస్ట్ గురూ

ఒక్క పానీపూరి బండి చూస్తేనే మనసు ఆగదు. వేడివేడిగా బజ్జీ నూనెలో వేగుతుంటే చూసి వెంటనే ఓ ప్లేట్ ఆర్డర్ చెప్పేయాలి అనిపిస్తుంది. అలాంటిది వందలాది స్ట్రీట్‌ఫుడ్ షాప్‌లు ఒకే దగ్గర ఉంటే ఇంకేమైనా ఉందా? అమాంతం వాలిపోవాలి అనిపిస్తుంది. అలాంటి ఫుడ్ కోర్టే విశాఖపట్నం జైల్‌రోడ్‌లో సెంట్రల్ పార్క్ వెనక ఉన్న ఏరియా. ఇక్కడ దాదాపు 240 స్ట్రీట్‌ఫుడ్ దుకాణాలు ఒకేదగ్గర ఉంటాయి! ఎన్ని రకాలైన స్నాక్ ఐటెమ్స్ ఉన్నాయో అన్నీ ఒకేచోట లభిస్తాయి. తవా ఫిష్, కుక్కర్ బిర్యానీ, 20 రకాల దోశలు.. ఇలా ఎన్నో. సీఫుడ్‌లో అన్నివెరైటీలు గ్రిల్డ్, రోస్టెడ్, ఫ్రైడ్ రూపంలో దొరుకుతాయి. పానీయాలకైతే లెక్కేలేదు. వివిధ రకాల సోడాలు, ఫ్రూట్ జ్యూస్‌లు, చెరకు రసం వంటివి లభిస్తాయి. మామిడి, స్ట్రాబెరీ, ఇతర పండ్లను ఫ్రీజ్ చేసి ఐస్‌ఫ్రూట్ మాదిరి అందిస్తారు. కొరియన్, చైనీస్, ఇటాలియన్ వెరైటీలకు లెక్కేలేదు. పిజ్జా, షవర్మా, మోమోస్, కబాబ్స్.. అన్నీ బోలెడన్ని ఫ్లేవర్లలో ఆకట్టుకుంటాయి. బిస్కెట్లు వేడివేడిగా బేక్ చేసి ఇవ్వడమే కాదు, ఎన్ని రకాలైన టిఫిన్లు ఉన్నాయో అన్నీ అందిస్తారు. మరి ఈసారి వైజాగ్ వెళ్లినప్పుడు... ఈ రుచులు చూడటం మర్చిపోవద్దేం! – ఈనాడు, విశాఖపట్నం

కంటికీ నచ్చేలా..



సండే సరదాగా లంచ్ ప్రిపేర్ చేస్తాం. గెస్టులు వస్తున్నప్పుడూ ఓపిగ్గా బోలెడన్ని వంటకాలు సిద్ధం చేస్తాం. వాటికి కాస్త రెస్టారెంట్ స్టైల్ టచ్ ఇవ్వాలంటే.. ఇలా గార్నిష్ చేసి చూడండి. ఈ సింపుల్ చిట్కాలతో వంటకాలు నోరూరించేలా కనిపించడం పక్కా!


- క్యారెట్స్‌ను స్టార్‌లా, ఫ్లవర్స్‌లా కట్ చేయడం చాలా సులభం. ఎవరైనా ట్రై చేయొచ్చు.
- ఉల్లిపాయలు, క్యాబేజీ, బీట్‌రూట్, పాలకూర కూడా వివిధ రకాలుగా కట్ చేసి అలంకరించవచ్చు.




- బజ్జీల్లాంటివి చేసినప్పుడు టమాటా దాని గార్నిష్‌కి మంచి కాంబినేషన్. టమాటాను కట్ చేసి, అందులో గుజ్జు తీసేసి ఉపయోగించవచ్చు.




- చికెన్ కర్రీ లాంటివి వండినప్పుడు ఉల్లిపాయలను సన్నగా, పలచగా కట్ చేసి (దీన్ని జూలియన్ కటింగ్ అంటారు) పైన చల్లితే చూడటానికి చక్కగా ఉంటుంది.



- చేపల ఫ్రై మీద అందంగా, నిండుగా ఉన్న కరివేపాకు రెబ్బను ఉంచితే బాగుంటుంది. పచ్చిమిర్చిని కూడా ఇలా వాడొచ్చు.
- రోస్ట్ చేసిన వంటకాలు, రోటీల వంటివి ఉన్నప్పుడు.. మయనీస్‌లో తురిమిన క్యారెట్, క్యాబేజీ ముక్కలు కలిపి పక్కన ఉంచితే చూడటానికే కాదు, తినడానికీ సూపర్‌గా ఉంటుంది.



- ఫ్రైడ్ స్నాక్స్ చేసినప్పుడు టమాటా, చిల్లీ సాస్‌లను చుక్కల్లా, ఇతర ఆకారాల్లో వేయడం ద్వారా డెకరేట్ చేయొచ్చు.
- బిర్యానీ, పులావ్, ఇతర రైస్ వెరైటీలు అయితే.. ఉల్లిపాయలు, పుదీనా ఆకులను నూనెలో వేయించి పైన చల్లితే చూడటానికి అదిరిపోతుంది. – తలారి రఘు, చెఫ్



అరటిగారెలు అదరహో

రొటీన్‌గా ఫ్రై, కూర, పులుసు కాకుండా... అరటి కాయలతో ఇలా భిన్నంగా చేసి చూడొచ్చు.

కావాల్సినవి: అరటికాయలు - 2, పచ్చిమిర్చి-4, అల్లం - చిన్నముక్క, జీలకర్ర - చెంచా, ఉప్పు - తగినంత, గరంమసాలా - అరచెంచా, మెంతిపొడి - చిటికెడు, నూనె - తగినంత, కొత్తిమీర - కొద్దిగా.

తయారీ: అరటికాయలను కుక్కర్‌లో 4 విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. కొంచెం చల్లారాక తొక్కలు తీసి మెత్తగా మెదపాలి. తరవాత మిర్చి, అల్లం మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ముందుగా ఉడికించి పెట్టుకున్న అరటికాయ మిశ్రమంలో మిక్సీ పట్టిన మిర్చి ముద్ద, జీలకర్ర, గరంమసాలా, ఉప్పు, మెంతిపొడి అన్నీ వేసి బాగా కలపాలి.



పాఠక వంట

★ ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక అందులో అరటికాయల మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా గారెల మాదిరిగా చేతితో అద్దుకొని నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. అంతే ఎంతో రుచికరమైన కరకరలాడే అరటికాయల గారెలు రెడీ..!

★ వీటిని కొబ్బరి చట్నీతో లేదా టమాటా సాస్‌తో తినొచ్చు.. అలానే పెరుగులో వేసుకుని తింటే కూడా భలే రుచిగా ఉంటుంది. –ఎన్.లీల, చెన్నై



మీ కిచెన్‌లో ఉప్పుందా?

మరీ వెటకారం, ఉప్పు లేని కిచెన్ ఉంటుందా? అని కోప్పడకండి. నిజమే, ఉప్పులేని వంటను ఊహించలేం. కాసింత తక్కువైనా 'ప్చ్.. ఉప్పు లేదు' అంటూ రుచిని ఆస్వాదించలేం. ఇందులో కొన్ని రకాలున్నట్లే... వాడకంలో మనకు బోలెడు సందేహాలూ ఉన్నాయి. వాటి గురించి నిపుణులు చెబుతున్నారిలా..

ఉప్పులో అనేక రకాలున్నాయి. రాళ్ల ఉప్పు, టేబుల్ సాల్ట్, అయోడైజ్డ్ సాల్ట్ వంటివి మనం బాగా వాడేవి. హిమాలయన్ పింక్, నల్ల ఉప్పు వంటివీ ప్రస్తుతం విరివిగా ఉపయోగిస్తున్నారు.

❖ రాళ్ల ఉప్పును అధికంగా శుద్ధి చేయరు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. టేబుల్ సాల్ట్‌ను పూర్తిస్థాయిలో శుద్ధి చేయడం వల్ల చూడటానికి తెల్లగా, కర్పూరంలా మెరుస్తుంది. అయోడైజ్డ్ సాల్ట్ చాలా వరకూ టేబుల్ సాల్ట్ లాగానే ఉంటుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఇది వాడటం మంచిది. పింక్ ఉప్పు లేత గులాబీరంగులో మెరుస్తూ ఆకట్టుకుంటుంది. ఇది తినడం వల్ల కండరాలు పట్టేయడం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

❖ ఉప్పు ఎక్కువ తినడం వల్ల బీపీ, కిడ్నీ సమస్యలు, గుండె సమస్యలు, కీళ్ల వాతం రావడమే కాదు, ఎముకల సాంద్రత తగ్గుతుంది.

❖ ఉప్పు వాడకం మోతాదుకు మించకూడదు. అలా అని తగ్గనూకూడదు. ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న ఉప్పుల్లో అయోడిన్‌తోపాటు ఇతర లవణాలు కలుపుతున్నారు. వీటి వల్ల బీపీ తగ్గుతుంది.

❖ టేస్టింగ్ సాల్ట్‌ను ఫుడ్ సెంటర్లలో ముఖ్యంగా ఫ్రైడ్‌రైస్‌లలో ఉపయోగిస్తుంటారు. దీన్ని వాడటం వల్ల కాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, చాలా ప్రమాదకరం. తినకపోవడం మంచిది.

❖ హైబీపీ, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు సాల్ట్ ఎంత తక్కువ వాడితే అంత మంచిది.

❖ అలా అని మరీ తక్కువ తిన్నా సమస్యే. ఇందులో ఉండే సోడియం క్లోరైడ్ శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడుతుంది. తక్కువ సోడియం తీసుకోవడం వల్ల అలసట, కండరాల బలహీనత, మైకం, తలనొప్పి, వంటి లక్షణాలు కనిపిస్తాయి.



❖ ఈ మధ్య సోడియం సాల్ట్ అని కొత్తగా వస్తుంది. ఇది వాడటం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

❖ శరీరానికి మినరల్స్ ఎక్కువ అందించాలంటే రాళ్ల ఉప్పు, అయోడైజ్డ్ సాల్ట్ వాడటం మంచిది.

– వీణ, డైటీషియన్

❖ జాతీయ పోషకాహార సంస్థ సూచనల ప్రకారం ఒక వ్యక్తి సాధారణంగా రోజుకి 2.5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పును తీసుకోకపోవడం ఉత్తమం.

పొంగలి లాంటి నూడిల్స్

మనకు పొంగలి తెలుసు, నూడిల్స్ తెలుసు. ఈ రెంటినీ కలుపుతూ విభిన్నమైన ఫ్లేవర్ ఇచ్చే పొంగల్ నూడిల్స్ గురించి ఎప్పుడైనా విన్నారా? అయితే ఇలా చేసేయండి.

కావాల్సినవి: నూడిల్స్ ప్యాకెట్స్-2(చిన్నవి), మిరియాలు - చెంచా, జీలకర్ర - చెంచా, కరివేపాకు రెబ్బలు - 3, వెల్లులి తరుగు -చెంచా, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి-3, తరగిన అల్లం - అరచెంచా, జీడిపప్పు-పావుకప్పు.



తయారీ: ఒక పాత్రలో కొన్ని నీళ్లు పోసి వేడయ్యాక నూడిల్స్ వేయాలి. కాసేపు ఉడికించి బయటకు తీసేయాలి. తర్వాత మిరియాలు, జీలకర్రను రోటిలో దంచుకోవాలి. ఒక కడాయిలో నెయ్యి వేసి వేడయ్యాక వెల్లులి, అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మొత్తం కలపాలి. కాసేపయ్యాక జీడిపప్పు, నూడిల్స్ వేసి కలపాలి. చివర్లో కొద్దిగా నెయ్యి, చెంచా నీళ్లు పోసి ఒకసారి మొత్తం కలిపి దించేస్తే సరి, వెజ్ పొంగల్ నూడిల్స్ రెడీ.

చెఫ్ టెక్నిక్

మాంసం వండేటప్పుడు నీరు మరిగే దశకు వచ్చాక మంట తగ్గిస్తాం కదా.. ఇలా చేయడం వల్ల అందులోని ఫ్యాట్, ప్రొటీన్లు విడుదలై కూరకు చక్కని రుచి వస్తుంది. దీన్ని సిమ్మరింగ్ అంటారు. ఈ టెక్నిక్ సూప్స్, గ్రేవీలు, దుంప జాతి కూరగాయలు, కొన్ని రకాల ధాన్యాలు వండటంలో మెరుగ్గా పనికొస్తుంది.



ఎలా చేసేది డైటు

డైటు.. అందరూ అంటారు డైటు.
పొట్ట తగ్గించడానికి అదే రూటు.
హెల్దీగా అయిపోదాం అంటున్నా హార్టు..
చేయలేను నేనీ డైటు, అదే నా ఫేటు!

ప్లేట్‌లో రారమ్మంటూ స్వీటు, పక్కనే
నోరూరిస్తూ హాటు, మధ్యాహ్నం లంచ్‌లో
అరటికాయ కూటు, సాయంత్రం స్నాక్‌లో
డ్రై ఫ్రూటు.. ఇన్ని చుట్టూ ఉంచుకుని
ఎలా చేసేది డైటు?

ఫ్లాట్‌లో ఉన్నాడో రూమ్మేటు, రోజూ వంట
చేస్తాడు అదిరేట్టు, తిన్నారంటే వాడు వేసిన
పెసరట్టు.. వహ్వా అనడం గ్యారెంటీ
నా మీదొట్టు! ఇంకెలా చేసేది డైటు?

ఫ్రిడ్జిలో ఉంటుంది చాక్లెట్టు, ఫ్రీజర్‌లో
ఉంటుంది ఐస్‌ఫ్రూటు, భలే ఉంటాయి
నోట్లో కరిగేట్టు, చూస్తే ఆగలేం అనేట్టు..
ఇంకెలా చేసేది డైటు?

పండక్కి అమ్మ చేసే బొబ్బట్టు,
వీధిచివర షాప్ అతను వేసే మినపట్టు,
ఆఫీస్ ముందు అమ్మే కట్‌లెట్టు, అంటుంటే
ఓ పట్టుపట్టు.. ఇంకెలా చేసేది డైటు?
మారేదెలా నా ఫేటు?

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల నివేదిక - 2025లో టాప్ 10 దేశాలు

స్టడీ జోన్

సుస్థిరతపై అంతర్జాతీయంగా సహకారాన్ని పెంపొందించడానికి 1992లో ప్రపంచ దేశాధినేతలు బ్రెజిల్‌లోని రియోలో సమావేశమయ్యారు. దీన్నే UN Conference on Environment and Development, ధరిత్రీ సదస్సు, రియో సమ్మిట్‌గా పిలుస్తారు. ఇది జరిగి 2012కి 20 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రపంచ దేశాధినేతలు రియోలో సమావేశమై సుస్థిరాభివృద్ధి లక్ష్యాల గురించి చర్చించారు. ఇందులో చర్చకు వచ్చిన అంశాలకు 2015లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ఆమోదం తెలిపారు. వీటినే అజెండా 2030 అని పిలుస్తారు. ఇందులో మొత్తం 17 లక్ష్యాలు, 169 ఉపలక్ష్యాలు ఉన్నాయి. 2016 జనవరి నుంచి ప్రారంభించి 2030 డిసెంబరు నాటికి వీటిని సాధించాలని తీర్మానించారు.

✦ ఐక్యరాజ్య సమితికి చెందిన 'యూఎన్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్ నెట్‌వర్క్' నిర్దేశిత సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో ఆయా దేశాలు అనుసరిస్తున్న విధానాల ఆధారంగా ఏటా నివేదికను విడుదల చేస్తోంది. 2025కి సంబంధించిన 10వ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల నివేదిక ఇటీవల విడుదలైంది. అందులో మొత్తం 193 దేశాలకు ర్యాంకులు ప్రకటించారు.



✦ 2025 ఎస్‌డీజీ నివేదికలో 67 పాయింట్లతో భారత్ 99వ స్థానంలో నిలిచింది. మన దేశం మొట్టమొదటిసారి తొలి 100 స్థానాల్లో చోటు దక్కించుకుంది. 2024లో 109వ ర్యాంకు సాధించింది.

✦ చైనా 74.4 పాయింట్లతో 49వ స్థానంలో, భూటాన్ 70.5 పాయింట్లతో 74వ స్థానంలో, నేపాల్ 68.6 పాయింట్లతో 85వ స్థానంతో భారత్ కంటే ముందున్నాయి.

నివేదికలో మొదటి 10 దేశాలను గమనిస్తే..

ర్యాంక్	దేశం	స్కోరు
1	ఫిన్లాండ్	87.02
2	స్వీడన్	85.74
3	డెన్మార్క్	85.26
4	జర్మనీ	83.67
5	ఫ్రాన్స్	83.14
6	ఆస్ట్రియా	83.01
7	నార్వే	82.72
8	క్రొయేషియా	82.39
9	పోలండ్	82.08
10	చెకియా	81.94



భారతదేశం అనేది భిన్న సంస్కృతులు, అనేక భాషలు కలిగిన విశాలమైన దేశం. మన రాజ్యాంగ నిర్మాతలు దేశాన్ని 'రాష్ట్రాల సముదాయం'గా పేర్కొన్నారు. వీరు దేశాన్ని పాలనాపరమైన సమాఖ్యగా ఏర్పాటు చేశారు కానీ సిద్ధాంతపరమైన సమాఖ్యగా పేర్కొనలేదు. దీనివల్ల దేశం నుంచి రాష్ట్రాలు విడిపోయే అవకాశం లేదు. ఒకే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధి విషయంలో అసమానత తలెత్తినప్పుడు అక్కడి ప్రజలు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నా, దేశంలో అంతర్భాగంగానే కొనసాగుతున్నారు. ఇది మన దేశ విశిష్టతను తెలుపుతుంది.

1956 తర్వాత దేశంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల వివరాల వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Word of the Day

751

Negate

Telugu meaning: రద్దు చేయడం, పనికిరాకుండా చేయడం

English meaning: The word negate (నెగెట్) is a verb that means to make something ineffective or invalid.

Synonyms: Nullify, Invalidate

Antonyms: Affirm, Confirm

Usage: **1.** His careless actions negate all the hard work the team had put into the project.

2. The new evidence might negate the previous conclusion drawn by the investigators.

బలమైన వ్యవస్థకు తోడ్పడే..
సలహాపూర్వక సంస్థ

భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన 1950లో రాజ్యాంగేతర, శాసనేతర సంస్థగా ప్రణాళికా సంఘం ఏర్పడింది. ఇది కేంద్ర ప్రభుత్వానికి సలహా సంఘంగా పని చేస్తుంది. ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం అయిదేళ్లకు సమగ్ర పంచవర్ష ప్రణాళికలను తయారు చేయడం దీని ప్రధాన ఉద్దేశం. దేశంలో కాలానుగుణంగా సంభవించిన మార్పుల వల్ల బలమైన వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేస్తామని 2014 ఆగస్టు 13న కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, 2015 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది. నీతి ఆయోగ్‌కు అధ్యక్షుడిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

నీతి ఆయోగ్

నిర్మాణం

నీతి ఆయోగ్ ఒక సలహాపూర్వక సంస్థ.

✦ అధ్యక్షుడిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. ఉపాధ్యక్షుడు, సీఈవో (నిర్ణీత కాలం) ఉంటారు.

✦ అన్ని ప్రాంతాల గవర్నర్‌లు, ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లు పాలక మండలిలో సభ్యులుగా ఉంటారు.

✦ అయిదుగురు పూర్తికాల సభ్యులు, ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు చెందిన ఇద్దరు పాక్షిక కాల సభ్యులుగా ఉంటారు.

✦ నలుగురు కేంద్ర మంత్రులు పదవిరీత్యా సభ్యులు (ఎక్స్‌అఫీషియో)గా ఉంటారు. వీరందరినీ ప్రధానమంత్రి నియమిస్తారు.

✦ 2015 జనవరి 1న నీతి ఆయోగ్ తొలి వైస్ ఛైర్మన్‌గా అరవింద్ పనగరియా, ఆరుగురు సభ్యులు, ముగ్గురు ప్రత్యేక ఆహ్వానితులను ప్రధానమంత్రి మోదీ నియమించారు.



✦ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ మొదటి సమావేశం 'టీమ్ ఇండియా' పేరుతో 2015 ఫిబ్రవరి 6న జరిగింది. ఈ సమావేశంలో 'సబ్‌కా సాత్ - సబ్‌కా వికాస్' (అందరితో కలిసి...అందరి వికాసం కోసం) అనే నినాదంతో కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి ఫలాలను ప్రజలకు పంచాలని నిర్ణయించారు.

✦ నీతి ఆయోగ్ పాలకమండలి మొదటి సమావేశం 2015 ఫిబ్రవరి 8న దిల్లీలో జరిగింది.

☛ తొలి అధ్యక్షుడు: నరేంద్ర మోదీ

☛ తొలి సీఈవో: సింధూశ్రీ ఖుల్లర్

☛ ప్రస్తుత అధ్యక్షుడు: నరేంద్ర మోదీ

☛ ప్రస్తుత ఉపాధ్యక్షుడు: సుమన్ బేరి

విధులు - లక్ష్యాలు

2015 జనవరి 1 నుంచి ప్రణాళికా సంఘం పేరు నీతి ఆయోగ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా)గా మారింది. ఇది భారత ప్రభుత్వ విధానపరమైన మేధో సంస్థ.

▌ఆర్థిక విధాన రూపకల్పన ప్రక్రియల్లో రాష్ట్రాలను భాగస్వామ్యం చేసి విధానాలను రూపొందించడం, సహకార సమాఖ్య వాదాన్ని పెంపొందించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. సమన్వయంతో కూడిన విధాన అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా పని చేస్తుంది.

▌జాతీయ సవాళ్లను పరిష్కరించడానికి జ్ఞానం, ఆవిష్కరణ, ఆలోచనా నాయకత్వాన్ని అందజేస్తుంది. విధాన ఆర్థిక విషయాలకు సంబంధించిన సాంకేతిక, వ్యూహాత్మక సలహాతో కూడిన జాతీయ అజెండాను సిఫారసు చేస్తుంది.

▌గ్రామీణ స్థాయి ప్రణాళికా యంత్రాంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు వివిధ స్థాయిల్లోని ప్రభుత్వాల ప్రణాళికలకు సంబంధించి ఒక యంత్రాంగాన్ని అభివృద్ధి చేస్తుంది. ఆర్థిక అంశాలతో పాటు జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న విషయాలపై సూచనలిస్తుంది.

▌జాతీయ లక్ష్యాల సాధనలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తుంది.

▌ప్రపంచ స్థాయిలో అందుబాటులో ఉన్న నైపుణ్యాలు, వనరులను ప్రయోజనకరంగా వినియోగించడానికి సమన్వయ సంస్థగా, నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది.

▌విధాన నిర్ణయాలు, కార్యక్రమాలు, పాలనాపరమైన వ్యవహారాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది.



▌సమర్థవంతమైన పాలన, స్థిరమైన అభివృద్ధిపై పరిశోధన సేకరణను ఏర్పాటు చేయడం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, దీర్ఘకాలిక వ్యూహాలపై సలహాలిస్తుంది. దేశ అభివృద్ధి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది.

▌సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం, విశ్వసనీయ ప్రణాళికను నిర్ణయించడం, దీర్ఘకాలిక విధానాలను రూపొందించడం మొదలైనవి నీతి ఆయోగ్ లక్ష్యాలు.

☛ నీతి ఆయోగ్ ప్రస్తుత సీఈవో: బీవీఆర్ సుబ్రమణ్యం

Current Affairs



Veteran Communist Party of India (CPI) leader and former Member of Parliament, Suravaram Sudhakar Reddy, died in Hyderabad on 22 August 2025. He was 83. He was born on March 25, 1942, in Kondravpally village of Telangana's Mahabubnagar district.

▌Sudhakar Reddy was elected as the general secretary of the CPI in 2012 during the national congress held in Patna. He was re-elected to the post in 2015 (Puducherry) and again in 2018 (Kollam).

On 21 August 2025, the Hindustan Aeronautics Ltd (HAL) said that the Centre has approved the acquisition of 97 LCA Mk-1A fighter jets worth Rs.62,000 crore. The LCA Mk-1A is an upgraded version of the Tejas, with enhanced combat capabilities.

Parliament has passed the Promotion and Regulation of Online Gaming Bill, 2025, with the Rajya Sabha approving it on 21 August 2025. This Bill encourages e-sports and online social games while prohibiting harmful online money gaming services, advertisements, and financial transactions related to them. It has the provision for the appointment of an Online Gaming Authority for coordinated policy support, strategic development and regulatory oversight of the sector.

India and Saudi Arabia have agreed to deepen bilateral maritime relations. Both countries have formed a Joint Working Group (JWG) on maritime cooperation in the shipping and logistics sectors, marking a new chapter in the strategic partnership.

For more Current Affairs: Scan QR code

కేంద్ర ఆర్థిక సంఘం

రాజ్యాంగంలోని 280వ ప్రకరణ ఆర్థిక సంఘం నిర్మాణం, అధికారాలు, విధుల గురించి తెలియజేస్తుంది. దీన్ని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తారు.

❖ ఈ ఆర్థిక సంఘంలో ఒక అధ్యక్షుడు, నలుగురు సభ్యులుంటారు. వీరిని అయిదేళ్ల పదవీ కాలానికి రాష్ట్రపతి నియమిస్తారు.

❖ ఈ ఆర్థిక సంఘం అధ్యక్ష, ఇతర సభ్యుల అర్హతలను నిర్ణయించే అధికారాన్ని రాజ్యాంగం పార్లమెంట్‌కు కల్పించింది.

❖ ఈ ఆర్థిక సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ గురించి రాష్ట్రపతికి సిఫార్సులు చేస్తుంది.

ఛైర్మన్, సభ్యుల అర్హతలు:

ఆర్థిక సంఘ అధ్యక్షుడిగా ఎన్నికవ్వాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో అనుభవజ్ఞులై ఉండాలి.

1వ సభ్యుడు: హైకోర్టు న్యాయమూర్తి లేదా హైకోర్టు న్యాయమూర్తి నియామకానికి ఉండే అర్హతలు ఉండాలి.

2వ సభ్యుడు: ప్రభుత్వ అకౌంట్స్ నిర్వహణలో అనుభవం కలిగి ఉండాలి.

3వ సభ్యుడు: ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు, ఖాతాలకు సంబంధించిన అనుభవం కలిగి ఉండాలి.

4వ సభ్యుడు: ఆర్థికశాస్త్రంలో నిపుణులై ఉండాలి.

● 1951లో మొదటి ఆర్థిక సంఘం ఏర్పడింది. దీని తొలి ఛైర్మన్ కె.సి. నియోగి. ప్రస్తుత ఛైర్మన్ అరవింద్ పనగరియా



అధికారాలు - విధులు

ఆర్థిక సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను ఎప్పటికప్పుడు సమీక్షించి రాష్ట్రపతికి తగిన సిఫార్సు చేస్తుంది.

◆ కేంద్ర పన్నులను రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలో సిఫార్సు చేస్తుంది.

◆ భారత సంఘటిత నిధి నుంచి ఆయా రాష్ట్రాలకు సహాయక నిధులను ఏ సూత్రాల ఆధారంగా పంపిణీ చేయాలో మార్గదర్శక సూత్రాలను పేర్కొంటుంది.

◆ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో చేసుకున్న ఒప్పందాలను కొనసాగించాలా లేదా మార్పులు చేయాలా అనే విషయంలో సిఫార్సు చేస్తుంది.

◆ దేశ ఆర్థిక పటిష్ఠతకు సంబంధించి రాష్ట్రపతి కోరినప్పుడు తగిన సూచనలు ఇస్తుంది.

◆ పటిష్ఠమైన ఆర్థిక స్థిరత్వం కోసం పరిపాలన, రాజకీయ రంగాల్లోని ఉన్నతాధికారులతో ప్రముఖ నేతలతో చర్చలు జరుపుతుంది. దేశంలోని వివిధ ఆర్థిక సంఘాల అధినేతల సూచనలను ఆహ్వానిస్తుంది.

◆ ఆర్థిక సంఘం తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. దీన్ని సాధారణంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుంది. రాష్ట్రపతి ఆర్థిక సంఘం చేసిన కొన్ని లేదా అన్ని సిఫార్సులను అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఈ సిఫార్సులు అయిదేళ్లపాటు అమల్లో ఉంటాయి.

ముఖ్యమైన ప్రకరణలు:

280(1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోపు, ఆ తర్వాత అయిదేళ్లకొకసారి లేదా అవసరమైనప్పుడు రాష్ట్రపతి ఒక ఆదేశం ద్వారా ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.

■ 280(2) ప్రకారం పార్లమెంట్ ఆర్థిక సంఘం ఛైర్మన్, ఇతర సభ్యుల అర్హతలను నిర్ణయిస్తుంది.

■ 280(3) ప్రకరణ ఆర్థిక సంఘ విధులను పేర్కొంటుంది.

■ 281 ప్రకారం ఆర్థిక సంఘం సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతి పార్లమెంట్‌కు సమర్పించాలి.




రచయిత
డా. వి.కుమారస్వామి
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

బ్యాంకింగ్ వ్యవస్థ - సహకార బ్యాంకులు

భారతదేశంలో సహకార పరపతి సంఘాలు 1904లో ప్రారంభమయ్యాయి. కొంతమంది సభ్యులు సంఘంగా ఏర్పడి, రాష్ట్ర చట్టాల మేరకు వీటిని ఏర్పాటు చేస్తారు. వీటినే సహకార బ్యాంకులు అంటారు. ఇందులో సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే డిపాజిట్, లోన్ సాకర్యం ఉంటుంది.



మన దేశంలో సహకార పరపతి వ్యవస్థను మూడంచెల స్థాయిలో ఏర్పాటు చేశారు. అవి:

1. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (PACCS)
2. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (DCCBs)
3. రాష్ట్ర సహకార బ్యాంకులు (SCBs)

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు

ఇవి గ్రామస్థాయిలో ఉంటాయి. ఒకే గ్రామానికి చెందిన 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది రైతులు కలిసి ఒక సంఘంగా మారి, ఏర్పాటు చేసుకుంటారు.

లీడ్ బ్యాంక్ పథకం, భూమి అభివృద్ధి బ్యాంకులు, సేవా ప్రాంత దృక్పథం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు, భారత జీవిత బీమా సంస్థ మొదలైన అంశాలతో సహా పూర్తి సమాచారం ఈనాడు ఈప్రతిభ వెబ్‌సైట్‌లో 'జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో ఈ-బుక్ రూపంలో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

నోటిఫికేషన్స్

సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గోరఖ్‌పూర్ ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 50. దరఖాస్తు ఫీజు రూ.500. అర్హులైన అభ్యర్థులు 2025, ఆగస్టు 26న ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు.

అప్రెంటిస్ పోస్టులు

ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్, మార్కెటింగ్ డివిజన్, వెస్టర్న్ రీజియన్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్)లో ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మహారాష్ట్ర, గుజరాత్, గోవా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, డామన్ & డయ్యూ, దాద్రా నగర్ హవేలి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఖాళీలున్నాయి. మొత్తం పోస్టుల సంఖ్య 405. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ 15 సెప్టెంబరు 2025.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలు/ అప్రెంటిస్ పోసులకు నేడే (ఆగస్టు 24) చివరి తేదీ

▌ఆర్ఆర్‌యూలో సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ ఉద్యోగాలు. డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణతతోపాటు ఉద్యోగ అనుభవం ఉన్నవారు అర్హులు.

▌ఏఏఐలో 19 గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు. డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Railway Exams
Reasoning

Syllogisms

Directions (Qs. 1 - 8): *Statements are given followed by conclusions. Assuming the statements to be true, even if they seem to be at variance with commonly known facts, decide which of the conclusions logically follow(s) from the statements.*

1. Statements:
1. Some bottles are glasses.
2. All glasses are containers.
3. No container is paper.

Conclusions:
I. Some bottles are containers.
II. Some containers are bottles.
III. No bottle is paper.

A) Only I follows B) Only II follows
C) Only I and II follow
D) Only III follows

2. Statements:
1. Some artists are poets.
2. All poets are writers.
3. No writer is a scientist.

Conclusions:
I. Some artists are writers.
II. Some writers are not scientists.
III. No artist is a scientist.

A) Only I follows B) Only II follows
C) Only I and II follow
D) Only III follows

3. Statements:
1. All doctors are professionals.
2. Some professionals are teachers.
3. No teacher is a musician.

Conclusions:
I. Some doctors are teachers.
II. Some professionals are not musicians.
III. No doctor is a musician.

A) Only I follows B) Only II follows
C) Only I and II follow
D) None follows

4. Statements: 1. All birds are animals.
2. Some animals are reptiles.
3. No reptile is an insect.

Conclusions: I. Some birds are reptiles.
II. Some animals are not insects.
III. No bird is an insect.

A) Only I follows B) Only II follows
C) Only I and II follow
D) Only III follows

5. Statements:
1. All laptops are electronics.
2. Some electronics are portable.
3. No portable is heavy.
4. Some heavy items are furniture.

Conclusions:
I. Some laptops are portable.
II. Some electronics are not heavy.
III. Some furniture are heavy.
IV. No laptop is heavy.

A) Only I and II follow
B) Only II and III follow
C) Only II follows
D) Only III follows

6. Statements:
1. All doctors are educated.
2. Some teachers are doctors.
3. No teacher is uneducated.
4. Some engineers are teachers.

Conclusions:
I. Some teachers are educated.
II. Some engineers are educated.
III. All doctors are teachers.
IV. No engineer is uneducated.

A) Only I and II follow
B) Only I and IV follow
C) Only I follows
D) Only II and III follow

7. Statements:
1. All animals are living beings.
2. Some birds are animals.
3. No bird is reptile.
4. Some reptiles are dangerous.

Conclusions:
I. Some birds are living beings.
II. Some reptiles are not birds.
III. Some animals are reptiles.
IV. No reptile is living being.

A) Only I and II follow
B) Only II and III follow
C) Only I follows
D) Only III and IV follow

8. Statements:
1. All stars are planets.
2. Some planets are satellites.
3. No satellite is a comet.
4. Some comets are asteroids.

Conclusions:
I. Some planets are stars.
II. Some satellites are planets.
III. Some asteroids are not comets.
IV. No comet is a star.

A) Only I and II follow
B) Only II and IV follow
C) Only I, II and III follow
D) Only III follows

Scan the QR code for Key

These model questions were prepared by subject experts

15 ఏళ్లలో 100కు పైగా ఉపగ్రహాలు

- ప్రజా సంక్షేమంలో రోదసి రంగానికి కీలక పాత్ర
- 2028లో చంద్రయాన్-4 ప్రయోగం
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి

దిల్లీ: వచ్చే 15 ఏళ్లలో 100కుపైగా ఉపగ్రహాలను భారత్ ప్రయోగించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. వీటిలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంకేతిక మిషన్లు, ప్రైవేటు రంగానికి సంబంధించిన శాటిలైట్లు ఉంటాయన్నారు. శనివారం దిల్లీలో జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భారత రోదసి రంగానికి సంబంధించిన 15 ఏళ్ల మార్గసూచీని ఆవిష్కరించారు. 2040నాటికి, ఆపైన భారత రోదసి కార్యక్రమాలకు ఇది మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. అంతరిక్ష పరిజ్ఞానాన్ని ఆహార, నీటి భద్రతకు, విపత్తులను ఎదుర్కొనడానికి, పర్యావరణ పరిరక్షణ, సమ్మిళిత అభివృద్ధికి ఉపయోగిస్తామని చెప్పారు. భారత రోదసి కార్యక్రమం పరివర్తన దశకు చేరుకుందని, దేశ పురోగతి, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమంలో కీలక పాత్ర పోషించనుందని వివరించారు. అంతరిక్ష రంగంలోకి ప్రైవేటు సంస్థలకు తలుపులు తెరవడం వల్ల నూతన ఆవిష్కరణలు, వ్యాపారాలు ఊపందుకుంటున్నాయని తెలిపారు. ఒకప్పుడు ఈ రంగం ప్రభుత్వ ప్రాజెక్టులకే పరిమితమై ఉండేదని, ఇప్పుడు వందలాది అంకుర పరిశ్రమలు గ్రహాంతర పరిశోధనల నుంచి రోజువారీ పాలనవరకూ అనేక అంశాల్లో ఉపయోగపడే పరిజ్ఞానాలను అభివృద్ధి చేస్తున్నాయని వివరించారు. నేడు రోదసిరంగం ప్రజాజీవితాల్లోకి విస్తృతంగా ప్రవేశించిందని చెప్పారు. ఈ ఏడాది చివరిలోగా మానవరహిత గగన్‌యాన్-1ను ప్రయోగిస్తామని చెప్పారు.



'భారతీయ అంతరిక్ష స్టేషన్' నమూనా ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

2027లో దేశ తొలి మానవసహిత రోదసియాత్రను చేపడతామని పేర్కొన్నారు. 2028లో చంద్రయాన్-4, 2035లో భారత అంతరిక్ష కేంద్ర నిర్మాణం, 2040 నాటికి చందమామపైకి భారతీయుడిని పంపుతామని తెలిపారు.

ఇది భారత్‌కు స్వర్ణయుగం

శుక్రుడి వద్దకు వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను పంపుతామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. కొత్తతరం వాహకనౌక (ఎన్‌జీఎల్‌వీ) అభివృద్ధికి ప్రధాని ఆమోదం తెలిపారని చెప్పారు. అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు స్వర్ణయుగం నడుస్తోందని వ్యోమగామి శుభాంశు శుక్లా పేర్కొన్నారు. భారత అంతరిక్ష కార్యక్రమం పట్ల ప్రపంచం మొత్తం ఉత్సాహంగా ఉందని తెలిపారు. గగన్‌యాన్, భారత్ అంతరిక్ష కేంద్రం రూపంలో భారత్ చాలా పెద్ద లక్ష్యాలు ఏర్పర్చుకుందని చెప్పారు. విద్యార్థులు వీటికి సన్నద్ధం కావాలన్నారు.

హనుమంతుడూ వ్యోమగామే..

శుభాంశుతోపాటు గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం ఎంపికైన వ్యోమగాములు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజీత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. భారత పురాతన నాగరికతకు సంబంధించిన విజ్ఞానంలో ఆధునిక అంతరిక్ష శాస్త్రం ఉందని నాయర్ పేర్కొన్నారు. "మనది చాలా పురాతన నాగరికత. నాడు మనం చాలా ముందుండేవాళ్లం. అప్పట్లో ప్రపంచం మనల్ని అనుసరించేది. నేడు తిరిగి మన సత్తా చాటుతున్నాం" అని తెలిపారు. భారత జ్యోతిష శాస్త్రంలో ఖగోళశాస్త్రం కూడా మిళితమై ఉండేదన్నారు. రామాయణంలో 'మిషన్ కంట్రోల్' వ్యవస్థ మొత్తం ఉండేదని పేర్కొన్నారు. హనుమంతుడు తన బృందం సాయంతో వ్యోమగామిలా దూసుకెళ్లేవాడని తెలిపారు. రోదసి పరిశోధనలు భూమి మీద జీవంతో సంధానమై ఉండాలని అజీత్ తెలిపారు. వీటివల్ల మానవులకు ఉపయోగం ఉండాలని పేర్కొన్నారు. మానవసహిత అంతరిక్షయాత్ర.. శాస్త్రీయ పరిశోధనలకు దోహదపడుతుందని చెప్పారు.



జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దిల్లీలోని నెహ్రూ ప్లానిటోరియంలో విద్యార్థులతో వ్యోమగామి శుభాంశు శుక్లా

భారత అంతరిక్ష రంగంపై ఎన్‌సీఈఆర్‌టీ ఉపవాచకాలు

దిల్లీ: అంతరిక్ష రంగంలో భారత్ అంచెలంచెలుగా ఎదిగిన తీరును, పరిణామ క్రమాన్ని తెలియజేసేలా రెండు ఉపవాచకాలను (మాడ్యూల్‌లను) ఎన్‌సీఈఆర్‌టీ ప్రవేశపెట్టింది. "భారత్.. ఒక ఎదుగుతున్న అంతరిక్ష శక్తి" అనే శీర్షికతో వీటిని రూపొందించారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్ నేతృత్వంలో 1962లో 'ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్' పేరుతో ఏర్పాటైన సంస్థ 'ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)'గా రూపాంతరం చెందిన తీరును ఇవి వివరిస్తాయి. ఈ ఉపవాచకాల్లో ఒకటి మాధ్యమిక స్థాయి విద్యార్థుల కోసం, మరొకటి సెకండరీ విద్యార్థుల కోసం రూపొందించారు. "అంతరిక్షం సుదూరంగా ఉందన్న భావన మనకు కలగవచ్చు కానీ అది మన దైనందిన జీవితంలో భాగం. ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థకు చోదకశక్తిని అంతరిక్షం ఇస్తోంది" అంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యను తొలి పేజీల్లో పొందుపరిచారు. ఆయన చిత్రాలను విరివిగా వినియోగించారు. చంద్రయాన్-1 (2008), మంగళ్‌యాన్ (2013), చంద్రయాన్-2 (2019), ఆదిత్య ఎల్-1 (2023) వంటి విజయాలను ఈ పుస్తకాల్లో వివరించారు.

ఐదోతరం యుద్ధవిమానాలకు స్వదేశీ ఇంజిన్లు

- ఫ్రాన్స్ సంస్థతో కలిసి సంయుక్తంగా అభివృద్ధి: రాజ్‌నాథ్

దిల్లీ: ఐదోతరం స్టెల్త్ యుద్ధవిమానాలు, వాటి ఇంజిన్లను దేశీయంగానే భారత్ అభివృద్ధి చేయనుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ రంగంలో స్వయంప్రతిపత్తికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. ఫ్రాన్స్ కంపెనీ శాఫ్రాన్‌తో కలిసి ఇంజిన్ అభివృద్ధి పనిని భారత్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. తేజస్ యుద్ధవిమానం.. స్వదేశీ సత్తాకు ప్రబల నిదర్శనమని తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా దేశంలో ఫైటర్ జెట్‌ల నిర్మాణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఆమ్కా) పేరుతో భారత్ ఐదోతరం యుద్ధవిమానాన్ని అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే.

టిక్‌టాక్‌పై నిషేధం కొనసాగుతోంది

- కేంద్ర ప్రభుత్వ వర్గాలు

దిల్లీ: ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ సేవలు భారత్‌లో మళ్లీ అందుబాటులోకి వచ్చాయంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ ప్రచారం అవాస్తవమని, టిక్‌టాక్‌పై నిషేధం ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశాయి. "టిక్‌టాక్‌ను అన్‌బ్లాక్ చేసేలా భారత ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. దీనిపై వస్తున్న వార్తలన్నీ అవాస్తవం" అని సదరు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఈ వెబ్‌సైట్‌ను ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ఇంకా బ్లాక్‌లిస్ట్‌లోనే ఉంచాయని తెలిపాయి. కానీ, శుక్రవారం కొంతమంది యూజర్లకు ఇది ఎలా అందుబాటులోకి వచ్చిందో స్పష్టత లేదని వెల్లడించాయి. 2020లో సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతాపరమైన కారణాల దృష్ట్యా చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

అమెరికాతో వాణిజ్య చర్చలపై కొన్ని లక్ష్మణ రేఖలున్నాయి: జైశంకర్

దిల్లీ: అమెరికాతో వాణిజ్య చర్చల్లో మనకు కొన్ని లక్ష్మణ రేఖలు ఉన్నాయని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడంలో రాజీ పడబోమని స్పష్టంచేశారు. ఇరుపక్షాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతున్నాయన్నారు. రష్యా నుంచి చౌక ధరలకు ముడి చమురు కొనుగోలుచేసి ఐరోపా దేశాలకు ప్రీమియం ధరలకు అమ్మడం ద్వారా భారత్ లాభపడుతోందని ట్రంప్ యంత్రాంగం చేస్తున్న ఆరోపణలపై జైశంకర్ శనివారం స్పందించారు. "అమెరికా వ్యాపారం కోసం పనిచేసే వ్యక్తులు ఇతరులను వ్యాపారం కోసం పనిచేస్తున్నారని నిందించడం హాస్యాస్పదంగా ఉంది. శుద్ధిచేసిన చమురును భారత్ నుంచి కొనడంలో మీకు సమస్య ఉంటే మీరు కొనకండి.. ఐరోపా కొంటుంది. మిమ్మల్ని కొనమని ఎవరూ బలవంతపెట్టరు' అని జైశంకర్ మండిపడ్డారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతినడం వల్ల చైనాకు భారత్ సన్నిహితం అవుతోందన్న అభిప్రాయాన్ని ఆయన తోసిపుచ్చారు. ప్రతిదానినీ ఒక నిర్దిష్ట పరిస్థితితో ముడిపెట్టడం తగదని అన్నారు.

గాజాపై ఇజ్రాయెల్ దాడులు

- 25 మంది పాలస్తీనియన్ల మృతి

ఖాన్ యూనిస్: గాజాపై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 25మంది పాలస్తీనియన్లు మృతి చెందారని స్థానిక ఆసుపత్రులు తెలిపాయి. మృతుల్లో ఎక్కువ మంది గుడారాల్లో ఆశ్రయం పొందుతున్న వారు, ఆహారం కోసం వచ్చిన వారే. మరణించిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. గాజా సిటీ కరవు గుప్పిట్లో చిక్కుకుందని ఐపీసీ ఇచ్చిన నివేదికతో గాజాపై సైనిక చర్యను నిలిపివేయాల్సిందిగా ఇజ్రాయెల్‌కు పలుదేశాలు, స్వచ్ఛంద సంస్థలు విజ్ఞప్తి చేశాయి.

ఇక ఓట్లచోరీ బిహార్‌లో

భాజపాపై రాహుల్ విమర్శ

కటిహార్: కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా సర్కారు ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా కటిహార్ జిల్లాలో శనివారం సాయంత్రం ఒక ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాజకీయ అధికారాన్ని, సంపదను కొందరి చేతుల్లో కేంద్రీకరించే ప్రవృత్తిని ప్రోత్సహించడం ద్వారా భాజపా రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలకు అవకాశాలే లేకుండా ద్వారాలను మూసివేస్తున్నారని అన్నారు. "వాళ్లకు (ఎన్డీయే) బలహీనవర్గాలను ఉద్ధరించే యోచన లేదు. అందుకే ఆయా వర్గాల ఓట్లను చోరీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లోనూ గతంలో ఇదే జరిగింది. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. ఇందుకు నిరసనగానే ఓటర్ అధికార్ యాత్ర చేపట్టాం" అని రాహుల్ తెలిపారు.



బిహార్‌లో కొనసాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా శనివారం ఫూల్ మఖానా రైతులతో సంభాషిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

ఎరువుల నౌకలకు 6,500 కి.మీ. అదనపు ప్రయాణం

- అయినా ఇబ్బందుల్లేకుండా అందుబాటులో ఉంచుతున్నాం
- కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ వెల్లడి

ఈనాడు, దిల్లీ: అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం మన ఎరువుల దిగుమతులపై ప్రభావం చూపుతున్నట్లు కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ తెలిపింది. 'ప్రస్తుతం కొనసాగుతున్న ఎర్ర సముద్ర సంక్షోభం ఎరువుల సరఫరాను ప్రభావితం చేసింది. దానివల్ల రవాణా నౌకలను కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా మళ్లించడంవల్ల అదనంగా 6,500 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల డీఏపీ రవాణా సమయం భారీగా పెరిగింది. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు పెరిగాయి. ఎన్ని అంతర్జాతీయ సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ముందుచూపుతో చర్యలు తీసుకుంటోంది. సకాలంలో దౌత్యపరంగా జోక్యం చేసుకోవడంతోపాటు, రవాణాపరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుని రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తోంది' అని వివరించింది.

ఎరువు	డిమాండు	నిల్వలు	ఇప్పటిదాకా విక్రయం (లక్షల టన్నుల్లో)
యూరియా	143	183	155
డీఏపీ	45	49	33
ఎన్‌పీకే	58	97	64.5

ఇద్దరు కుమార్తెలపై సవతి తండ్రి అత్యాచారం

- ఘోరానికి సహకరించిన తల్లి

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అమానవీయ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఓ సవతి తండ్రి తన ఇద్దరు మైనర్ కుమార్తెలపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘాతుకంలో బాలికల తల్లి కూడా నిందితుడికి సహకరించింది. పోలీసుల కథనం ప్రకారం.. లఖ్‌నవూలోని గోమతీనగర్‌లో నివాసముండే ఓ సవతి తండ్రి(35) తన ఇద్దరు మైనర్ కుమార్తెలను చాలా కాలంగా శారీరకంగా వేధిస్తున్నాడు. తల్లి బయటికి వెళ్లగానే ఇద్దరు సోదరీమణులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీనిపై తల్లికి ఫిర్యాదు చేయగా ఆమె వారి మాట వినకుండా తిట్టి, కొట్టి నోరు మూయించింది. దీంతో సవతి తండ్రికి మరింత ధైర్యం పెరిగి కుమార్తెలపై పలుమార్లు అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ దారుణాన్ని నిరసిస్తూ కుమార్తెలు తమ తల్లికి తెలియజేశారు. అయితే ఆమె కుమార్తెలకు అండగా నిలవకపోగా, వారిద్దరినీ మళ్లీ తీవ్రంగా కొట్టింది. తమ తల్లి మద్దతునివ్వకపోవడంతో బాధిత సోదరీమణులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి అరెస్టుచేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నారు. మరోవైపు, పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. 2015లో బాధిత బాలికల తండ్రి హత్యకు గురయ్యాడు. ఈ కేసులో సవతి తండ్రిపై ఆరోపణలు వచ్చాయి. తరువాత కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అనంతరం అతడు బాధిత సోదరీమణుల తల్లిని వివాహం చేసుకొని వారితోనే కలిసి జీవిస్తున్నాడు.

డిగ్రీ కోర్సుల్లో ప్రాచీన భారతీయ బీజగణితం

- పురాణాలు, పంచాంగం, కాల గణనపైనా పాఠాలు
- యూజీసీ ముసాయిదా పాఠ్యప్రణాళిక ప్రతిపాదన

దిల్లీ: జాతీయ విద్యా విధానం (2020)లోని అభ్యసన ఫలితాల ఆధారిత పాఠ్యప్రణాళిక కూర్పులో భాగంగా డిగ్రీ కోర్సుల్లో కాలగణన, భారతీయ బీజగణితం, పురాణాలకు సంబంధించిన పాఠాలను చేర్చాలని విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ముసాయిదా ప్రతిపాదించింది. నారద పురాణంలో కనిపించే రేఖాగణితం, ప్రాథమిక అంకగణితం భావనలను మేథమ్యాటిక్స్ విద్యార్థులు అధ్యయనం చేయాల్సిన అంశాల్లో చేర్చనుంది. వేదిక్ గణితం, పంచాంగం, ముహూర్తాలను నిర్ణయించడం, పండగల తేదీలను నిర్దేశించడం వంటివి కూడా పాఠ్యాంశాల్లో చేర్చాలని పేర్కొంది. ఆయా అంశాల్లో పరిశోధనల దిశగానూ విద్యార్థులను ప్రోత్సహించాలని యూజీసీ ముసాయిదా ప్రతిపాదించింది.



అనంత్‌నాగ్‌లో జమాత్ అనుబంధ పాఠశాల వద్ద పోలీసులు

జమాత్ అనుబంధ పాఠశాలల స్వాధీనం

- కశ్మీర్ ప్రభుత్వ చర్యపై విపక్షాల అభ్యంతరం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని 10 జిల్లాల్లో నిషేధిత జమాత్-ఏ-ఇస్లామి(జెఐ)కు అనుబంధంగా ఉన్న 215 పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ శనివారం ఎలాంటి అంతరాయం లేకుండా సాగిందని అధికారులు తెలిపారు. 51 వేల మంది విద్యార్థులున్న ఈ స్కూళ్లను వారి భవిష్యత్తు దృష్ట్యా స్వాధీనం చేసుకోవాలని ముందురోజు విద్యాశాఖ ఆదేశించింది. ఈ చర్యపై పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు. దీనిపై రాష్ట్రంలోని పలు రాజకీయ పార్టీలు శనివారం తీవ్రంగా స్పందించాయి. దీనిని వారంతా పరిపాలనా అతిక్రమణగా అభివర్ణించారు. జెఐ మాజీ సభ్యులు ఏర్పాటుచేసిన జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ ఫ్రంట్(జేడీకే) ఈ చర్యను ఖండించింది. పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే హంద్వారా సజ్జద్‌లోన్ స్పందిస్తూ.. "ప్రభుత్వం 215 స్కూళ్లను బలవంతంగా స్వాధీనం చేసుకుంది. ఈ చర్య సిగ్గుచేటు" అని 'ఎక్స్'లో పోస్టుచేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్‌సీ ప్రధాన లక్ష్యం జెఐ అని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ నేత ఇల్తిజా ముఫ్తీ వ్యాఖ్యానించారు. 1970 నుంచి నేటి వరకూ జెఐను లక్ష్యంగా చేసుకున్న ఎన్‌సీ నేడు హద్దులను దాటి వేల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడేసిందని ఆమె పేర్కొన్నారు.

భర్త కదలికలపై సీసీటీవీ నిఘా.. ప్రియుడి సాయంతో హత్య

ఇంటర్నెట్ డెస్క్: ఝార్ఖండ్ రాజధాని నగరం రాంచీలో గీతాదేవి అనే మహిళ తన ప్రియుడు ఇర్ఫాన్ అన్సారీతో కలిసి ఓ వ్యూహం ప్రకారం భర్త లుంబా ఓరాన్‌ను హతమార్చింది. గత ఎనిమిదేళ్లుగా గీతా, ఇర్ఫాన్‌ల నడుమ వివాహేతర సంబంధం కొనసాగుతోంది. వీరి విషయం తెలిసి లుంబా పలుమార్లు భార్యతో గొడవపడ్డాడు. దీంతో గత ఏడాదిన్నరగా ప్రియుడితో కలిసే ఆమె ఉంటోంది. భర్త ఇంటి వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటుచేసి అతడి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వచ్చింది. లుంబా చనిపోతే ఏ గొడవా ఉండదని వీరిద్దరూ పథకం పన్నారు. దీని ప్రకారం ఆగస్టు 20న లుంబాను మరోచోటుకు తీసుకువెళ్లిన ఇర్ఫాన్ పీకల్లోతు మద్యం తాగించాడు. పానీయంలో 10-15 నిద్ర మాత్రలు కూడా కలిపి ఇచ్చారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన లుంబాను కారులోకి ఎక్కించుకొని అందులోనే గొంతు కోసి చంపారు. మృతదేహాన్ని జాతీయ రహదారిపై విసిరేసి వెళ్లిపోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇర్ఫాన్, దేవీలను అరెస్టు చేశారు.

2.93 లక్షల పంపుసెట్లు, 1,156 ఫీడర్ల సోలరైజ్ లక్ష్యం

ఆ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తిచేయండి: సీఎస్

ఈనాడు, అమరావతి: పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రాష్ట్రంలో 2.93 లక్షల వ్యవసాయ పంపుసెట్లు, 1,156 వ్యవసాయ ఫీడర్లు సోలరైజ్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, వీటికి చెందిన ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను సీఎస్ విజయానంద్ ఆదేశించారు. శనివారం ఆయన క్యాంప్ కార్యాలయం నుంచి డిస్కంల అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. సీఎస్ మాట్లాడుతూ.. సోలరైజేషన్ లక్ష్యం ద్వారా 1,162.8 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, వీటి కోసం ప్రభుత్వం 5,842 ఎకరాలు గుర్తించిందని తెలిపారు. ఇందులో ఇంకా 1,700 ఎకరాలు పెండింగ్‌లో ఉన్నందున కలెక్టర్లతో మాట్లాడి వాటిని నెడ్‌క్యాప్‌నకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపికైన డెవలపర్లతో పవర్ పర్చేజ్ ఒప్పందాలు (పీపీఏ), ల్యాండ్ లీజు ఒప్పందాలను వెంటనే కుదుర్చుకోవాలని చెప్పారు. ఈ ప్రాజెక్టులు ఏడాదిలో పూర్తయ్యేలా చూడాలన్నారు.

చేపల దొంగ అబ్బయ్య చౌదరి కాదా?: ఎమ్మెల్యే చింతమనేని

ఈనాడు, అమరావతి: వైకాపా మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని పరామర్శించడానికి మాజీ మంత్రి పేర్ని నాని, వైకాపా నేతలు శైలజానాథ్, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు వెళ్లడం దొంగలను ప్రోత్సహించినట్లు ఉందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విమర్శించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. "వైకాపా హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల ఆస్తుల్ని అబ్బయ్య చౌదరి కాజేశారు. ఆయన చేసిన తప్పుడు పని వల్ల ఆయన భార్యపైనా కేసు నమోదైంది. కొల్లేరులో ఎవరి చేపల చెరువు ఎవరు అనుభవించారో సమాధానం చెప్పాలి. చేపల దొంగ అబ్బయ్య చౌదరి కాదా? మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కన్నబాబుతో పాటు ఉంగటూరు మాజీ ఎమ్మెల్యే వాసుబాబులకు వాస్తవాలు తెలుసు. అబ్బయ్య చౌదరి తండ్రి పెద్దల వద్ద క్షమాపణ కోరే పరిస్థితి ఎందుకొచ్చిందో చెప్పాలి. అబ్బయ్య చౌదరి తెదేపాలోకి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అప్పట్లో తిన్నదంతా కక్కక తప్పదు" అని విమర్శలు గుప్పించారు.

రైలు మరుగుదొడ్లో చిన్నారి మృతదేహం

ఇంటర్నెట్ డెస్క్: ముంబయిలోని లోకమాన్య తిలక్ టెర్మినల్ (ఎల్‌టీటీ) వద్ద ఆగి ఉన్న రైలులో ఆరేళ్ల బాలిక మృతదేహం కలకలం రేపింది. నాసిక్ నుంచి ముంబయి చేరుకున్న కుశీనగర్ ఎక్స్‌ప్రెస్ రైలులోని మరుగుదొడ్డి చెత్తబుట్టలో ఈ మృతదేహం ఉన్నట్లు రైల్వే సిబ్బంది సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. చిన్నారి కుటుంబం గుజరాత్‌లోని సూరత్‌లో ఉంటున్నట్లు గుర్తించామని, పాప తప్పిపోయినట్లు వారు స్థానికంగా ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. సూరత్‌లో చిన్నారిని కిడ్నాప్ చేసి రైల్లోనే హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటన వెనుక బంధువుల హస్తం ఉండొచ్చని బాధిత కుటుంబం అనుమానిస్తోంది.

క్రీడల నిర్వహణకు పీఈటీలకు డిప్యుటేషన్లు

ఈనాడు, అమరావతి: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించే జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయులను డిప్యుటేషన్లపై పంపించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. అండర్-22, అండర్-19 విభాగాల్లో 10 రకాల క్రీడల్లో ఈ పోటీలు శాప్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. దాదాపు 23 వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని అంచనా. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఈ నెల 29న నిర్వహించనున్నారు.



అమెరికాలోని హవాయిలో కిలాయుయా అగ్నిపర్వతం విస్ఫోటం అనంతరం ఎగసిపడుతున్న లావా

తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసిన మన్మోహన్

- దానికి పూర్తి భిన్నంగా మోదీ: ఖర్గే

దిల్లీ: మన్మోహన్ సింగ్ ప్రధానిగా పని చేసిన కాలంలో తక్కువగా మాట్లాడి.. ఎక్కువగా పని చేసేవారని, దానికి భిన్నంగా ప్రస్తుత ప్రధాని మోదీ.. ఎక్కువగా మాట్లాడుతూ.. తక్కువగా పని చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడాన్ని మోదీ.. అవమానంగా భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో తాము.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఆపరేషన్ సిందూర్ అర్ధాంతరంగా నిలిపివేత వంటి అంశాలను ప్రస్తావిస్తే ప్రధాని స్పందించలేదని పేర్కొన్నారు. శనివారం దిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు జరిగినన్ని రోజులూ మన్మోహన్ హాజరయ్యేవారు. పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు ప్రతిపక్షాల వ్యాఖ్యలపై ఆయన స్పందించేవారు. మన్మోహన్ చేసిన పనుల్లో 10 శాతం కూడా 11 ఏళ్లలో మోదీ చేయలేదు' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 1,300 మంది దరఖాస్తుదారుల నుంచి 50 మందిని ఫెలోషిప్‌నకు ఎంపిక చేశారని, మన్మోహన్ వారసత్వాన్ని వారు కొనసాగిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆరోగ్య సంక్షోభం అంచున భారత్

- హెచ్చరించిన పద్మ పురస్కార వైద్యులు

దిల్లీ: మధుమేహం, గుండెపోటు, క్యాన్సర్ వంటి అసాంక్రమిక వ్యాధులు (ఎన్‌సీడీ) అంటువ్యాధి స్థాయికి చేరుకుంటున్నాయని, భారత్‌ను ఆరోగ్య సంక్షోభం అంచుకు నెట్టేస్తున్నాయని పద్మ పురస్కార గ్రహీతలైన వైద్యుల బృందం తెలిపింది. తక్షణమే తగిన చర్యలు తీసుకోకపోతే భారత్ ఎన్‌సీడీ మహమ్మారి బారిన పడుతుందని హెచ్చరించింది. ఆరోగ్యానికి సంబంధించి 'పసిఫిక్ వన్ హెల్త్' సంస్థ ఇటీవల దిల్లీలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. "దేశ రాజధానిలో ప్రతి ముగ్గురిలో ఒకరు మధుమేహంతో బాధపడుతున్నారు. మరో 30 శాతం మంది మధుమేహం ముందస్తు దశలో ఉన్నారు. ఇది గర్వించాల్సిన విషయం కాదు. నివారణ, ముందస్తు నియంత్రణ చాలా అవసరం" అని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఫోర్టిస్ సి-డాక్ ఆసుపత్రి ఛైర్మన్ డా. అనూప్ మిశ్ర తెలిపారు. "భారత్ అభివృద్ధి చెందుతున్నా.. అసమానతలు ఇంకా ఉన్నాయి. ముఖ్యంగా ఔషధ ధరల నిర్ణయం, ఆసుపత్రి ఖర్చులలో మనకు బలమైన నైతిక విధానాలు, నియంత్రణా ధైర్యం అవసరం" అని సర్ గంగారామ్ హాస్పిటల్ ఛైర్మన్ డా. డి. ఎస్. రాణా చెప్పారు.

రెడ్ శాల్యూట్ సురవరమా

రెడ్ శాల్యూట్
రెడ్ శాల్యూట్
సురవరమా

సురవరమా సురవరమా
తెలుగునేలపై నడిచిన
ఎర్రని మందారమా
సురవరమా సురవరమా
అలసిపోని ఆగిపోనీ
అధో జగత్ సమరమా

ఇపుడు పిలుచుకున్నా
రేపు తలచుకున్నా
మా ఎదలలో పొంగి పొరలె
తూరుపు సిందూరమా

రెడ్ శాల్యూట్
రెడ్ శాల్యూట్ నేస్తమా
మరణమైనా చెరపలేని
మానవతా బంధమా
అరుణ సుధాకరుడివై
అవిశ్రాంత యోధుడివై
దోపిడీ గడీలపైన
ఎలుగెత్తిన గొంతుకవై

చట్టసభల చర్చలలో
ఎర్రసిరా సంతకమై
ఎదిగిన నీ జీవితం
యెద యెదలో లిఖితం

ఓటమిలో కుంగిపోని
విజయాలలో పొంగిపోని
అచ్చమైన కమ్యూనిస్టు రత్నమా
మచ్చలేని రాజనీతి ముత్యమా

అనారోగ్య వైరాగ్యం
తాత్కాలిక నైరాశ్యం
జాతిని నడిపే
ప్రజానేతనాపలేదని

కుటుంబ బంధాలకన్న
మానవ సంబంధాలే
మన జన్మను నడిపించే
రణ దీపాలవ్వాలని
కడ ఊపిరిదాక మడమ
తిప్పని దృక్పథం నీది
అంతిమ విజయం దాకా
ఆపరాదు విప్లవమని
గుర్తు చేసే నీ జీవన
నినాదమే మా ప్రతిజ్ఞ

రెడ్ శాల్యూట్
రెడ్ శాల్యూట్ మిత్రమా
మరణమైన చెరపలేని
మానవతా బంధమా

(సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మృతిపట్ల సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ కవితాంజలి)

తెలుగుజాతి సాహసానికి ప్రతీక టంగుటూరి: సీఎం చంద్రబాబు

ఈనాడు, అమరావతి: తెలుగుజాతి సాహసానికి టంగుటూరి ప్రకాశం పంతులు ప్రతీకని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి, ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. "ఆంధ్రుల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిలించిన ధీరోదాత్తుడు, త్యాగధనుడు ప్రకాశం పంతులు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రగతికి బాటలు పరిచారు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

యూరియా సరఫరాలో నిర్లక్ష్య ధోరణి: మాణికం ఠాగూర్

ఈనాడు, దిల్లీ: ఏపీలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అంటూ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'రాష్ట్ర కోటా కింద 6.34 లక్షల టన్నుల యూరియా వచ్చినట్లు చెబుతున్నా కొరత ఎందుకు ఏర్పడుతోంది. గోడౌన్లకు అక్రమంగా ఎవరు తరలిస్తున్నారు? బహిరంగ మార్కెట్‌లో రూ.266 బ్యాగ్‌ను రూ.500కు విక్రయిస్తున్నారు. ఇది కొరత కాదు. బ్లాక్ మార్కెట్ లాభాల కోసం పాలక పార్టీల నాయకులు కృత్రిమంగా సృష్టించిన సంక్షోభం' అని పేర్కొన్నారు.

రైతుల యూరియా కష్టాలు వర్ణనాతీతం: షర్మిల

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని శనివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కోటా మేరకు వచ్చిన యూరియా అంతా ఏమైపోయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

'వైకాపా ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు తొలగించండి'

ఈనాడు, అమరావతి: తెదేపా కార్యకర్తను అనే అక్కసుతో వైకాపా ప్రభుత్వం తనపై బనాయించిన అక్రమ కేసులు తొలగించాలని ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన షేక్ మస్తాన్‌వలీ కోరారు. ఈ మేరకు మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన ఫిర్యాదు చేశారు. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ కుప్పం రాజశేఖర్ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.